

ఈనాడు



విజయవాడ 11-5-2025 ఆదివారం సిటీ సంపుటి 51 . సంచిక 271
THE LARGEST CIRCULATED TELUGU DAILY
రూ. 8-00 పేజీలు 18+28
www.eenadu.net
Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru

కాల్పుల విరమణ.. గంటల్లోనే పాక్ ఉల్లంఘన

- పోరు వీడేందుకు తొలుత రెండు దేశాల అంగీకారం
- డీజీఎంవోల స్థాయి చర్చల్లో నిర్ణయం • శనివారం సాయంత్రం నుంచే అమల్లోకి
- రాత్రి పొద్దుపోయాక కొంత మారిపోయిన పరిస్థితి
- డ్రోన్‌లతో మళ్లీ దాడులకు తెగబడిన పాక్
- పంజాబ్, గుజరాత్, రాజస్థాన్, కశ్మీర్‌లలో బ్లాకౌట్ కొనసాగింపు
- విరమణకు ముందు పాకిస్థాన్‌లో 8 సైనిక స్థావరాల్ని ధ్వంసం చేసిన భారత్
- కాల్పుల విరమణలో పలు దేశాల దౌత్య యత్నాలు సఫలం




కాల్పుల విరమణపై ప్రకటన చేసిన విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రం మిస్రీ, పాకిస్థాన్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఇశాక్ డార్

దిల్లీ, శ్రీనగర్, జమ్మూ

భారత్, పాక్ ఉద్రిక్తతలు చల్లారినట్లే చల్లారి మళ్లీ వేడందుకున్నాయి. అమెరికా, మరికొన్ని దేశాల దౌత్యంతో.. రెండుదేశాల అంగీకారంతో శనివారం సాయంత్రం 5 గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. ఈ మేరకు 'సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్ (డీజీఎంవో) స్థాయిలో రెండు దేశాల అధికారుల మధ్య చర్చలు ఫలించాయి. అయితే కాసేపటికే.. పాకిస్థాన్ మళ్లీ దాడులకు తెగబడింది. సరిహద్దులోని పలు ప్రాంతాలపైకి డ్రోన్లు ప్రయోగించింది. మన సైన్యం వాటిని సమర్థంగా నిలువరించింది. భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రం మిస్రీ.. సాయంత్రం 6 గంటల సమయంలో కాల్పుల విరమణపై ప్రకటన చేశారు. రెండు దేశాలు శాంతికి అంగీకరించాయని అంతకు ముందే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సామాజిక మాధ్యమ వేదికగా పేర్కొన్నారు. ఒప్పందం ప్రకారం.. భూతల, గగనతల, సాగర జలాల్లో అన్నిరకాల కాల్పులు, సైనిక చర్యలను రెండు దేశాలు నిలిపేస్తాయి. దీనికి పాకిస్థాన్ బేషరతుగా అంగీకరించిందని మిస్రీ తెలిపారు. 'రెండు దేశాల డీజీఎంవోలు శనివారం సాయంత్రం 3.35 గంటల సమయంలో నేరుగా మాట్లాడుకున్నారు. రెండువైపులా అన్నిరకాల సైనిక కార్యకలాపాలను నిలిపేయాలని నిర్ణయించారు. మళ్లీ వారు 12వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు చర్చలు జరుపుతారు' అని వివరించారు. సింధూ జలాల ఒప్పందం నిలిపివేత కొనసాగుతుందని స్పష్టంచేశారు. ఎలాంటి ముందస్తు, తదుపరి షరతులు లేకుండా, ఇతర అంశాలతో ముడిపెట్టకుండా పాక్ అంగీకారం తెలిపిందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. పాక్ విదేశాంగ మంత్రి ఇశాక్ డార్ (మిగతా 3లో)



దిల్లీలో శనివారం ఉన్నతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాని మోదీ. చిత్రంలో విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్, నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేశ్ కె.త్రిపాఠీ, వాయుసేన అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ.పి.సింగ్

పాక్‌కు చెందిన 8 సైనిక స్థావరాల ధ్వంసం

శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకూ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పాకిస్థాన్‌లోని 8 సైనిక స్థావరాలపై భారత్ శనివారం తెల్లవారుజామున విరుచుకుపడింది. రఫీక్, మురీద్, చక్లాలా, రహీంయార్ ఖాన్, సుక్కుర్, చునియన్. పర్సూర్, సియాల్‌కోట్ స్థావరాలపై మన యుద్ధ విమానాలు దాడులు చేశాయి. ఇందులో వైమానిక స్థావరాలు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు, రాడార్ సైట్లు, ఆయుధ నిల్వ కేంద్రాలు న్నాయి. కచ్చితమైన లక్ష్యాలతో ఈ దాడులు చేశామని, పౌర నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నామని వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ వెల్లడించారు.



కాల్పుల విరమణ ప్రకటన అనంతరం శనివారం రాత్రి జమ్మూ-కశ్మీర్‌లోని శ్రీనగర్ గగనతలంలో పాకిస్థాన్ డ్రోన్లు

ఫలించిన అమెరికా దౌత్యం

- పోరు విరమణకు ఒప్పించామన్న ట్రంప్
- రంగంలోకి చైనా, సౌదీ అరేబియా, జి-7, నవాజ్‌షరీఫ్ కూడా..
- అమెరికా మధ్యవర్తిత్వాన్ని ప్రస్తావించని భారత్!
- భారత్-పాకిస్థాన్ పరస్పరం చర్చించుకుని విరమించినట్లు ప్రకటన

10లో



ఆపరేషన్ సిందూర్ హతుల్లో కాందహార్ విమాన హైజాక్ నిందితుడు

మరికొందరు కరడుగట్టిన ఉగ్రవాదులు కూడా..

జాబితాలో మసూద్ అజార్ ఇద్దరు బావమరుదులు

భారత సైన్యం మట్టుబెట్టిన ముష్కరుల పేర్లు వెల్లడి

10లో

ఏం సాధించామో.. ఏం కోల్పోయామో చెప్పాలి

ప్రధాని అధ్యక్షతన అఖిలపక్షం నిర్వహించాలి

పార్లమెంటును ప్రత్యేకంగా సమావేశపరచాలి

కాల్పుల విరమణపై విపక్షాల డిమాండ్

ఇది భారత్ విజయం: భాజపా



(c) eenadu

The First Private
SAINIK SCHOOL
in **SOUTH INDIA**
is Now in
HYDERABAD

Mettle over Matter

NOW IN
TIRUPATI & HYDERABAD

VERITAS SAINIK SCHOOL



VERITAS SAINIK SCHOOL, TIRUPATI IS NOW APPROVED AS A NEW SAINIK SCHOOL UNDER MINISTRY OF DEFENCE

LAUNCHING SUPER 60 BATCH FOR CLASS 11 WITH NDA & SSB







OUR WORLD CLASS INFRASTRUCTURE

- ✓ A/C SMART CLASS ROOMS
- ✓ WIFI ENABLED CAMPUS
- ✓ OUT DOOR AMPHI THEATER
- ✓ EXCLUSIVE CHILDREN PLAY AREA
- ✓ ROBOTICS LAB
- ✓ SCIENCE LAB
- ✓ STATE OF ART LIBRARY
- ✓ DANCE & MUSIC
- ✓ MATHS LAB

Sprawling Campus in 22 acres

CBSE (Boys & Girls)
LKG to GRADE XII
(Day Boarding / Residential)

CAMPUS -1 : NEAR RVM MEDICAL COLLEGE, HYDERABAD.
CAMPUS -2 : C. RAMAPURAM, TIRUPATI.
PH : 8886679710 / 8886679711
www.veritassainikschool.com



ఈనాడు

విజయవాడ 11-5-2025 ఆదివారం సిటీ సంపుటి 51 . సంచిక 271

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 8-00 పేజీలు 18+28 www.eenadu.net

Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru



దేశం కోసం ఏకమవుతాం

ఉగ్రవాదంపై పోరులో అండగా నిలుస్తాం

రాజ్‌భవన్‌లో సర్వమత సమావేశంలో తీర్మానం

ఆపరేషన్ సిందూర్ మన బలాన్ని, బాధ్యతను చాటింది

గవర్నర్ అబ్దుల్ నజీర్

మన ప్రజలను ఇబ్బంది పెడితే సహించబోమని చాటాం

సీఎం చంద్రబాబు ఉద్ఘాటన



సర్వమత సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. వేదికపై గవర్నర్ అబ్దుల్ నజీర్, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

ఈనాడు - అమరావతి

దేశమే ముందు.. మతాలు వేరైనా దేశం విషయానికొస్తే మనమంతా ఒక్కటే. భిన్నత్వంలో ఏకత్వం అనేది భారతావని బలం. మతాల మధ్య చిచ్చుపెట్టి, దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు దాయాది దేశం సహా ఎవరు కుట్రలు చేసినా ఎదురొడ్డి తీరతాం. సాయుధ దళాలకు, కేంద్ర ప్రభుత్వానికి పూర్తి మద్దతుగా నిలుస్తాం, అంతా ఒక్కటై పని చేస్తాం' అని వివిధ మతాల పెద్దలు స్పష్టం చేశారు. దేశ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు నెలకొన్నవేళ కేంద్రానికి, సాయుధ దళాలకు సంఘీభావం తెలిపేందుకు శనివారం గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అధ్యక్షతన రాజ్‌భవన్‌లో సర్వమత సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఉన్నతాధికారులు, వివిధ మతాల పెద్దలు పాల్గొన్నారు. దేశ రక్షణ, భవిష్యత్తు కోసం ప్రధాన మంత్రి, కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా తామంతా అండగా ఉంటామని తీర్మానించారు.

అనవసర ఉద్రిక్తతను నివారించాం

'పహల్గాంలో 26 మంది పర్యాటకుల ప్రాణాలను తీసిన ఉగ్రవాదుల అనాగరిక చర్యను ప్రపంచమంతా ఖండించింది. ఆ దాడికి ప్రతిస్పందనగా పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపైనే కచ్చితమైన దాడులు చేశాం' అని గవర్నర్ పేర్కొన్నారు. సాయుధ దళాలు ధైర్యం, వ్యూహాత్మకత, సంయమనంతో స్పందించాయని చెప్పారు. పాకిస్థాన్ సైనిక స్థావరాలు, మౌలిక సదుపాయాలపై ఎక్కడా భారత్ దాడి చేయలేదని గుర్తుచేశారు. అనవసర ఉద్రిక్తతను నివారించేలా, నిర్ణయాత్మకంగా 'ఆపరేషన్ సిందూర్'ను అమలు చేసిన విధానం మన బలాన్ని, బాధ్యతను ప్రదర్శించిందని ప్రశంసించారు. వీర జవాన్ల త్యాగాన్ని, అంకితభావాన్ని రాష్ట్ర ప్రజలు గౌరవిస్తున్నారని తెలిపారు.

దేశం కోసం కలిసి నడవాలి

'సైద్ధాంతిక విభేదాలుండవచ్చు. కానీ, దేశం విషయానికొచ్చేసరికి కుల మతాలు, ప్రాంతాలకు అతీతంగా అందరూ ఏకమై అడుగు వేయాల్సిన బాధ్యత మనపై ఉంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. 'సరిహద్దుల్లో ఐదారు రోజులుగా నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల నివారణలో త్రివిధ దళాలు వీరోచితంగా పోరాడాయి. దేశం కోసం పనిచేస్తా, చనిపోతే జాతీయ జెండా కప్పుకొనే చనిపోతానని పట్టుదలగా సైన్యంలో చేరిన మన తెలుగుబిడ్డ మురళీనాయక్.. పోరాటంలో వీరమరణం పొందాడు. భారత్ ఎప్పుడూ యుద్ధాన్ని కోరుకోదు. మన ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం ఉపేక్షించబోమని ఆపరేషన్ సిందూర్‌తో మరోసారి చాటాం' అని తెలిపారు.

యువతకు దిశానిర్దేశం చేయాలి

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

'మత చిచ్చు పెట్టి మన దేశాన్ని విడగొట్టాలన్నదే వారి లక్ష్యం. అందులో భాగమే పహల్గాంలో అమాయకులపై దాడి. కానీ, మనది పరిణతి చెందిన దేశం. వారిలా కిందిస్థాయికి వెళ్లి ఆలోచించం. యుద్ధం కావాలని కోరుకోం. కానీ, దాడి చేస్తున్నప్పుడు ఆత్మరక్షణ చేసుకోవాల్సి వస్తుంది. మనమంతా మనుషులం, మొదట భారతీయులం అని మత పెద్దలు చాటుతున్నందుకు ఆనందంగా ఉంది. మీరంతా యువతకు అదే నూరిపోయాలి' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. హోం మంత్రి అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా మాట్లాడారు.

సంఘటిత శక్తిని చాటతాం

'మన సమైక్యతను దెబ్బతీయడానికే పహల్గాంలో ఉగ్రవాదులు దాడికి తెగబడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ముస్లిం దేశాలు 55 ఉంటే భారత్‌లో ఉన్న స్వేచ్ఛా వాతావరణం ఎక్కడా లేదు. భారతీయులమని మాకు గర్వంగా ఉంది. మేమంతా దేశానికి మద్దతిస్తాం' అని సమావేశంలో పాల్గొన్న ముస్లిం మత పెద్దలు చెప్పారు. 'మతోన్మాదంతో దేశంలో అశాంతి, హింసను సృష్టిస్తూ అమాయకులను పొట్టనబెట్టుకునే ముష్కరులను హింసతోనైనా సరే ఎదుర్కోవాలి. మనలో విద్వేషాలు రెచ్చగొట్టి, విడగొట్టే ప్రయత్నం చేసినప్పుడు ధర్మయుద్ధం చేసి గెలవాలి' అని హిందూ మత పెద్ద అన్నారు. మన మత సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని కొనసాగించాలని, శాంతి కోసం అందరు దేవుళ్లనూ ప్రార్థిద్దామని క్రైస్తవ మత పెద్ద అన్నారు. సరిహద్దుల్లో పోరాడుతున్న సైనికులకు అండగా మనమంతా జాతీయ రక్షణ నిధి (ఎన్‌డీఎఫ్)కి విరాళాలిద్దామని సిక్కు మతపెద్ద సూచించారు. విద్రోహ శక్తుల అంతు చూస్తున్న సైన్యానికి కులమతాలకు అతీతంగా మద్దతుగా ఉంటామని బౌద్ధ సమాజ ప్రతినిధి చెప్పారు. ఉగ్రవాద వ్యతిరేక పోరుపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేయొద్దని గుజరాతీ సమాజ్ ప్రతినిధి కోరారు.



హాజరైన వివిధ మతాల ప్రతినిధులు

కల్తీ నెయ్యి జాబితాలో మరో డెయిరీ

భోలేబాబా డెయిరీ డైరెక్టర్లే ఇందులోనూ..

ఈనాడు, తిరుపతి-న్యూస్‌టుడే, తిరుపతి (నేరవిభాగం): తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యిని సరఫరా చేసిన డెయిరీల జాబితాలో మరొకటి చేరింది. సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణలో ఉత్తరాఖండ్‌కు చెందిన హర్ష్ ఫ్రెష్ డెయిరీ ఫుడ్స్ ప్రైవేటు లిమిటెడ్‌కూ ఇందులో పాత్ర ఉందని తేలింది. ఈ సంస్థ డైరెక్టర్లుగా విపిన్ జైన్, పొమిల్ జైన్ ఉన్నారు. వీరు ఉత్తరాఖండ్.. రూర్కీ జిల్లా కేంద్రంలోని భోలేబాబా ఆర్గానిక్ డెయిరీలోనూ డైరెక్టర్లుగా ఉండటం గమనార్హం. కల్తీ నెయ్యి వ్యవహారం వెలుగు చూశాక.. తమ బాధ్యతల నుంచి తప్పుకొని డ్రైవర్లను డైరెక్టర్లుగా నియమించిన సంగతి తెలిసిందే. తితిదే నెయ్యి సరఫరా కాంట్రాక్టును దక్కించుకునేందుకు 2019 నుంచి విపిన్ జైన్, పొమిల్ జైన్ విశ్వప్రయత్నాలు చేశారు. అప్పట్లో నెయ్యి పంపినా 2022లో ఆ సంస్థ ట్యాంకర్లను తితిదే తిరస్కరించింది. దీంతో పెళ్లకూరు మండలం పునబాకలోని వైష్ణవి డెయిరీ స్పెషాలిటీస్ ద్వారా సరఫరా కొనసాగించారు. చివరగా తమిళనాడు దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీని ముందు పెట్టి వ్యవహారం నడిపించారు. దీంతో ఈ మూడు డెయిరీలనూ ఛార్జిషీట్‌లో నిందితులుగా సిట్ పేర్కొంది.

ఓఆర్ఆర్‌పై భూసేకరణ భారం



రాష్ట్రంపై రూ.1000 కోట్ల వరకు..

140 మీటర్ల వెడల్పు కావాలంటే రాష్ట్రం కూడా కొంత భరించాలి

కేంద్ర మంత్రి ప్రతిపాదన

ఆవశ్యకత దృష్ట్యా అంగీకరించిన సీఎం

ఈనాడు - అమరావతి

అమరావతి ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్)కు 70 మీటర్ల బదులు 140 మీటర్ల వెడల్పుతో భూసేకరణకు ప్రాథమికంగా సమ్మతించిన కేంద్రం.. ఇందుకయ్యే వ్యయంలో రాష్ట్రం కూడా కొంత భరించాలని కోరింది. దీంతో రూ. వెయ్యి కోట్లు వెచ్చించేందుకు రాష్ట్రం సమ్మతించినట్లు తాజాగా తెలిసింది. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి భారమైనా.. ఓఆర్ఆర్ భవిష్యత్ దృష్ట్యా అంగీకరించింది. 70 మీటర్ల వెడల్పుతో 189.4 కి.మీ. మేర ఆరు వరుసలతో ఓఆర్ఆర్ నిర్మాణానికి కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ (మోర్త్) ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ గత డిసెంబరు 20న ఆమోదం తెలిపింది. భవిష్యత్‌లో ఓఆర్ఆర్ విస్తరణ, ఇతరాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పుడే 150 మీటర్ల వెడల్పుతో భూసేకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం మార్చి 1న కేంద్రానికి లేఖ రాసింది. మార్చి 5న సీఎం చంద్రబాబు దిల్లీలో కేంద్ర మంత్రి గడ్కరీతో భేటీ అయినప్పుడూ దీని గురించి వివరించారు. దీంతో 140 మీటర్ల వెడల్పుతో భూసేకరణకు గడ్కరీ సమ్మతించారు.

రూ.వెయ్యి కోట్ల మెలిక

తొలుత ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఆమోదించినట్లు 70 మీటర్ల వెడల్పు కాకుండా, అదనంగా మరో 70 మీటర్లు కలిపి భూసేకరణ చేస్తే.. అందుకయ్యే ఖర్చులో కొంత భరించాలని కేంద్ర మంత్రి కోరారు. చివరకు రూ.వెయ్యి కోట్లు రాష్ట్రం వెచ్చించేందుకు సీఎం అంగీకరించారు. దీంతో 140 మీటర్ల వెడల్పుతో ఓఆర్ఆర్‌కు ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఆమోదం తెలపనుంది.

3,400 హెక్టార్లు అవసరం

ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఎలైన్‌మెంట్‌కు మొదట ఆమోదం తెలిపినప్పుడు.. మొత్తంగా రూ.16,310 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు.

■ ఇందులో 1,702 హెక్టార్లను సేకరించేందుకు రూ. 2,665 కోట్లు ఖర్చవుతుందని లెక్కించారు.

■ 140 మీటర్ల వెడల్పుతో చేపడితే.. సుమారు 3,400 హెక్టార్లు అవసరమవుతుంది. వ్యయం రూ.5,200 కోట్ల వరకు పెరుగుతుంది. దీనిలో రూ.వెయ్యి కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించాల్సి ఉంటుంది.

■ ఓఆర్ఆర్ నిర్మాణం నేపథ్యంలో విజయవాడ తూర్పు బైపాస్ ప్రతిపాదనను పక్కనపెట్టారు. అయితే రాజధాని ప్రాంతాన్ని ఓఆర్ఆర్‌తో అనుసంధానించేందుకు రెండు చోట్ల లింక్ రోడ్లు (స్పర్ రోడ్స్) నిర్మాణానికి ఎలైన్‌మెంట్ కమిటీ ఆమోదం తెలిపింది.

■ గొల్లపూడి మీదుగా వచ్చే విజయవాడ పశ్చిమ బైపాస్. . కోల్‌కతా- చెన్నై జాతీయ రహదారిలో కాజా వద్ద కలుస్తుంది. అక్కడి నుంచి కొత్త లింక్ రోడ్ మొదలై 17.5 కి.మీ. ప్రయాణించి ఓఆర్ఆర్‌లో మంగళగిరి- తెనాలి రోడ్డు క్రాస్ అయ్యే చోట కలుస్తుంది. ఈ లింక్ రోడ్‌ను ఆరు వరుసలుగా నిర్మించాలని ప్రతిపాదించారు.


■ మరో లింక్ రోడ్ కోల్‌కతా- చెన్నై హైవేలోనే గుంటూరు శివారులోని బుడంపాడు దగ్గర మొదలై 5.2 కి.మీ. ప్రయాణించి నారాకోడూరు సమీపంలో ఓఆర్ఆర్‌లో కలుస్తుంది. దీనిని నాలుగు వరుసలతో నిర్మించేలా ప్రతిపాదించారు.

రాష్ట్ర రహదారులన్నీ ఇక డబుల్ రోడ్లు

విస్తరణకు ప్రభుత్వం ప్రణాళిక

ఈనాడు, అమరావతి: రాష్ట్ర రహదారుల్లో ఇంకా ఒక వరుసతోనే ఉన్నవాటిని విస్తరించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఇకపై ఆర్‌అండ్‌బీలోని ప్రతి రాష్ట్ర రహదారిని రెండు వరుసలు (డబుల్ రోడ్లు)గా ఉండేలా చూడనుంది. దీనికయ్యే వ్యయాన్ని 16వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వెచ్చించాలని భావిస్తోంది. ఇందుకోసం ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్‌కు ప్రతిపాదనలు కూడా అందజేసింది. రాష్ట్రంలో ఆర్‌అండ్‌బీ రహదారులు 12,653 కి.మీ. మేర ఉన్నాయి. వీటిలో ఇంకా 4,450 కి.మీ.రోడ్లు ఏక వరుస (3.75 మీటర్ల వెడల్పు) లేదా మధ్యస్థంగా (5.5 మీటర్ల వెడల్పుతో) ఉన్నాయి. వీటిని కూడా రెండు వరుసలుగా (7 మీటర్ల వెడల్పు) చేయనున్నారు. ఇందుకోసం మొత్తం రూ.17,800 కోట్లు వ్యయమవుతుందని ఆర్‌అండ్‌బీ ఇంజినీర్లు అంచనా వేశారు.

ఇదీ సంగతి!



చల్లని కబురు

27న కేరళను తాకనున్న నైరుతి రుతుపవనాలు

కాస్త ముందుగానే ఆగమనం

ఈనాడు, విశాఖపట్నం: ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలకు చల్లటి కబురు అందింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందుగానే ప్రవేశించనున్నట్లు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు పలకరిస్తుంటాయి. ఈ సారి మాత్రం మే 27 నాటికే కేరళను తాకే అవకాశం ఉందని ఐఎండీ శనివారం ప్రకటించింది. గత ఏడాది మే 30న, 2023లో జూన్ 8న, 2022లో మే 29న రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాయి. ఈ సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. మే 13 నాటికి బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరిస్తాయని ఆ తర్వాత పరిస్థితులన్నీ అనుకూలిస్తే ముందుగా కేరళను తాకుతాయని వాతావరణ నిపుణులు భావిస్తున్నారు.

అధిక ఉష్ణోగ్రతలు: రానున్న 24 గంటల్లో రాష్ట్రంలోని పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలకు అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. పగటి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతాయని పేర్కొంది.



(c) eenadu



ఎంఎస్ఎంఈ పార్కు పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ఎంఎస్ఎంఈ పార్కుకు 'భారత్ సిందూర్'గా నామకరణం

- పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరు గ్రామీణం, న్యూస్‌టుడే: భవిష్యత్తు తరాలకు గుర్తుండిపోయేలా ఎంఎస్ఎంఈ పార్కుకు 'భారత్ సిందూర్' అని పేరు పెట్టినట్లు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ మండలం ఆమంచర్ల వద్ద ఏర్పాటు కానున్న ఎంఎస్ఎంఈ పార్కు పనులకు ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. "ఆమంచర్లలో 60 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న భారత్ సిందూర్ ఎంఎస్ఎంఈ పార్కుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలతో శంకుస్థాపన చేశాం. పరిశ్రమల ఏర్పాటుకు పార్కు సిద్ధంగా ఉంది. భవిష్యత్తులో ఇంకా విస్తరిస్తాం. ఈ పార్కు ద్వారా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వందల మందికి ఉపాధి లభిస్తుంది" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మేయర్ భానుశ్రీ, ఏపీఐఐసీ అధికారులు పాల్గొన్నారు.

జాతీయ రక్షణ నిధికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు నెల వేతనం విరాళం

ఈనాడు, అమరావతి: రాష్ట్ర శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు తన ఒక నెల వేతనాన్ని విరాళంగా శనివారం ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా జాతీయ రక్షణ నిధి (ఎన్‌డీఎఫ్)కి జమ చేశారు. 'ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు మన దేశ సైనికులు ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలు ప్రతి భారతీయుడికీ గర్వకారణం. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న వీర జవాన్లకు నా వంతు సంఘీభావంగా నెల వేతనాన్ని అందించాను. వారు చేస్తున్న కృషి దేశ ప్రజలందరిలో జాతీయభావనను పెంపొందిస్తోంది' అని స్పీకర్ తెలిపారు.

EDUCATION
★Admission Guidelines MBBS, BVSC, BAMS, Engineering ✆ 9581739998

AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)
54-15-1, Venkateswara Nagar, Ring Road, Vijayawada, NTR Dist, A.P-520008.
Email: ccdmc.amaravati@gmail.com CIN Number : U93000AP2015SGC105535

EMPLOYMENT NOTIFICATION Date:10-05-2025

ADCL invites applications from qualified and experienced professionals for various contractual positions. Interested candidates are requested to E-mail their updated resumes to recruitment.adcl@gmail.com on or before May 22, 2025 (by 17:30 Hrs).
For detailed job descriptions and eligibility criteria, please visit our website : www.adcl.in

Sd/- Competent Authority

కమ్మ జన సేవా సమితి
(గ్రామీణ విద్యార్థినుల వసతి గృహములు)
కుందుల రోడ్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు-6

2025-2026 విద్యా సంవత్సరం వసతి గృహం ప్రవేశం కొరకు
దరఖాస్తులు ఇచ్చి, స్వీకరించు తేదీలు : 15-05-2025 నుండి 29-05-2025 వరకు
ఎంపికైన విద్యార్థినుల లిస్టు ప్రకటించు తేది : 31-05-2025
మరియు ఫీజు చెల్లించు తేది : 31-05-2025 నుండి
విద్యార్థునులు అప్లికేషన్‌లు మరియు ఎంపికైన విద్యార్థినుల లిస్ట్ వెబ్‌సైట్ "www.kammajanasevasamithi.com" మరియు కార్యాలయం నుండి పొందవచ్చును.
ఏదైనా సందేహాలు ఉన్నయెడల కార్యాలయం నెంబర్లుకు ఫోన్ చేయగలరు.
ఫోన్ నెంబర్లు: 0863-2260666, 2355471.
సామినేని కోటేశ్వరరావు, అధ్యక్షులు

KALYANI ADS

పోలీసు విధుల్ని అడ్డుకున్న విడదల రజిని

- ఆమె అనుచరుడు శ్రీకాంత్‌రెడ్డిపై మోసం కేసు
- మాజీ మంత్రితోపాటు కారులో వస్తుండగా అడ్డుకున్న పోలీసులు
- శ్రీకాంత్ కారులో లేడంటూ రజిని బుకాయింపు
- ఎట్టకేలకు అరెస్టు



శ్రీకాంత్‌రెడ్డి

ఈనాడు డిజిటల్ - నరసరావుపేట, న్యూస్‌టుడే - చిలకలూరిపేట గ్రామీణ: కోడిగుడ్ల సరఫరా కాంట్రాక్టు ఇప్పిస్తానంటూ డబ్బులు తీసుకుని మోసగించిన కేసులో వైకాపా నాయకుడు, మాజీ మంత్రి విడదల రజిని వ్యక్తిగత సహాయకుడు మానుకొండ శ్రీకాంత్‌రెడ్డిని పల్నాడు జిల్లా చిలకలూరిపేట గ్రామీణ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రజిని పోలీసు విధులకు తీవ్ర ఆటంకం కలిగించారు. శ్రీకాంత్ అరెస్టును అడ్డుకోవడానికి విశ్వప్రయత్నాలు చేశారు. తన కారులోనే స్టేషన్‌కు తీసుకొచ్చి అప్పగిస్తానని పట్టుబట్టారు.



సీఐ సుబ్బానాయుడుతో మాజీ మంత్రి రజిని వాగ్వాదం

మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వ పాఠశాలలకు కోడిగుడ్ల సరఫరా చేసే ఏజెన్సీ ఇప్పిస్తానని విడదల రజిని ప్రధాన అనుచరుడు శ్రీకాంత్‌రెడ్డి వైకాపా హయాంలో తన దగ్గర రూ.28 లక్షలు తీసుకుని, మోసగించాడని చిలకలూరిపేటకు చెందిన మున్నంగి రత్నారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. 41ఏ నోటీసులిచ్చి స్టేషన్‌కు పిలిచినా రాకుండా పరారయ్యాడంటూ పోలీసులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం నాదెండ్ల మండలం జంగాలపల్లిలో వైకాపా కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించడానికి మాజీ మంత్రి విడదల రజిని వస్తున్నారని, అదే కారులో శ్రీకాంత్‌రెడ్డి ఉన్నాడని పోలీసులకు సమాచారం అందింది.

సీఐ గారూ ఏంటిది?

చిలకలూరిపేట రూరల్ సీఐ సుబ్బానాయుడు, ఎస్సై పుల్లారావు జంగాలపల్లి వెళ్లారు. మోసం కేసులో నిందితుడిగా ఉన్న శ్రీకాంత్‌రెడ్డిని తమకు అప్పగించాలని విడదల రజినిని కోరారు. శ్రీకాంత్ కారులో లేడని ఆమె సమాధానమిచ్చారు. ఉన్నాడో లేడో చూస్తామని సీఐ చెప్పగా కుదరదంటూ అడ్డుకున్నారు. మీరు పక్కకు వెళ్లండి.. కారులో లేకపోతే వెళ్లిపోతామని చెప్పినా ఆమె వినలేదు. 'సీఐ గారు ఏంటిది' అంటూ రజిని పోలీసుల్ని పదేపదే అడ్డుకోవడంతో వాగ్వాదం జరిగింది. శ్రీకాంత్‌రెడ్డిని అప్పగించేది లేదని వాదించారు. తన కారులోనే తీసుకొస్తానని వాదించడంతో చేసేది లేక యడ్లపాడు వరకు రజిని కారులోనే శ్రీకాంత్‌రెడ్డిని అనుమతించారు. యడ్లపాడు స్టేషన్‌లో శ్రీకాంత్‌రెడ్డిని పోలీసులకు అప్పగించి రజిని వెళ్లిపోయారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నరసరావుపేట వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో నమోదయిన కేసులో శ్రీకాంత్‌రెడ్డి ఏ2గా ఉన్నారు. ఆ కేసులో ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు.

లాభాలు కాసే సముద్ర నాచు!

- రాష్ట్రంలోని తీర ప్రాంతాలు 'సీ వీడ్' పెంపకానికి అనుకూలం
- ఎకరాకు రూ.35-40 వేల వరకు లాభం
- 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో శాస్త్రవేత్త సతీష్



డా.సతీష్

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్: పోషకాల నిధి.. సముద్రపు నాచు (సీ వీడ్) పెంపకంపై ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు దృష్టి సారించాయి. క్షేత్రస్థాయిలో ఉత్పత్తి, ప్రయోగాలు చేపడుతున్నాయి. దీన్ని ఆహారం, ఔషధాలు, సౌందర్య ఉత్పత్తుల తయారీలో వినియోగిస్తున్నారు. రాష్ట్రంలోని తీరప్రాంతాల్లో ఈ సాగుకు విస్తృత అవకాశాలున్నాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో వీటి పెంపకానికి ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు తమిళనాడు మండపంలోని మెరైన్ ఆల్గల్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ లక్కాకుల ఇక్కడి తీర ప్రాంతాల్లో ఇటీవల పర్యటించారు. 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో ఆయన పలు అంశాలు వివరించారు.

మూడు రకాలు ఎక్కువగా..: తమిళనాడులోని మెరైన్ ఆల్గల్ రీసెర్చ్ స్టేషన్‌లో సముద్ర నాచు సాగుపై విస్తృతంగా పరిశోధనలు సాగుతున్నాయి. కేంద్ర ఉప్పు, సముద్ర రసాయనాల కేంద్ర పరిశోధన సంస్థ (సీఎస్ఎంసీఆర్ఐ) ఆధ్వర్యంలో మేం పనిచేస్తున్నాం. తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల్లో కపా ఫైకస్ అల్వారేజీ, గ్రాసులేరియా ఏడోలీసీ, గ్రాసులేరియా సాలికోర్నియా రకాలు ఎక్కువగా సాగు చేస్తున్నారు. వీటిని ఎకరా విస్తీర్ణంలో సముద్రపు నీటిలో పెంచడం ద్వారా రూ.35 వేల నుంచి రూ.40 వేల వరకు లాభం పొందుతున్నారు. తమిళనాడులో మూడు జిల్లాల పరిధిలో మూణ్నాలుగు వేల మంది రైతులు ఈ సాగులో నిమగ్నమయ్యారు.



సముద్ర నాచు

ఉత్పత్తులు తయారు చేయొచ్చు: అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో సముద్రపు మొక్కల పెంపకానికి అనువైన ప్రాంతాలను పరిశీలించి, 10 ఎంపిక చేశాం. తుది నివేదికను కలెక్టర్‌కు అందజేస్తాం. సముద్ర నాచు పెంపకం చేపట్టే వారే సొంతంగా వాటి నుంచి విలువైన ఉత్పత్తులు తయారు చేయొచ్చు. ఈ దిశగా వారికి శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. రైతులు ఆయా ఉత్పత్తులను పంటల సాగులో వినియోగిస్తే రసాయన ఎరువుల వాడకం 30 శాతం వరకు తగ్గుతుంది.

రెండు నెలల్లో కోతకు: సముద్ర నాచు సాగుచేసే నీటిలో ఉప్పు శాతం 25 నుంచి 30 శాతం వరకు ఉండాలి. కనీసం 4 అడుగుల లోతు ఉండి, నీరు కదులుతూ ఉండేలా చూసుకోవాలి. సముద్రంలో వెదురు గడలతో తయారు చేసిన అమరికపై సాగు చేసేవిధంగా శిక్షణ ఇస్తాం. ఇది పూర్తిగా ప్రకృతి సేద్యం. 45 నుంచి 60 రోజుల్లో పంట కోతకు వస్తుంది. 50 కిలోల మొక్కలు నాటితే 180 నుంచి 200 కిలోల వరకు దిగుబడి వస్తుంది. 3/3 చ.మీ. విస్తీర్ణంలో 50 కిలోలు నాటొచ్చు. కిలో రూ.25 వరకు పలుకుతుంది. కంపెనీల ప్రతినిధులు రైతులతో ఒప్పందం కుదుర్చుకుని కొనుగోలు చేస్తారు.

కర్రెగుట్టల్లోంచి బెటాలియన్లకు తరలిన బలగాలు

ఈనాడు, మహబూబాబాద్, న్యూస్‌టుడే, వెంకటాపురం(ములుగు): తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు కర్రెగుట్టల్లో మావోయిస్టులపై కూంబింగ్ జరుపుతున్న బలగాల్లోని కొన్ని బలగాలు అటవీ ప్రాంతాన్ని వీడాయి. నక్సల్స్ స్థావరాల అన్వేషణ కోసం 288 చ.కి.మీ. పరిధిలో విస్తరించి ఉన్న ఈ అడవుల్లో కేంద్రం ఆపరేషన్ కగార్‌ను చేపట్టింది. అందుకు కేంద్ర పారామిలిటరీ, సీఆర్పీఎఫ్, కోబ్రాతో పాటు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఎస్‌టీఎఫ్, డీఆర్జీ, బస్తర్ ఫైటర్స్‌కు చెందిన సుమారు 25 వేల మంది రంగంలోకి దిగారు. అయితే, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో తమ కార్యాలయాల్లో రిపోర్టు చేయాలంటూ ఉన్నతాధికారులు సీఆర్పీఎఫ్, కోబ్రా బెటాలియన్లకు చెందిన 10 వేల మందిని ఆదేశించారు. దీంతో ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాల పరిధిలో అన్వేషణ చేపట్టిన బలగాలు శనివారం వాహనాల్లో తమ బెటాలియన్లకు బయలుదేరాయి. మిగిలిన బలగాలు ఛత్తీస్‌గఢ్ వైపు కూంబింగ్ కొనసాగిస్తున్నాయి.

'హేతుబద్ధీకరణకు ఏప్రిల్ వరకు ఉండే విద్యార్థుల సంఖ్య తీసుకోవాలి'

ఈనాడు, అమరావతి: ఉపాధ్యాయ పోస్టుల హేతుబద్ధీకరణకు ఏప్రిల్ వరకు ఉండే విద్యార్థుల సంఖ్యను తీసుకోవాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్(ఎన్‌టీఏ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండూరు శ్రీనివాసరావు, బొనిగల హైమారావు ప్రభుత్వాన్ని కోరారు. ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:40గా తీసుకోవాలని, గత మార్చిలో జరిగిన పదోతరగతి పరీక్షల నిర్వహణ నిధులు విడుదల చేయాలని శనివారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ పదోన్నతులు కల్పించాలని అన్నారు.



మీ భవిష్యత్తును నిర్దేశించేది అదే..

1.ఇతరులు మాట్లాడటానికి భయపడుతున్నప్పుడు మీరు గళం విప్పుతారా? 2.వైఫల్యం ఎదురైనప్పుడు మీరు బాధ్యత తీసుకుంటారా లేక ఇతరుల మీద నింద వేయడానికి ప్రయత్నిస్తారా? 3.మీరు ఇతరులను అనుసరిస్తూ గుంపులో ఒకరిగా మిగిలిపోతారా లేక మీకంటూ ప్రత్యేకత ఉండాలనుకుంటారా?. ఈ ప్రశ్నలకు మీరిచ్చే సమాధానాలు మీ వైఖరిని తెలియజేస్తాయి. అదే మీ భవిష్యత్తును నిర్దేశిస్తుంది.

– క్రెయిగ్, కాన్ఫిడెన్స్ కోచ్

గ్రహం అనుగ్రహం

11-5-2025 ఆదివారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం; ఉత్తరాయణం; వసంత రుతువు, వైశాఖ మాసం, శుక్లపక్షం
చతుర్దశి: రా. 7-00 తదుపరి పూర్ణిమ
స్వాతి: తె. 5-27 తదుపరి విశాఖ
వర్జ్యం: ఉ. 9-03 నుంచి 10-49 వరకు
అమృత ఘడియలు: రా. 7-41 నుంచి 9-28 వరకు
దుర్ముహూర్తం: సా. 4-36 నుంచి 5-27 వరకు
రాహుకాలం: సా. 4-30 నుంచి 6-00 వరకు
సూర్యోదయం: ఉ.5.34; సూర్యాస్తమయం: సా.6.18
నృసింహజయంతి, నిజకర్తరీ, కృత్తికకార్తె

ఎండాకాలం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
రాజమహేంద్రవరం	41.5	26.0
నిజామాబాద్	41.0	28.7
నెల్లూరు	40.1	28.5
కడప	40.0	29.0
విజయనగరం	40.0	26.0
ఆదిలాబాద్	39.8	28.2
అనంతపురం	39.7	27.0
కర్నూలు	39.5	28.7
విజయవాడ	39.4	27.4
తిరుపతి	39.4	26.0
ఖమ్మం	39.4	26.0
తాడేపల్లిగూడెం	39.2	28.1
గుంటూరు	39.0	29.0
మహబూబ్‌నగర్	39.0	27.6
హైదరాబాద్	38.2	23.1
ఒంగోలు	37.5	28.9
విశాఖపట్నం	37.0	27.2
నరసాపురం	36.2	26.9
శ్రీకాకుళం	36.0	26.0



చరిత్రకు చెదలు దులిపి.. ఆధునికతకు తెరలేపి





అగ్మెంటెడ్ రియాలిటీ ద్వారా చిత్రం, విగ్రహాలపై సెల్, ట్యాబ్ ఉంచి వాటి వివరాలు తెలుసుకోవచ్చిలా..



ఇంటరాక్టివ్ డిజిటల్ డిస్‌ప్లే ప్యానెల్‌లో ఒకేసారి ఏడుగురు ఏ వస్తువు గురించైనా తాకి తెలుసుకోవచ్చు



ఇంటరాక్టివ్ డిజిటల్ కియోస్కుల సాయంతో వివరాలు తెలిసేలా ఏర్పాటు



విజయనగర రాజులు ఉపయోగించిన బంగారు నాణేలు

ఆది మానవుడి జీవనం.. వారు వినియోగించిన రాతి ఆయుధాలు.. విజయనగర రాజుల కాలంనాటి బంగారు నాణేలు.. రాతి నిర్మాణాల నుంచి శవపేటికల వరకు.. మౌర్యుల కాలం బ్రాహ్మీ లిపి నుంచి ప్రస్తుత అక్షరమాల రూపాంతరం వరకు.. ఆసక్తికరమైన చరిత్రను భావితరాలకు అందించే వేదిక విజయవాడ బందర్ రోడ్డులోని బాపూ మ్యూజియం. ఇక్కడికొచ్చే సందర్శకులకు అలనాటి విశేషాలను విశదీకరించేందుకు అత్యాధునిక సాంకేతికత వినియోగిస్తున్నారు. అగ్మెంటెడ్ రియాలిటీ ఆఫ్ ఇంటరాక్టివ్ డిజిటల్ ప్యానెళ్లు, కియోస్కులు, వర్చువల్ రియాలిటీ గాగుల్స్, సౌండ్-లైట్ షో, ప్రొజెక్షన్ మ్యాపింగ్ తదితర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. సెల్‌ఫోన్ ప్లేస్టోర్‌లో బాపూ మ్యూజియం యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే ఇక్కడున్న వస్తువులు, విగ్రహాల గురించి పూర్తి సమాచారం వీడియోల రూపంలో ప్రత్యక్షమవుతుంది. ఇక్కడి విశేషాలను భారీ తెరపై ప్రొజెక్టర్‌తో ప్రసారం చేయడం నుంచి ఏకంగా మ్యూజియం పైనే వేసేంత వరకు ఏర్పాట్లు చేశారు. అన్ని హంగులూ ఉన్నా.. వాటిగురించి ప్రచారం లేకపోవడంతో ఈ మ్యూజియానికి సందర్శకులు తక్కువ సంఖ్యలో వస్తున్నారు. ఈ మ్యూజియాన్ని పర్యాటకుల సందర్శన కేంద్రంగా, విద్యార్థులకు చరిత్ర దర్శినిగా తీర్చిదిద్దే విషయంలో పర్యాటక శాఖ పూర్తిస్థాయిలో దృష్టి సారించలేదు. హైదరాబాద్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియం తరహాలో విజయవాడ నడిబొడ్డున ఎన్టీఆర్ కలెక్టరేట్ పక్కనే ఉన్న ఈ బాపూ మ్యూజియానికి ప్రచారం కల్పించి, అభివృద్ధిలోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

– ఈనాడు, అమరావతి



మ్యూజియం లోపల ఉంచిన లోహ, పింగాణీ, రాతి విగ్రహాలు, వస్తువులు



క్రీ.పూ.1000–క్రీ.శ.300 సంవత్సరాల కిందట కాల్చిన మట్టితో చేసిన 12 కాళ్ల శవపేటిక.. బృహత్ శిలాయుగంలో చనిపోయిన వ్యక్తులను ఖననం చేయడానికి ఉపయోగించేవారు.



ఆదిమ మానవులు ఉపయోగించిన రాతి ఆయుధాలు



తెలుగు అక్షరాల లిపి ఎలా మార్పు చెందిందో తెలుపుతున్న పత్రం



మ్యూజియంలో తక్కువ సంఖ్యలో సందర్శకులు

కాల్పుల విరమణ.. గంటల్లోనే పాక్ ఉల్లంఘన



హరియాణాలోని సిర్సాలో పొలాల్లో పడిన రాకెట్ శకలం

(మొదటి పేజీ తరువాయి)

కూడా కాల్పుల విరమణను ధ్రువీకరించారు. తాము ఎల్లప్పుడూ ఈ ప్రాంతంలో శాంతి, భద్రతను కోరుకుంటామని స్పష్టంచేశారు. కాల్పుల విరమణ అమల్లోకి రాగానే సరిహద్దులోని చాలా ప్రాంతాల్లో బ్లాకౌట్ ఎత్తేశారు.

కొద్ది గంటల్లోనే మళ్లీ..

శనివారం రాత్రి మళ్లీ కలకలం రేగింది. జమ్మూ కశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో పాకిస్థాన్ డ్రోన్లు కనిపించాయి. దీంతో గగనతల రక్షణ వ్యవస్థల్ని ఉపయోగించి, వాటిని కూల్చేశారు. శ్రీనగర్‌లో పలుచోట్ల పేలుళ్లు చోటుచేసుకున్నాయి. అఖ్నూర్, పింజార్, బారాముల్లా, అనంతనాగ్, బట్వారాలలో పాక్ డ్రోన్లను సైన్యం కూల్చేసింది. కాల్పులేమీ జరగలేదు. కాల్పుల విరమణ అమల్లోకి వచ్చాకా శ్రీనగర్‌లో పేలుడు శబ్దాలు వినిపించడంపట్ల ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. పాక్ చర్యను తీవ్రంగా ఖండించారు. పాక్ ఉల్లంఘనను కేంద్ర ప్రభుత్వం ధ్రువీకరించింది. ఇది అత్యంత దుర్మార్గమని మండిపడింది. దీనికి పూర్తిగా పాక్‌దే బాధ్యత అని, మన సైన్యం బాధ్యతాయుతంగా స్పందిస్తూ జవాబిస్తోందని పేర్కొంది. పాక్ కూడా పరిస్థితిని సమీక్షించి తగిన తీవ్రతతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికింది. ఇలాంటివాటిని బలంగా తిప్పికొట్టాలని మన సైన్యాన్ని ఆదేశించినట్లు తెలిపింది.

బ్లాకౌట్ ఎత్తివేత.. మళ్లీ విధింపు

కాల్పుల విరమణ ప్రకటన రాగానే పంజాబ్‌లో బ్లాకౌట్‌ను అధికారులు ఎత్తేశారు. ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘించినట్లు వార్తలు రాగానే దానిని తిరిగి విధించారు. గుజరాత్, కశ్మీర్, రాజస్థాన్‌లలో బ్లాకౌట్‌ను కొనసాగిస్తున్నారు. గుజరాత్‌లోని కచ్‌లోనూ డ్రోన్లు కనిపించాయి. కశ్మీర్‌లోని నగ్రోటా వద్ద చొరబాట్లకు జరిగిన యత్నాన్ని కాల్పులతో సైన్యం వమ్ము చేసింది.



భారత్ దాడిలో సరిహద్దు అవతల పాకిస్థాన్ భూభాగంలో పేలిపోతున్న ఉగ్రవాదుల లాంచ్‌ప్యాడ్

పాక్ సైనిక శిబిరం ధ్వంసం

● జమ్మూలోని నియంత్రణ రేఖకు ఆవలివైపు పాక్ సైనిక శిబిరాన్ని భారత దళాలు ధ్వంసం చేశాయి. సరిహద్దులు దాటేందుకు ఉగ్రవాదులు దీనిని లాంచ్‌ప్యాడ్‌గా వాడుకుంటున్నారు. దీంతోపాటు ట్యూబ్ డ్రోన్లను భారత్‌పై ప్రయోగించడానికి వీలుగా ఇక్కడ లాంచ్‌ప్యాడ్ ఉంది. దానిని కూడా భద్రతా దళాలు ధ్వంసం చేశాయి.

● భారత్ దాడులను పాక్ సైన్యం అధికార ప్రతినిధి షరీఫ్ చౌధరి ధ్రువీకరించారు. తాము వాటిని అడ్డుకున్నామని తెలిపారు. భారత్ దాడుల తీవ్రతను పెంచడంతో ప్రతీకార దాడులకు 'బున్‌యాన్ అల్ మార్సోస్' (ఇనుప గోడ) పేరుతో ఎదురుదాడి చేస్తున్నట్లు పాక్ తెలిపింది. మధ్యశ్రేణి ఫతే-1 క్షిపణుల్ని ఉపయోగిస్తున్నట్లు వెల్లడించింది.

పాక్ డ్రోన్లు, క్షిపణుల కూల్చివేత

పాక్ కవ్వింపు చర్యలను శనివారం భారత్ విజయవంతంగా అడ్డుకుంది. డ్రోన్లు, దీర్ఘశ్రేణి ఆయుధాలు, ఫైటర్ జెట్లతో జమ్మూ, పంజాబ్‌లలోని పౌర ఆవాసాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులకు ఆ దేశం ప్రయత్నించింది. మొత్తం 26 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుంది. శ్రీనగర్, అవంతీపొరా, ఉధంపుర్‌లలోని వైమానిక స్థావరాల సమీపంలో మెడికేర్ సెంటర్, పాఠశాలలక్ష్యంగా దాడులు చేసింది. అర్ధరాత్రి దాటాక 1.40 గంటలకు పలు హైస్పీడ్ క్షిపణులతో పంజాబ్‌లోని వైమానిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. ఈ దాడుల్లో మన స్థావరాల సమీపంలో స్వల్పనష్టం వాటిల్లిందని కర్నల్ సోఫియా ఖురేషీ తెలిపారు. అన్ని దాడులనూ విజయవంతంగా తిప్పికొట్టామని స్పష్టం చేశారు.

దాయాది ప్రకటనలు పచ్చి అబద్ధం

ఉధంపుర్, పఠాన్‌కోట్, ఆదంపుర్, భుజ్ వైమానిక స్థావరాలపై పాక్ దాడుల కారణంగా స్వల్ప నష్టం జరిగిందని వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ తెలిపారు. ఆదంపుర్‌లోని ఎస్-400 రక్షణ వ్యవస్థను, సూరత్‌గఢ్, సిర్సా వైమానిక స్థావరాలను, నగ్రోటాలోని బ్రహ్మోస్ స్థావరాన్ని, దేహ్రాంగ్యారీలోని ఆయుధ సామగ్రిని, చండీగఢ్‌లోని మందుగుండు డిపోను ధ్వంసం చేశామని పాక్ చేసిన ప్రకటనలు పచ్చి అబద్ధమని స్పష్టంచేశారు. పంజాబ్, రాజస్థాన్‌లలో చెక్కుచెదరకుండా ఉన్న వైమానిక స్థావరాల తాజా చిత్రాలను ఆమె మీడియా సమావేశంలో ప్రదర్శించారు.

● శ్రీనగర్, పఠాన్‌కోట్ ప్రాంతాల్లో శనివారం ఉదయం భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించాయని స్థానికులు పేర్కొన్నారు. దాల్ సరస్సులో క్షిపణి లాంటి వస్తువు పడింది. దీంతో భద్రతా బలగాలు, బాంబు నిర్వీర్య దళాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. జమ్మూలోని శంభూ ఆలయం సమీపంలోనూ పాక్ క్షిపణి శకలాలు దొరికాయి.

అదనపు డిప్యూటీ కమిషనర్ మృతి

పాక్ ఫిరంగి గుళ్ల దాడుల్లో ఏడుగురు మరణించారు. 8 మంది బీఎస్ఎఫ్ జవాన్లు సహా పలువురు గాయపడ్డారు. చనిపోయిన వారిలో జమ్మూకశ్మీర్ అధికారి ఒకరు, బీఎస్ఎఫ్ ఎస్సై ఒకరు ఉన్నారు. పాక్ శతఘ్ని రాజౌరీలోని ఓ ఇంటిపై పడింది. ఈ దాడిలో అదనపు డిప్యూటీ కమిషనర్ రాజ్‌కుమార్ థాపా మరణించారు. ఆయన సహచరులిద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఆర్ఎస్ పురాలో జరిగిన ఘటనలో బీఎస్ఎఫ్ ఎస్సై మహమ్మద్ ఇంతియాజ్ అసువులు బాశారు. రాజౌరీలోని పారిశ్రామిక ప్రాంతంలో జరిగిన మరో ఘటనలో రెండేళ్ల చిన్నారి సహా ఇద్దరు చనిపోయారు. పూంఛ్ జిల్లాలో పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో సుబేదార్ పవన్‌కుమార్, 55 ఏళ్ల మరో మహిళ మరణించారు. ఆర్ఎస్ పురా సెక్టార్‌లో మరో వ్యక్తి చనిపోయారు.

● నియంత్రణరేఖ వెంట ఉండే 1.10 లక్షల మంది సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు.

ప్రధాని ఉన్నతస్థాయి సమావేశం

ప్రధాని మోదీ శనివారం అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఇందులో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్, త్రివిధ దళాల అధిపతులు, త్రిదళాధిపతి అనిల్ చౌహాన్ పాల్గొన్నారు.

● భవిష్యత్తులో జరిగే ఎలాంటి ఉగ్రదాడినైనా యుద్ధ కవ్వింపుగానే భావిస్తామని భారత్ స్పష్టం చేసింది. దానికి ప్రతిగా దీటుగా స్పందిస్తామని పేర్కొంది.

● పాక్ విమానాశ్రయాల ప్రాధికార సంస్థ శనివారం తెల్లవారుజామున 3.15 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు తన గగనతలాన్ని మూసివేసింది. సాయంత్రం కాల్పుల విరమణ తర్వాత తెరిచినట్లు ప్రకటించింది.

● సరిహద్దులకు సమీపంలోని 32 విమానాశ్రయాలను భారత్ మూసివేసింది.

ఆపరేషన్ సిందూర్... పాక్‌కు మరచిపోలేని పాఠం

● సైన్యానికి కృతజ్ఞతలు చెప్పడం మన బాధ్యత
● ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్



ఈనాడు డిజిటల్, అమరావతి: ఉగ్రవాదానికి పుట్టిల్లు అయిన పాక్‌కు బలమైన, ఎప్పటికీ మరచిపోలేని పాఠాన్ని ఆపరేషన్ సిందూర్ నేర్పిందని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. అసమాన పోరాటం చేసిన మన సైన్యానికి కృతజ్ఞతలు చెప్పడం అందరి బాధ్యత అని శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్‌తో మన దేశ శక్తిసామర్థ్యాలను చాటి చెప్పగలిగాం. దేశానికి బలమైన నాయకత్వం ఉంటే ప్రజలకు ఎంతటి మనోధైర్యం కలుగుతుందో, అందరం ఏకతాటిపై ఎలా నిలుస్తామో ప్రధాని మోదీ మరోసారి నిరూపించారు. పహల్గాంలో పర్యాటకులను చంపిన ఉగ్రవాదులు పాక్ ప్రాయోజితమే. ఇకపై ఉగ్రదాడిని యుద్ధంగానే పరిగణిస్తామని కేంద్రం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాం' అని పవన్‌కల్యాణ్ అన్నారు.

యుద్ధం ముగిసిందనుకోవద్దు: 'మన సైన్యం ఎల్లవేళలా అప్రమత్తతతో ఉంటుంది. సరిహద్దులో పహారా కాస్తూ మనల్ని రక్షిస్తుంది. యుద్ధం ముగిసిందని అనుకోవద్దు. నిత్యం అప్రమత్తతతో ఉండాలి. అంతర్గత భద్రత పట్ల జాగరూకతతో వ్యవహరిస్తూ.. ఏ దశలోనూ అశాంతికి తావిచ్చే ఘటనలు చోటుచేసుకోకుండా చూడాలి. దేశ సమగ్రత విషయంలో అందరం ఏకతాటిపై నిలవాలి' అని పవన్‌కల్యాణ్ స్పష్టంచేశారు. 'అనుకున్న విధంగానే షష్ఠ షణ్ముఖ క్షేత్రాలు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పుణ్యక్షేత్రాల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు మంగళవారం పూజాదికాలు నిర్వహిస్తారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైన్యం సాధించిన విజయానికి సంబంధించి భగవంతునికి మొక్కులు చెల్లించుకుంటారు' అని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఏపీ భవన్‌కు చేరిన 91 మంది రాష్ట్ర విద్యార్థులు



దిల్లీలోని ఏపీ భవన్‌కు వచ్చిన రాష్ట్ర విద్యార్థులు

ఈనాడు, దిల్లీ: దేశ సరిహద్దుల్లోని వివిధ రాష్ట్రాల్లో ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న 91 మంది రాష్ట్ర విద్యార్థులు శనివారం దిల్లీలోని ఏపీభవన్‌కు చేరుకున్నారు. భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న నేపథ్యంలో స్వస్థలాలకు పయనమైన వారు మార్గమధ్యలో దిల్లీకి చేరుకోవడంతో ఏపీభవన్ అధికారులు వారిని ఆహ్వానించి ఉచిత బస, భోజన సౌకర్యాలు ఏర్పాటుచేశారు. ఇందులో 11 మంది విద్యార్థులు స్వస్థలాలకు బయల్దేరారు. మిగిలిన వారు విమాన, రైలు టికెట్లకోసం ప్రయత్నిస్తూ ఏపీభవన్‌లోనే బస చేశారు. వారు స్వస్థలాలకు పయనమయ్యేంత వరకు ఇక్కడే ఉచితంగా అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు ఏపీభవన్ అధికారులు తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఏపీభవన్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వివిధ ప్రాంతాల్లోని తెలుగువారి నుంచి నిరంతరం వస్తున్న ఫోన్ కాల్స్‌ని అందుకొని వారు స్వస్థలాలు చేరుకోవడానికి వసతి, భోజనం, రవాణా పరంగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఆదివారం మరి కొందరు విద్యార్థులు ఏపీభవన్ చేరుకోనున్నట్లు తెలిపారు.

నిద్రలేని రాత్రులు గడిపాం

● విద్యుత్తు దీపాలు, సీసీ కెమెరాలు ఆపేయమన్నారు
● సరిహద్దుల్లో కాల్పులపై ప్రొఫెసర్ శ్రీనివాస్



కానూరు, న్యూస్‌టుడే: భారత్, పాకిస్థాన్ కాల్పుల కారణంగా 3 రోజులపాటు నిద్రలేని రాత్రులు గడిపామని.. ఇప్పుడు కాల్పుల విరమణతో ఊపిరి పీల్చుకున్నామని జలంధర్ విశ్వవిద్యాలయ మెకానికల్ విభాగాధిపతి, విజయవాడకు చెందిన ప్రొఫెసర్ శ్రీనివాస్ తన అనుభవాలను శనివారం 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.. జలంధర్ చుట్టుపక్కల రాత్రిళ్లు బాంబుల శబ్దాలు వినిపించాయి. విద్యుత్తు కూడా లేకపోవడంతో మూడు రోజులుగా ఎవరికీ నిద్ర లేదన్నారు. ముందు జాగ్రత్తగా ఇతర ప్రాంతాల విద్యార్థులను సొంత గ్రామాలకు పంపివేశారని తెలిపారు. లవ్లీ ప్రొఫెషనల్ విశ్వవిద్యాలయంలోనే తెలుగు విద్యార్థులు ఎక్కువగా ఉన్నారన్నారు. వారందరినీ 3 రోజుల ముందుగానే స్వస్థలాలకు పంపిచారన్నారు. విమాన ధరలు ఎక్కువగా ఉండటంతో రైలు, బస్సుల ద్వారా వారంతా దిల్లీ చేరుకున్నారని తెలిపారు. కొన్ని విమానయాన సంస్థలు దిల్లీ నుంచి హైదరాబాద్‌కు రూ.60 వేలు వసూలు చేయడం దారుణం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కడకూ వెళ్లకూడదని చెప్పడంతో జలంధర్‌లోనే ఉండిపోయారని తెలిపారు. రాత్రి విద్యుత్తు సరఫరా నిలిపివేయడంతో పాటు, ఇన్వర్టర్లు వాడొద్దని, సీసీ కెమెరాలు ఆఫ్ చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని పేర్కొన్నారు. సీసీ కెమెరాల్లో లైట్లను కూడా డ్రోన్లు పసిగట్టే అవకాశం ఉండడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నామని అధికారులు తెలిపారన్నారు. శనివారం ఉదయం కూడా జలంధర్‌లో దాడులు జరిగాయన్నారు. అవన్నీ పొలాల్లో పడడంతో ప్రాణనష్టం ఏమీలేదని తెలిపారు.

B.Com+CMA(ICWA)/CA
MPC IIT JEE, MEC,CEC (CA/CMA FOUNDATION)
CMA/CA(INTER / FINAL)
MODERN ACADEMY
• B.Com (Fin, Tax, Comp) • BBA. with HOSTEL FACILITY
VIJAYAWADA. Ph:0866-2480592 Cell:94401 90494

ఉప కమిషనర్‌కు సింహాచలం ఆలయ ఈవో బాధ్యతలు

ఈనాడు, అమరావతి: దేవాదాయశాఖ ఉప కమిషనర్ (విశాఖపట్నం) ఎన్.సుజాతకు సింహాచలం వరాహలక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చందనోత్సవం రోజున గోడ కూలి ఏడుగురు భక్తులు మరణించిన ఘటనలో ఆలయ ఇన్‌ఛార్జి ఈవోగా ఉన్న సుబ్బారావును ప్రభుత్వం సస్పెండ్ చేసింది. దీంతో ఆయన స్థానంలో సుజాతకు బాధ్యతలు అప్పగించారు.

పిత్రార్జితంగా వచ్చిన ఆస్తి కాజేయడానికి కుట్ర

● తెదేపా కేంద్ర కార్యాలయంలో ఫిర్యాదు

ఈనాడు, అమరావతి: తనకు పిత్రార్జితంగా వచ్చిన ఆస్తిని గిరిజనుల పేరుతో కొంతమంది ఆక్రమించాలని చూస్తున్నారని ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలానికి చెందిన యంత్రప్రగడ సత్యనారాయణ వాపోయారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో శనివారం ఫిర్యాదు చేశారు. వివిధ సమస్యలతో తరలివచ్చిన బాధితుల నుంచి మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్, ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్ వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ఆస్తిలో వాటా ఇవ్వకుండా తన సోదరులు వేధిస్తున్నారని తిరుపతి జిల్లా ఎంఎం మెట్టమీద కండ్రిగకు చెందిన టి.వాణి వాపోయారు.

అమరవీరుడికి అడుగడుగునా నీరాజనం

● స్వగ్రామానికి మురళీనాయక్ భౌతికకాయం

గోరంట్ల, న్యూస్‌టుడే: సరిహద్దుల్లో దేశ మాత కోసం పోరాడుతూ వీరమరణం పొందిన శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాకు చెందిన మురళీనాయక్‌కు ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు. ప్రతి గ్రామం, కూడలి వద్దకు వేలసంఖ్యలో చేరుకుని కన్నీటితో వీడ్కోలు పలికారు. శనివారం మధ్యాహ్నం బెంగళూరు తరలించిన మురళీనాయక్ భౌతికకాయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు అప్పగించారు. గౌరవ వందనం అనంతరం సుమారు నాలుగు గంటల సమయంలో విమానాశ్రయం నుంచి మంత్రి సవిత పర్యవేక్షణలో పెద్ద కాన్వాయ్‌గా బయలుదేరి 6.30 గంటలకు రాష్ట్ర సరిహద్దును చేరుకున్నారు. కర్ణాటకలోనూ అన్ని ప్రాంతాల్లో విపరీతంగా జనం తరలివచ్చారు. గోరంట్లలో మధ్యాహ్నం నుంచి జాతీయ జెండాలు, మురళీనాయక్ చిత్రపటాలతో యువకులు ద్విచక్రవాహన ర్యాలీలు, ప్రదర్శనలు కొనసాగించారు. కొడికొండ చెక్‌పోస్టు, పాలసముద్రం, గోరంట్ల మీదుగా రాత్రి తొమ్మిది గంటలకు అమరవీరుని భౌతికకాయాన్ని కళ్లితండాకు తీసుకొచ్చారు. చిలమత్తూరు, గోరంట్ల మండలాల పరిధిలోని పలు కూడళ్లలో అమరవీరుని రాక కోసం మూడు నాలుగు గంటలకు పైగా వేలాది మంది నిరీక్షించారు.

● జవాన్ మురళీనాయక్‌కు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



బెంగళూరు విమానాశ్రయంలో మురళీనాయక్ భౌతికకాయానికి గౌరవ వందనం చేస్తున్న మంత్రి సవిత



ప్రత్యేక వాహనంలో భౌతికకాయాన్ని గ్రామానికి తీసుకొచ్చిన సైనికాధికారులు

సైన్యానికి సంఘీభావంగా..



దేశ సరిహద్దుల్లో వీరోచితంగా పోరాడుతున్న సైనికులకు మద్దతుగా పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో శనివారం భారీ ప్రదర్శన నిర్వహించారు. ఉప సభాపతి రఘురామకృష్ణరాజు సైనిక దుస్తులు ధరించి పాల్గొన్నారు. దేశమాత కోసం పోరాడుతూ వీరమరణం పొందిన శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన మురళీనాయక్ చిత్రపటం వద్ద ఈ సందర్భంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ నాగరాణి, పీఏసీ ఛైర్మన్ పులపర్తి రామాంజనేయులు, పలువురు నాయకులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, భీమవరం కలెక్టరేట్



అనారోగ్యకర అలవాట్లను ఆదిలోనే త్యజించండి

నిద్రపోవాల్సిన సమయంలో ఓటీటీలు చూడటం, పోషకాహారాన్ని కాదని జిహ్వాచాపల్యానికి తలొగ్గి జంక్ ఫుడ్ తీసుకోవడం చేస్తున్నారంటే మీ వినాశనాన్ని మీరే కోరుకుంటున్నట్లు. అనారోగ్యకర అలవాట్లు మీ ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రక్రియ మీకు ఏ మాత్రం తేడా తెలియనంత నెమ్మదిగా కొన్నేళ్ల పాటు కొనసాగుతుంది. దాని పర్యవసానాలను గుర్తించేసరికే పరిస్థితి చేయి దాటిపోయుంటుంది. అందుకే అనారోగ్యకర అలవాట్లను ఆదిలోనే గుర్తించి త్యజించండి.

– గేబ్ ఫ్లగ్వేజ్, ఫిట్‌నెస్ కోచ్

సీబీఐకి చిక్కిన ఆదాయపన్ను శాఖ కమిషనర్

● నిందితుడు మాజీ ఎమ్మెల్యే కుమారుడు
● రూ.70 లక్షల లంచం కేసులో ఐదుగురి అరెస్టు
● సోదాల్లో మరో రూ.69 లక్షల స్వాధీనం



జీవన్‌లాల్

ఈనాడు, హైదరాబాద్-ఖమ్మం అర్బన్, న్యూస్‌టుడే: సీబీఐకి అవినీతి తిమింగలం చిక్కింది. లంచం కేసులో ఏకంగా ఆదాయపన్ను శాఖ కమిషనర్ అరెస్టయ్యారు. ప్రైవేటు సంస్థలకు అనుకూలంగా వ్యవహరించేందుకు రూ.70లక్షల లంచం తీసుకున్న కేసులో హైదరాబాద్ ఆదాయపన్ను శాఖ కమిషనర్(మినహాయింపుల విభాగం), మాజీ ఎమ్మెల్యే రాములునాయక్ కుమారుడు జీవన్‌లాల్ లావుడ్యాతోపాటు శ్రీకాకుళానికి చెందిన సాయిరాం పాలిశెట్టి, విశాఖకు చెందిన నట్ట వీరనాగా శ్రీరాంగోపాల్, ముంబయి షాపూర్జీ పల్లోంజి గ్రూప్ డీజీఎం(టాక్సేషన్) విరాల్ కాంతిలాల్ మెహతా, ముంబయి చెంబూరుకు చెందిన సాజిదా మజహర్ హుస్సేన్‌షా కటకటాల పాలయ్యారు. వివరాల్లోకి వెళ్తే.. జీవన్‌లాల్ లావుడ్యా హైదరాబాద్ ఆదాయపన్ను శాఖ కమిషనర్‌గానే కాకుండా హైదరాబాద్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ కార్యాలయంలో అప్పీల్స్ యూనిట్-7, 8లకు కమిషనర్‌గానూ పనిచేస్తున్నారు. ప్రైవేటు సంస్థలకు సంబంధించిన అప్పీళ్లు కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో వారికి అనుకూలంగా వ్యవహరించేందుకు మధ్యవర్తుల ద్వారా లంచం డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై ఫిర్యాదు అందడంతో సీబీఐ బృందం శుక్రవారం జీవన్‌లాల్ సహా 14 మంది ప్రైవేటు వ్యక్తులు, సంస్థలపై కేసు నమోదు చేసింది. ఈ క్రమంలోనే ఓ ప్రైవేటు సంస్థ నుంచి రూ.70లక్షల లంచం చేతులు మారుతోందనే పక్కా సమాచారంతో ముంబయిలో నిఘా ఉంచింది. శనివారం లంచం సొమ్మును మధ్యవర్తి తీసుకుంటున్న సమయంలో వల పన్ని పట్టుకుంది. విచారణ క్రమంలో ఆ సొమ్ము కమిషనర్ ఆదేశాల మేరకు తీసుకుంటున్నట్లు మధ్యవర్తి అంగీకరించడంతో ముంబయిలోనే అతడిని అరెస్ట్ చేసి అక్కడి సీబీఐ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు. మరోవైపు కమిషనర్‌తోపాటు మరో ముగ్గురిని హైదరాబాద్‌లో అరెస్ట్ చేసింది. జీవన్‌లాల్ తండ్రి, మాజీ ఎమ్మెల్యే రాములునాయక్ నివాసం(ఖమ్మం) సహా ముంబయి, హైదరాబాద్, విశాఖపట్నం, దిల్లీల్లోని 18 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. మరో రూ.69లక్షల నగదుతోపాటు కీలక పత్రాలను స్వాధీనం చేసుకుంది. దర్యాప్తు కొనసాగుతున్నట్లు సీబీఐ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించింది.



(c) eenadu


ఈనాడు

జ్ఞాన సరస్వతికి పుష్కర శోభ

నదీతీరాలు మానవ నాగరికతలకు పురుళ్లు పోశాయి. జనావాసాలకు జలాశయాలే ఆధారం అయ్యాయి. దప్పిక తీర్చే జలప్రవాహాలు కావు- అవి దేవతా స్వరూపాలు. అందుకే 'ఆపాతాళ గభీరనీరకు...' అంటూ ఆరంభించి 'సాష్టాంగంబు గంగమ్మకున్' అన్నాడు శ్రీనాథుడు. తుంగభద్రను గుణభద్రగా స్తుతించాడు తెనాలి రామకృష్ణుడు. 'గలగలా గోదారి కదలిపోతుంటే...' చూసి మురిసిపోయారు శంకరంబాడి. కృష్ణా తరంగాలలో సారంగరాగాలు ఆలకించారు వేటూరి. ఇక సరస్వతి సాక్షాత్తు పావనోదార జలరూప జ్ఞానదేవత. కవులు సరే, 'నేను అమెరికాలో స్థిరపడాలంటే నాతోపాటు గంగానదీ ఆ దేశానికి రావాల్సి ఉంటుంది' అని భీష్మించారు- బిస్మిల్లాఖాన్. మరో జన్మంటూ ఉంటే- గంగ ఒడ్డున పుట్టించమని కోరారు- మాక్స్ ముల్లర్. ప్రాచీనులు, ప్రబంధకవులు, ఆధునికులు, పాశ్చాత్యులు, భారతీయులు... అందరిదీ ఒకేమాట! ఏమిటిదంతా? మనకు తెలియకుండానే, మన ప్రమేయం లేకుండానే- ఈ గాలిలోంచి, ఈ మట్టిలోంచి, ఈ జలాల్లోంచి మన జీవాణువులు ఏం పీల్చుకుంటున్నాయి? ఎందుకింత ఉత్తేజితం అవుతున్నాయి? ఎందుకంటే- ఈ దేశంలోని నదులంటే- ఆధ్యాత్మికతకు ఆలంబన, తాత్వికతకు దీవెన, కవిత్వాలకు ప్రేరణ, నాగరికతలకు సంరక్షణ!

గంగ, కృష్ణ, గోదావరి, కావేరి, నర్మద, సరస్వతి, యమున, తామ్రపర్ణి, తుంగభద్ర, పుష్కరిణి, సింధు, ప్రణీత... అనే పన్నెండూ పుష్కర పుణ్యనదులు. ఏ నదిలో 'సకల తీర్థమయుడు సన్మార్గ సంధాత పుష్కరుండు...' కొలువవుతాడో- ఆ నదిలో ఆ సమయాన సమస్త దేవతాగణం వచ్చి చేరతారని పురాణాలు చెబుతున్నాయి. మునులు ముందే వచ్చి ఆయా తీర్థాలలో యజ్ఞాలు నిర్వహిస్తారని, యాగనిర్వహణలో భాగంగా సోమలతను నూరి రసం తీసేందుకు 'సోమార్థా ఆపః...' అనే మంత్రజపంతో ఆ నదీజలాలను సేకరిస్తారని శాస్త్రవచనం. వాటికి 'వసతీవరులు' అని పేరు. యాగ పరిసమాప్తి దరిమిలా మిగిలిపోయిన ఆ పుణ్యజలాలకు తమ దీక్షా తపస్సులను జోడించి మరీ నదుల్లో కలిపేస్తారు. 'అప్సు దీక్షాతపసీ ప్రావేశయన్ అప్సు స్నాతి సాక్షా దేవదీక్షా తపసీ అవప్నే' అనేది అక్కడి యజుర్వేద మంత్రం. 'బ్రహ్మ బిందువులంతటి పావనంబులయిన వసతీవరులద్దెచ్చి అఖిల మునులు- యజ్ఞ సంపూర్తి వేళ...' నదీజలాల్లో కలిపిన కారణంగా పుష్కరజలాలకు అఖండ తేజస్సు, కలియుగ మానవుల కల్మషాలను దహించేపాటి ఓజస్సు చేకూరుతాయని వేదం చెప్పింది.

పాపపుణ్యాల సంగతి పక్కన పెట్టండి... మనం నదులకు ఎంత రుణపడి ఉన్నాం! ఎన్నిచ్చాయి మనకీ పుణ్యనదులు! 'క్షితిని ఎన్నెన్ని యుగాలనుండి భవత్ అక్షీణ ప్రవాహము భారతదేశస్థ మహాంధ్రమున్ తడిపెనో... రత్నాలు పండించెనో... నతులు(నమస్సులు) అందింతును పుష్కరవ్రత విధిన్- నా తల్లికి' అని ఎలుగెత్తి చాటిన దాశరథి గొంతుతో మనమూ శ్రుతి కలపాలా వద్దా? 'భారతీయ ఆత్మకు ప్రతిబింబమే నీవు ధర్మమూర్తిగ తోచు తరుణివమ్మ!' అంటూ మనసారా కృతజ్ఞతలు చెప్పి కన్నీటితో అర్ఘ్యం ఇవ్వాలా వద్దా? నదులు మనిషికి ప్రాణదాతలు. తీర్థరాజు(పుష్కరుడు లేదా వరుణుడు) నదులకు ప్రాణసఖుడు. ఈసారి సరస్వతీ వాహిని వంతు. 'పుష్కరుండు చేరు పుణ్య ఘడియలందు... పసుపు ముద్ద పులిమి పారాణి కైసేయ తెలుగు పేరటాలు కడలి ఆలు' ఈ నెల 15 నుంచి సమాయత్తం అవుతోంది. గంగ, యమునలతో అంతర్వాహినిగా సరస్వతి సంగమించింది. ఎందరో దేవతలను ఆరాధించింది. జ్ఞాన ప్రవాహ రూపమైన(సరఃపతి) దేవతగా తరతరాలుగా మానవజాతిని దీవిస్తోంది. అక్షరభిక్షను కాంక్షించేవారంతా 'క్షోణి తలంబునెన్నుదురు సోకగ మ్రొక్కి...' నుతించాల్సిన జ్ఞానాధిదేవత- సరస్వతీ మాత!



జీవితాన్ని మొత్తంగా అర్థం చేసుకోవాలి, ఏదో ఒక భాగాన్ని కాదు. అందుకోసం బాగా చదవాలి, ఆకాశాన్ని గమనించాలి, ఆడాలి, పాడాలి, కవిత్వం రాయాలి. కష్టాలు పడాలి. అదే జీవితం... అనుభవించినప్పుడే అది అర్థమవుతుంది.

– జిడ్డు కృష్ణమూర్తి

తల్లిపేగు బంధం

'మాతృదేవోభవ' అని తైత్తిరీయ సూక్తి. ప్రాణికి మూలకారణం పరమేశ్వరుడే అయినా ప్రాణాధారం మాత్రం మాతృ గర్భమే. తల్లీ దైవం వేరు వేరు కాదు.

అవతారమూర్తి శ్రీరామచంద్రుణ్ని జ్ఞానమూర్తి విశ్వామిత్రుడు 'కౌసల్యా సుప్రజా రామ'గా సంబోధించాడు. పదునాలుగు భువనభాండాలను తన చిన్ని నోట చూపించిన కృష్ణమయ్య సైతం యశోదమ్మ పుత్రవాత్సల్యం ముందు తేలిపోయింది. ముల్లోకపాలకుడైనా సరే, తల్లి దృష్టిలో ముక్కుపచ్చలారని బాలుడే. 'అడుగడ యోద్ధ నాదగు శిరోగ్రమునెక్కిన తల్లి కంటికిన్/ జరఠను గాబోయెదడు... విచిత్రము' అన్నారు అందుకే కవి జాషువా. ఎంత ధరాపతి అయినా నేలపై కాలుమోపాలంటే.. తల్లి గర్భంలో నెలల తరబడి నుసుపు తేలక తప్పదు కదా! అమ్మ రెండక్షరాల పదమే కావచ్చు కానీ అందులో అనంతార్థం ఇమిడి ఉంది. తను కన్న బిడ్డను 'నను కన్న తండ్రీ!' అని ముద్దు చేసింది వామనుడి తల్లి. బాలకృష్ణుణ్ని దేవకీ పరమానందంగా అభివర్ణించాడు బమ్మెర పోతనామాత్యుడు భాగవతంలో.



తనకు 'తల్లి' హోదా కట్టబెట్టిన కన్న బిడ్డ పట్ల ఏ తల్లికి మాత్రం వాత్సల్యం జాలువారదు? సంపదలన్నీ ఒక వైపు, సంతానం మరో వైపు ఉంచి ఏది కావాలో ఎంచుకోమంటే మరో ఆలోచన లేకుండా తల్లి తన ముద్దుబిడ్డల వైపే మొగ్గు చూపుతుంది. పేగు బంధం అంత గట్టిది. కాలం కూడా విడదీయలేనిది. 'కన్నబిడ్డ ఒంటి మీదే కాదు, ఆత్మమీద కూడా సంపూర్ణాధికారం జన్మనిచ్చేదే' అన్నారు శంకరాచార్యులు. పాల్కురికి సోమనాథుని బసవపురాణంలో అమ్మలేని అనాథ పుడి దయనీయస్థితిని బెజ్జ మహాదేవి ద్వారా కళ్లకు కట్టించారు.

అంతర్యామి

అమ్మ విషయంలో మనిషి దేవుడికన్నా అదృష్టవంతుడే. భారతంలో యక్షుడు ప్రశ్నించిన సందర్భంలో 'ధరణి కన్నా భారమైనది తల్లిపేగు' అంటాడు ధర్మనందనుడు. పేగు పంచి ఇచ్చిన ఆ తల్లి నేటి సంతానానికి భారమవుతోంది. బాధలో తల్లిని తలుచుకునే జనవాహినిలో బిడ్డ ఆ తల్లే బాధతో తల్లడిల్లేలా ప్రవర్తిస్తున్నారు. అనురాగం అంగడి సరుకు కాదు. అమ్మది జీవధార ప్రేమ. ఆమెను ప్రేమించటానికి బిడ్డ మాత్రం షరతులు విధిస్తున్నాడు! అమ్మ ఇంటే అక్కర ఉన్నట్లే; ఆమె లేకుంటే 'ఏమి లేనట్లే' అనుకున్న మూర్ఖులే ప్రతి ఏటా రోజులు మర్చిపోతున్నారు. అమ్మతనానికి అన్నీ దొరుకుతున్న ఈనాటి వ్యాపార సంస్కృతిలో అమ్మప్రేమను ఎవరూ వెలకట్టలేరు కదా! ఎంత తీర్చినా పూర్తిగా తీర్చలేనిది కదా పేగు రుణం. పెరగ్గానే వృద్ధాశ్రమాల సంఖ్య కాదు... వృద్ధులైన తల్లిదండ్రులమీద శ్రద్ధ 'మాతృదినోత్సవం' అంటూ ఓ సందర్భం కల్పించుకుని సాష్టాంగ దండ ప్రణామాలు, మెడ పట్టుకున్న పూలదండలతో సందడి చేస్తున్నది నేటి తరం. అమ్మకు అది పండుగ కాదు. అనురాగం గా పాలు అమ్మను మానసి పెంచితే... ఆ ప్రేమమూర్తికి అదే తగిన బహుమతి. అప్పుడే జన్మనిచ్చిన తల్లులకు కన్నబిడ్డలే నిజమైన నీరాజనం.


– గుడ్లదొన సరోజినీదేవి

సాంకేతికత పునాదిపై వికసిత భారతం

మార్పు మాత్రమే కీలక నిర్ణాయక శక్తి. అది కొత్త ఆలోచనలను తీసుకొస్తుంది. కొత్త ఆలోచనలు అంటే నవకల్పనలే. అవి నవీకరణ సాధనకు, నవ్య కార్యాచరణకు దారితీస్తాయి.

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తిదాయక పలుకులివి. 2047కల్లా వికసిత భారత్‌ను సాధించడానికి అవి తారక మంత్రాలుగా నిలుస్తున్నాయి. 1998, మే 11న అప్పటి ప్రధాని వాజ్‌పేయీ నాయకత్వంలో డాక్టర్ ఆర్.చిదంబరం, కలాం సారథ్యంలో అణు పరీక్షలు జరిగాయి. ఏటా అదే తేదీన జాతీయ సాంకేతిక విజ్ఞాన దినోత్సవం జరుపుకొంటున్నాం. ఈ సందర్భంగా ముమ్ముందు మనం ఎదుర్కోబోయే సవాళ్లను, అందిపుచ్చుకోవాల్సిన మార్పులను అవలోకించడం అవసరం.

గడచిన రెండు దశాబ్దాలలో భారతదేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో గణనీయంగా పురోగమించింది. అణు, అంతరిక్ష రంగాలతో పాటు రక్షణ వ్యవస్థలూ, సమాచార, సాంకేతిక, బయో టెక్నాలజీ రంగాల్లో అపూర్వ ప్రగతి సాధించింది. రక్షణ రంగంలో క్షిపణులు, శత్రు క్షిపణుల నిరోధక వ్యవస్థలు, బ్రహ్మోస్, ఎల్‌సీఏ యుద్ధ విమానం తయారీ భారత్ ప్రతిభకు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. పీఎస్ఎల్‌వీ, జీఎస్ఎల్‌వీ రాకెట్లు, చంద్రయాన్, మంగళయాన్ యాత్రలు అంతరిక్షంలో మహత్తర విజయాలుగా భాసిల్లుతున్నాయి. మన చంద్రయాన్, మంగళయాన్‌లు సాంకేతికంగా అద్భుతమైనవే కాదు, అత్యంత తక్కువ ఖర్చుతో అపార ఫలితాలు సాధించినవి కూడా!



స్వావలంబనకు పెద్దపీట

అణుశక్తి రంగంలో కొత్త శిఖరాలకు దూసుకుపోవడానికి భారత్ సిద్ధంగా ఉంది. అధిక జనాభా కలిగిన మన దేశంలో విద్యుత్ అవసరాలు నానాటికీ పెరిగిపోతున్నాయి. కర్బన ఉద్గారాలకు స్వస్తి చెప్పి సౌర, పవన తదితర పునరుత్పాదక ఇంధన వనరులకు మళ్లాలని భారత్ లక్షిస్తోంది. 2047కల్లా అణు రియాక్టర్ల ద్వారా 100 గిగావాట్ల విద్యుదుత్పత్తికి పథకాలు అమలు చేస్తోంది. దార్శనికుడు డాక్టర్ హోమీ జె భాభా వేసిన పునాదిపై భారత అణు కార్యక్రమం దినదిన ప్రవర్ధమానమవుతోంది. విఖ్యాత గణిత, భౌతిక శాస్త్రవేత్త పాల్ డిరాక్ శిష్యుడే భాభా. అణు విద్యుచ్ఛక్తిని పుష్కలంగా తయారుచేసుకున్న రోజున భారత్ ఇంధన దిగుమతులపై ఆధారపడాల్సిన అగత్యం తప్పుతుందని భాభా ఉద్ఘాటించారు. ఆయన కలను సాకారంచేసే క్రమంలో భారత ప్రభుత్వం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌ను చేపట్టింది. అణు విద్యుదుత్పాదనకు అవసరమైన స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల(ఎస్ఎంఆర్) తయారీ కోసం 2025-26 కేంద్ర బడ్జెట్‌లో నిధులు ప్రత్యేకించారు. 2033కల్లా అయిదు స్వదేశీ ఎస్ఎంఆర్‌లు పనిచేయడం ఆరంభిస్తాయని అంచనా. వీటికి అవసరమైన సాంకేతికతలను స్వయంగా రూపొందించుకుంటున్నాం. హోమీ భాభాతోపాటు డాక్టర్ విక్రమ్ సారాభాయ్, ప్రొఫెసర్ సతీశ్ ధవన్, డాక్టర్ అబ్దుల్ కలాం నాయకత్వంలో భారతదేశం రక్షణ, వైమానిక, అంతరిక్ష రంగాల్లో గొప్ప విజయాలను సొంతం చేసుకుంది. రాడార్లు, సోనార్లు, ఎలక్ట్రానిక్ యుద్ధ వ్యవస్థల తయారీలో స్వావలంబన సాధించింది.

సమన్వయంతో ఆవిష్కరణలు

కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటమ్, లేజర్, జలాంతర్గత సాంకేతికతలూ... ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, స్వయంచాలిత వాహనాల వంటి రంగాల్లో ప్రపంచంలోనే అగ్రగాములకు దీటుగా నిలవడానికి భారత్ నడుంకట్టింది. ఈ ధ్యేయం నెరవేరాలంటే అత్యాధునిక సాంకేతికతల్లో ఉత్కృష్ట సాధన కేంద్రాలను నెలకొల్పాలి. వాటికి నిధులతో పాటు నిపుణులనూ కేటాయించాలి. ప్రయోగశాలల్లో రూపొందిన కొత్త సాంకేతికతలను వెంటనే ఉత్పత్తులు, సేవల రూపంలోకి మార్చాలి. 2050కల్లా భారతదేశ సాంకేతిక రూపురేఖలను మార్చడం కోసం కేంద్రం ఇండియా ఏఐ మిషన్, జాతీయ క్వాంటమ్ మిషన్, సూపర్ కంప్యూటింగ్ మిషన్, వాతావరణ మార్పుల మిషన్, 6జీ పైలట్ ప్రాజెక్టులు చేపట్టింది. విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పరిశోధనా సంస్థల సమన్వయంతో అన్ని రంగాల్లో అద్భుత ఆవిష్కరణలు సాధించడానికి 'అనుసంధాన్ జాతీయ పరిశోధనా ఫౌండేషన్'ను స్థాపించింది. డీప్‌టెక్ అంకురాలనూ కేంద్రం పెద్దయెత్తున ప్రోత్సహించనుంది. వర్ధమాన దేశాల్లో పాలన, సమ్మిళిత అభివృద్ధి, పౌర సేవలకు డిజిటల్ పౌర మౌలిక వసతులను(డీపీఐ) నెలకొల్పడానికి భారత్ చేయూతనిస్తోంది. ఆధార్, యూపీఐ, జాతీయ డిజిటల్ హెల్త్ మిషన్ డీపీఐకి ప్రతీకలు. డిజిటల్ ఇండియా అమలులో తాను సాధించిన అనుభవ, పరిజ్ఞానాలను వర్ధమాన దేశాలతో పంచుకోవడానికి భారత్ సిద్ధంగా ఉంది.

నాయకత్వ స్థాయికి...

వివిధ రంగాల్లో నవీన పరిశ్రమలను విస్తరించడం, వాటి ఉత్పత్తి సామర్థ్యాలను పెంచడం ద్వారా పౌర, రక్షణ రంగాల్లో అంతర్జాతీయంగా పోటీపడే స్థాయిని భారత్ అందుకోవాల్సి ఉంది. ప్రస్తుతం అంతర్జాతీయ పారిశ్రామిక ఉత్పత్తిలో భారత్ వాటా 2.8 శాతమే. దీన్ని మరింతగా పెంచుకోవడానికి అధునాతన సాంకేతికతలను ఉపయోగించుకోవాలి. జీడీపీలో 16శాతంగా ఉన్న పారిశ్రామిక రంగం వాటాను రానున్న అయిదేళ్లలో 25శాతానికి పైగా పెంచాలి. ఈ లక్ష్య సాధనలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు కీలకమవుతాయి. వీటికి ప్రభుత్వం, ప్రైవేటు రంగంలోని భారీ పరిశ్రమలు చేయూతనిస్తే భారతదేశం ప్రధాన పారిశ్రామిక వస్తూత్పత్తి కేంద్రంగా ఆవిర్భవించగలుగుతుంది. స్వదేశీ, విదేశీ పెట్టుబడులు, అధునాతన సాంకేతికతలను ప్రవహింపజేస్తే భారత్‌లో పారిశ్రామికోత్పత్తి, ఎగుమతులు పెరుగుతాయి. తద్వారా అధిక ఆర్థికాభివృద్ధి రేటు సాధ్యమవుతుంది. ఇందుకు కావాల్సింది- దృఢ సంకల్పం. మన యువశక్తినీ, మేధాశక్తినీ, నైపుణ్యాలను పూర్తి స్థాయిలో ఉపయోగించుకుంటే 'వికసిత భారత్' సాధన వేగవంతమవుతుంది. ఔత్సాహిక వ్యవస్థాపకులను ప్రోత్సహించడానికి కేంద్రం పలు చర్యలు తీసుకుంది. స్టార్టప్ ఇండియా పథకం ద్వారా అంకుర సంస్థలకు దన్ను ఇస్తోంది. ఈ ప్రయత్నాలు క్రమంగా ఫలిస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచ ఎగుమతుల్లో భారత్ వాటా మూడు శాతం. వచ్చే దశాబ్దంలో ఇది మరింత పెరగనుంది. 'భారత్‌లో తయారీ' కోసం ప్రవేశపెట్టిన ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహక పథకం మంచి ఫలితాలను ఇస్తోంది. కాబట్టి అత్యాధునిక సాంకేతికతల పునాదిపై ప్రపంచ నాయకత్వానికి ఎదగడం భారత్‌కు సాధ్యమే.




డాక్టర్ జి.సతీష్‌రెడ్డి
డీఆర్‌డీఓ మాజీ ఛైర్మన్,
ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు

ఆమె గది... ఎక్కడ?

ప్రఖ్యాత రచయిత్రి కమలాదాస్ చాలా చిన్నవయసు నుంచే రాసేవారు. పదిహేనేళ్లకే పెళ్లితో సంపన్నుల ఇంటి కోడలైన ఆమె రోజంతా కుటుంబ బాధ్యతలతో తలమునకలై రాత్రి అందరూ పడుకున్నాక పెన్నూ పేపరు పట్టుకునేవారట. పగలు కూరగాయలు కోయడానికి, భోజనాలు చేయడానికి ఉపయోగపడిన డైనింగ్ టేబుల్ రాత్రి తెల్లార్లూ నాకు రాత బల్ల అయ్యేది... అని రాసుకున్నారామె. ఆమే కాదు, ఎందరో రచయిత్రులున్నారు. వాళ్లందరికీ ప్రత్యేకంగా గదులున్నాయా? రాసుకునేందుకు సమయం ఉందా?

రచన అనేది సృజనాత్మక ప్రక్రియ. ఆలోచన, రాసే మూడ్ ఎప్పుడు వస్తే అప్పుడే రాసుకోవాలి. అందుకు ఎలాంటి అవాంతరాలూ లేని ప్రశాంతమైన వాతావరణం కావాలి. కానీ ఎంతమందికి ఆ అవకాశం ఉంటుంది? ఇప్పుడు కాదు, వందేళ్ల క్రితమే రచయిత్రి వర్జీనియా ఉల్ఫ్‌కి వచ్చిందీ సందేహం. ఆమెను ఓసారి 'మహిళలు- కాల్పనిక సాహిత్యం' అనే అంశం మీద ప్రసంగించమని ఆహ్వానించారట. దాని గురించి ఆలోచిస్తుంటే- అసలు కాల్పనిక సాహిత్యంలో మహిళలు రాణించే పరిస్థితులున్నాయా... అన్న సందేహం వచ్చిందామెకు. ఆ విషయం మీద రెండు సందర్భాల్లో తాను ఇచ్చిన ప్రసంగాల్నే మరింత వివరణాత్మకంగా రాసి 'ఎ రూమ్ ఆఫ్ వన్స్ ఓన్' అనే పుస్తకంగా ప్రచురించారు. పలుమార్లు పునర్ముద్రితమైన ఈ పుస్తకం ఆనాటి పురుషాధిక్య ప్రపంచాన్ని ఒక కుదుపు కుదిపింది. స్త్రీలు అక్షరసేద్యం చేయాలంటే వాళ్లకంటూ సొంత సంపాదన, దాని పైన పూర్తి హక్కు, సొంత గది, ఖాళీ సమయం... ఉండి తీరాలని తీర్మానించారు వర్జీనియా. ఈ పుస్తకాన్ని ఆమె కేవలం ఉపన్యాసంలా కాక ఊహాజనిత పాత్రలు, పరిసరాలతో ఆసక్తికరంగా మలిచారు. అదే సమయంలో చారిత్రక, ఆర్థిక, సామాజిక పరిస్థితులను విశ్లేషించారు. ఆంగ్ల సాహిత్య చరిత్రలో మహిళల ప్రస్థానాన్ని పరిశీలించారు. మొదట్లో స్త్రీల గురించి కూడా పురుషులే రాసేవారని, వారి రచనల్లో స్త్రీ పాత్రలు మానసిక రోగులుగా, తెలివిలేనివారుగా ఉండటానికి స్త్రీల పట్ల వారికున్న చిన్నచూపే కారణమని అంటారు. అధికారం, సంపద అన్నీ పురుషులవేనంటూ పలుకోణాల్లో స్త్రీలు ఎదుర్కొన్న వివక్షని చర్చిస్తారు. షేక్‌స్పియర్‌కి చెల్లెలు ఉంటే, ఆమెకీ రచన మీద ఆసక్తి ఉంటే, ఆయనలా స్వతంత్ర జీవితం గడుపుతూ రాసే స్వేచ్ఛ ఆమెకు ఉండేదా; ఇంటికి ఎవరన్నా వస్తున్నారంటే జేన్ ఆస్టెన్ తాను రాసిన కాగితాలు కన్పించకుండా ఎందుకు దాచేసేది... ఇలా ఎన్నో ప్రశ్నలు లేవదీశారు ఉల్ఫ్. పురుషులు స్త్రీలను, స్త్రీలు పురుషులను... విమర్శించుకుంటూ ఉండే బదులు ఇద్దరూ సమానంగా కలిసిమెలిసి జీవిస్తే ఎంత బాగుంటుంది.. అనేవారు. వందేళ్ల తరవాత... అంటే 2020ల్లో మహిళలు స్వేచ్ఛగా జీవిస్తారని, తమకు నచ్చిన ఉద్యోగం చేస్తారని, సమాన గౌరవాన్ని పొందుతారని... వర్జీనియా ఆశించారు.



ఆమె కలగన్న మార్పు వచ్చిందా? సాధికారికంగా, స్వేచ్ఛగా రాయడానికైనా, చదువుకోడానికైనా నేటి మహిళకు ఇంట్లో ఆ అవకాశం ఉందా? సొంత గది, సొంత సమయం ఆమెకు సాధ్యమేనా? మహిళలు తమను తాము ఐడెంటిఫై చేసుకునేలా సాగే ఈ పుస్తకం ఎన్నో ఆలోచనలు రేకెత్తిస్తుంది.

– మిహిర



రైతులకు దన్నుగా

మంచి దిగుబడులతో దేశానికి ఆహార భద్రత ఒనగూడాలన్నా, సాగు రంగం బాగుండాలన్నా అన్నదాతలకు ప్రభుత్వాలు తగిన ప్రోత్సాహకాలు కల్పించడం తప్పనిసరి. ఈ నేపథ్యంలోనే రసాయన ఎరువులపై కేంద్రం భారీగా రాయితీలు అందిస్తోంది. ప్రపంచ మార్కెట్లలో ఎరువుల ధరల ఒడుదొడుకులను రైతన్నలు తట్టుకోవడానికి ఇది తోడ్పడుతుంది. దేశీయంగా ఎరువుల ఉత్పత్తిని పెంచడానికీ రాయితీ సహకరిస్తుంది. గడిచిన అయిదు ఆర్థిక సంవత్సరాల్లో ఎరువులపై సబ్సిడీ కోసం కేంద్రం ఎన్ని నిధులు కేటాయించిందంటే...

(లక్షల కోట్ల రూపాయల్లో)

2020–21	1.38
2021–22	1.62
2022–23	2.54
2023–24	1.97
2024–25	1.74

(లోక్‌సభలో కేంద్రం వెల్లడించిన వివరాలు)

పరిశ్రమల స్వార్థం... ఒంట్లోకి విషం!

తమ స్వార్థంకోసం సమాజానికి తీవ్ర హాని చేస్తున్న ప్రజా శత్రువులు దేశవ్యాప్తంగా యథేచ్ఛగా చెలరేగిపోతున్నారు. కనీస విచక్షణ మరచి ప్రమాదకర పారిశ్రామిక వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పారబోస్తున్నారు. వారివల్ల జనజీవనానికి ప్రాణాధారమైన జలవనరులు విషతుల్యం అవుతున్నాయి. పంట భూములు సాగుకు పనికిరాకుండా పోతున్నాయి. భూగర్భ జలాల్లోనూ భారలోహాలు పేరుకుపోతున్నాయి. ప్రజలను క్యాన్సర్లు, చర్మ వ్యాధులు చుట్టుముడుతున్నాయి. కాలుష్య నియంత్రణ మండళ్ల (పీసీబీల) చేవచచ్చినతనం, అవినీతి మడుగులో ఈదులాడుతున్న అధికార యంత్రాంగం మూలంగా రసాయనాల ఉత్పాతం నానాటికీ ప్రబలమవుతోంది!

వస్తూత్పత్తుల సమయంలో వెలువడే ప్రమాదకర రసాయనాల శుద్ధికోసం పరిశ్రమలు ప్రత్యేక కేంద్రాలను నెలకొల్పాలి. లెడ్, జింక్, మాంగనీస్ వంటి లోహాల శుద్ధి పరిశ్రమలు ప్రమాదకర వ్యర్థాలను వాటి నిర్వహణ కేంద్రాలకు తరలించి భస్మం చేయించాలి. డబ్బులు మిగుల్చుకోవాలన్న కక్కుర్తితో చాలా సంస్థలు గుట్టుచప్పుడు కాకుండా రసాయనాలను అర్ధరాత్రో, అపరాత్రో దగ్గరిలోని డ్రైనేజీలు, చెరువులు, కుంటలు, వాగులు, నదుల్లో కుమ్మరిస్తున్నాయి. సమీప అడవులు, మైదానాలు, ఖాళీస్థలాల్లోనూ వాటిని పారబోస్తున్నాయి. కొన్ని సంస్థలైతే అతితెలివిలో నక్కల్ని మించిపోతున్నాయి. వ్యర్థాలను డ్రమ్ములు, ట్యాంకుల్లో నిల్వ ఉంచి, వర్షం కురిసినప్పుడు యమ దర్జాగా బయటకు వదిలేస్తున్నాయి. దాంతో వరదతో పాటు రసాయనాల నురుగు పారిశ్రామిక వాడల్లోని కాలనీలను కమ్మేస్తోంది. జనావాసాల సమీపంలోనే వ్యర్థాలను విసిరేస్తుండటంతో వాటి నుంచి వచ్చే గాఢ వాసనలకు స్థానికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. బోరు నీరు సైతం తీవ్ర దుర్వాసనతో రంగుమారి వస్తోందని వాపోతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మూడు జిల్లాల్లో రెండు వేలకు పైగా పరిశ్రమలుంటే, వాటిలో 30శాతం తమ రసాయన వ్యర్థాలను దూలపల్లి, కీసర అటవీ ప్రాంతంలో పారేస్తున్నాయి. అడపాదడపా ఇలాంటి వాటిపై కన్నెర్ర చేస్తున్న పీసీబీ అధికారులు, అనంతరం అటువైపు తిరిగి చూడటంలేదు. ఈ దారుణ నిర్లక్ష్యమే నీతిబాహ్య సంస్థలకు వరమవుతోంది!



పుణ్యభూమి



పారిశ్రామిక వ్యర్థాలతో జలవనరుల ఉసురు తీస్తున్నవారిపై సుప్రీంకోర్టు గతంలోనే ఆగ్రహం వ్యక్తం చేసింది. వ్యర్థాల శుద్ధి కేంద్రాలను సక్రమంగా నిర్వహించని సంస్థలను మూసేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. కానీ, న్యాయపాలిక ఉత్తర్వులను సక్రమంగా అమలుచేయని పెడసరితనం అధికార యంత్రాంగంలో పెరిగిపోయింది. ప్రజారోగ్యానికి అదే పీడగా తయారైంది. మురుగు కాలువలో వ్యర్థాలను వదిలిపెట్టిన పరిశ్రమల పాతకం మూలంగా విషవాయువులు చుట్టుముట్టి రెండేళ్ల క్రితం పంజాబ్‌లోని లూధియానాలో 11 మంది బలయ్యారు. అందులో ముగ్గురు పసికందులూ ఉన్నారు. పవిత్ర గంగానది తీవ్రంగా మలినమైపోవడానికి ప్రధాన కారణాల్లో పారిశ్రామిక వ్యర్థాల చేరికా ఒకటి. కర్మాగారాల నుంచి వచ్చి కలుస్తున్న హానికారక రసాయనాలతో పంజాబ్, హరియాణా, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, అస్సాం, మధ్యప్రదేశ్, గుజరాత్ వంటి ఎన్నో చోట్ల జీవనదులు నరకయాతన అనుభవిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ప్రవహించినంత మేరా గోదావరిలో మురుగునీరు, ఘన వ్యర్థాలు మొదలు పారిశ్రామిక విషరసాయనాలు భారీగా చేరిపోతున్నాయి. సమీప పట్టణాల్లోంచి ఫ్యాక్టరీల వ్యర్థాలు కృష్ణానదిలోకి వెల్లువెత్తుతున్నాయి. మూసీ, మానేరు, తుంగభద్ర, పెన్నా వంటివీ డంపింగ్ యార్డులవుతున్నాయి. ఇలాంటి నీటితో పండించిన పంటల ద్వారా భార లోహాలు మానవ శరీరంలోకి వచ్చి తిష్ఠవేస్తున్నాయి. యమునా పరీవాహకంలో ఇంధన వనరుల సంస్థ (టెరి) చేపట్టిన అధ్యయనంలో ఈ ఆందోళనకర వాస్తవం వెలుగుచూసింది. మురుగు, రసాయనాల ఉద్ధృతితో మూసీ నీటిలో క్యాన్సర్ కారక ఆర్సెనిక్, క్రోమియం, కాపర్, నికెల్, లెడ్ వంటి రసాయనాల ఉద్ధృతి పెరిగిపోయింది. ఈ క్రమంలో ఆ నదీ పరీవాహకంలో ఆహార పంటలు నిలిపేసి పూలసాగు మాత్రమే చేపట్టేలా చూడాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రభుత్వానికి నివేదించడం దిగజారుతున్న పరిస్థితులకు అద్దం పడుతోంది.

కలుషిత జలాల కారణంగా దేశీయంగా ఏటా రెండు లక్షల ప్రాణాలు కడతేరిపోతున్నాయి. ప్రమాదకర వ్యర్థాలను ఇష్టారీతిగా పారబోయడం- సామూహిక జనహననానికి తెగబడటమంతటి నేరం. ఈ విషయాన్ని ప్రభుత్వాలు ఇప్పటికైనా గుర్తిస్తాయా? కట్టుతప్పుతున్న పరిశ్రమల నిర్వాహకులకు కఠిన శిక్షలు విధిస్తాయా? పీసీబీల్లో ఖాళీలన్నింటినీ భర్తీ చేయడంతో పాటు వాటిని సమూలంగా ప్రక్షాళిస్తాయా? నిబంధనలను తుంగలో తొక్కుతున్న కర్మాగారాలను మూసేయిస్తాయా? భవిష్యత్తు తరాలకు సరైన భద్రత కల్పించేందుకు పాటుపడతాయా? ఈ ప్రశ్నలకు 'అవును' అని సమాధానం చెప్పడమే కాదు, ఆచరణలో ఆ మేరకు చిత్తశుద్ధి చూపించాలంటే ముందు ప్రజాసంక్షేమం పట్ల పాలకులకు బాధ్యతతో కూడిన ప్రేమ ఉండాలి. మాటల్లో కాదు చేతల్లో అది కనపడాలి!

– వేణుబాబు మన్నం

హాయ్! బుజ్జీ!!



నేను మళ్లీ వచ్చేశాను ఫ్రెండ్స్..! చెప్పాను కదా కబుర్లు చెప్పడానికి అప్పుడప్పుడు ఇలా వస్తుంటానని. ఇంతకీ టిఫిన్ చేశారా? నేనైతే మా అమ్మ పెట్టిన ఇడ్లీలు ఫుల్‌గా తినేశాను. ఈరోజు 'మదర్స్ డే' కదా అమ్మ కోసం పాకెట్ మనీతో ఏదైనా కొందామని అలా బయటికి వచ్చాను.. ఏం కొనాలో అర్థంకావట్లేదు. ఎప్పుడూ నాకేం ఇష్టమో చెప్పాను కానీ.. అమ్మకేం ఇష్టమో, ఏం అవసరమో అడగలేదు. ఇప్పుడెళ్లి డైరెక్ట్‌గా అడిగితే చెప్పదు కదా అమ్మ! మొత్తానికి గిఫ్ట్ అయితే కొన్నాను. కానీ అది ఎలా ఇవ్వాలో అర్థం కావట్లేదే! హా.. ఒక పని చేద్దాం.

★ ★ ★

అమ్మ కోసం!



"అమ్మా! నేనంటే నీకు చాలా ఇష్టం కదా. నువ్వు నాకోసం బోలెడు ఆట వస్తువులు కొని పెడతావు. నచ్చినవన్నీ చేసి పెడతావు. నేను మట్టిలో ఆడుకుని వచ్చి ఇల్లంతా మురికి చేస్తే ఓపిగ్గా అంతా శుభ్రం చేస్తావు. నాకు స్నానం చేయించి.. గోరు ముద్దలు పెడతావు. నా అల్లరంతా భరిస్తావు. అప్పుడప్పుడు నేను.. నువ్వు చెప్పినట్లు వినకపోతే కోప్పడతావు అంతే! ఈరోజు మదర్స్ డే కదా.. నీకు ఏదైనా బహుమతి ఇవ్వాలి అనుకున్నాను. కానీ ఏం కొనాలో అర్థం కాలేదమ్మా! రోజూ వంట చేసేటప్పుడు వంటింట్లో చాలా వేడిగా ఉంటుంది. దాని వల్ల నువ్వు ఇబ్బంది పడటం చూశాను. అందుకే ఒక చిన్న హ్యాండ్‌ఫ్యాన్ కొన్నానమ్మా. ఇక నువ్వు అది నీ ముందు పెట్టుకుని వంట చేయొచ్చు. నాకిష్టం అని అప్పుడప్పుడు పాయసం చేసి పెడుతుంటావు కదా. కానీ నాకు చేయడం రాదు కదమ్మా! అందుకే నా పాకెట్ మనీతో నీకు స్వీట్స్ తీసుకొచ్చాను. తిని ఎలా ఉన్నాయో నేను ఇంటికి వచ్చాక చెప్పమ్మా!

నువ్వంటే కూడా నాకు చాలా చాలా ఇష్టం అమ్మా! కానీ నీ ఎదురుగా నిలబడి నేను చెప్పలేను. అందుకే నాన్న ఫోన్‌లో నా మాటలన్నీ రికార్డు చేసి.. నీకు వాట్సాప్‌లో పంపించి.. ఆడుకోవడానికి వచ్చేశాను. నీకు నచ్చిందా అమ్మా! 'హ్యాపీ మదర్స్ డే' అమ్మా!"

★ ★ ★

మరి అమ్మ కోసం మీరేం చేస్తున్నారు ఫ్రెండ్స్?

(c) eenadu

ఈనాడు అమరావతి ఎన్టీఆర్
ఆదివారం మే 11, 2025

సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి ఐఏఎస్‌గా ఎదిగిన **కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ** తన విజయం వెనుక అమ్మ కృషిని దాన్ని... 'ఈనాడు'తో పంచుకున్నారిలా...

ఒకే పాఠశాలలో ఇద్దరం టాపర్స్.. 'మా అమ్మ **మంజులాదేవి**. మాది.. కర్ణాటకలోని తుమకూరు జిల్లా కొరటగెరె గ్రామం. అమ్మ పెళ్లికి ముందు నుంచే చిన్న కిరాణా కొట్టు నడిపి కుటుంబాన్ని పోషించారు. నాన్న గ్రామీణ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేసి విరమణ పొందారు. అమ్మ.. నాన్నకు అన్నింటా చేదోడుగా నిలిచింది. అమ్మ చదివిన ప్రభుత్వ పాఠశాలలోనే నేనూ చదివా. 1981లో పదోతరగతి ఫలితాల్లో అమ్మ జిల్లా మొదటి స్థానం సాధించారు. 2005లో నేను జిల్లా మొదటి స్థానంలో నిలవడంతో అమ్మ పేరు ఉన్న టాపర్స్ బోర్డులో నా పేరు చేర్చారు. అది నాకు మరచిపోలేని జ్ఞాపకం. నేను ఆర్ట్స్ తీసుకుంటానని చెబితే అందరూ డాక్టర్, ఇంజినీరింగ్ వైపు వెళ్లమన్నారు. అమ్మ మాత్రమే నీకు నచ్చింది తీసుకోమన్నారు. నేను ఐఏఎస్ అయ్యానంటే అమ్మ కృషి ఫలితమే.

క్యాన్సర్ అని తెలిసినా.. నేను యూపీఎస్సీకి చదివే రోజుల్లో అమ్మకు క్యాన్సర్ అని తేలింది. కుటుంబం బాధపడుతుంది. ఆమెలో ఏమాత్రం భయం, బాధ లేవు. ప్రతి పని చురుగ్గా చేసేవారు. నేను దిగులుగా ఉంటే నీ లక్ష్యంపై దృష్టి పెట్టు అని ధైర్యం చెప్పి చదివించి ప్రోత్సహించారు. ఐఏఎస్ సాధించాక అమ్మ ఆనందం మాటల్లో చెప్పలేను. యూపీఎస్సీ మొదటి ప్రయత్నంలో రాణించనప్పుడు ధైర్యం చెప్పారు. కొన్నాళ్లకు ఆమెకు ఆపరేషన్ చేయాలని వైద్యులు చెప్పగా ధైర్యంగా సరే అనడంతో అందరం ఆశ్చర్యపోయాం. ఆపరేషన్ థియేటర్‌లోకి వెళ్లేటప్పుడు కూడా నేను తిరిగి వస్తాను. లక్ష్యంపై దృష్టి పెట్టమని చెప్పారు. నేను తిరుపతిలో జేసీగా చేస్తున్నప్పుడు అమ్మ దూరమయ్యారు. ఆమె ఉన్న ప్రతి క్షణం నాకు ఎంతో ఆనందాన్ని ధైర్యాన్ని ఇచ్చాయి.

- ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

ధైర్యానికి మారుపేరే... అమ్మ



కనిపించే అమ్మ.. నను మలిచే బ్రహ్మ..

Exclusive
SSC (Staff Selection Commission)
CGL / CHSL / MTS / GD CONSTABLES
and All other Competitive Exams
Batches on 19-5-2025 (1.30pm - 4.30pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com



ఇది... అమ్మ దిద్దిన బంగారు జీవితం..

రెక్కలు ముక్కలు చేసుకుని పడిన కష్టం నేడు వారి కష్టం ఫలించింది. అయినా బిడ్డ భవిష్యత్తు కోసం సర్వం త్యాగం చేశారు **భూక్యా వినోద**. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం మడిపల్లి తండాకు చెందిన భూక్యా వినోద, లింగ్యా దంపతులు వ్యవసాయ కూలీలు. వీరి కుమారుడు అనిల్ డిగ్రీ చదివారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న తపనతో వారు కుమారుడిని విజయవాడ పంపించారు. 4 సంవత్సరాలుగా విజయవాడలోనే ఉన్న **అనిల్** బ్యాంకు పోటీ పరీక్షలకు శిక్షణ పొందారు. ఏటా పరీక్షలు రాశారు. ఒక మార్కు, రెండు మార్కుల తేడాతో ఉద్యోగం పోయిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఏ మాత్రం నిరాశకు గురి కావొద్దని తల్లి వినోదా కుమారుడిని నిరంతరం ప్రోత్సహించారు. ఇలా ఈ ఏడాది జనవరి 1న వచ్చిన పరీక్షల ఫలితాల్లో అనిల్ బిహార్‌లోని రీజనల్ రూరల్ బ్యాంకులో సహాయ మేనేజర్‌గా ఎంపికయ్యారు. ఈనెల 27న ఉద్యోగంలో చేరేందుకు సన్నద్ధం అవుతున్నారు. తల్లి ఆశయం నెరవేర్చిన కొడుకుగా తనకెంతో ఆనందంగా ఉందని భూక్యా అనిల్ చెబుతున్నారు. **- సూర్యారావుపేట, న్యూస్‌టుడే**

నవమాసాలు మోసి..
పుట్టించినంతనే మురిసి..

తొలి నేస్తము తానై..
తొలి గురువూ తానై..

పలుకులొచ్చే వేళ మాటై..
అడుగులేసే వేళ నడకై..

నడిపించే ధైర్యమై..
గెలిపించే స్థైర్యమై..

వెన్నంటే ప్రోత్సాహమై..
వెన్నంటే ఉత్సాహమై..

ఓటమిలో ఓదార్పుయై..
ఆపదలో ఆప్తమిత్రుడై..

త్యాగానికి రూపమై..
తరగని ప్రేమయై...

మమతల సారథియై..
మధురిమల వారధియై..

అనురాగాల కొమ్మయి...
అమృతం పంచే అమ్మయి

మాతృ దినోత్సవం నేడు

RAILWAY RECRUITMENT BOARD Notification Released
ALP 9970 VACANCIES
(Asst. Loco Pilot) LAST DATE: 19-5-25
ALP / NTPC / GROUP-D / JE / RPF
2-6-2025 (1.30 pm - 4.30 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

దారిచూపిన వెలుగురేఖ

మేం శ్రీకాకుళం నుంచి హనుమాన్‌జంక్షన్ వలస వచ్చాం. **అమ్మ పేరు కె.నిర్మల.** ఉండేందుకు సొంతిల్లు కూడా లేదు. నాన్న ముఠా కార్మికుడు. మేం ముగ్గురు అక్కాచెల్లెళ్లం. అమ్మ ఇళ్లల్లో పనులు చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తోంది. ఆమె చదువుకోకపోయినా మమ్మల్ని బాగా చదివించాలని సంకల్పించుకుంది. దీనికితోడు హనుమాన్‌జంక్షన్‌కు చెందిన దాత నండూరి సుబ్బారావు, సుజాత దంపతులు మా కుటుంబానికి చేయూతనిచ్చారు. ఉమాదేవినైన నేను బీటెక్ పూర్తి చేసి హైదరాబాద్‌లో ఉద్యోగానికి ఎంపికయ్యా. సోదరి అశ్విని ప్రస్తుతం బీటెక్ మూడో సంవత్సరం పరీక్షలు రాస్తోంది. మరో సోదరి పూజిత ఇటీవలే పదో తరగతిలో 574 మార్కులతో ఉత్తీర్ణురాలైంది. ఆమె ఎంబీబీఎస్ చదవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అమ్మ ఆశయాన్ని కచ్చితంగా నెరవేరుస్తాం.

- న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్



చిన్న కుమార్తె పూజితతో నిర్మల



ఉమాదేవి

వెన్నంటి నిలిచి.. విజేతలుగా నిలిపి...

మా చిన్న తనం నుంచి అమ్మ **మొంగం నవ్యదీపిక** మాకు తోడుగా.. అండగా ఉంటోంది. తాతయ్య నారాయణ సూచనలతో నాలుగేళ్ల వయసులో గాంధీనగర్‌లోని సర్ విజ్జి ఈత కొలనులో శిక్షణకు చేర్పించింది. నిత్యం మావెంటే ఉంటూ మా ఉన్నతికి ఎంతో ప్రోత్సాహాన్నిస్తోంది. ★ **మా కోసం కోర్సులు చేసి మరీ:** జాతీయ స్థాయిలో ప్రతిభ ఆధారంగా 2022లో తిరువనంతపురంలోని 'శాయ్ గ్లన్‌మార్క్' శిక్షణ కేంద్రానికి ఎంపికయ్యాము. మాతోపాటు అమ్మ కూడా వచ్చింది. ఇల్లు అద్దెకు తీసుకొని మాకు కావాల్సిన వంటకాలు, డైట్ అన్నీ సమకూర్చేది. రెండు పూటలా శిక్షణకు తీసుకెళ్లి తీసుకొచ్చేది. సాధన ముగిశాక 'స్పోర్ట్స్ మసాజ్ థెరపిస్ట్' వద్దకు తీసుకెళ్లి రికవరీ చేయించేది. డబ్బులు ఎక్కువగా తీసుకునేవారు. అమ్మ నెల రోజులు పంజాబ్‌లోని పటియాల శాయ్‌లోని 'స్పోర్ట్స్ మసాజ్ థెరపిస్ట్ లెవల్-1, 'స్పోర్ట్స్ మసాజ్ థెరపిస్ట్ అడ్వాన్స్ కోర్సు'లు పూర్తి చేసి స్వయంగా మాకు మసాజ్ చేసి రికవరీకి దోహదపడేది. ★ **నాన్న దూరమైనా అన్నీ తానై:** గత ఏడాది మార్చిలో మా కోచ్ అభిలాష్ మంగుళూరు వెళ్లడంతో మేమంతా అక్కడికి షిఫ్ట్ అయ్యాం. అమ్మకూడా మావెంటే వచ్చింది. నిరుడు నవంబరులో నాన్న చిన్నారావు ఓ ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. అయినా వెనుకడుగు వేయలేదు. మాలో ధైర్యం నూరిపోశారు. నిత్యం మాతోనే ఉంటూ మా విజయాల్లో ప్రధాన భాగస్వామిగా నిలుస్తోంది ★ **అమ్మకు అంకితం:** ఈ నెల 5 నుంచి 9 వరకు బిహార్‌లో గయలో జరిగిన ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025లో మూడు వ్యక్తిగత, రెండు టీమ్ పతకాలు సాధించడం చాలా ఆనందంగా ఉంది. ఈ పతకాలన్నీ అమ్మకే అంకితం. నాన్నలేని లోటు ఎప్పుడూ మా మధ్య రాలేదు. అందుకే అమ్మంటే చాలా ఇష్టం. **- జాతీయ స్విమ్మర్లు ఎం.తీర్థు సామదేవ (15), యజ్ఞ సాయి (13)**

– న్యూస్‌టుడే, విజయవాడ క్రీడలు



రెక్కల కష్టంతో బంగారు బాట

మాది బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామం. **అమ్మ విజయలక్ష్మి** ఓ పక్క పశువుల కొట్టంలో 10 పాడి గేదెలు, మరోపక్క పిండిమర, ఇంకోపక్క కుట్టు మిషన్. వీటన్నింటిని ఒంటి చేత్తో నడుపుతూనే.. మూడెకరాల పొలంలో సాగు చేస్తుంది. ఇద్దరు కుమారుల్ని ఉన్నత చదువులు చదివించాలన్న సంకల్పంతో రెండు దశాబ్దాలకు పైగా ఆమె జీవన పోరాటం సాగించింది. చాలాకాలం రోజుకు 3 గంటలే నిద్రించిన ఆమె.. నిత్యం శ్రమించింది. సోదరుడు **రవికుమార్** ఎంసీఏ పూర్తి చేసి ముంబయి, చెన్నై, బెంగళూరులో ఉద్యోగం చేసి రోజుల వ్యవధిలోనే ఫ్రాన్స్ వెళ్లబోతున్నాడు. **రాజ్‌కుమార్** అయిన నేను రసాయన శాస్త్రంలో ఎంఎస్సీ పూర్తి చేసి హైదరాబాద్‌లోని ప్రముఖ ఫార్మా కంపెనీలో కొలువు సాధించా. అమ్మ ప్రోత్సాహంతోనే ఉన్నత స్థానానికి చేరుకోగలిగాం.

- న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్



రవికుమార్



రాజ్‌కుమార్‌తో తల్లి విజయలక్ష్మి

తల్లి కష్టం.. సాఫ్ట్‌వేర్ కొలువుల రూపం



మాది కంకిపాడు మండలం మారేడుమాక గ్రామం. **అమ్మ జక్కుల రాఘవమ్మ** 25 ఏళ్లుగా అంగన్‌వాడీ కార్యకర్తగా పని చేస్తోంది. తండ్రి కౌలు రైతు కాగా. . ఇటీవలే చిన్నపాటి ఒప్పంద ఉద్యోగిగా చేరారు. మాది పేద కుటుంబం. మేం ఇద్దరు పిల్లలం. అమ్మ మా చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపింది. అక్క శ్రావణి కె.ఎల్.యూనివర్సిటీలో ఇంజినీరింగ్ పూర్తి చేసి టోఫెల్ తదితర అర్హత పరీక్షల్లో మంచి గ్రేడు సాధించడంతో అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయంలో ఎంఎస్ సీటు దక్కించుకుంది. ప్రాంగణ ఎంపికలో ప్రతిభ చూపి అక్కడే మంచి ప్యాకేజీతో ఉద్యోగం సాధించింది. **నేను లక్ష్మీప్రసన్న** జంషెడ్‌పూర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎన్ఐటీ)లో సీటు సాధించి ఇంజినీరింగ్ పూర్తి చేశా. నా విభాగం (బ్రాంచ్)లో రెండో ర్యాంకు సాధించి ప్రాంగణ ఎంపికలో మెరిసి ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నా. అమ్మ ప్రోత్సాహంతో మేం జీవితంలో స్థిరపడ్డాం. **- న్యూస్‌టుడే, కంకిపాడు**

BANK { Clerks POs
RRB (Railway Recruitment Board) SSC Staff Selection Commission
and All other Competitive Exams
Batches on } 16-5-2025 (6.30 am - 9.30 am)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

12న తిరువూరులో ప్రజావినతుల స్వీకరణ

ఎన్టీఆర్ కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఈనెల 12న సోమవారం తిరువూరులో బస్టాండ్ వెనుక వైపు ఉన్న ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నిర్వహిస్తారు. అర్జీల స్వీకరణ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది. కలెక్టర్, జిల్లా అధికారులు హాజరవుతారు. తాను, జిల్లా అధికారులు ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తామనీ.. తిరువూరు డివిజను పరిధిలోని ప్రజలతోపాటు, ఇతర ప్రాంతాల వారు కూడా అక్కడికి వచ్చి, వినతులు అందజేయవచ్చని కలెక్టర్ సూచించారు.

Attn: Intermediate/11th & 12th Std. students
THINK BEYOND ENGINEERING
Join Long Term Classroom Coaching for
CLAT 2026
Also includes preparation for SLAT (Symbiosis), AILET (NLU Delhi), LSAT & other Law Entrance tests
CLAT 2026 Exam in December 2025
Batch starting on 12th May
T.I.M.E. Triumphant Institute of Management Education Pvt. Ltd.
Lane behind Hotel DV. Manor, Vijayawada
7013009677/ 0866-2488211

అడ్మిషన్లు జరుగుచున్నవి
త్రివేణి కాలేజెస్
TOP IN ACADEMICS - BEST IN PLACEMENTS
డిగ్రీ: B.Sc (Computer Science)
B.Sc (Data Science)
B.Com (Computers)
Degree with CRT & Campus Placements
ఇంటర్: MPC, MEC, CEC
Inter with EAMCET (or) CMA Foundation
బాలికల క్యాంపస్: NSM స్కూల్‌రోడ్, పటమట, సెల్: 88973 13456, 87904 66755
బాలికల క్యాంపస్: సీతారాంపురం సిగ్నల్స్ దగ్గర ఏలూరు రోడ్డు, VJA. సెల్: 93939 65566, 93460 36644
కో-ఎడ్యుకేషన్ క్యాంపస్: బైపాస్ ప్రక్కన, పాత చెక్‌పోస్ట్ సెంటర్, ఆటోనగర్ టెర్మినల్ దగ్గర, విజయవాడ. సెల్: 88978 13456, 87904 66766
THINK OF PLACEMENTS - JOIN IN TRIVENI



అజిత్‌సింగ్‌నగర్‌లో ప్రభుత్వ విప్ బొండా ఉమా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన

జై జవాన్.. జయహో భారత్



లెనిన్ సెంటర్‌లో నెల్లిబండ్ల బాలస్వామి ఆధ్వర్యంలో..

భారత్–పాకిస్థాన్ దాడుల్లో వీరమరణం పొందిన జవాన్ మురళీనాయక్‌కు శనివారం జిల్లా వ్యాప్తంగా పలువురు నివాళులర్పించారు.



విద్యాధరపురం: మురళీనాయక్‌కు నివాళులర్పిస్తున్న జనసేన నేత సామినేని ఉదయభాను తదితరులు

మీ నిర్లక్ష్యం.. దేనికి సంకేతం?!

గుత్తేదారు వైఫల్యంతో కదలని ఐటీఎంఎస్..★ సమన్వయలేమితో ఏళ్లుగా పూర్తవని ప్రాజెక్టు

ఈనాడు, అమరావతి

గుత్తేదారు నిర్లక్ష్యం.. పోలీసు, నగరపాలిక మధ్య సమన్వయలేమిని ఐటీఎంఎస్ (ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్) పనులు ఎత్తిచూపుతున్నాయి. విజయవాడ ట్రాఫిక్ గాడిన పడేందుకు అక్కరకొస్తుందని అనుకున్న ఈ ప్రాజెక్టు మళ్లీ ఆగిపోయింది. రెండు అడుగులు ముందుకు.. నాలుగు అడుగులు వెనక్కి అనేలా తయారైంది. ఎప్పుడో రెండున్నరేళ్ల కిందట మొదలైన ఈ పనులు కొలిక్కి రాక నగరవాసికి ట్రాఫిక్ కష్టాలు తప్పడంలేదు. గుత్తేదారుకు అంత సామర్థ్యం లేకపోయినా గత ప్రభుత్వ హయాంలో ఎంపిక చేయడంతో ఈ దుస్థితి దాపురించింది.



రెండున్నరేళ్లయినా..

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఐటీఎంఎస్ ప్రాజెక్టును రూ.15 కోట్లతో రూపొందించారు. నిధుల కొరత దృష్ట్యా విడతల వారీగా చేపట్టేలా పోలీసు, వీఎంసీలు ప్రణాళిక రచించాయి. నగరపాలికకు వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.5 కోట్లతో తొలిగా 17 కూడళ్లలో ఏర్పాటుకు నిర్ణయించి టెండర్లు పిలిచారు. హైదరాబాద్ సంస్థ రూ.3.94 కోట్లకు దక్కించుకుంది. నాలుగు నెలల్లో పనులు పూర్తి చేయాలి. గుత్తసంస్థ పనులు సక్రమంగా చేయక రెండున్నరేళ్లు గడిచినా పూర్తికాలేదు. ఇప్పటిదాకా గుత్తేదారు రూ.1.40 కోట్లకు బిల్లులు సమర్పించగా వీఎంసీ ఆమోదించింది.

నత్తనడకన పనులు...

నగరంలో ముఖ్యమైన 17 కూడళ్లను తొలివిడతలో ఎంపిక చేశారు. బెంజి సర్కిల్, నిర్మలా జంక్షన్, రమేష్ ఆసుపత్రి, మహానాడు, చల్లపల్లి బంగ్లా, పోలీసు కంట్రోల్ రూమ్, డీసీపీ బంగ్లా, ఆంజనేయ స్వామి కూడలి, చుట్టుగుంట జంక్షన్, విజయా టాకీస్, శారదా కళాశాల కూడళ్లు, సీతారాంపురం, సీతన్నపేట గేట్, పడవలరేవు, అప్సర, ఫుడ్ జంక్షన్, మధురానగర్ సర్కిల్స్‌లో ఏర్పాటు చేయాలి. ఈ కూడళ్లలో ఆధునిక ట్రాఫిక్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నారు. పనుల్లో ఏజెన్సీ తీవ్రజాప్యం చేసింది. పనుల్లో నాణ్యత లేక బిల్లుల చెల్లింపులో ఆలస్యం కాగా.. పనులు నెలలపాటు సాగాయి.

మిగిలినవి ఇంకెప్పుడు?...

ఇప్పటి వరకు ఎంపిక చేసిన కూడళ్లలో సిగ్నల్స్‌ను మాత్రమే ఏర్పాటు చేశారు. వారధి కూడలి, మహానాడు జంక్షన్, పోలీసు కంట్రోల్ రూమ్ సర్కిళ్లలో వేరియబుల్ డిస్‌ప్లే బోర్డులు పెట్టాలి. ఇవేకాక.. ముఖ్యకూడళ్లలో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ కూడా రావాలి. కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి వాహనదారులకు సూచనలు ఇస్తుంటారు. ఆయా కారిడర్లలో అన్ని సిగ్నళ్లను సమన్వయం చేసి కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానిస్తారు. అక్కడి నుంచే ఈ కూడళ్లలో ట్రాఫిక్ పర్యవేక్షణ ఉంటుంది. రద్దీ ఎక్కువ ఉన్న వైపు ఎక్కువసేపు ఆకుపచ్చ సిగ్నల్ ఉంటుంది. వాహనాలు తక్కువ ఉన్న మార్గంలో ఎరుపు సిగ్నల్ పడుతుంది. కీలకమైన కేంద్రీకృత నియంత్రణ వ్యవస్థనూ ఏర్పాటు చేయాలి. ఇవన్నీ పూర్తయితేనే ఈ ప్రాజెక్టు అక్కరకొస్తుంది. ప్రస్తుతం సాధారణంగానే వినియోగించాల్సి వస్తోంది. ఆరు నెలల కిందట ఈ పనులు మొదలవ్వాల్సి ఉన్నా సమన్వయలేమితో ఆలస్యం అవుతోంది.

భద్రతపై సన్నద్ధం | ఎల్ఈపీఎల్‌లో మాక్ డ్రిల్

పటమట, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ భద్రతా సన్నద్ధతపై అవగాహన కల్పిస్తూ పటమటలోని ఎల్ఈపీఎల్ మాల్‌లో శనివారం మాక్ డ్రిల్ నిర్వహించారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో దాడులు జరిగితే చేపట్టే సహాయక చర్యలపై జిల్లా అగ్నిమాపక అధికారి శంకరరావు ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. సంక్షోభ సమయాల్లో పౌరులు ఎలా స్పందిస్తే ప్రమాదాలు నివారించవచ్చో ఆయన వివరించారు. మాల్‌లో దాడులు జరిగిన సమయంలో ఎలా తప్పించుకోవాలి.. ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఎదురైతే వారిని ఆసుపత్రికి ఎలా తరలించాలనే విషయాలను కళ్లకు కట్టినట్లు వివరించారు. ఆటోనగర్ అగ్నిమాపక అధికారి కె.నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రికి తరలించే విధానం ఇలా..

అల్లాడుతోంది జీవం.. ఆలకించాలి మనం

అసలే మండుటెండలు.. నీటి కోసం మూగజీవాలు అల్లాడుతున్నాయి. కొండపల్లి ఖిల్లా ప్రాంతంలో దాహంతో ఉన్న వానరాలు నీటి కోసం తహతహలాడాయి. ఎక్కడా నీటి చుక్క కనిపించకపోవడంతో... రహదారిపై ఉన్న నీటి తడిని నాలుకతో కరిచి దప్పిక తీర్చుకున్నాయి.





- ఈనాడు, అమరావతి

WANTED P.R.O's
PUBLIC RELATION OFFICERS
Young and dynamic candidates with pleasing manners and convincing skills.
(Owning a Two wheeler essential)
ATTRACTIVE SALARY FOR DESERVING CANDIDATES
ADITYA DEGREE COLLEGES
• BENZ CIRCLE • SINGH NAGAR
VIJAYAWADA
Ph: 9949276665, 7098646662, 7032227162

కుమార్తెను చూసేందుకు వస్తూ తిరిగిరాని లోకాలకు | రహదారి ప్రమాదంలో సర్వేయర్ దుర్మరణం

కంచికచర్ల, న్యూస్‌టుడే : కూతురు అనారోగ్యంగా ఉందనే సమాచారంతో ఆమెను చూసేందుకు వస్తున్న తండ్రి రహదారి ప్రమాదంలో మృత్యువాత పడిన ఘటన కంచికచర్ల వద్ద శనివారం చోటుచేసుకుంది. ఎస్సై బోనగిరి రాజు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ సున్నపు బట్టీల ప్రాంతానికి చెందిన రఫీ ఉజ్ జమాన్ మహ్మద్(45) హైదరాబాద్‌లోని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సర్వేయర్‌గా పని చేస్తూ, ఇక్కడే ఒక హాస్టల్‌లో ఉంటున్నారు. రఫీ భార్య, ఇద్దరు కుమార్తెలు విజయవాడలో నివాసం ఉంటున్నారు. రఫీ తన పెద్ద కుమార్తెకు ఆరోగ్యం బాగా లేదనే సమాచారంతో ఆమెను చూసేందుకు హైదరాబాద్ నుంచి విజయవాడకు ద్విచక్ర వాహనంపై బయల్దేరాడు. కంచికచర్ల సమీపంలోని జాతీయ రహదారి బైపాస్‌పై వెళ్తుండగా, వాహనం అదుపు తప్పి బైపాస్ రక్షణ గోడను వేగంగా ఢీకొట్టింది. రఫీ రహదారిపై పడడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అతడి తమ్ముడు మహ్మద్ రబీ ఉజ్ జమాన్ బేగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృత దేహాన్ని నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎస్సై తెలిపారు.



రఫీ (పాత చిత్రం)

సాయి భాస్కర్ హాస్పిటల్స్ మరో మైలురాయి
దక్షిణ భారతదేశంలో రోబోటిక్ "జాయింట్ రీప్లేస్‌మెంట్" సెంటర్‌గా గుర్తింపు
AP's most experienced Joint Replacement Surgeon with World Class Robotic Technology
★ మోకాలు మార్పిడి
★ తుంటి మార్పిడి
★ రివిజన్ రీప్లేస్‌మెంట్
★ రోబోటిక్ మోకాలు మార్పిడి
★ ఆర్థోస్కోపి
★ ట్రామా & యాక్సిడెంట్
★ స్పైయిన్ సర్జరీ
A UNIT OF BMR HOSPITALS
డా॥ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి
M.S.(Ortho), DNB(Ortho), M.Ch(Ortho)
సీనియర్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్
సంప్రదించు వేళలు :
గుంటూరు : 9 AM to 3 PM
విజయవాడ : 5 PM to 8 PM
KALYANI ADS
సాయి భాస్కర్ హాస్పిటల్స్
గుంటూరు: 6/2 అరండల్‌పేట, గుంటూరు-2.
: 0863-2241370, 2354189, సెల్: 9052345649
విజయవాడ: మెయిన్‌రోడ్, పుష్పా హోటల్ సెంటర్, సూర్యారావుపేట,
ఫోన్స్: 0866-2433766, 2433767 సెల్: 9032031675

LIVER TRANSPLANT
SURGEON & HEPATOLOGIST
Services Now in
Aayush HOSPITALS ...experience life VIJAYAWADA
OPD Clinics at Aayush Hospitals
2nd THURSDAY of Every Month
Dr. Golamari Srinivasa Reddy
MBBS, MD (Internal Medicine - Manipal)
DM (Hepatology) (ILBS, New Delhi)
Fellowship Liver ICU & Transplant (King's Hospital UK)
Consultant - Hepatology & Transplant Hepatology
Star Hospitals, Hyderabad
4th THURSDAY of Every Month
Dr. Mettu Srinivas Reddy
MS, FRCS, PhD
Director Liver Transplant & HPB Surgery
Director for Pediatric Liver Transplatation
Star Hospitals, Hyderabad
For appointments call 7997456777
In association with STAR HOSPITALS Expertise • Excellence • Empathy
www.aayushhospitals.com
follow us @

(c) eenadu

పెళ్లి సంబంధాలు కోసం చూస్తున్నారా
ఆర్యవైశ్య కుల అవివాహితులకు సువర్ణావకాశం
నేడు ఆర్యవైశ్య కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ వేదికలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, ఆర్యవైశ్య కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, B బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (11 మే 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.
★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 80080 01686
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

కృష్ణా తీరం.. అక్రమాల పుట్ట
పికిల్ బాల్ కోర్టు పేరుతో నిర్మాణాలు
పట్టించుకోని అధికారులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే

చిన్నపాటి రేకుల షెడ్డు వేసుకున్నా అనుమతులు లేవని టౌన్ ప్లానింగ్ అధికారులు కూలగొడతారు. రెండు అంతస్తులకు ప్లాన్ తీసుకొని పైన చిన్న గది వేసుకుంటే మామూళ్ల కోసం వాలిపోతారు. కృష్ణా నది తీరంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు యథేచ్ఛగా చేస్తున్నా పట్టించుకునేవారు లేరు. నదీ తీరంలో ఎటువంటి నిర్మాణాలు కార్పొరేషన్ అనుమతి లేకుండా చేపట్టవద్దని స్పష్టమైన ఆదేశాలు ఉన్నా వైకాపా నాయకులకు లెక్కలేదు అనడానికి ఇక్కడ జరుగుతున్న నిర్మాణమే నిదర్శనం. పశ్చిమ నియోజకవర్గంలో ఓ మాజీ ప్రజాప్రతినిధికి సమీప బంధువు అని చెప్పి ఇక్కడ నిర్మాణం చేపట్టారు. తీరంలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే అనుమతులు లేకుండా కొందరు రిక్రియేషన్ సెంటర్లు తెరుస్తున్నారు. ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేయడానికి వీలు లేనప్పటికీ ఇక్కడ గేమ్ కోర్టు పేరుతో పక్కా నిర్మాణాలు చేపడుతున్నారు. విద్యార్థుల వద్ద రూ.వేలల్లో వసూలు చేసి కార్పొరేషన్‌కు మాత్రం ఏవిధమైన పన్ను చెల్లించని ఇటువంటి వ్యక్తులపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టకపోవడంతో ఇష్టానుసారం అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.


తీరంలో కడుతున్న భవనాలు

☛ ఈ విషయంపై బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ మురళీ గౌడ్‌ను సంప్రదించగా కృష్ణానదీ తీరంలో పక్కా నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వడం లేదని చెప్పారు. అనుమతి లేకుండా నిర్మాణం చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. గేమ్ కోర్టు నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులకు మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని దుర్గగుడి ఈవో శీనానాయక్ పేర్కొన్నారు. దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఈవో క్షేత్రస్థాయిలో శనివారం పరిశీలించారు. దుర్గాఘాట్‌లో భక్తులకు ఎదురవుతున్న ఇబ్బందులను స్వయంగా వీక్షించారు. తలనీలాలు సమర్పించిన భక్తులు పరిశుభ్ర వాతావరణంలో దుర్గాఘాట్‌లో స్నానాలు చేసేందుకు, మరుగుదొడ్లు, మహిళలు దుస్తులు మార్చుకునే గదులు ఏర్పాటు చేయాలని సూచించారు. కేశఖండన శాలలో తలనీలాలు సమర్పించే భక్తులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దుర్గాఘాట్, ఘాట్‌రోడ్డు, కనకదుర్గానగర్‌లో పూజా ద్రవ్యాలు, కొబ్బరి కాయలు విక్రయించే దుకాణాల్లో అధిక రేట్లు వసూలు చేయకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈలు కోటేశ్వరరావు, వైకుంఠరావు, ఏఈవోలు రమేష్ బాబు, శ్రీనివాసరావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.


దుర్గాఘాట్‌ను పరిశీలిస్తున్న ఈవో శీనానాయక్, పక్కన ఈఈలు కోటేశ్వరరావు, వైకుంఠరావు తదితరులు

ఉపాధ్యాయ సమస్యలపై 12న యూటీఎఫ్ ధర్నా

ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతుల షెడ్యూలు విడుదల కోరుతూ.. ఈనెల 12న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించాలని యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈక్రమంలో విజయవాడ అలంకార్ కూడలిలో ధర్నా చేయనున్నట్లు యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలల పునఃప్రారంభానికి ముందే బదిలీలు, పదోన్నతులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సీనియారిటీ జాబితాలను సరిచేసి వెంటనే ఉద్యోగోన్నతులు ఇవ్వాలని కోరారు. పాఠశాలలు ప్రారంభానికి ఇంకా నెల రోజులు మాత్రమే గడువు ఉందని, ఏ ప్రాంతంలో ఏ రకమైన పాఠశాల ఉంటుందో నేటికీ అధికారుల నుంచి స్పష్టత రాలేదన్నారు. విద్యార్థుల ప్రవేశాల్లోనూ గందరగోళం నెలకొందన్నారు. ఈమేరకు కలెక్టరేట్‌లో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహానికి ధర్నా నోటీసు అందజేశారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య, సహాధ్యక్షురాలు లీల, జిల్లా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు జి.రామకృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్ ఎ.అనంతకుమార్, కంచికచర్ల మండల శాఖ అధ్యక్షుడు ఎస్.చంద్రబాబు, నగర శాఖ నేతలు నోటీసు అందజేసిన వారిలో ఉన్నారు.


డీఆర్వో లక్ష్మీనరసింహానికి ధర్నా నోటీసు అందజేస్తున్న సమాఖ్య ప్రతినిధులు సుందరయ్య, లీల, రామకృష్ణ, అనంత్, చంద్రబాబు

బెజవాడ ఓపెన్ సీనియర్ డబుల్స్ టెన్నిస్ టోర్నీ నేడే

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే: దక్షిణ మధ్య రైల్వే విజయవాడకు చెందిన హంగింగ్ గార్డెన్ టెన్నిస్ క్లబ్ ఆధ్వర్యంలో నగరంలోని స్టార్ టెన్నిస్ అకాడమీలో ఆదివారం బెజవాడ ఓపెన్ సీనియర్ డబుల్స్ టెన్నిస్ టోర్నీ నిర్వహిస్తామని టోర్నీ నిర్వాహకులు తెలిపారు. 30+, 40+, 50+, 60+ డబుల్స్ కేటగిరీల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఉదయం 7 గంటలకు స్టార్ టెన్నిస్ అకాడమీలో రిపోర్టు చేయాలన్నారు. క్రీడాకారులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం సమకూర్చుతామన్నారు. విజేతలకు ట్రోఫీలు అందజేస్తామని వారు చెప్పారు.

రాష్ట్ర అడ్వకేట్స్ క్రికెట్ జట్టుకు రన్నరప్ ట్రోఫీ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: చెన్నైలో ఈ నెల 5 నుంచి 9 వరకు జరిగిన 6వ సౌత్ ఇండియా అడ్వకేట్స్ క్రికెట్ టోర్నీలో విజయవాడకు చెందిన రాష్ట్ర క్రికెట్ జట్టు రన్నరప్ సాధించినట్లు [illegible] రాష్ట్ర జట్టు రన్నరప్ ట్రోఫీని కైవసం చేసుకుందని ఫైనల్ మ్యాచ్‌లో తమిళనాడుతో తలపడి 8 వికెట్ల తేడాతో ఓటమిపాలైందని రాష్ట్ర అడ్వకేట్స్ క్రికెట్ సంఘం కార్యదర్శి పొన్నూరి సురేష్‌కుమార్ తెలిపారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన రాష్ట్ర అడ్వకేట్స్ క్రికెట్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు నష్టానికి 96 పరుగులు చేయగా.. తమిళనాడు జట్టు 13 ఓవర్లలో రెండు వికెట్లను కోల్పోయి 102 పరుగులతో ట్రోఫీని కైవసం చేసుకుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర జట్టుకు చెందిన ఎస్కే సాజిత్ (గుంటూరు) 'బెస్ట్ బౌలర్'గా ఎంపికై ప్రత్యేక బహుమతి అందుకున్నాడు.


ట్రోఫీతో జట్టు సభ్యులు

బ్రాయిలర్ ధరలు (కిలో రూ.లలో)
[illegible]

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర
ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 500 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.90/-.

ద్విచక్ర వాహనాల దొంగల అరెస్టు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: వివిధ జిల్లాల్లో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న దొంగలను కృష్ణా జిల్లా కంకిపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. [illegible] ఎస్పీ గంగాధరరావు [illegible] తెలిపారు. [illegible] గల్లు మసీదులో నమాజ్ చేసేందుకు వచ్చారు. నమాజ్ అయిన తర్వాత బయట పెట్టిన వాహనం కనిపించకపోవడంతో కంకిపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బృందాలుగా ఏర్పడి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిందితులను గుర్తించారు. వారి కదలికలను నిశితంగా పరిశీలిస్తూ [illegible]

మెకానిక్‌లుగా పనిచేస్తూ.. విలాసాలకు అలవాటుపడి..

వీరు ఐదు జిల్లాల్లో 17 పోలీసు స్టేషన్ల పరిధిలో 34 కేసుల్లో 50 ద్విచక్ర వాహనాలు చోరీ చేశారు. వీటి విలువ రూ.21.46 లక్షలుగా ఉంటుందని ఎస్పీ గంగాధరరావు పేర్కొన్నారు. నిందితులు మచిలీపట్నం [illegible] గోలుకు దుకాణానికి వెళ్లినప్పుడు హెల్మెట్ తీయడంతో నిందితులు చిక్కినట్లు ఎస్పీ చెప్పారు. నేరస్థులను పట్టుకున్న అధికారులు, సిబ్బంది చంద్రబాబు, పీఎస్ఎన్‌మూర్తి, సయ్యద్ బాజీబాబులను ఎస్పీ గంగాధరరావు రివార్డులతో సత్కరించి అభినందించారు.


వివరాలు వెల్లడిస్తున్న కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధరరావు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
LIC HFL
LIC HOUSING FINANCE LTD
with you, for your dream home
రీజనల్ ఆఫీస్: 201, 2వ అంతస్తు, కృష్ణ సఫైర్, ఇమేజ్ హాస్పిటల్ దగ్గర, హైటెక్ సిటీ మెయిన్‌రోడ్డు, హైదరాబాద్-500081. CIN: L65922MH1989PLC052257

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 నందు చెప్పబడిన నిబంధనలు మరియు అందలి సెక్షన్ 13(12)తో కలిపి చదవబడే విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3 క్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకొంటూ ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేసియున్నారని ఇందుమూలముగా తెలియజేయడమైనది. అయినప్పటికీ మా నోటీసులు నందు చెప్పబడిన బకాయి మొత్తములను ఈ ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లింపులో విఫలమైనందున, ఈ దిగువ చెప్పబడిన సంతకందారుడు, ఈ దిగువ చెప్పిన ఆస్తులను సదరు పై చట్టం యొక్క సెక్షన్ 13(4) తో కలిపి చదవబడే నిబంధన 8 క్రింద **లాంఛనముగా (సింబాలిక్) స్వాధీనము** చేసికొనియున్నారు.

వ. నెం.	లోన్ నెం. / ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీత పేరు	స్థిరాస్తి వివరములు	రిజర్వుధర (రూ.)	ధరావత్తు (రిజర్వు ధరలో 10%)	బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన)
1	లోన్ అకౌంట్ నెం. 700000000038, 700000000047 & 700000000061 మెస్సర్స్ రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్	**ఆస్తి యొక్క షెడ్యూలు** సెక్యూర్డ్ ఆస్తి – Regd MODT 798 of 2017 ప్రకారము టవర్స్ నెం.3, 4 & 5 మొత్తం ఆస్తి యొక్క షెడ్యూలు ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ జిల్లా, మంగళగిరి మండలం, కాజా గ్రామపంచాయతీ ఏరియా, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వెనుకవైపు, కాజా గ్రామము, సర్వే నెం. 83/B3 నందు 18428.3 చ॥గ॥ లేదా 15408.40 చ॥మీ॥ లేదా య॥ 3.8075 సెంట్లు స్థలము మరియు అందులోని "**రామకృష్ణ వెనుజియా**" మరియు 18428.3 చ॥గ॥ లేదా 15408.40 చ॥మీ॥ లేదా య॥ 3.8075 సెంట్లులో 12121.00 చ॥గ॥ విస్తీర్ణముగల అవిభాజ్యపు మరియు అనిర్ధిష్టపు భాగమైన స్థలముతో సహా యావదాస్తి.	రూ. 230,00,00,000/-	రూ. 23,00,00,000/-	Account No. HFLEESHYRK00038 IFSC Code: UTIB0CCH274 Property ID: ESHYRK00038 / **ఆస్తి లాంఛనముగా (సింబాలిక్) స్వాధీనం కింద ఉంది మరియు వేలం కొనుగోలుదారుకు LICHFL ఆస్తిని సింబాలిక్‌గా అప్పగిస్తుంది.**

సరిహద్దులు: తూర్పు: రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఆస్తి, ఇందులో రామకృష్ణ వెనుజియా టవర్ నెంబర్ 2 నిర్మిస్తున్నారు–86.77 మీ॥; **దక్షిణం:** 60' వెడల్పుగల గవర్నమెంట్ రోడ్డు–118.73 మీ॥; **పడమర:** 40' వెడల్పుగల లే-అవుట్ రోడ్డు–163.27 మీ॥; **ఉత్తరం:** రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఆస్తి, ఇందులో రామకృష్ణ వెనుజియా టవర్ నెంబర్ 6 నిర్మిస్తున్నారు–68.14 మీ॥

సెక్యూర్డ్ ఆస్తి – Regd MODT 3262 of 2017 ప్రకారము టవర్స్ నెం.2, 6 & 8 మొత్తం ఆస్తి యొక్క షెడ్యూలు
ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ జిల్లా, మంగళగిరి మండలం, కాజా గ్రామపంచాయతీ ఏరియా, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వెనుకవైపు, కాజా గ్రామము, సర్వే నెం.83/A, 83/B3, 84, 85/3 & 86/A నందు య॥ 6.12¹/₄ సెంట్లు లేదా 29632.9 చ॥గ॥ స్థలములో నిర్మిస్తున్న టవర్ నెం.2, 6, 8 క్లబ్ హౌస్ మరియు పార్కింగ్ ఏరియాలు 1 & 2 కలుపుకొని, య॥ 6.12¹/₄ సెంట్లు లేదా 29632.9 చ॥గ॥ స్థలములోని "**రామకృష్ణ వెనుజియా**" మరియు 19167.90 చ॥గ॥ లేదా 16026.80 చ॥మీ॥ లేదా య॥ 3.96 సెంట్లు అవిభాజ్యపు మరియు అనిర్ధిష్టపు భాగమైన స్థలముతో సహా యావదాస్తి.

ఐటమ్ నెం.1: టవర్ నెం.2
ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ జిల్లా, మంగళగిరి మండలం, కాజా గ్రామపంచాయతీ ఏరియా, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వెనుకవైపు, కాజా గ్రామము, సర్వే నెం.83/A & 83/B3 నందు 15681.60 చ॥గ॥ లేదా 13111.81 చ॥మీ॥ స్థలము మరియు అందులోని "**రామకృష్ణ వెనుజియా**" మరియు **హద్దులు: తూర్పు:** యస్.రవిచంద్రారెడ్డి యొక్క ఆస్తి & డి.నెం.82 లోని ఆస్తి; **దక్షిణం:** 60' వెడల్పుగల గవర్నమెంట్ రోడ్డు; **పడమర:** టవర్ నెం.3 యొక్క స్థలము; **ఉత్తరం:** టవర్ నెం.1 యొక్క స్థలము.

ఐటమ్ నెం.2: టవర్ నెం.6 మరియు 8
ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ జిల్లా, మంగళగిరి మండలం, కాజా గ్రామపంచాయతీ ఏరియా, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వెనుకవైపు, కాజా గ్రామము, సర్వే నెం.83/B3, 84, 85/3 & 86/A నందు 13951.30 చ॥గ॥ లేదా 11665.06 చ॥మీ॥ స్థలము మరియు అందులోని "**రామకృష్ణ వెనుజియా**" మరియు **హద్దులు: తూర్పు:** ఖాళీ స్థలము; **దక్షిణం:** ఖాళీ స్థలము; **పడమర:** ప్రతిపాదిత 40' వెడల్పుగల రోడ్డు; **ఉత్తరం:** రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఆస్తి.

సెక్యూర్డ్ ఆస్తి – Regd MODT 3567 of 2018 ప్రకారము టవర్స్ నెం.1 & 7 మొత్తం ఆస్తి యొక్క షెడ్యూలు
ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ జిల్లా, మంగళగిరి మండలం, కాజా గ్రామపంచాయతీ ఏరియా, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వెనుకవైపు, కాజా గ్రామము, సర్వే నెం.83/A, 83/B3, 84 & 86/A నందు య॥ 3.45 సెంట్లు లేదా 16698 చ॥గ॥ స్థలములో నిర్మిస్తున్న టవర్ నెం.1 & 7, య॥ 3.45 సెంట్లు లేదా 16698 చ॥గ॥ స్థలములోని "**రామకృష్ణ వెనుజియా**" మరియు 15084 చ॥గ॥ లేదా 12612.14 చ॥మీ॥ విస్తీర్ణముగల అవిభాజ్యపు మరియు అనిర్ధిష్టపు భాగమైన స్థలముతో సహా యావదాస్తి. మరియు **హద్దులు: తూర్పు:** ఆదిత్య టౌన్‌షిప్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఆస్తి; **దక్షిణం:** క్లబ్ హౌస్ B.P No. 55/2016/MGL యొక్క స్థలము; **పడమర:** టాట్ లాట్ ఏరియా యొక్క స్థలము, ఖాళీస్థలము; **ఉత్తరం:** రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఆస్తి.

డిమాండ్ నోటీసు తేదీ మరియు డిమాండ్ చేయబడిన మొత్తం	డిమాండ్ నోటీసు తేది: 21-05-2022 మరియు డిమాండ్ చేయబడిన మొత్తం: రూ.295,80,18,458/-
(సింబాలిక్) స్వాధీనము యొక్క తేది	30-01-2025
10.05.2025 తేదీనాటికి చెల్లించవలసిన మొత్తం బకాయి	రూ.484,68,76,512/-
ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://www.bankeauctions.com
ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్	M/s C1 India Private Limited
ఆస్తి తనిఖీ కొరకు తేది & సమయం	19.05.2025, 25.05.2025 & 07.06.2025 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల మధ్యన
టెండరు / సీల్డ్ బిడ్ సమర్పించుటకు చివరి తేది	12.06.2025 సా॥ 05.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	13.06.2025 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ వరకు (అపరిమిత పొడిగింపులతో)

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తులు (SARFAESI, చట్టం 2002 నందు నియమములు మరియు నిబంధనలకు లోబడి) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారు సీల్డ్ కవర్ / ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తులను **"ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే"** ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఆహ్వానించుచున్నాము.

1) **"ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించే వీలులేని"** ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "**ఆన్‌లైన్**" విధానము ద్వారా ఇ-వేలం **ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్** వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **M/s C1 India Private Limited** వారిచే నిర్వహించబడును.
2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ **https://www.bankeauctions.com** నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితంగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తిగల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడరు **M/s C1 India Pvt Ltd, ప్లాట్ నెం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గురుగ్రామం- 122003, హర్యాన, ఇండియా, హెల్ప్‌లైన్ సపోర్ట్ నెం. 91-7191981124/25/26, శ్రీ ధరణీకృష్ణ, ఫోన్: 99481 82222**, ఇ-మెయిల్ ఐడి: **andhra@c1india.com** నందు సంప్రదించగలరు.
3) ప్రతి బిడ్‌కు రూ.10,00,000/- పెంపుదల కోసం బిడ్డింగ్ పెంపుదల నిర్ణయించబడింది.
4) పైన పేర్కొన్న తేదీలలో ముందస్తు అపాయింట్‌మెంట్ తీసుకొని పైన పేర్కొన్న ఆస్తులను తనిఖీ చేసుకోవచ్చు. ఆస్తి తనిఖీ కోసం దయచేసి **మొబైల్ నెం. 9440159593 లేదా 9885794855** నందు సంప్రదించగలరు.
5) వేలం యొక్క అన్ని ఇతర నిబంధనలు & షరతులు అధికారిక వెబ్‌సైట్: **https://online.lichousing.com/eauction/** లో అనుబంధం-2గా పేర్కొనబడ్డాయి.
గమనిక: 1. షెడ్యూల్ ఆస్తికి సంబంధించి గౌరవనీయ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం ముందు రుణగ్రహీత దాఖలు చేసిన **SA/49/2025** పెండింగ్‌లో ఉంది. ఈ రోజు వరకు గౌరవనీయ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఎటువంటి స్టే జారీ చేయలేదు.

తేది: 10-05-2025, ప్రదేశము: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపండి

కృష్ణలంక, న్యూస్‌టుడే: లేబర్ కోడ్స్ రద్దు చేసి ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని ఆంధ్రప్రదేశ్ మధ్య తరగతి ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. బాలోత్సవ భవన్‌లో సంఘం ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఆర్.అజయ్‌కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ కరోనా సమయంలో పార్లమెంట్లో చర్చ లేకుండా కేంద్రం నాలుగు లేబర్ కోడ్లను దొడ్డిదారిన తీసుకు వచ్చిందన్నారు. ఆ లేబర్ కోడ్లు అమల్లోకి వస్తే ఇప్పుడున్న అనేక హక్కులను కార్మికులు, ఉద్యోగులు కోల్పోవాల్సి వస్తుందన్నారు. బ్యాంక్ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు వై.శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం కాకుండా ప్రభుత్వ రంగ బ్యాంకులు కృషి చేశాయని, వాటిని దెబ్బ తీసేందుకు విలీనాలు చేసినట్లు చెప్పారు. సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి జి.కిషోర్ కుమార్ మాట్లాడుతూ లేబర్ కోడ్స్ అమలు వల్ల కార్మికులు ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, కనీస వేతనాలు, పోరాడే హక్కులు కోల్పోవాల్సి వస్తుందన్నారు. మే 20న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెకు సంబంధించిన డిమాండ్లతో కూడిన తీర్మానాన్ని సదస్సులో ప్రవేశపెట్టారు. బీఎస్ఎన్ఎల్ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు ఎల్.కృష్ణ బాలాజీ, విద్యుత్ సంఘం రాష్ట్ర నాయకుడు ఎల్.రాజు, బ్యాంక్ అధికారుల సంఘం రాష్ట్ర నాయకుడు కేపీబీఎల్ నర్సింహ, బీమా ఉద్యోగుల సంఘానికి చెందిన కళాధర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అజయ్‌కుమార్. చిత్రంలో శ్రీనివాస్, బాలాజీ తదితరులు

రైల్లో బ్యాగు పోగొట్టుకున్న మహిళ
అప్పగించిన రైల్వే పోలీసులు

ఏలూరు నేర వార్తలు, న్యూస్‌టుడే: రైల్లో ప్రయాణిస్తున్న ఓ మహిళ తన బ్యాగు పోగొట్టుకున్నారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు దాన్ని స్వాధీనం చేసుకుని ఆమెకు అప్పగించారు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన రమాదేవి ఈ నెల 9న బంధువుల వివాహం నిమిత్తం తిరుపతి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో శనివారం కాకినాడ వెళ్లే రైలు ఎక్కి విజయవాడలో దిగిపోయారు. ఈ క్రమంలో ఆమె తన హ్యాండ్ బ్యాగు మర్చిపోయారు. ఇంటికి వెళ్లాక గుర్తించి విజయవాడ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు వెంటనే ఏలూరు రైల్వే పోలీసుస్టేషన్ ఎస్సై సైమన్‌కు సమాచారం అందించారు. అప్రమత్తమైన పోలీసు సిబ్బంది ఆ రైలు ఏలూరు రైల్వే స్టేషన్‌కు రాగానే హ్యాండ్ బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. బాధితురాలికి సమాచారం అందించి.. ఆమెను ఏలూరుకు రప్పించి బ్యాగు అప్పగించారు. బ్యాగులో రూ.13,500 నగదు, 21 తులాల బంగారు నగలు, చరవాణి ఉందని.. వాటి విలువ రూ.17 లక్షలు ఉంటుందని ఎస్సై చెప్పారు. ఆమె రైల్వే పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.


బ్యాగు అందజేస్తున్న రైల్వే ఎస్సై సైమన్, సిబ్బంది

ఇద్దరు ఆశా కార్యకర్తల దుర్మరణం

గూడూరు, పమిడిముక్కల, న్యూస్‌టుడే: మితిమీరిన వేగం ఇద్దరి మహిళల ప్రాణాలను బలిగొంది. ఈ హృదయవిదారక ఘటన మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారిపై గూడూరు మండలం తరకటూరు వద్ద శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురం పీహెచ్‌సీ పరిధిలోని ఆశా కార్యకర్తలు మచిలీపట్నంలోని జిల్లా స్థాయి సమావేశానికి బయలు దేరారు. మంటాడలో ఆరుగురు ఆశా కార్యకర్తలు ఆటోలో బందరు పయనమయ్యారు. ఆటో తరకటూరుపాలెం ప్రాంతానికి చేరుకున్న సమయంలో విజయవాడ నుంచి మచిలీపట్నం వస్తున్న కారు వేగంగా వచ్చి ఢీకొంది. దీంతో ఆటో పల్టీలు కొడుతూ పక్కనున్నబోదెలోకి వెళ్లిపోయింది. ఆటోలో ప్రయాణిస్తున్న వి.దుర్గ(40) అక్కడికక్కడే మృతి చెందగా, టి.విజయలక్ష్మి(48) మచిలీపట్నం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయారు. వారితోపాటు ఉన్న ఆశా కార్యకర్తలు ఎస్.శ్రీవాణి జి.నిర్మలాజ్యోతి, ఎం.సుజాతలతోపాటు ఆటో డ్రైవర్ ఎం.శ్రీమనోజ్‌కు గాయాలయ్యాయి. వారికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. మృతిచెందిన వారిలో దుర్గ తాడంకి, విజయలక్ష్మి గోపువానిపాలెం గ్రామాలకు చెందిన వారని తోటి కార్యకర్తలు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కారు మితిమీరిన వేగంతో రావడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.


91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్	ఉ. 7 - ఉ. 9
టెస్ట్ డ్రైవ్	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం సినిమా	మ. 2 - సా. 5
ఈ టాప్-20	సా. 5 - రా. 7
#హ్యాష్‌టాగ్	రా. 7 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297







తిరువూరు

• తిరువూరు • మైలవరం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

? కొండపల్లి బి.కాలనీ నుంచి వెంకటేశ్వర థియేటర్, మల్కాపురం, దామెర్లవీధి ప్రాంతాల్లో కొంత కాలంగా రేషన్ వాహనం రావడం లేదు. ఇతర చోట్ల ఉన్న రేషన్ వాహనాల వద్దకు వెళ్లి రేషన్ అడిగినా ఇవ్వడం లేదు. ఆ ప్రాంతంలో ఉన్న డీలర్ బియ్యం పంపిణీ పూర్తి అయ్యిందని చెబుతున్నారు. **- ఎం.శ్రీనివాసరావు, కొండపల్లి**

✔ రేషన్ వాహనం ఎందుకు ఆయా ప్రాంతాల్లో రేషన్ ఇవ్వడంలేదో ఎంక్వైయిరీ చేయిస్తాం. రేషన్ డిపో వద్ద కూడా విచారణ చేయిస్తాం. **- వెంకటేశ్వర్లు, తహసీల్దారు**

- న్యూస్‌టుడే, కొండపల్లి

? పశ్చిమ ఇబ్రహీంపట్నం కొత్తూరు మసీదు, యాదవుల బజార్లలో వీధి కుక్కలు అధికంగా ఉన్నాయి. ఉదయాన్నే బజారులోకి రావాలంటే భయమేస్తోంది. గడిచిన నెల రోజుల్లో శునకాల సంఖ్య మరింత పెరిగింది. **- కిషోర్‌కుమార్, ఇబ్రహీంపట్నం**

✔ రెండు నెలల కిందట ఇబ్రహీంపట్నంలోని అనేక ప్రాంతాల్లో శునకాలను పట్టించాం. తిరిగి మళ్లీ అధికారుల ఆదేశాల మేరకు ఆ పనిని నిర్వహిస్తాం.

- మధు, పారిశుద్ధ్య మేస్త్రీ - న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం



• స్థానిక పంచాయతీ లోని ఎస్సీ ఏరియాలో పలు మురుగు కాలువల్లో పూడికతో నిండిన వైనంపై స్థానికుల ఫిర్యాదును పంచాయతీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. శనివారం కార్మికులతో కాలువల్లోని పూడికను తొలగించారు.

స్పందనకు వందనం

- న్యూస్‌టుడే, మైలవరం



• పట్టణంలోని 6వ సచివాలయం పరిధిలో 10వ వార్డులోని మధిర రోడ్డులో మురుగు కాల్వలు అపరిశుభ్రంగా ఉండి దుర్వాసన వస్తోందని, దోమలు పెరిగి ఇబ్బందిగా ఉందని మేమున్నాం..మీకు తోడుగాకు చేసిన ఫిర్యాదును ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుర్రి జగదీష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి కార్మికులతో కాల్వల్లో బ్లీచింగ్, సున్నం చల్లించారు.

• పట్టణంలోని 8వ సచివాలయం పరిధిలో 14వ వార్డులో ముస్లిం బజార్‌లోని డ్రెయిన్‌లో పూడిక పేరుకుపోయిందని ఉందని స్థానికులు మేమున్నాం..మీకు తోడుగాకు చేసిన ఫిర్యాదును శానిటరీ అధికారికి తెలుపగా ఆయన స్పందించి కార్మికులతో పూడిక తొలగింపజేశారు. **- న్యూస్‌టుడే, తిరువూరు**

బంగారం.. వెండి చోరీ

చిత్రలేఖనం నేర్చుకోవడం వల్ల.. చిన్నారుల్లో జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు వారి ఆలోచనా విధానంలోనూ మార్పు వస్తోంది. సృజనాత్మకత బయటపడుతోంది. వారి ఊహాశక్తి మెరుగవుతుంది. ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు.. వారిలోని మానసిక ఒత్తిడిని తగ్గించి వారి భావాలను వ్యక్తీకరించేందుకు కళలు దోహదపడతాయి. ప్రస్తుతం ఉన్న చిన్నారులకు ఇవన్నీ చాలా అవసరం. వీటన్నింటికీ.. చిత్రలేఖనం ఔషధం లాంటిదని గురువులు పేర్కొంటున్నారు.

ఆధునిక చిత్రకళా నైపుణ్యాలన్నీ..

ప్రస్తుతం శిక్షణ శిబిరాల్లో పెన్సిల్ డ్రాయింగ్, లైన్, ఆబ్జెక్ట్, మెమరీ, పెర్‌స్పెక్టివ్, డాట్ రెండరింగ్(పెన్, ఇంక్), క్యారికేచర్, సహజ అధ్యయనం, పోర్ట్రెయిట్ డ్రాయింగ్ ఇలాంటివన్నీ నేర్పిస్తున్నారు. వాటర్ పెయింటింగ్స్ నుంచి ఆయిల్, పోస్టర్, యాక్రిలిక్, డ్రై, ఆయిల్ పాస్టెల్స్, చార్‌కోల్, గుడ్ల టెంపారా, కొలాజ్, గ్లాస్, వాల్, మ్యూరల్ పెయింటింగ్స్‌లో సాధన చేయిస్తూనే మట్టితో బొమ్మలు తయారు చేయడం కూడా నేర్పిస్తున్నారు.

పెన్సిల్ షేడింగ్ ఆర్ట్ నేర్చుకుంటున్నా



బాల్యం నుంచే చిత్రలేఖనం అంటే ఇష్టం. పాఠశాల స్థాయిలో జరిగే పోటీలకు హాజరవుతుంటాను. వేసవి సెలవుల్లో మరింత నైపుణ్యం పెంచుకునేందుకు శిక్షణ తీసుకుంటున్నాను. ప్రస్తుతం పెన్సిల్ షేడింగ్ ఆర్ట్ నేర్చుకుంటున్నా. మా తల్లిదండ్రులు సైతం నన్ను ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిర్వహించే చిత్రలేఖనం పోటీల్లో పాల్గొనాలనేది నా లక్ష్యం. **- ఎ.రితిక, విద్యార్థిని**

అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు..



చిత్రకళ నేర్చుకునే సమయంలో విద్యార్థుల మనసు ప్రశాంతంగా, ఉత్సాహంగా ఉంటుంది. వేసవి సెలవుల్లో తల్లిదండ్రులు చిత్రలేఖనం నేర్చుకునేందుకే అధిక ప్రాధాన్యం ఇవ్వడానికి ఇదీ కారణమే. వినూత్న ఆలోచన, జ్ఞాపకశక్తితోపాటు పట్టుదల, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. చాలామంది విద్యార్థులు చిత్రలేఖనం నేర్చుకున్న తర్వాత చదువులోనూ రాణిస్తున్నారు. **- పి.శ్రీనివాస్, ఫైన్‌ఆర్ట్స్ విభాగం అధ్యాపకులు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం**

క్రీడా శిక్షణ శిబిరాలు వినియోగించుకోండి


చిన్నారులతో ఏడీఆర్ఎం కె.శ్రీనివాసరావు, వల్లేశ్వర బి.తోకల, ఎం.దినేష్‌కుమార్ తదితరులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఏడీఆర్ఎం (ఆపరేషన్స్)శ్రీనివాసరావు కొండా సూచించారు. రైల్వే స్టేడియంలో దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమైన వార్షిక వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో సమయాన్ని వృథా చేసుకోకుండా ఇష్టమైన క్రీడల్లో ప్రవేశించి శిక్షణ పొందాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్, డివిజనల్ స్పోర్ట్స్ అధికారి వల్లేశ్వర బి.తోకల మాట్లాడుతూ.. అథ్లెటిక్స్, క్రికెట్, ఫుట్‌బాల్, కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో వచ్చే నెల 7వ తేదీ వరకు నిష్ణాతులైన శిక్షకులు, సీనియర్ క్రీడాకారులతో శిక్షణ జరుగుతుందన్నారు. సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ (జనరల్) ఎం.దినేష్‌కుమార్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ముఖ్యఅతిథి కె.శ్రీనివాసరావు అధికారికంగా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో 50 మంది చిన్నారులు పాల్గొనగా.. స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్ ఎ.శరత్‌చంద్ర పర్యవేక్షించారు.

ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగుల జిల్లా కార్యవర్గం


కార్యవర్గ సభ్యులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: ఏపీ వాణిజ్య పన్నుల శాఖ ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగుల సంఘం కృష్ణాజిల్లా శాఖ ఎన్నికలు శనివారం నిర్వహించారు. పాత పోలీస్ కంట్రోల్‌రూమ్ సమీపంలోని సంఘ కార్యాలయంలో ఎన్నిక జరిగింది. సంఘం అధ్యక్షుడిగా బాపట్ల గోపాలకృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా నర్రా మాణిక్యాలరావు, కోశాధికారిగా పి.ఇమ్మానియేల్, కార్యాలయ కార్యదర్శిగా ఆర్.రమేష్, ఉపాధ్యక్షుడు 1గా ఎస్.కె.రహిమాన్, ఉపా[illegible]

కృష్ణా జిల్లా బార్ అసోసియేషన్స్ ఫెడరేషన్ కార్యవర్గం ఎన్నిక



సమావేశమైన జిల్లాలోని బార్ అసోసియేషన్ల అధ్యక్షులు, కార్యదర్శులు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: [illegible] సియేషన్ అధ్యక్షుడు), కార్యదర్శిగా దివి పోతురాజు(మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు), ఉపాధ్యక్షుడిగా సనక రఘురామప్రసాద్(అవనిగడ్డ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సరిహద్దుల్లో దేశ రక్షణ కోసం పోరాడుతున్న వీర జవాన్లకు సంఘీభావం తెలిపారు. ఇకపై ప్రతి శుక్రవారం జాతీయ జెండా, బ్యాడ్జి ధరించి విధులకు హాజరవ్వాలని తీర్మానించారు.

6జి సేవల్లో ప్రపంచానికే మన దిశానిర్దేశం

టీఈఎంఏ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎన్.కె.గోయల్

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన 5జి సేవలను అందించిన దేశం [illegible]



[illegible]

[illegible] రేడియో [illegible] సినీనటి, [illegible] మాట్లాడుతూ [illegible] వచ్చిన సిటి [illegible]

పికిల్ బాల్ ప్రీమియర్ లీగ్ నేడే

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: పికిల్ బాల్ రిపబ్లిక్ ఆధ్వ[illegible] 50వేలు నగదు బహుమతులు కూడా అందజేస్తామన్నారు. సాయంత్రం జరిగే ముగింపు కార్యక్రమానికి శాప్ మాజీ ఛైర్మన్ పోలినేని అంకమ్మచౌదరి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు.

13న జిల్లా అండర్-16 క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: [illegible] లకు అర్హులన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు వయసు ధ్రువీకరణ పత్రంతోపాటు వ్యక్తిగత స్పోర్ట్స్ కిట్‌తో అదే రోజు ఉదయం 7 గంటలకు స్టేడియంలోని జిల్లా క్రికెట్ సంఘ కార్యాలయం వద్ద హాజరవ్వాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ 98490 10492 నంబరులో సంప్రదించాలన్నారు.

EENADU Classifieds


LEASE/ RENT

ఒక ఎకరంలో గోడౌను లీజుకు / అద్దెకు ఇవ్వబడును. NH-5 ఫేసింగ్, కేసరపల్లి జంక్షన్ దగ్గర మీరు కోరిన విధంగా కట్టించి ఇవ్వబడును. ✆ 99358 75568.

LEASE

COMMERCIAL BUILDING FOR LEASE
Each Floor 2400 S.Ft. Total 4 Floors 9,600 S.Ft. with Ample Car Parking.
SUITABLE FOR Govt. / Corporate Offices, Banks, Show Rooms ETC
Near Tilottama Hotel Opp: Old Bus Stand, MG Road, Vijayawada
✆ 99490 70694

12000 SQFT New Commercial Building In the heart of town for lease



+ North-East Corner East facing Building
+ Cellar Car Parking
+ Big lift Facility
+ 2 Wheelar Parking
+ Total Fire Safety System
+ New Fully Furnished

Old Bustand, Sattenapalli, Palnadu Dist. Ph: 95501 99608

3 Floors building, 2000 S.Ft., each with cellar and spacious parking for rent. Residential, Office or commercial. Gurunanak Colony. ✆ 96428 00666.

ఏలూరు రోడ్, మాచవరం డౌన్‌లో 3 B/R, అటాచ్డ్ బాత్, ఫుల్ కబోర్డ్స్, కారు పార్కింగ్‌తో ఇండిపెండెంట్ హౌస్ 1st ఫ్లోర్‌లో రెసిడెన్స్‌లకు, ఆఫీసులకు అద్దెకు. ✆ 98855 40456.

విజయవాడ గాయత్రినగర్, ఆచార్యరంగా వీధిలో 2BHK, ఫస్ట్ ఫ్లోర్ ఇండిపెండెంట్ హౌస్ (క్రైస్తవులకు మాత్రమే) అద్దెకు. సెల్: 92464 71857, 98489 26691.

భవానిపురం భవానీ హాస్పిటల్ ఎదురు సందు Sri nilayam apartment 1st floor లో 1600 SFT 3BHK ఫ్లాట్ నంబర్ 102 అద్దెకు కలదు. సంప్రదించగల నెంబరు: 9866071732

విజయవాడ దగ్గర, పెనమలూరులో పెనమలూరు హైస్కూల్ దగ్గర 2BHK ఇండిపెండెంట్ ఇల్లు (6500/-) అద్దెకు కలదు. 89776 44269, 74164 92534.

గుణదల ESI బస్టాప్ వద్ద (జియానె) బైబిల్ స్కూల్ వద్ద 2nd ఫ్లోరు 3 BHK, లిఫ్ట్, కార్ పార్కింగ్ సౌ॥లతో అద్దెకు కలదు. (నో బ్రోకర్స్) ✆ 94909 63753.

విజయవాడ లబ్బీపేట గ్రీన్‌ల్యాండ్ ఫంక్షన్‌హాలు ఎదురు చందనగ్రాండ్ ప్రక్క సందులో వైష్ణవి రెసిడెన్సీలో F.No.: G-1నందు 3 BHK ఫ్లాట్ అద్దెకు ఇవ్వబడును. ✆ 89350 65785.

విజయవాడ, మధురానగర్, పెదపూడివారివీధి నందు తూర్పు రోడ్డు గలిగిన 2B/R ఇండిపెండెంట్ హౌస్ అద్దెకు కలదు. ✆ 95818 26633.

3 BHK కమర్షియల్ ఫ్లాట్స్ అద్దెకు కలవు
విజయవాడ మహానాడు రోడ్డులో న్యూ G+5 బిల్డింగ్‌లో Ist, 2nd, 4th ఫ్లోర్లు 2,200 S.Ft. X 3 ఫ్లోర్లు కమర్షియల్ స్పేస్, ఆఫీసులకు, బ్యాంకులకు అద్దెకు ఇవ్వబడును.
✆ 88975 63506

పటమట హైస్కూల్ రోడ్ RR గార్డెన్స్‌లో KKR గౌతమ్ స్కూల్ ఎదురుగా 3500 S.Ft., 2 ఫ్లోర్స్ బ్యాంక్స్, రెస్టారెంట్స్, ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 99495 66646.

Commercial Tolet 3 BHK RES 1750Sft @ Donbosco School Rd Patamata & 3BHK & Office Floors 1900 Sft with Centralised Ac, Suitable For Banks & Offices @ Kanuru. Contact: 9848953880/ 79972 95291.

G+2 బిల్డింగ్ అద్దెకు
VJA లబ్బీపేట పిచ్చయ్య వీధి, S.S. కన్వెన్షన్ ఎదురుగా డోర్ నెం. 39-2-55లో ప్రతీ ఫ్లోర్ 1,350 S.Ft.తో 3 ఫ్లోర్లు విడిగా / మొత్తంగా కమర్షియల్స్‌కు అద్దెకు కలవు.
✆ 92927 08155 94404 04484

Iron Yard; Bhavanipuram 1st floor available for rent. For Offices/C&F Godowns 30 Ft x 50 Ft; 15 Ft x 50 Ft VJA. Contact ✆ 94403 13198.

3600 S.Ft. Commercial Space
బందరు రోడ్డు ఫేసింగ్ (కామయ్యతోపు సెంటర్) 2nd ఫ్లోరు L.P. షోరూం బిల్డింగ్, Opp. KFC, లిఫ్టు, కార్ పార్కింగ్ సౌ॥లతో లీజు లేక అద్దెకు
✆ 92903 83838

VJA ఆటోనగర్ 3, 4 క్రాస్‌రోడ్స్‌లలో హోటల్స్‌కి, షాపులకి అనువైన రన్నింగ్‌లో ఉన్నలాడ్జి అద్దెకు ఇవ్వబడును. ✆ 96181 26161, 88724 45599.

4500 S.Ft. అద్దెకు
విజయవాడ ఆటోనగర్ ఫైర్‌స్టేషన్ దగ్గర మెయిన్ రోడ్డు ఫేసింగ్‌తో 4500 S.Ft. గల ACC బిల్డింగ్ గోడౌన్స్ / ఇండస్ట్రీస్‌కు అద్దెకు ఇవ్వబడును.
✆ 98481 10809

గుంటూరు, కోయవారిపాలెం, ప్రత్తిపాడు రోడ్, TMC మిల్లు 46000 చ॥అ॥ 400 KV కరెంట్‌తో అద్దెకు ఇవ్వబడును. 94402 61016, 99499 64921.

ఆఫీసుకు 2nd ఫ్లోర్, మాచవరం, ఏలూరు రోడ్, ఫేస్ 322 S.Ft. అద్దెకు కలదు. ✆ 94415 25872.

గంగూరులో శ్రీ సీతారామ గార్డెన్స్ A/C ఫంక్షన్ హాల్ ఎదురుగా నలంద విద్యానికేతన్ ప్రక్కన రోడ్ ప్రక్కనే ఉత్తరం వైపు 7,800 చ॥అ॥ బిల్డింగ్ గోడౌన్‌లకు అద్దెకు ✆ 94413 35555, 99481 32255

TO LET

Resi Independent House Ground Floor 2 BHK + Car Parking Back side of Kalanikethan, Adarsa Road, Labbipet, VJA-10. Pref Govt/Bank Employees. Contact ✆ 98480 66292.

విజయవాడ శ్రీనివాసనగర్ బ్యాంకు కాలనీ 3వ రోడ్డులో NCC ఆఫీసు ఎదురు రోడ్డులో ప్లాట్ నెం.149 బొమ్మరిల్లు 3వ ఫ్లోర్‌లో 3BHK Flat 2,700 S.Ft అద్దెకు కలదు. ✆ 99496 60642.

గురునానక్ రోడ్ మెయిన్‌రోడ్‌కి దగ్గరలో CTO కాలనీలో 3BHK ఇండిపెండెంట్ హౌస్ అద్దెకు. (ప్రభుత్వ ఉద్యోగస్తులకు మాత్రమే). ✆ 77026 57529, 99639 23529.

3500 Sq.Feet Rent for Office or Guest House Purpose in D.No: 40-1-23, Ramineni Ranga Rao Street, Near Fortune Murali Hotel, MG Road, VJA. Cont: 98481 29349.

Machilipatnam Bypass Road 2000 Sft 3 Floors Each, Car Parking, New Building Ready to Move Offices, Hostels, Colleges. Etc. ✆ 98481 65699.

COMMERCIAL

VJA Patamata Old PNT Colony, Beside Nirmala Convent, Plot No. 1, Ground Floor 600 Sq.Ft. Semi Furnished Commercial Space for Rent ✆ 70368 82222.

గోడౌన్ అద్దెకు
హైవే దగ్గరలో, ఉప్పులూరులో 9000 S.Ft. గోడౌన్ చుట్టూ కాంపౌండ్ వాల్, కరెంట్, వాటర్ సౌకర్యంతో అద్దెకు కలదు.
✆ 63030 54291

విజయవాడ - గొల్లపూడి మహేంద్రనగర్ అగ్రిమార్కెట్ కమిటీ రోడ్ ఎదురుగా బహారియా బిల్డింగ్ 38,000 SFT G+4 అద్దెకు కలదు. ✆ 94401 81233, 80962 54301, 96408 74898.

VJA పాయకాపురం శాంతినగర్ రవీంద్ర థియేటర్ ఎదురుగా 1100 Sft. గల గ్రౌండ్ ఫ్లోరు & 1100 Sft. గల 1st ఫ్లోరు. బ్యాంకులకు/ఆఫీసులకు అద్దెకు ✆ 94401 03887.

కానూరు 80 అడుగుల రోడ్డులో శస్త్ర కాలేజ్ ఎదురుగా G+3 2100 S.Ft గల బిల్డింగ్ అద్దెకు కలదు. సంప్రదించండి. ✆ 92474 74306

COMMERCIAL SPACE FOR RENT
ఏలూరు రోడ్డు, అరండల్‌పేట, మెయిన్‌రోడ్ నుండి 2వ బిల్డింగ్ 1st & 2nd ఫ్లోర్స్ - 900 sft. ఆఫీస్ / షోరూం / ఫ్లెక్సీ / బుక్స్ ప్రింటింగ్ కొరకు అద్దెకు ఇవ్వబడును.
94944 06748

అద్దెకు కమర్షియల్ బిల్డింగ్
కాకినాడ భానుగుడి సెంటర్ నందు మంచి ప్రైమ్ లొకాలిటీ లో ఈస్ట్ ఫేసింగ్ 720 చదరపు గజాల స్థలము లో కార్ పార్కింగ్ సదుపాయం తో షో రూమ్ లకు అనువుగా బిల్డింగ్ కట్టించి అద్దెకు ఇవ్వబడును. ఆసక్తి కలవారు సంప్రదిచగలరు
Cell: 98485 55572

JOBS

Wanted Female Telecallers & Councellors. Qly: Any Degree, Exp: Freshers and Experienced. Sal: 12 to 15K + Incentive. ✆ 92955 59727.

Wanted Play School Teachers. Salary Negotiable. (Fluent English) at Bhavanipuram. ✆ 97033 04261.

MS Excel know, Tele Callers required for Agency for Banking & Non Banking Collection for Vijayawada. Qul: 12th Pass. ✆ 81218 04781.

విజయవాడలోని మా కార్పొరేట్ గిఫ్టింగ్, ప్రింటింగ్ ఆఫీస్‌లో పనిచేయుటకు 10th లేదా ఇంటర్ చదివి, కనీసం 1-2 సం॥లు అనుభవం ఉన్న యువకులు కావలెను. జీతం: 13-15 వేలు వరకు. Ph: 63093 13888, 70361 14488.

అమెరికాలోని తెలుగు వారి ఇంట్లో ఒక సంవత్సరం వయస్సు గల చిన్న బాబు యొక్క బాగోగులు చూసుకొనుటకు వీసా ఉన్న మహిళ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సెల్: 98850 28080.

సూర్యారావుపేటలోని ప్రముఖ గైనకాలజీ హాస్పిటల్‌లో పనిచేయుటకు నర్స్, ఫార్మసిస్ట్ మరియు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన రిసెప్షనిస్ట్ కావలెను. సంప్ర: Ph. No. 83318 36499.

శ్రీ సాయి అంజన చిట్‌ఫండ్స్, గాంధీనగర్ విజయవాడ నందు పనిచేయుటకు రికవరీ స్టాఫ్ (Male) కావలెను. సంప్ర: 76600 08326, 63034 19997.

Wanted 100 లారీలు ఉన్న సిమెంట్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీకి దాచేపల్లి నందు పని చేయుటకు 10 సం. అనుభవం ఉన్న హెవీ వెహికల్స్ మెకానికల్ మెయింటనెన్స్ సూపర్‌వైజర్ కావలెను. Ph: 7331 191178.

కంచికచర్ల ప్రాంతంలో పనిచేయడానికి అకౌంటెంట్ ఎగ్జిక్యూటివ్ కావలెను. 2-3 సంవత్సరాల అనుభవం కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సెల్: ✆ 94908 25777.

ఆల్టింగ్ డ్రైవర్లు కావలెను. Female / Male నెలకు- 25 వేలు అపైన Income ఉంటుంది. ఫుల్ టైం ఉండేవారే కావాలి అడ్వాన్స్: 1000/- ఉంచాలి 10 సం॥ మీ ఆదరణ నమ్మకంతో: DS డ్రైవర్ సర్వీసెస్. ✆ 91601 41423.

ప్రముఖ ఆఫీస్‌లో వర్క్ చేయుటకు ఆఫీస్ మేనేజర్ మరియు కంప్యూటర్ నాలెడ్జ్ గల ఆఫీస్ స్టాఫ్ కావలెను. Qul: ఇంటర్ & డిగ్రీ. బయోడేటాను వాట్సాప్‌కు పంపగలరు. ✆ 96761 41414.

Wanted Marketing Executives for a reputed Company, 2 wheeler must (Good salary + bonus + inc). ✆ 87126 15999, 81791 14124

Require Female Academic Counsellors for Nakshatra Overseas. Sal: 16K & Incentives, Work Place: Patamata, Vijayawada. ✆ 96031 36899.

A Reputed Real Estate Company Requires Female Telecallers & Marketing Executives Work @ Gurunanak Colony, Salary, Commission + Inc. ✆ 9133574455.

For a Reputed Publication Requires Tele Sales Executive - English, Telugu & Hindi fluency. Exp. Preferable (Female only). Q: Degree / B.Tech. Vijayawada. ✆ 91541 21921.

Wanted Experienced Faculties to Teach MS Office, C Language, Java, Python, Tally, SAP, DTP, Auto CAD, 3DS Max, Revit, Catia, Nx Cad. Ph: 99859 43539.

Required IT Professionals & MBA person willing to work in software company near Vijayawada. Looking forward for profiles of developers (full stag front end), Tester and business administration with 3-5 yrs experience Share CV to contact@kyrencs.com

Wanted Male Accountant above 5 years experience any degree pass/fail MS Office must 2 wheeler must 94908 45879. mvvkumar1967@gmail.com

Wanted Hostel Wardens, DEO's, Vice Principal/A.O to work in Sri Medha for CA College in Labbipet. Only Male. Qual: Degree/PG. Exp: Min.2yrs. 91542 10069.

DR.Pratap Hospital, Mahanadu Road, Vijayawada. Wanted Receptionist, Staff Nurse Male/Female Digital Marketing Executive, Photo Graphy & Video Editing Executive. ✆ 63603 48989.

WANTED
Kusalava Hyundai Requires below people to work at Vijayawada Branch.
Sr.Sales Consultants - 10 No's
Technicians - 10 No's
Penal Advocate - 1 No's
Sparepart Helpers - 3 No's
Send Your resume to
jd.i@kusalava.com
9550179110

Wanted Teachers Qualified for Maths, PS, upto X, Experienced Full Time NCC C Holder Preference. Salary: 20,000/- Bezawada Raja Rao High Scool, Aravinda St., Vidyadharapuram, VJA. ✆ 0866-2411914.

Wanted Experienced Telecallers, Incharges, Educational Institutions Salary - 10K to 15K, Ph. 99487 93693, 94923 31473.

Wanted: Telecallers and Counsellors for Reputed Overseas Educational Consultancy in Vijayawada. Experience Preferred. Age Between 20 Yrs to 40 Yrs. ✆ 96662 78888.

Wanted: J.Ls (Maths, Phy. & Che.) Vice Principal, Co-ordinator & Wardens Male -3 & Female -2. Sri Gowtham Jr. College, VJA, Kanuru. ✆ 96425 58058, 91547 51815.

Wanted Maths, PS, English, Science, EVS and Quran Teacher for a School Located in Labbipet. Send your CV Through WhatsApp to. ✆ 98491 00787.

Jobs in IT Sector (Software). Qual: Any Degree, B.Tech, MCA ★ Sal: 4 to 5 Lacs (P/A). Location: Chennai, Banglore, Pune, Hyd. ✆ 91210 57233.

Wanted 6 to 10th Class IIT/NEET Teachers Salary 15,000/- to 25,000/-. A Little Flower The Leader EM Schools, Krishna Dt. ✆ 99128 41111, 88857 77859.

Tele-Callers (Female) Required for a Reputed Consultancy (15+ Years) in Vijayawada. Salary + Incentives. Contact: 92462 29111.

Wanted Experienced Auto Driver to work in Pharmaceutical Distribution at Teachers Colony, Patamata, Vijayawada ✆ 99891 09191.

Wanted Staff Telecallers-2, Marketing Manager, Marketing Executives-2, HR, Electrician, Machinery Maintenance Incharge, Accountant. Contact: ✆ 63004 59009.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం Hyd కొరకు 10th ఆపైన చదివిన స్త్రీ/పు, టెలికాలర్స్, కస్టమర్‌కేర్, సూపర్‌వైజర్లు కావలెను. భో + వ + మంచి జీతం కలదు. ✆ 949165 1122/ 94918 21122.

టీచర్లు కావలెను: డిగ్రీ, PG మరియు హైస్కూల్ తెలుగు లేడీ టీచర్లు కావలెను. స్థానికులకు ప్రాధాన్యత. సంప్రదించండి: రాకేష్ పబ్లిక్ స్కూల్, K.L.Rao నగర్, చిట్టినగర్, విజయవాడ. Cell: ✆ 98491 85651.

ప్రముఖ బ్యాంక్ సంస్థలో పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం: 12K - 20K + ఇన్సెంటివ్స్. ✆ 99482 00553, 91549 15047.

WANTED
A Reputed Multi Brand Luxury Car Service Center Requires in Visakhapatnam.
SERVICE ADVISORS / ENGINEERS
(with good salary package)
TRAINEE SERVICE ADVISORS also can apply
Call & Submit Resumes
Whatsaap - Ganesh
91210 37765
63034 07936
11-8-113, Dasapalla Hills, Visakhapatnam -530002

విజయవాడలో ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు అనుభవం కల్గిన లేడీ టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, అలవెన్సులు కలవు. ✆ 82970 14789.

VJA, గాంధీనగర్‌లోని డాక్యుమెంట్ రైటర్ దగ్గర పనిచేయుటకు ఇంగ్లీషు, తెలుగులో అను టైప్ నందు అనుభవం గల DTP ఆపరేటర్ (M) కావలెను. ✆ 70320 60786.

త్రినేత్ర హోంకేర్ నందు వృద్ధులకు / పేషెంట్స్ / వంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం18K. ✆ 85209 80099, 85208 74499.

ప్రముఖ AD Agencyలో పనిచేయుటకు Computer Operator, Coreldraw, Designer, Marketing Executives కావలెను. సంప్ర: ✆ 98665 01439, 72478 39999.

విజయవాడలో బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేయుటకు డిగ్రీ చదివి టూ వీలర్ కలిగిన 30 సం.లలోపు పురుష అభ్యర్థులు కావలెను. పార్ట్‌టైం చేయగలిగినవారు సంప్రదించండి. ✆ 91914 65588.

హైదరాబాదులో ఇంట్లో ఉండి వంట మరియు ఇంటి పనులు చేయుటకు మహిళ కావలెను. 50 సం॥లోపు వారికి మరియు పెన్షన్ గాని ఎటువంటి బాధర బందీలు లేని వాళ్లకి మొదటి ప్రాధాన్యత. ✆ 96031 36789.

ప్రముఖ బ్యాంకునకుచెందిన కలెక్షన్ ఏజెన్సీ నందు టెలికాలింగ్ చేయుటకు స్త్రీ అభ్యర్థిని కావలెను: 9:30Am to 6:30 Pm, జీతం: 15,000 /- రామలింగేశ్వరనగర్, VJA. ✆ 99692 92470.

ప్రముఖ ఆక్వా ఫార్మా కంపెనీలో పనిచేయుటకు క్రింది స్టాఫ్ కావలెను. 1) ఆక్వా సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ 2) గ్రాఫిక్ డిజైనర్స్ 3) అసిస్టెంట్ అకౌంటెంట్స్ 4) మైక్రోబయాలజిస్ట్స్ 5) ఆఫీస్ అసిస్టెంట్ (F) ✆ 73311 34985.

గుంటూరు, కృష్ణ జిల్లాలలో టెలికం టవర్ వర్క్ కోసం ఫైబర్ & సివిల్ సూపర్‌వైజర్స్ కావలెను. 93477 95699, ap.hr@srisiriinfra.com

హనుమాన్‌జంక్షన్‌లో ఇంట్లో ఉంటూ ఇద్దరు మనుషులకు ఇంటిపని, వంటపని చేయుటకు ఆడమనిషి కావలెను. జీతం: 10 వేలు + ఉచిత వసతి ✆ 74165 83810.

విజయవాడలోని ప్రముఖ ఫ్లెక్సీ ఆఫీస్ నందు పనిచేయుటకు గ్రాఫిక్ డిజైనర్స్ కావలెను. జీతం: సీనియర్స్‌కు 25 వేలు, జూనియర్స్‌కు 12 వేలు సంప్రదించండి. ✆ 99518 88817.

బ్యాంక్ వాల్యూవర్ ఆఫీసు విజయవాడ/ గుడివాడ/ తిరువూరు నందు పనిచేయుటకు Diploma Civil అభ్యర్థులు కావలెను. వాల్యూవర్‌గా వర్క్ అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత కలదు. C.: 9989976995.

మా సంస్థ నందు పనిచేయుటకు పేజీమేకర్, ఫోటోషాప్, బుక్ వర్క్ నందు అనుభవం గల DTP ఆపరేటర్లు, ప్రూఫ్ రీడర్లు కావలెను. మంచి జీతం. ✆ 89786 85897.

విజయవాడ MG రోడ్‌లోని ప్రముఖ షాపింగ్ మాల్ నందు క్లీనింగ్‌లో అనుభవం గల క్లీనింగ్ బాయ్స్ కావలెను. జీతం : 15,000/-, విడిది రూమ్ సౌకర్యం. ✆ 97044 33644, 90002 97598.

టెలికాలర్స్ కావలెను. విజయవాడలోని ప్రముఖ బ్యాంక్ సంబంధిత DSA నందు పనిచేయుటకు. జీతం: 10000 to 12000 + ఇన్సెంటివ్స్. ✆ 93928 71500, 99663 00057.

కేబుల్ TV యూనిట్ నందు పనిచేయుటకు ★ కంప్యూటర్ ఆపరేటర్స్, ★ హెల్పర్స్ లేడీస్ కావలెను. రామవరప్పాడు, విజయవాడ. ✆ 91331 15789.

ప్రముఖ మెడికల్ షాపులో పనిచేయుటకు అనుభవం గల Male అభ్యర్థులు కావలెను. ఆసక్తిగలవారు సంప్ర : ఆధ్య ఆరోగ్య ఫార్మసీ, పటమట, VJA. సెల్: 95505 36699.

విజయవాడ 1 టౌన్‌లో పనిచేయుటకు వాచ్‌మెన్ ఫ్యామిలీ (50 సం॥లోపు) కావలెను. 93462 22241.

విజయవాడ బందరు లాకుల దగ్గర శ్రీ కనకదుర్గ ఆటోమొబైల్‌లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (M/F) కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత టైం: 10 to 8:30 ✆ 83329 76116.

గృహిణులకు అవకాశం. ప్రముఖ MNC కంపెనీ నందు పనిచేయుటకు గృహిణులు కావలెను. Qul: డిగ్రీ, వయస్సు: 27 to 45, టైమింగ్స్: 9.20 AM to 1 PM ✆ 90009 71188, 99669 12367

ప్రముఖ ట్రావెల్స్ కంపెనీకి ఫిమేల్ టెలికాలర్స్ ఫుల్‌టైం పనిచేయుటకు కావలెను. హిందీ, ఇంగ్లీష్, తెలుగు మాట్లాడాలి. కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి. ✆ 96666 36353, 92909 74222.

విజయవాడ బృందావన్ కాలనీలో త్వరలో ప్రారంభించనున్న జ్యూయలరీ షాపు నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★ సేల్స్ గర్ల్స్, బాయ్స్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ✆ 94933 53552

విజయవాడ మెట్రోపాలిటన్ హోటల్ వారికి స్టాఫ్ కావలెను. సెక్యూరిటీ గార్డ్ ★ సౌత్ ఇండియన్ చెఫ్ ★ హౌస్ కీపింగ్ బాయ్స్ ★ ఎలక్ట్రీషియన్ ★ ఆకర్షణీయమైన జీతం ✆ 72888 85598.

విజయవాడ SVR హాస్పిటల్ వారికి ★ డ్యూటీ డాక్టర్స్ (MBBS) ★ స్టాఫ్ నర్సెస్ (GNM) ★ వార్డ్ బాయ్స్ కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. Walk in Interview on 12th May @ 11 am. ✆ 73822 80855.

ఆర్ట్స్ & క్రాఫ్ట్స్ టీచర్స్, ప్లే స్కూల్ టీచర్స్ అనుభవం గలవారు ప్రముఖ ప్లే స్కూల్ నందు కావలెను. రామవరప్పాడు. ✆ 93905 31935, 92460 41231.

హైదరాబాద్‌లో ఇంట్లో ఉంటూ వంట చేయటానికి బ్రాహ్మణ ఆడ వంటమనిషి కావలెను. ఫోన్: 90591 73173, 98662 52220.

విజయవాడ ఆర్యవైశ్యుల ఇంట్లో ఉంటూ వంట చేయుటకు నడివయస్సు కలిగిన ఏ బాదరబందీ లేని బ్రాహ్మణ లేదా వైశ్య మహిళ కావలెను. ✆ 91004 27894.

రామకృష్ణ ఓల్డేజ్ హోం (AP No:1) HYD: శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషంట్ సేవకు ఇంటి / వంట పని, బేబి కేర్ కొరకు స్త్రీ / పు వర్కర్లు కావలెను. భో + వ+ జీతం : 16-18 వేలు, ఏజెంట్ కమీషన్: 5,000 /-. ✆ 99893 71122, 95151 08830.

గుంటూరు అరండల్ పేటలో ప్రముఖ యాడ్ ఏజెన్సీలో ఫోటోషాప్, కోరల్ డ్రాలో 2 Y. అనుభవంగల గ్రాఫిక్ డిజైనర్స్ కావలెను. జీతం: రూ. 50,000 /-. ✆ 77028 34555.

రామకృష్ణ ఓల్డేజ్ హోం (AP & TG No.1) (VJA, HYD) కొరకు 10th ఆపై చదివిన M/F కస్టమర్‌కేర్ సూపర్‌వైజర్, Admins కావలెను. భో+వ+మంచి జీతం కలదు. ✆ 94916 51122, 94918 21122.

విజయవాడ లేడీస్ హాస్టల్లో పనిచేయుటకు లేడీ మేనేజర్స్, వంట మనుషులు, వాచ్‌మెన్ కావలెను. Cont: 9951511479, 9701731479.

రిటైర్డ్ ఉద్యోగులకు, మహిళలకు చక్కటి అవకాశం, ఇంటి వద్ద నుండి నెలకు 20,000/- వరకు సంపాదించుకోవచ్చు. Qul: 10th పాస్, వయస్సు: 20సం॥ ఆపైన. ✆ 90524 47788.

FACULTY/ TEACHERS

Emmanuel Hr. Sec. School, Morena, MP wants Trained Post Graduate Teachers & Academic Co-Ordinator for Middle and High School Classes for all Subjects. Free Accommodation. Contact: 8839938726.

Wanted English Teachers to Handle 9th and 10th Classes. Must have English Fluency & Commitment. Salary ₹ 25,000/- Sree Balajee Vidyalayam, Ramanaidupet, Machilipatnam. ✆ 84979 93947.

DRIVERS

కారు డ్రైవర్ కావలెను. విజయవాడలో ఇన్నోవా కారు నడుపుటకు ఫుల్‌టైమ్ డ్రైవర్. హైవేలో కారు నడిపిన అనుభవం కనీసం 3 సం॥ - 5 సం॥ ఉండాలి. వయస్సు: 30 సం॥ లోపు. ✆ 96184 24888.


BMPS ట్రాన్స్‌పోర్టు నందు పనిచేయుటకు అనుభవం, హెవీ లైసెన్స్ కలిగిన లారీ/దోస్త్ ఆటో డ్రైవర్లు కావలెను
89852 24448
90597 42174

SECURITY GUARDS

ప్రముఖ సెక్యూరిటీ సంస్థ ఆరుగొలనులో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను 8 గం॥ డ్యూటీ జీతం : 11300/- 4 రోజులు సెలవులు PF+ESI సంప్ర : 95737 01777.

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
BLACK & WHITE CLASSIFIED
₹1025/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

ఫలించిన అమెరికా దౌత్యం



- పోరు విరమణకు ఒప్పించామన్న ట్రంప్
- అగ్రరాజ్య మధ్యవర్తిత్వాన్ని ప్రస్తావించని భారత్!

దిల్లీ, ఇస్లామాబాద్: భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలను సడలించే విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, మరికొన్ని దేశాలు చేపట్టిన దౌత్యం ఫలించింది. చైనా, సౌదీఅరేబియా, జి-7 దేశాలు కూడా తమవంతు పాత్ర పోషించాయి. రెండు దేశాల నాయకత్వాలతో రెండ్రోజులుగా ట్రంప్ మాట్లాడుతూ వచ్చి, కాల్పుల విరమణకు ఒప్పించారని అమెరికా ప్రకటించింది. వరసగా సాగించిన మధ్యవర్తిత్వ చర్చలతో తక్షణ, పూర్తిస్థాయి కాల్పుల విరమణకు ఇరు దేశాలూ అంగీకరించాయని 'ట్రూత్ సోషల్' ద్వారా ట్రంప్ ప్రకటించారు. ఇరుదేశాలూ వివేకాన్ని, జ్ఞానాన్ని ప్రదర్శించాయని అభినందించారు. పాక్ ఉప ప్రధాని ఇశాక్ డార్ కూడా 'ఎక్స్' వేదికగా ప్రకటన చేస్తూ కాల్పుల విరమణ వెంటనే అమల్లోకి వస్తుందన్నారు. సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతల్లో రాజీ పడకుండానే శాంతి, సుస్థిరతల కోసం తమ దేశం ప్రయత్నిస్తోందని చెప్పారు. శాంతి మార్గానికి అంగీకరించినందుకు రెండు దేశాలకూ కృతజ్ఞతలు చెబుతున్నట్లు అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ పేర్కొన్నారు. ట్రంప్ బృందం, ముఖ్యంగా విదేశాంగ మంత్రి మార్కో రూబియో చేసిన కృషి ఎంతో ఉందని చెప్పారు. ట్రంప్ పోస్ట్ చేసిన కాసేపటికే రూబియో సైతం ప్రకటన చేశారు. భారత్, పాక్ ప్రధానులు, విదేశాంగ మంత్రులు, జాతీయ భద్రత సలహాదారులతో తాము మాట్లాడినట్లు చెప్పారు. అమెరికాకు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతీయంగా నెలకొన్న అంశాల పరిష్కారానికి ఇది నాంది పలుకుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. పాక్‌లోని వివిధ పార్టీల నేతలూ హర్షం వ్యక్తంచేశారు.

శాంతిని కోరిన దేశాలు

భారత్, పాక్ సంయమనం పాటించాలని చైనా, సౌదీ అరేబియా, జి-7 దేశాలు విజ్ఞప్తి చేశాయి. పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ కూడా అంతర్గతంగా తమ దేశంపై ఒత్తిడి తీసుకువచ్చి, భారత్‌తో దౌత్యమార్గంలోనే ఉద్రిక్తత సడలించుకోవాలని తన సోదరుడు.. ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు పదేపదే సూచించారు. పాక్ సైన్యాధిపతి ఆసిం మునీర్‌తో అమెరికా విదేశాంగ మంత్రి రూబియో ఫోన్లో మాట్లాడారు. సైనిక ఉద్రిక్తతలను తగ్గించడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని సూచించారు. భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్‌తోనూ రూబియో ఫోన్‌లో మాట్లాడారు.

భారత్ ఎప్పుడూ బాధ్యతాయుతంగా ఆచితూచి వ్యవహరించిందని, అదే తీరును కొనసాగిస్తుందని జైశంకర్ ఈ సందర్భంగా చెప్పారు. భారత్-పాక్‌లు సంయమనం పాటించాలని జి-7 దేశాలు తొలుత పిలుపునిచ్చాయి. పహల్గాం ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయా దేశాల విదేశాంగ మంత్రులు ప్రకటన విడుదల చేశారు. భారత్-పాక్ నేరుగా మాట్లాడుకుని సైనిక చర్యల్ని నిలిపివేయాలని నిర్ణయించినట్లు భారత ప్రభుత్వ వర్గాలు తెలిపినా.. ఎక్కడా అమెరికా ప్రస్తావన చేయలేదు. పాక్ డీజీఎంవో నుంచి మొదట ఫోన్ వచ్చిందని, ఆ తర్వాత చర్చ జరిగి, అవగాహన కుదిరిందని మాత్రం వెల్లడించాయి. మరే ఇతర అంశంపై గానీ, ఇతర చోట్ల చర్చలు జరిపేందుకు గానీ నిర్ణయం తీసుకోలేదని స్పష్టంచేశాయి.

శాంతి స్థాపనకు సౌదీ ప్రయత్నాలు

భారత్, పాకిస్థాన్ విదేశాంగ మంత్రులతో మాట్లాడి ఉద్రిక్తతల సడలింపునకు సౌదీ అరేబియా విదేశాంగ మంత్రి ఫైసల్ బిన్ ఫర్హాన్ ప్రయత్నించారు. భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్‌తో, పాకిస్థాన్ ఉపప్రధాని.. విదేశీ వ్యవహారాల మంత్రి అయిన ఇశాక్ డార్‌తోను తమ మంత్రి విడివిడిగా టెలిఫోన్‌లో మాట్లాడారని సౌదీ అరేబియా విదేశాంగ శాఖ తెలిపింది. ఇరు దేశాలతోనూ తమకు ఒకేవిధమైన స్నేహ సంబంధాలున్నాయని ఫైసల్ ఈ సందర్భంగా అన్నారు.

పాక్‌కు పూర్తి అండగా ఉంటాం: చైనా

ఇరుదేశాలు సంయమనం పాటించాలని చైనా గట్టిగా కోరింది. 'భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాం. శాంతి, సుస్థిరత కోసం ఇరుదేశాలు సమయమనం పాటించాలని కోరుతున్నాం' అని పేర్కొంది. సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతల పరిరక్షణలో పాక్‌కు పూర్తి అండగా నిలుస్తామని చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ చెప్పారు. భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే చైనా ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. పాక్ విదేశాంగ మంత్రి ఇశాక్ డార్‌కి ఫోన్లో వాంగ్‌యీ ఈ మేరకు భరోసా ఇచ్చారు.

ఏం సాధించామో.. ఏం కోల్పోయామో చెప్పాలి

- ప్రధాని అధ్యక్షతన అఖిలపక్ష భేటీ నిర్వహించాలి: విపక్షాలు

దిల్లీ: కాల్పుల విరమణ అంశంపై తక్షణం ప్రధాని అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. పార్లమెంటు ప్రత్యేక సెషన్ నిర్వహించి ప్రజల ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని కోరింది. "వాషింగ్టన్ నుంచి కాల్పుల విరమణ ప్రకటన వచ్చిన నేపథ్యంలో ప్రధాని అధ్యక్షతన తక్షణం అఖిలపక్ష సమావేశం జరగాలి. పార్లమెంటు ప్రత్యేక భేటీని ఏర్పాటుచేసి గత కొన్ని రోజులుగా జరుగుతున్న అంశాలను చర్చించాలి" అని 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ డిమాండ్ చేశారు. గత 5,6 రోజుల్లో దేశం ఏం సాధించిందో, ఏం కోల్పోయిందో ప్రజలకు ప్రభుత్వం చెప్పాలని మరో కాంగ్రెస్ నేత పవన్ ఖేడా కూడా పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో 1971 యుద్ధం సందర్భంగా సైనికులతో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దిగిన ఫొటోలను కాంగ్రెస్ పోస్టు చేసింది. ఇందిర లేని లోటు కనిపిస్తోందని పేర్కొంది. "ఇందిర ధైర్యం చూపారు. దేశం కోసం నిలబడ్డారు. జాతి పౌరుషంతో ఆమె రాజీ పడలేదు" అని కాంగ్రెస్ తెలిపింది.

- కాల్పుల విరమణ భారత్ సాధించిన విజయం. ఉగ్రవాదులను, వారికి మద్దతిస్తున్న వారిని ప్రధాని శిక్షించారు. ధైర్యంగా పోరాడిన భారత సైన్యానికి వందనాలు – భాజపా

"కాల్పుల విరమణ పునరుద్ధరిస్తున్నట్లు భారత్-పాకిస్థాన్‌లు ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాను. ఇది ఓ రెండు, మూడు రోజుల ముందు జరిగితే విలువైన ప్రాణాలు పోయేవి కాదు ఉండేవి" – ఒమర్ అబ్దుల్లా, జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి

"ఉగ్ర కార్యకలాపాలకు పాక్ స్వస్తి పలకాలి. భవిష్యత్తులో మరోసారి జరగకుండా జాగ్రత్తపడాలి. ఉగ్రవాద భూతానికి ప్రజలు బలి కాకుండా ఉభయ దేశాలు జాగ్రత్తలు తీసుకోవాలి" – సీపీఎం


"ఈ ఒప్పందం శాశ్వత శాంతికి దోహదపడుతుందని ఆశిస్తున్నా" –ఆంటోనియో గుటెరస్, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్

- కాల్పుల విరమణను సౌదీ అరేబియా, జర్మనీ, ఐరోపా సమాఖ్య కూడా స్వాగతించాయి.





కాల్పుల విరమణ ప్రకటన అనంతరం పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో పౌరుల సంబరం. ★ జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్ లాల్‌చౌక్ వద్ద ప్రజల సందడి



సైనిక అవసరాల కోసం హ్యూమనాయిడ్ రోబోలు

- కసరత్తు చేస్తున్న డీఆర్‌డీవో

పుణె: మిలటరీ అవసరాల కోసం ఒక హ్యూమనాయిడ్ రోబోను రూపొందించే దిశగా రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) శాస్త్రవేత్తలు కసరత్తు చేస్తున్నారు. డీఆర్‌డీవో ఆధ్వర్యంలోని రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఇంజినీర్స్) సంస్థ వీటిని అభివృద్ధి చేస్తోంది. రోబో శరీరంలోని ఎగువ, దిగువ భాగాలకు సంబంధించిన వేర్వేరు ప్రాథమిక నమూనాలను ఇప్పటికే రూపొందించారు. వీటిపై పరీక్షలు విజయవంతమైనట్లు శాస్త్రవేత్తలు తెలిపారు.

సింధూ జలాలపై తాజా నిర్ణయం కొనసాగుతుంది

- భారత ప్రభుత్వ వర్గాల వెల్లడి

దిల్లీ: పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌తో గతంలో చేసుకున్న సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయాలన్న నిర్ణయంలో ఎలాంటి మార్పులేదని భారత ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ అంగీకారం కుదిరిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ వివరణ ఇచ్చింది. సింధూ జలాలను పాకిస్థాన్‌కు వెళ్లనివ్వరాదన్న నిర్ణయాన్ని సడలించేది లేదని తెలిపింది.

ఆపరేషన్ సిందూర్ హతుల్లో కాందహార్ విమాన హైజాక్ నిందితుడు

- మరికొందరు కరడుగట్టిన ఉగ్రవాదులు కూడా..
- జాబితాలో మసూద్ అజార్ ఇద్దరు బావమరుదులు
- భారత సైన్యం మట్టుబెట్టిన ముష్కరుల పేర్లు వెల్లడి

దిల్లీ: పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత సైన్యం నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్'లో ఉగ్రమూకలకు గట్టి దెబ్బ తగిలిందని స్పష్టమవుతోంది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ముష్కర స్థావరాలపై ఈ నెల 7న జరిగిన మెరుపు దాడుల్లో హతులైన వారిలో జైషే మహ్మద్, లష్కరే తయ్యిబా ఉగ్రసంస్థలకు చెందిన కరుడుగట్టిన ముష్కరులు ఉన్నట్లు అధికార వర్గాలు శనివారం వెల్లడించాయి. ఈ జాబితాలో ముంబయి ఉగ్రదాడుల ప్రధాన కుట్రదారు మసూద్ అజార్ సొంత బావమరుదులు ఇద్దరితో పాటు అంతర్జాతీయ టెర్రరిస్టులు ఉన్నారని తెలుస్తోంది. పాకిస్థాన్‌లోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన అంత్యక్రియల్లో అక్కడి ప్రభుత్వ, సైనిక ప్రముఖులు హాజరుకావడం దీనిని బలపరుస్తోంది.

1. ముదస్సర్ ఖాదియన్ ఖాస్..

ముదస్సర్ అలియాస్ అబు జుందాల్... లష్కరే తయ్యిబా ముఠాకు చెందిన కీలక ఉగ్రవాది. మురిద్కేలోని మర్కజ్ తయ్యిబా బాధ్యతలు నిర్వర్తించేవాడు. ఇతడి అంత్యక్రియలను పాక్ సైనిక లాంఛనాలతో నిర్వహించినట్లు తెలుస్తోంది. భౌతిక కాయానికి పాక్ ఆర్మీ చీఫ్, పంజాబ్ ముఖ్యమంత్రి మరియం నవాజ్ తరఫున పుష్పగుచ్ఛాలు ఉంచారు. ముదస్సర్ అంతిమసంస్కారాల ప్రార్థన జమాత్ ఉల్ దవాకు చెందిన అంతర్జాతీయ ఉగ్రవాది హాఫిజ్ అబ్దుల్ రవూఫ్ నిర్వహిస్తున్న పాఠశాలలో జరిగింది. పాక్ ఆర్మీ లెఫ్టినెంట్ జనరల్, పాక్ పంజాబ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ కూడా ఈ ప్రార్థనకు హాజరయ్యారు.

2. హాఫీజ్ మహమ్మద్ జమీల్...

జైషే మహమ్మద్ ఉగ్ర ముఠాలో కీలక సభ్యుడు. ఆ సంస్థ వ్యవస్థాపకుడు, ముంబయి దాడుల ప్రధాన కుట్రదారు మసూద్ అజార్‌కు పెద్ద బావమరిది. బహావల్‌పుర్‌లోని మర్కజ్ సుభాన్ అల్లా ఇన్‌ఛార్జ్. యువతను తీవ్రవాదం వైపు ప్రేరేపించడంతో పాటు జైషేకు నిధుల సేకరణలో చురుకుగా పాల్గొన్నాడు.

3. మహమ్మద్ యూసఫ్ అజార్...

యూసఫ్ అజార్ అలియాస్ ఉస్తాద్ అలియాస్ సలీం... జైషే ముఠాకు చెందిన మరో కీలక ఉగ్రవాది. మసూద్ అజార్ మరో బావమరిది అయిన అజార్.. ఐసీ-814 విమాన హైజాక్ (కాందహార్-1999)ఘటనలో ప్రధాన నిందితుడు. ఆ కుట్రలో భాగంగానే నకిలీ పాస్‌పోర్టు ఆధారంగా భారత్‌లోకి చొరబడ్డాడు. ఇతనిపై ఇంటర్‌పోల్ రెడ్ నోటీస్ జారీ అయ్యింది. వాంటెడ్ టెర్రరిస్ట్ జాబితాలో చేర్చిన యూసఫ్ పేరును పాకిస్థాన్‌కు 2002లో భారత ప్రభుత్వం అందజేసింది. జైషే మహ్మద్ ఉగ్రవాదులకు ఆయుధ శిక్షణ ఇచ్చేవాడు. జమ్మూకశ్మీర్‌లో అనేక ఉగ్రదాడులకు పాల్పడ్డాడు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి బహావల్‌పుర్ ఉగ్రశిక్షణ కేంద్రంలో ఉన్నాడు. విమాన హైజాక్ ఘటన జరిగిన 26 ఏళ్ల తర్వాత భారత క్షిపణి దాడుల్లో యూసఫ్ కథ ముగిసింది.

4. ఖలీద్ అలియాస్ అబు అకాషా

లష్కరే తయ్యిబా టాప్ ఉగ్రవాది. జమ్మూకశ్మీర్‌లో పలు ఉగ్రదాడులకు నేతృత్వం వహించాడు. అఫ్గానిస్థాన్ నుంచి ఆయుధాలు స్మగ్లింగ్ చేసేవాడు. ఫైసలాబాద్‌లో జరిగిన ఖలీద్ అంత్యక్రియలకు పాక్ ఆర్మీ సీనియర్ అధికారులు, స్థానిక డిప్యూటీ కమిషనర్ హాజరైనట్లు సామాజిక మాధ్యమం ద్వారా వెల్లడైంది.

5. మహమ్మద్ హసన్ ఖాన్

జైషే మహమ్మద్ ముఠాలో కీలక సభ్యుడు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని జైషే ఆపరేషనల్ కమాండర్ ముఫ్తి అస్గర్ ఖాన్ కుమారుడు. జమ్మూకశ్మీర్‌లోకి ఉగ్రవాదులను చొప్పించడంలో కీలక పాత్ర పోషించాడు. పలు ఉగ్రదాడులకు సమన్వయ కర్తగా వ్యవహరించాడు.

భారత వైమానికదళ స్థావరాలు, ఎస్-400 ధ్వంసం.. అంతా ఉత్తిదే



- ఖండించిన విక్రమ్ మిస్రీ

దిల్లీ: పాకిస్థాన్ సైన్యం చేసిన రెచ్చగొట్టే, ఉద్రిక్తతలు పెంచే ప్రచారానికి శనివారం భారత్ మరోమారు తగినవిధంగా జవాబు చెప్పింది. జమ్మూకశ్మీర్, పంజాబ్‌లోని అమాయక ప్రజలను, పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకొనే ఉద్దేశపూర్వకంగా ఇటువంటి హేయమైన దుష్ప్రచారం చేస్తున్నట్లు భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తప్పుబట్టారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. సిర్సా, సూరత్ వాయుసేన స్థావరాలను.. ఆదమ్‌పుర్‌లోని ఎస్-400 స్థావరాన్ని ధ్వంసం చేశామని పాక్ చేస్తున్న ప్రచారం పూర్తిగా అబద్ధమన్నారు. భారత్‌లోని కీలకమైన మౌలిక సదుపాయాలు, విద్యుత్తు.. సైబర్ వ్యవస్థలపై దాడి చేసి ధ్వంసం చేశామని చెప్పడం కూడా ఇందులో భాగమే అని తెలిపారు. స్పష్టమైన ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొనే పాకిస్థాన్ ఈ విధమైన అబద్ధాలను ప్రచారం చేస్తోందన్నారు. భారత్‌లోని వర్గాల మధ్య విభేదాలను నాటడానికి పాక్ వైపు నుంచి స్థిరమైన ప్రయత్నం జరుగుతోందన్నారు. "ఈరోజు ఉదయం రాజౌరి పట్టణంపై షెల్ దాడి జరిగింది. అడిషనల్ డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ కమిషనర్ రాజ్ కుమార్ థాపా ఇందులో మృతిచెందారు. అలాగే రాత్రికి రాత్రి ఫిరోజ్‌పుర్, జలంధర్ పట్టణాల్లో ఆస్తులను ధ్వంసం చేసి, పలువురు పౌరులను గాయపరిచారు. అమృత్‌సర్ సాహిబ్ వైపు, అఫ్గానిస్థాన్ వైపు భారత్ తన క్షిపణులను ప్రయోగించిందనే పాక్ వాదన హాస్యాస్పదం. భారత్‌ను విభజించడానికి చేస్తున్న ఈ కుటిల ప్రయత్నాలు విఫలమవడం ఖాయం" అని మిస్రీ తెలిపారు.

ఆలయాలపై పాక్ దాడులు

సాధారణ ప్రజలపై తాము దాడులు చేయడం లేదన్న పాకిస్థాన్ బుకాయింపులను భారత ఆర్మీ తిప్పికొట్టింది. జమ్మూలోని నివాస ప్రాంతాలు, ఆలయాలపై పాక్ నిరంతరం దాడులకు తెగబడుతోందని కేంద్రం పేర్కొంది. ఇందుకు సాక్ష్యంగా వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. జమ్మూకశ్మీర్‌లోని శంభూ దేవాలయం ధ్వంసమైనట్లు ఫొటోలు, వీడియోను చూపెట్టింది.

చైనా అధునాతన క్షిపణి గుట్టు భారత్ చేతిలో..!

భారత్‌లోని లక్ష్యాలపై దాడి చేయడానికి చైనా తయారీ పీఎల్-15 దీర్ఘశ్రేణి క్షిపణిని ఉపయోగించామని పాకిస్థాన్ వాయుసేన అంగీకరించింది. గగనతలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించగల ఈ అస్త్రాన్ని యుద్ధంలో వాడటం ఇదే మొదటిసారి. పీఎల్-15 క్షిపణి శకలాలు పంజాబ్‌లోని హోశియార్‌పుర్ సమీపంలో పడ్డాయి. ముఖ్యంగా ఒక అస్త్రం దాదాపుగా చెక్కుచెదరని విధంగా లభ్యమైంది. భారత భద్రతా దళాలు దీన్ని స్వాధీనం చేసుకున్నాయి. ఇప్పుడు దీన్ని విడగొట్టి.. ఈ అస్త్రంలో వాడిన పరిజ్ఞానాల గుట్టును భారత్ ప్రత్యక్షంగా తెలుసుకోనుంది.

ఈ నెల 7న ఉగ్రస్థావరాలపై భారత్ దాడులకు దిగాక పాకిస్థాన్ తన జె-10, జేఎఫ్-17, ఎఫ్-16 యుద్ధవిమానాలను గగనతలంలోకి పంపింది. ఈ క్రమంలో సరిహద్దుల్లో భారత జెట్‌లపైకి ఎల్-15ఈ క్షిపణిని ప్రయోగించినట్లు తెలుస్తోంది. ఇది చైనా రూపొందించిన ఆయుధాల్లో అత్యంత అధునాతన బియాండ్ విజువల్ రేంజ్ (బీవీఆర్) క్షిపణి. వీటి సాయంతో రఫేల్, సుఖోయ్-30ఎంకేఐ వంటి భారత యుద్ధవిమానాలను కూల్చినట్లు పాక్ చెప్పుకొంది. అందులో వాస్తవం లేదని ఆ తర్వాత వెల్లడైంది.



ఏమిటీ అస్త్రం?

పీఎల్-15 (థండర్ బోల్ట్-15) అనేది దీర్ఘశ్రేణి, రాడార్ గైడెడ్ అస్త్రం. దీన్ని చైనాలోని '607 ఇన్‌స్టిట్యూట్' అభివృద్ధి చేసింది. చైనా ఏరోస్పేస్ సైన్స్ అండ్ ఇండస్ట్రీ కార్పొరేషన్ (కాసిక్) దీన్ని ఉత్పత్తి చేస్తోంది.

పరిధి: స్వీయ అవసరాల కోసం అభివృద్ధి చేసుకున్న వేరియంట్‌కు 200-300 కిలోమీటర్ల పరిధి ఉండొచ్చు.

- పాకిస్థాన్‌కు సరఫరా చేసిన విదేశీ వేరియంట్ అయిన పీఎల్-15ఈకి గరిష్ఠంగా 145 కిలోమీటర్ల పరిధి ఉండొచ్చు.

వేగం: ఇందులో ఘన ఇంధనంతో నడిచే డ్యూయెల్ పల్స్ రాకెట్ మోటారు ఉంది. ధ్వని కన్నా ఐదు రెట్లు అధిక వేగం (మ్యాక్-5)తో దూసుకెళుతుంది.

మార్గనిర్దేశం: ఈ క్షిపణిలో యాక్టివ్ ఎలక్ట్రానికల్లీ స్కాన్డ్ అర్రే (ఏఈఎస్ఏ) రాడార్ సీకర్ ఉంది. అందువల్ల ప్రత్యర్థి ప్రయోగించే ఎలక్ట్రానిక్ యుద్ధతంత్రాలను చాలావరకూ తట్టుకోగలదు. టు-వే డేటా సాయంతో మార్గమధ్యంలోనూ సమాచారాన్ని తీసుకోగలదు.

వార్‌హెడ్: 20-25 కిలోల హై ఎక్స్‌ప్లోజివ్ ఫ్రాగ్మెంటేషన్ వార్‌హెడ్ ఉంది. గగనతలంలో చురుగ్గా విన్యాసాలు చేసుకుంటూ వెళ్లే లక్ష్యాలను నాశనం చేసేలా దీన్ని రూపొందించారు.

- ఇది అమెరికాకు చెందిన ఏఐఎం-120 ఆమ్రామ్, భారత 'అస్త్ర'కు పోటీదారు.
- ఈ క్షిపణిని జేఎఫ్-17 బ్లాక్-3, జే-10సి, జే-20 వంటి యుద్ధవిమానాల నుంచి ప్రయోగించొచ్చు. గగనతల ముందస్తు హెచ్చరిక, నియంత్రణల వ్యవస్థ (అవాక్స్), ట్యాంకర్ విమానాలు, యుద్ధవిమానాలు వంటి విలువైన లక్ష్యాలను ధ్వంసం చేయడానికి వాడొచ్చు.

భారత్‌కు వ్యూహాత్మక ప్రయోజనం

దాదాపు చెక్కుచెదరని స్థితిలో పీఎల్-15 క్షిపణి దొరకడం భారత్‌కు అయాచిత వరమని నిపుణులు చెబుతున్నారు. దీని సీకర్, చోదక, డేటాలింక్, ఎలక్ట్రానిక్ కౌంటర్- కౌంటర్ మెజర్స్ వ్యవస్థలను విశ్లేషించవచ్చని పేర్కొన్నారు. తద్వారా భారత రక్షణ శాస్త్రవేత్తలు..

- మరింత ఆధునికమైన స్వదేశీ బీవీఆర్ క్షిపణులను అభివృద్ధి చేయవచ్చు.
- వైమానిక దళ ఆస్తులను మెరుగ్గా రక్షించడానికి వీలుగా ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్, కౌంటర్‌మెజర్ సామర్థ్యాలను పెంచుకోవచ్చు.
- ఇలాంటి క్షిపణులను కచ్చితత్వంతో ధ్వంసం చేయగలిగేలా ఎస్-400 వంటి గగనతల రక్షణ వ్యవస్థల సామర్థ్యాలను నిర్దిష్టంగా మరింత సానబెట్టవచ్చు.
- అమెరికా, ఫ్రాన్స్, ఇజ్రాయెల్ వంటి వ్యూహాత్మక భాగస్వామ్య దేశాలతో ఈ వివరాలను భారత్ పంచుకోవచ్చు. తద్వారా ఆ దేశాలతో సాంకేతిక భాగస్వామ్యాలను మెరుగుపరచుకోవచ్చు.
- చైనాకు చెందిన ఈ తరహా దీర్ఘశ్రేణి క్షిపణుల నుంచి పొంచి ఉన్న ముప్పును ఎదుర్కోవడానికి అమెరికా ఇప్పటికే ఏఐఎం-260 జాయింట్ అడ్వాన్స్‌డ్ టాక్టికల్ క్షిపణిని అభివృద్ధి చేస్తోంది. తాజాగా దొరికిన పీఎల్-15 భాగం.. అగ్రరాజ్యం పనిని సులువు చేయవచ్చు.

– ఈనాడు ప్రత్యేక విభాగం

'ఆపరేషన్ సిందూర్' పేరుతో వాణిజ్యం అనుమతించొద్దు : సుప్రీంకోర్టులో పిల్

దిల్లీ: పహల్గాం ఉగ్రదాడులకు ప్రతీకారంగా భారత్ చేపట్టిన సైనిక చర్య 'ఆపరేషన్ సిందూర్' పేరును ట్రేడ్‌మార్క్ రిజిస్ట్రేషను కోసం పలువురు దరఖాస్తు చేసుకొన్న నేపథ్యంలో ఈ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది.



దేహాన్ని దేవాలయంగా భావించండి

మీ దేహాన్ని దేవాలయమంత పవిత్రమైనదిగా భావించండి. అప్పుడు వ్యాయామం చేయడమనేది పూజా విధానం అవుతుంది. చక్కెరను, అధిక ఉప్పును, ఇతర హానికర పదార్థాలను త్యజించడమన్నది ఆధ్యాత్మిక క్రమశిక్షణగా మారుతుంది. ఆరోగ్య సంరక్షణ అన్నది దైవసేవ అనే భావన ఏర్పడుతుంది.

రాబ్ రైకర్, పర్ఫార్మెన్స్ కోచ్

నల్సా కార్యనిర్వాహక ఛైర్మన్‌గా జస్టిస్ సూర్యకాంత్



జస్టిస్ సూర్యకాంత్

ఈనాడు, దిల్లీ: జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ (నల్సా) కార్యనిర్వాహక ఛైర్మన్‌గా సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నియమితులయ్యారు. ఈనెల 14 నుంచి ఆయన నియామకం అమల్లోకి వస్తుంది. లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్ 1987లోని సెక్షన్ 3(2), క్లాజ్ బీ కింద దఖలుపడిన అధికారాలను ఉపయోగించి రాష్ట్రపతి ద్రౌపదీముర్ము జస్టిస్ సూర్యకాంత్‌ను ఈ పదవిలో నియమించినట్లు కేంద్ర న్యాయశాఖ శనివారం జారీచేసిన నోటిఫికేషన్‌లో పేర్కొంది. ప్రధాన న్యాయమూర్తి తర్వాత సీనియర్ అయిన న్యాయమూర్తిని ఈ పదవిలో నియమిస్తారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా ఈనెల 13వ తేదీ పదవీ విరమణ చేయనున్నారు. 14న జస్టిస్ బి.ఆర్. గవాయ్ ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తారు. అందువల్ల ఇప్పటి వరకూ నల్సా కార్యనిర్వాహక ఛైర్మన్‌గా ఉన్న ఆయన స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు చేపడతారు. ఈయన 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1981లో అక్కడి ప్రభుత్వ పోస్ట్‌గ్రాడ్యుయేట్ కాలేజీలో గ్రాడ్యుయేషన్, 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీలో లా డిగ్రీ పూర్తిచేశారు. తర్వాత హిసార్‌లోనే న్యాయవాద వృత్తి ప్రారంభించారు. 1985లో పంజాబ్ హరియాణా హైకోర్టులో ప్రాక్టీసు చేయడం కోసం ఛండీగఢ్‌కు మారారు. 2000 జులై 7న అత్యంత పిన్నవయస్సులో హరియాణా అడ్వొకేట్ జనరల్‌గా నియమితులయ్యారు. 2004 జనవరి 9న పంజాబ్ హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018 అక్టోబరు 5న హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2024 నవంబరు 12 నుంచి సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేస్తూ వచ్చారు. తదుపరి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ ఈ ఏడాది నవంబర్ 23న పదవీ విరమణ పొందిన తర్వాత ఆ స్థానంలోకి జస్టిస్ సూర్యకాంత్ రానున్నారు. 2027 ఫిబ్రవరి 9 వరకు ఆయన ప్రధాన న్యాయమూర్తి పదవిలో ఉంటారు.

మానవాళికి ప్రధాన సవాలు ఏఐ

తొలి అధికారిక ప్రసంగంలో పోప్ లియో-14



వాటికన్ సిటీ: ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న అత్యంత కీలక సవాళ్లలో కృత్రిమమేధ (ఏఐ) ఒకటని కొత్త పోప్ లియో - 14 (రాబర్ట్ ప్రివోస్ట్) శనివారం కార్డినల్స్‌ను ఉద్దేశించి చేసిన తన తొలి అధికారిక ప్రసంగంలో పేర్కొన్నారు. మానవ ఔన్నత్యం, న్యాయం, శ్రమలను కాపాడటంలో ఇది సవాళ్లను విసురుతుందన్నారు. ఇటీవల మరణించిన పోప్ ఫ్రాన్సిస్ సైతం తన చివరిదశలో మానవాళికి కృత్రిమమేధ ముప్పు గురించి పదే పదే ప్రస్తావిస్తూ.. దీని కట్టడికి ఓ అంతర్జాతీయ ఒప్పందం అవసరమని నొక్కిచెప్పిన విషయం విదితమే. పోప్‌గా తన ప్రాధమ్యాలను వివరిస్తూ ఫ్రాన్సిస్ చేపట్టిన కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలను కొనసాగిస్తానని లియో - 14 ప్రతిజ్ఞ చేశారు. ప్రసంగంలో పదే పదే ఫ్రాన్సిస్ గురించి, 2013 నాటి ఆయన మిషన్ స్టేట్‌మెంటు గురించి ఆయన ప్రస్తావించారు.

బేషరతు కాల్పుల విరమణకు ఉక్రెయిన్ సిద్ధం

- మిత్రపక్ష దేశాల సూచనతో రష్యాకు ప్రతిపాదన
- సోమవారం నుంచి కనీసం 30 రోజులు అమలు



కీవ్‌లో మాట్లాడుకుంటున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్, బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్

కీవ్: రష్యాతో పూర్తిస్థాయి, బేషరతు కాల్పుల విరమణకు తాము సిద్ధంగా ఉన్నట్లు ఉక్రెయిన్, దాని మిత్రపక్ష దేశాలు శనివారం వెల్లడించాయి. సోమవారం నుంచి కనీసం 30 రోజులు కాల్పుల విరమణను పాటించేలా ఈ ప్రతిపాదనను ముందుకు తెచ్చాయి. నాలుగు ఐరోపా దేశాల నేతలు శనివారం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ఫ్రాన్స్, జర్మనీ, పోలండ్, బ్రిటన్ దేశాల అధినేతలు సమావేశమై చర్చలు జరిపారు. రష్యాతో మూడేళ్లకు పైగా కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించాల్సిన ఆవశ్యకతను వారు జెలెన్‌స్కీకి వివరించారు. ఉక్రెయిన్‌తో పాటు ఐరోపా దేశాల శాంతి, సుస్థిరతలకు ఇది అవసరమని పేర్కొన్నారు. సంధికి అంగీకరించి, శాంతి చర్చల ప్రక్రియ ప్రారంభమయ్యేలా రష్యాపైనా ఒత్తిడి తెస్తామని తెలిపారు. ఈ మేరకు నాలుగు దేశాల నేతలు ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఇదే విషయాన్ని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రీ సిబిహా కూడా నిర్ధారించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోన్లో జెలెన్‌స్కీ, నాలుగు ఐరోపా దేశాల నేతలు మాట్లాడిన తర్వాతే కాల్పుల విరమణ ప్రతిపాదన చేసినట్లు ఆండ్రీ వెల్లడించారు. అంతకుముందు... రెండో ప్రపంచ యుద్ధం ముగిసి 80 ఏళ్లు అయిన సందర్భంగా కీవ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఉక్రెయిన్ అధ్యక్షుడితో కలిసి ఫ్రాన్స్, జర్మనీ, పోలండ్, బ్రిటన్ నేతలు పాల్గొన్నారు.

రష్యా-ఉక్రెయిన్ ఘర్షణ ప్రారంభమయ్యాక నాలుగు దేశాల నేతలు కలిసి కీవ్‌ను సందర్శించడం ఇదే తొలిసారి. జర్మనీ ఛాన్సలర్‌గా ఇటీవల ఎన్నికైన మెర్జ్‌కు ఇది తొలి విదేశీ పర్యటన.

(c) eenadu

వసుంధర

vasundhara@eenadu.in

తల్లి కల... కొడుకు కలెక్టరు!

తల్లే బిడ్డకు తొలి గురువంటారు తాజా సివిల్స్ ఫలితాల్లో అఖిల భారత స్థాయిలో 15వ ర్యాంకు సాధించిన బాన్న వెంకటేష్. 'అమ్మ చదువుకోలేదు. కానీ మీరేం చేసినా నలుగురికీ సాయపడాలి అని చెబుతూ పెంచింది. ఆమె చేసిన బోధ... మమ్మల్ని ఉన్నత స్థాయిలో నిలిపింది' అంటూ తన విజయంలో అమ్మ పాత్ర గురించి పంచుకున్నారిలా...

మంచి జీతాన్నిచ్చే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలేశా. ఇతరులకు సాయపడలేకపోతున్నాననే అసంతృప్తే అందుకు కారణం. నాలో ఈ తరహా ఆలోచన కలిగించింది మా అమ్మ **రోహిణి**. మాది శ్రీకాకుళం జిల్లాలోని మారుమూల పల్లె అల్లాడపేట. సామాన్య రైతు కుటుంబం. అమ్మ పెద్దగా చదువుకోలేదు. కానీ తన పిల్లలు బాగా చదువుకుని, ఉన్నతస్థాయికి చేరుకోవాలని కోరుకునేది. అలాగే ఎప్పుడూ 'మనం బాగుంటే సరిపోదు. మనతో ఉండే నలుగురూ బాగుండాలి. అందరికీ సాయపడే స్థాయిలో మీరుండాల'నేది. తన ప్రభావం, నామీద, మా తమ్ముడి మీద ఎక్కువ. అందుకే చిన్నప్పట్నుంచీ బాగా చదివేవాళ్లం. అమ్మ మమ్మల్ని పెంచిన విధానమే వేరు. చిన్న తప్పు చేసినా ఊరుకునేది కాదు. అవసరమైతే దండించేది. పక్కింట్లో, స్నేహితుల దగ్గర్నుంచి ఏవైనా వస్తువులు తీసుకొచ్చినా ఒప్పుకొనేది కాదు. చెడు అలవాట్ల వైపు వెళ్లకుండా క్రమశిక్షణతో నడిపించింది. చిన్నప్పుడే చదువులకు వేరే ఊరు వెళ్లడం వల్ల పెద్దగా తన దగ్గర దెబ్బలు తినలేదు. కానీ ఆమె నేర్పిన విలువలను మాత్రం మర్చిపోలేదు. ఉద్యోగం మానేసి 2022లో తొలిసారి సివిల్స్ రాస్తే ప్రిలిమ్స్ దగ్గరే పోయింది. అంత కష్టపడ్డా పోయేసరికి నేనే కాదు అమ్మానాన్నలూ బాధపడ్డారు. కానీ ఆ సమయంలో అమ్మ నా భుజం తట్టి 'తరవాత ఏం జరుగుతుందో వదిలేయ్. నీ వంతు నువ్వు ప్రయత్నిస్తూ వెళ్లు' అని చెప్పింది. ఎప్పుడూ ఈ పాజిటివ్ ఎంకరేజ్‌మెంట్ ఇస్తుంది. అందుకే నా విజయంలో మా అమ్మ పాత్ర ఎక్కువ. సాధారణ రైతు



కుటుంబం నుంచి వచ్చి నేను, తమ్ముడు ఉన్నత స్థాయికి ఎదిగామంటే ఆమె పెంపకమే కారణమని చెబుతాను. అక్షరాలు రాకపోతేనేం... చుట్టూ ఉన్నవారి గురించీ ఆలోచించాలన్న స్పృహ మాలో కలిగించింది. ఆమె ఆలోచనలే నన్ను సివిల్స్ వైపు, మా తమ్ముడిని శాస్త్రవేత్త అయ్యేలా ప్రోత్సహించాయి. సివిల్స్ సాధించాకా ఆమె గుర్తుచేసింది ఒకటే! 'ఎంత ఎదిగినా ఎక్కడ్నుంచి వచ్చామన్నది మర్చిపోవద్దు. ఎవరైనా అవసరానికి వస్తే వాళ్లకి సాయం చేయగలగాలి' అనే! వాటినీ ఎప్పటికీ గుర్తుంచుకుంటా, పాటిస్తా.

– వెలమల ఢిల్లేశ్వర్రావు, శ్రీకాకుళం


> అమ్మ ప్రేమ ఇంధనం లాంటిది. సాధారణ వ్యక్తిని కూడా అద్భుతాలు సృష్టించేలా చేస్తుంది.

> అమ్మగా ఉండటమంటే మనలో దాగున్న శక్తి సామర్థ్యాలేంటో తెలుసుకోవడమే.

> ఎంత వయసైనా రావొచ్చు... కానీ, అమ్మాయిలకు అమ్మ అవసరం ఎప్పుడూ ఉంటుంది. ఆమెకు వేరెవరూ ప్రత్యామ్నాయం కాదు.

> అమ్మకు అమ్మగా మిగిలే తప్ప అమ్మ రుణం తీర్చుకోలేం.

నేడు మాతృదినోత్సవం



జయహో అమ్మా!



అమ్మా...

నేనెలా ఉంటానో తెలియని నాకోసం ఎన్ని కలలు కన్నావు... నా ఆరోగ్యంకోసం కష్టమైనా కషాయాల్నీ తాగావు. ఇష్టం లేనివీ తిన్నావు.

నీ పొట్టలో పెరుగుతూ నిన్ను తిననివ్వకుండా నిద్రపోనివ్వకుండా చేస్తుంటే... అదంతా నా అల్లరి అనుకుని మురిసిపోయావు. నేను ఈ భూమ్మీదకు రాగానే పడ్డ ఆ నొప్పులన్నీ మరిచిపోయావు.

నొప్పన్నది తెలియకుండా నన్ను మహారాణిలా/మహారాజులా పెంచావు. స్కూల్లో టీచర్లు కోప్పడ్డా, స్నేహితులతో గొడవొచ్చినా... 'నువ్వుంటే చాలు, నాకేం కాదు' అన్న భరోసానిచ్చావు. అదేంటో... నీ వెచ్చని ఒడిలో ఉన్న హాయి, ఏ మఖమల్ పరుపుల్లోనూ లేదు, నీ ఆలింగనంలో ఉన్న భద్రత మరెక్కడ వెతికినా దొరకదు.

ఆటల్లో చదువుల్లో అన్నింటా వెన్నుతట్టి ముందుకు నడిపించావు. మొండితనం, కోపం అన్నీ భరించావు. నాన్నలానే నువ్వూ బిజీనే, కానీ ఎన్ని పనులన్నా నా తరవాతే నీకన్నీ. ఇల్లూ ఆఫీసూ కుటుంబం బంధువులు స్నేహితులు... ఇలా అన్నింటికీ అందరికీ న్యాయం చేసేదానివి. ఎక్కడిదమ్మా నీకింత ఓపిక... ఎవరిచ్చారమ్మా నీకింత సహనం.

నా తప్పటడుగుల్ని సరిచేస్తూ బాధ్యత తెలిసిన పౌరురాలిగా/పౌరుడిగా తీర్చిదిద్దావు. మనం బాగుండటం అంటే కుటుంబం ఒక్కటే కాదు, సమాజం, దేశం... ఇలా అందరూ అని చెప్పావు. ఏదైనా సాధించగలను, దేనికోసమైనా పోరాడగలను... అన్న ధైర్యాన్ని నింపావు. నా బలం, శక్తి... అన్నీ నువ్వే. అందుకే సైన్యంలో చేరతానంటే కంటికొనల్లోనే నీటిని దాచి... చిరునవ్వుతో అంగీకరించావు.

నీకూ నాకూ అందరికీ అమ్మయిన మాతృభూమి కోసం... బాధనంతా పంటి బిగువున నొక్కిపెట్టి, కన్నీళ్లని ఆనందబాష్పాలుగా ఏమార్చి క్షేమంగా వెళ్లిరమ్మన్నావు. ఆరోజున అంత ధైర్యంగా ఉన్నావే... ఇప్పుడెందుకమ్మా ఆ కన్నీరు... ధైర్యం తెచ్చుకో... నీ సంకల్పంతో నన్నెంతో దృఢంగా మలిచావమ్మా... అందుకే నువ్వు దేశానికే వెన్నెముకవమ్మా... బాధపడకు... నేను వెళ్లింది ఎక్కడికీ... మనందరి ఉనికికీ కారణమైన ఆ తల్లి రుణం తీర్చుకునేందుకే కదా... విజయంతో తిరిగొస్తే అభినందించు... అమరత్వం పొందితే నీ బిడ్డ జన్మ ధన్యమైందని గర్వించు... అంతేతప్ప సామ్మసిల్లేలా ఏడ్చి నన్ను బాధపెట్టకు నా బంగారు తల్లీ..! మరుజన్మంటూ ఉంటే నీ ఒడికే చేరతా. మళ్లీ మళ్లీ దేశసేవకే అంకితమవుతా..! జయ జయ జయ జయహే... అమ్మా!

- ఓ సైనికుడు/సైనికురాలు

(మాతృభూమికోసం గుండెను బండరాయి కన్నా కఠినంగా చేసుకుని కన్నబిడ్డల్ని సైన్యంలోకీ సమరానికీ పంపించిన తల్లులందరికీ వందనం... పాదాభివందనం!!)



> మనం ఏడుస్తున్నప్పుడు అమ్మ సంతోషించే క్షణమేదైనా ఉందంటే అది మనం పుట్టిన క్షణం మాత్రమే.

అమ్మ చెక్కిన అపు'రూప'ం!



కటిక పేదరికం కష్టపెట్టినా... ఏ రోజూ కంటతడి పెట్టలేదు. భర్త మరణం జీవితాన్ని అంధకారం చేసినా... తాను కుంగిపోలేదు. కన్నబిడ్డల్లో ఒకరు అనుకోని ప్రమాదానికి గురై... కుర్చీకే పరిమితమైనా భారమనుకోలేదు. ఎన్ని అడ్డంకులొచ్చినా కూతురు **పడాల రూపాదేవి** కలని నిజం చేసింది. అంతర్జాతీయ ఆటల బరిలో నిలబెట్టింది తల్లి **యశోద**. ఆమె గురించి రూప చెప్పుకొచ్చిందిలా...

పారా బ్యాడ్మింటన్ క్రీడాకారిణిగా నేనీ రోజు నిలబడ్డానంటే అమ్మే కారణం. మాది శ్రీకాకుళం జిల్లా జి.సిగడాం మండలం సంతవురిటి. అమ్మానాన్నలు యశోద, సత్యనారాయణలు రెక్కల కష్టాన్ని నమ్ముకుని ఉన్నదాంట్లోనే అన్యోన్యంగా ఉంటూ కుటుంబాన్ని నెట్టుకొచ్చేవారు. వారికి మేం ఇద్దరం ఆడపిల్లలమే పుట్టామని అంతా జాలి చూపిస్తున్నా... ఏ రోజూ నిరాశపడలేదు. నాకు ఆరేళ్లు ఉన్నప్పుడు నాన్న చనిపోయారు. అయినా అమ్మ కుంగిపోలేదు. మాకు అన్నీ తనే అయ్యింది. కూలి పనులు చేసుకుంటూనే సాకింది. అమ్మ కష్టం తెలిసిన మేం కూడా బాగా చదివి స్థిరపడాలనుకున్నాం. మంచి మార్కులు సాధించే వాళ్లం. అయినా కాలం సవాళ్లు విసురుతూనే ఉంది. డిగ్రీ మొదటి ఏడాదిలో ఉండగా ఓ రోజు మేడమీద నుంచి కళ్లు తిరిగి పడిపోయా. పై నుంచి పడటంతో వెన్నుపూస దెబ్బ తింది. రెండు కాళ్లూ చచ్చుబడిపోయాయి. ఎప్పటికీ నడవలేనన్న విషయం తెలిసి షాక్‌కి గురయ్యా. నన్ను ఆ స్థితిలో చూసిన అమ్మ గుండెలనిండా బాధ ఉన్నా... నాకు ధైర్యం నూరిపోస్తూనే ఉంది. ఎన్నో ఆసుపత్రులకు తిప్పింది... అయినా ఫలితం లేదు. చాన్నాళ్లు మంచానికే పరిమితం అయ్యా. చివరికి తమిళనాడులో ఓ ఆసుపత్రిలో చికిత్స పొంది నడవలేని స్థితిలోనూ నా పనులు నేను చేసుకునేలా శిక్షణ తీసుకున్నా.

తనే లేకపోతే...

మొదట్లో నాకే ఎందుకిలా జరగాలి? అంటూ బాధపడేదాన్ని. ఆ సమయంలో అమ్మ ఓదార్పే నాకు కొండంత భరోసా ఇచ్చింది. రాత్రింబవళ్లు నా అవసరాలు తీరుస్తూ, నా బాధను పంచుకుంటూ, ఆర్థిక ఇబ్బందులను దాటడానికి శ్రమిస్తున్న ఆమెకి నేనేమిచ్చినా రుణం తీర్చుకోలేనని అర్థమయ్యింది. అందుకే, తనకి భవిష్యత్తులో ఏ కష్టం రాకుండా చూసుకోవాలని నిర్ణయించుకున్నా. పారాక్రీడల్లోకి అడుగుపెట్టా. ఆ సమయంలోనూ చక్రాల కుర్చీలో కూర్చుని ఆటలాడుతుందట అని కొందరు గేలి చేశారు. అయినా అమ్మ అవేవీ నా చెవిన పడనివ్వలేదు. నచ్చింది చేయమని ప్రోత్సహించింది. అలా 2022లో తొలి ప్రయత్నంలోనే ప్రతిభ చూపించి రజతాన్ని అందుకున్నా. అది మొదలు జాతీయ, అంతర్జాతీయ స్థాయుల్లో పతకాలెన్నో అందుకున్నా. ఇదంతా చెప్పినంత సులువుగా జరగలేదు. ఎన్నో ఆర్థిక సవాళ్లు, మరెన్నో మానసిక సంఘర్షణలు... సూటిపోటి మాటల మధ్య నా ప్రయాణం సాగింది. మా అమ్మ నాకు జన్మేకాదు... పునర్జన్మనిచ్చింది. – **యల్లపు వెంకట్ అప్పారావు, శ్రీకాకుళం**

> మేఘాలయాలోని ఖాసీ తెగలో తల్లే కుటుంబ యజమాని. ఆస్తి, వంశం అన్నీ ఆమె నుంచే పొందాల్సి ఉంటుంది. ఈ తెగలో ఇంట్లో చిన్న కుమార్తె ఆ కుటుంబ ఆస్తికి వారసురాలు.

> మాతృదినోత్సవాన్ని అమెరికాలో 1908లో అన్నా జార్విస్ మొదలుపెట్టారు. ఆమె తన తల్లి గౌరవార్థం ఈ రోజును ప్రతిపాదిస్తే... 1914 నుంచి ఆ దేశం అధికారికంగా జాతీయ సెలవుదినంగా ప్రకటించింది.

> థాయ్‌లాండ్‌లో మదర్స్‌డేని ఆగస్టు 12న రాణి సిరికిట్ జన్మదినాన జరుపుకొంటారు. ఈ రోజు దేశంలోని తల్లులందరికీ అంకితం. స్వచ్ఛమైన అమ్మప్రేమకు గుర్తుగా పిల్లలు ఆమెకు మల్లెపూలను కానుకగా ఇస్తారట.

అమ్మాయి గోల్డ్‌మాన్ శాక్స్ ఉద్యోగి, అబ్బాయి కొలంబియా యూనివర్సిటీ నుంచి ఎంబీఏ! పిల్లల విజయానికి ఇంతకంటే కొలమానం ఏం ఉంటుంది? అయితే వాళ్లది తోడు లేనిదే అడుగుకూడా వేయలేని స్థితి. ఈ స్థాయికి వాళ్లు చేరుకోవడం వెనక ఓ తల్లి కృషి, త్యాగం, ప్రోత్సాహం ఉన్నాయి. ఆ ప్రయాణాన్ని తల్లి **విజయలక్ష్మి** 'వసుంధర'తో పంచుకున్నారిలా...

చూపులేకున్నా ప్రపంచాన్ని చూస్తున్నారు!

మావారు అన్నాప్రగడ రాధాకృష్ణమూర్తి పంచాయతీరాజ్‌లో ఏఈ. మాది గుంటూరు దగ్గర వినుకొండ. ఆయన ఉద్యోగరీత్యా కర్నూల్‌లో స్థిరపడ్డాం. మాకు అమ్మాయి రమ్య, అబ్బాయి రాజీవ్. ఇద్దరూ చదువుల్లో చురుకైనవారే. జీవితం సాఫీగా సాగిపోతున్న ఆ దశలో 'రెటినైటిస్ పిగ్మెంటోసా'... మా జీవితాల్లో చీకటి కమ్ముకునేలా చేసింది. అమ్మాయికి పదేళ్లు, అబ్బాయికి 13 ఏళ్లు ఉన్నప్పుడు ఈ సమస్య వచ్చింది. బోర్డుపైన అక్షరాలు కనిపించకపోవడంతో గుర్తించారు. హైదరాబాద్‌లో చూపిస్తే... జన్యుపరంగా వచ్చిన సమస్యగా చెప్పారు. చికిత్స అందుబాటులోకి వస్తుందన్నారు కానీ, ఇప్పటికీ రాలేదు. వారి చూపు క్రమంగా మందగించి... టీనేజ్ దాటే సరికి దాదాపుగా చూడలేని పరిస్థితి. దీంతో మావారూ, నేనూ ఎంత కుమిలిపోయామో! నాకైతే దిక్కుతోచలేదు. అయోమయంలో ఉండిపోయా. 'నేనిలా అయిపోతే పిల్లల పరిస్థితి ఏంటి' అని కొద్దిరోజులకే తెలుసుకున్నా. ఆ తర్వాత నుంచి వాళ్ల భవిష్యత్తు గురించే ఆలోచిస్తూ వచ్చా. పెళ్లికి ముందే బీఏ చేశా. అమ్మాయికి అన్ని సబ్జెక్టులూ చదివి వినిపించేదాన్ని. కొద్దిగా కనిపిస్తుండటంతో తనే పరీక్షలు రాస్తుండేది. టెన్త్ ఫైనల్ పరీక్షలు వెలుతురు సరిగ్గా లేని గదిలో రాయడంతో మార్కులు తగ్గిపోయాయి. ఆ తర్వాత నుంచి ఆమెకు స్క్రైబ్‌గా నేను పరీక్ష రాసేదాన్ని. ఇంటర్, డిగ్రీ వరకూ కర్నూల్ కాలేజీలో చదువుకుంది. దూరవిద్యలో ఎంఏ పాలిటిక్స్ చేసింది. అబ్బాయికి ఎనిమిదో తరగతి నుంచి స్క్రైబ్‌ని పెట్టాం. మ్యాథ్స్ తప్పించి అన్ని సబ్జెక్టులూ చదివి వినిపించేదాన్ని. టెన్త్‌లో 560 మార్కులు సాధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిభ అవార్డు తీసుకున్నాడు. ఇంటర్ ఎంఈసీలో 94 శాతం మార్కులు వచ్చాయి. బీకామ్‌తోపాటు, సీఏ ఇంటర్మీడియెట్‌ని పూర్తిచేశాడు.

అలుపులేని ప్రయాణం...

ఇల్లు దాటకుంటే పిల్లలు భద్రంగా ఉంటారు. కానీ, జీవితంలో ఏమీ సాధించలేరు అనిపించింది. మిగతా పిల్లల మాదిరిగానే అక్కడ పెట్టుకునేలా ప్రోత్సహించా. పాపని ఐఏఎస్‌గా చూడాలని ఉండేది. ఆ మాటే చెబితే అంగీకరించింది. ఢిల్లీ నుంచి ఐఏఎస్ మెటీరియల్ తెప్పించా. అబ్బాయికి ఐవీ లీగ్ యూనివర్సిటీలో ఎంబీఏ చేయాలని లక్ష్యం. అందుకు పని అనుభవం తప్పనిసరి. బీకామ్ తర్వాత ఎన్నో ఉద్యోగావకాశాలు వచ్చినా, తన సమస్య కారణంగా ఎవరూ చేర్చుకునేవారు కాదు. ఆ పరిస్థితుల్లో ఐఐఎమ్-తిరుచ్చిలో ఎంబీఏలో చేరాడు. 'నచ్చిన కోర్సులో చేరావు, ఎంత కష్టమైనా పూర్తిచేయాల్సిందే' అని చెప్పా. కుదురుకున్నామనుకుంటున్న దశలో మావారి ఆకస్మిక మరణం... మరోసారి మమ్మల్ని కుదిపేసింది. ఈసారి పిల్లలే నాకు ధైర్యం చెప్పారు. అమ్మాయికి జూనియర్ అసిస్టెంట్‌గా ప్రభుత్వ



విజయలక్ష్మి

ఉద్యోగం వచ్చినా రెండేళ్లకే రాజీనామా చేసి, ఐఐఎమ్ లఖ్‌నవూలో ఎంబీఏ చేసింది. ప్రస్తుతం బెంగళూరులో గోల్డ్‌మన్ శాక్స్ సంస్థలో ఉద్యోగం. అబ్బాయి ఆర్బీఎస్, డెలాయిట్ సంస్థల్లో పనిచేశాడు. తన లక్ష్యం ప్రకారం న్యూయార్క్‌లోని కొలంబియా యూనివర్సిటీలో 2023లో ఎంబీఏకి చేరాడు. ప్రపంచంలోని టాప్-5 బిజినెస్ స్కూళ్లలో ఇదీ ఒకటి. ఈ వారమే తన గ్రాడ్యుయేషన్ డే. అందుకోసం అమ్మాయి, నేను ప్రస్తుతం అమెరికా వచ్చాం.

పిల్లలకు సంగీతం, చిన్న వంటకాలు చేయడమూ నేర్పించా. నాకు ఫోన్‌చేసి వీడియో కెమెరా ఆన్ చేసి పెడతాడు. గమనించి ఏవేవి ఎంత వేయాలో చెబుతుంటే... చాలు వంట చేసుకుంటాడు. పిల్లల్ని గారాబం చేయలేదు, భయపెట్టనూలేదు. బాధ్యతని గుర్తుచేస్తూ స్వతంత్రంగా బతికేలా తీర్చిదిద్దా. పిల్లల విజయాన్ని ఆయన చూడలేదన్న బాధ తప్పించి జీవితంలో ఏలోటూ లేదిప్పుడు. మంచి సంబంధాలు చూసి పెళ్లిళ్లు చేయడమే మిగిలిన ఏకైక లక్ష్యం.

మీకు తెలుసా

శిశువుల ఏడుపు ఒక్కొక్కరిది ఒక్కోలా ఉంటుంది కదా! అయితే, ప్రెగ్నెన్సీ మూడో ట్రైమిస్టర్ నుంచి శిశువులు తల్లి మాట్లాడే యాసను అర్థం చేసుకుంటారట. పుట్టి బయటకు వచ్చాక, బిడ్డ ఏడుపు కూడా అలానే ఉంటుందట.

> కొంతమంది వాళ్లు జీవితంలో ఏదైనా సాధించగలం అనుకుంటారు. కారణం... వాళ్లు అమ్మ మాట వింటారు కాబట్టి.

దేశం కోసం బిడ్డల్ని వదిలి...

మాతృదేశం కోసం తమ బిడ్డల్ని ఆర్మీకి పంపించే త్యాగ మూర్తులు కొందరైతే... పొత్తిళ్లలోని పసి బిడ్డను వదిలి దేశ సరిహద్దుల్లో విధులు నిర్వర్తించే అమ్మలు మరికొందరు. ఈ రెండో కోవకే చెందుతారు **మేజర్ కామెర మీనాక్షి**.



మీనాక్షి

'ఆర్మీ అంటే ఉద్యోగం కాదు. దేశానికి సేవ చేసే అదృష్టం. ఇది అందరికీ రాదు' అని భావిస్తారు మీనాక్షి. పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం సిగ్గిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కామెర మల్లయ్య- రాధ దంపతులకు నలుగురు కుమార్తెలు. ఒక కుమారుడు. మీనాక్షి మూడో సంతానం. తండ్రి సింగరేణి కార్మికుడు. ఆయన నుంచే క్రమశిక్షణ అలవరుచుకున్నారు. 2012లో హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేశారు. 'స్టాఫ్ సెలక్షన్ కమిషన్' ద్వారా మిలిటరీ నర్సింగ్ సర్వీస్(ఎమ్ఎన్ఎస్)లో 2018లో మూడో ప్రయత్నంలో ఉద్యోగం సాధించారు. అప్పటికే జైపూర్ మండలం, కుందారం గ్రామానికి చెందిన ఆకుదారి నాగరాజుతో పెళ్లయ్యిందామెకు. ఉత్తరాఖండ్‌లోని డేహ్రాడూన్‌లో శిక్షణ పొంది అక్కడే లెఫ్ట్‌నెంట్‌గా విధుల్లో చేరారు. ఆ తరవాత కెప్టెన్‌గా పదోన్నతి పొంది, రాజస్థాన్ జోధ్‌పూర్‌లో బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలోనే తన రెండో బిడ్డకు జన్మనిచ్చారు మీనాక్షి. అమ్మగానా... ఆర్మీలోనా... అని నిర్ణయించుకోవాల్సి వచ్చినప్పుడు దేశ సేవకే మొగ్గు చూపారు. ఆ సమయంలో కొడుకు, పాలు తాగే 15నెలల వయసున్న కూతురు జెనీషాను భర్త, అత్తమామలకు అప్పగించి జమ్మూ కశ్మీర్‌లో విధుల్లో చేరారు. పిల్లలకి దూరంగా ఉండటం కష్టమే. కానీ, తనపై ఉన్న బాధ్యత దాన్ని అధిగమించేలా చేసింది. కుటుంబ సభ్యుల సహకారంతో ముందుకెళ్లారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో మేజర్‌గా పదోన్నతీ పొందారు. ప్రస్తుతం జమ్మూ కశ్మీర్‌లోని ఎల్‌వోసీకి సమీపంలో వైద్య విభాగంలో విధులు నిర్వర్తిస్తోన్న మీనాక్షి ఎందరో అమ్మలకు ఆదర్శమే కదూ!

– సుంకరి శ్యామ్‌కుమార్, జైపూర్

ప్రపంచంలోనే బెస్ట్ మదర్!

ఇద్దరు పిల్లల తల్లి గాల్. ఆమె రీసైకిల్ సెంటర్‌లో పనిచేస్తుంది. భర్త లెనార్డో రోజూ తాగి వచ్చి కొడుతుంటాడు. ఆ ప్రభావం పిల్లలపైనా పడుతోంటే తట్టుకోలేకపోతుందా తల్లి. అందుకే పోలీస్ స్టేషన్‌కి వెళ్తుంది. అక్కడ తనకు సాయం అందలేదు. పిల్లలను ఈ వాతావరణానికి దూరంగా, సురక్షితమైన వాతావరణంలో పెంచాలనుకుంటుంది. ఓ తోపుడు బండిలో బిడ్డల్నీ, కావాల్సిన వస్తువుల్నీ వేసుకుని బయల్దేరుతుంది. పిల్లలతో మనం ఓ అడ్వెంచర్‌కి వెళుతున్నామని చెబుతుంది. అక్కడ్నుంచి ప్రతిదీ సాహసమే. రోడ్డు పక్కన సేదతీరడం, పిల్లలకు కడుపు నింపడానికి పడే కష్టాలు... దీనికితోడు ప్రమాదాలు. అన్నీ దాటి పుట్టింటికి చేరితే... 'ఎవరి భర్త మాత్రం కొట్టడు?' అన్న ప్రశ్న. మారానని వచ్చిన భర్తతో కలిసిపోమని సలహాలు... అయినా ఆ తల్లి పిల్లల క్షేమమే ఆలోచిస్తుంది. అందర్నీ కాదని వాళ్లకి సురక్షితమైన జీవితాన్ని ఇవ్వాలనుకుంటుంది. 'ద బెస్ట్ మదర్ ఇన్ ద వరల్డ్ (ఎ మెలోర్ మేదో ముందో)' అనే బ్రెజీలియన్ చిత్రకథ ఇది. గృహహింస ఎదుర్కొనే మహిళలు, వారిపట్ల సమాజం తీరు... అది తన పిల్లల భవిష్యత్తుకు అడ్డుగా మారితే తల్లి ఎలా దృఢంగా నిలబడుతుందో సినిమాగా తీసుకొచ్చారు డైరెక్టర్ 'అన్నా ముల్లాయెచ్'. దీనికి విమర్శకుల ప్రశంసలు దక్కడమే కాదు, ఈ ఏడాది బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లోనూ ప్రదర్శితమైంది.



ఆ బిడ్డ... ఆమె ఒడి చేరేనా?

అమ్మ... ఎంత పేదరికాన్నయినా తట్టుకుంటుంది. ఇంకెంత కష్టమైనా భరిస్తుంది. కానీ నవమాసాలూ మోసి అల్లారుముద్దుగా పెంచుకుంటోన్న బిడ్డని దూరం చేస్తే... ఆ తల్లి మనసు తల్లడిల్లిపోదూ... తిరిగి తన బిడ్డను దక్కించుకునేందుకు ఎంత దూరమైనా వెళుతుంది. ప్రభుత్వాలతోనూ పోరాడుతుంది అనడానికి ఈ ధారా షా ఉదంతమే ఉదాహరణ.





భవేష్ షా, ధారా షా గుజరాత్‌కు చెందిన దంపతులు. వీళ్లిద్దరూ 2018లో జర్మనీకి వెళ్లారు. వాళ్లకో పాప అరిహా. 2021 సెప్టెంబరులో జరిగిందీ సంఘటన. ఏడు నెలల పసికందు... అరిహా. ఒకరోజు ఆ చిన్నారికి జననేంద్రియ భాగంలో గాయమై రక్తం కనిపించడంతో తల్లి ధారా షా ఆసుపత్రికి తీసుకెళ్లింది. అది చూసిన వైద్యులు చిన్నారి లైంగిక వేధింపులకు గురైనట్లుగా అనుమానించారు.

అమ్మమ్మ వల్ల ప్రమాదవశాత్తూ గాయపడిందని ఎంత చెప్పినా వినలేదు. తల్లిదండ్రులిద్దరిమీదా కేసు నమోదు చేశారు. పాపాయిని ఫోస్టర్ కేర్‌కి పంపించారు. తరవాత అది నిజం కాదని గుర్తించి అభియోగాల్ని అయితే తొలగించారు. కానీ నిర్లక్ష్యానికి బాధ్యులుగా చేశారు. పాపను అప్పగించకపోగా తల్లిదండ్రుల హక్కును రద్దు చేయాలని కోరుతూ బెర్లిన్ ఛైల్డ్ సర్వీసెస్... సివిల్ కస్టడీ కేసు ఫైల్ చేసింది. అరిహాను పేరెంట్-ఛైల్డ్ ఫెసిలిటీలో ఉంచింది. దాంతో జర్మనీలోని ఉన్నత న్యాయస్థానానికి అప్పీల్ చేశారా దంపతులు. బిడ్డనయితే ఇవ్వలేదు కానీ, ప్రతి పదిహేను రోజులకోసారి చూడ్డానికి అనుమతించేవారు. ఆ తరవాత అదీ రద్దు చేశారు. అప్పటినుంచీ ఆ బిడ్డ కోసం తల్లి పడే తపన, బాధ ఎవరూ తీర్చలేనిది. తన భాష, మత, సాంస్కృతిక, సామాజిక వాతావరణంలో పెరిగే అవకాశం అరిహాకి కల్పించాలంటూ ఆమె ఎన్నోసార్లు జర్మనీ, భారత్ ప్రభుత్వాల్ని కోరింది. ధర్నాలూ చేసింది. ఆమె గోడు విన్న మన ప్రభుత్వం అక్కడివాళ్లను అభ్యర్థిస్తూనే ఉంది. దాదాపు 19 రాజకీయ పార్టీలకు చెందిన 59 మంది పార్లమెంటేరియన్లు జర్మనీ అంబాసిడర్‌కు అరిహాను అప్పగించాలని కోరుతూ లేఖ రాశారు. అయినా ఈ కేసులో చెప్పుకోదగ్గ పురోగతి కనిపించడం లేదు. 'అక్కడి బాలల చట్టం ప్రకారం- ప్రభుత్వం నియమించిన సంరక్షకుల దగ్గర నియమిత కాలంపాటు పాప ఉంటే, తల్లిదండ్రులకి తిరిగి అప్పగించక్కర్లేదు అట. అందుకే మా పాపను ఇవ్వడం లేదేమో'అని ఆ తల్లి అంటోంది. 'అరిహా చర్మం చాలా సున్నితం. అలర్జీ కారణంగా మచ్చలు పడతాయి. ఈ విషయమై మేం జర్మనీలోనూ భారత్‌లోనూ వైద్యుల్ని సంప్రదించాం. ఫోస్టర్ కేర్‌లోనూ ఈ సమస్య గురించే వైద్యుల దగ్గరకు తీసుకెళ్లారు. చర్మ సమస్య కారణంగా పాపకి ఎక్కువగా డైపర్లు వేసేవాళ్లం కాదు. అందువల్లే ప్రమాదవశాత్తూ గాయం అయ్యింది. ఈ కారణంతో మా బిడ్డను మానుంచి దూరం చేయడం న్యాయమేనా' అంటూ ఆవేదన చెందుతోంది ధారా షా.

గతంలో నార్వేలో నివసించిన సాగరికా చక్రవర్తి కేసులోనూ ఇదే తరహాలో జరిగింది. ఆ విషయమై ఆమె అలుపెరగక పోరాటం చేసింది. ఎలాగైతేనేం... తన పిల్లల్ని అక్కున చేర్చుకుంది. రెండేళ్ల క్రితం ఈ కేసు గురించి మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే' పేరుతో సినిమా కూడా రావడంతో అప్పట్లో ఇది చర్చకు దారితీసింది. అరిహా కూడా త్వరలో తల్లిని చేరుకోవాలని కోరుకుందాం. బిడ్డను ఓ తల్లి కన్నా జాగ్రత్తగా ఎవరు చూసుకోగలరు? అమ్మ ఒడిలోని సౌఖ్యాన్ని మించినది ఏముంటుంది?

ట్యాబ్లెట్లు మర్చిపోరు!



అమ్మలు మనకు సంబంధించిన ప్రతి విషయాన్నీ గుర్తుంచుకుంటారు. కానీ వాళ్ల ఆరోగ్యాన్ని మాత్రం పట్టించుకోరు. మీ అమ్మా ఇంతేనా? తరచూ ట్యాబ్లెట్లు మర్చిపోతారా? అయితే వీటిని తీసుకొచ్చేసేయండి. పిల్ ట్రాకర్, పిల్ పాపర్ పేర్లతో దొరుకుతున్నాయి. కొన్నింటిని మందులు పెట్టే చోట అతికించొచ్చు. ఇంకొన్నింటిని ట్యాబ్లెట్ల డబ్బాలకే తగిలించడమో అతికించడమో చేయొచ్చు. వాటి మీద వారం రోజుల గుర్తులుంటాయి. మందులు వేసుకోగానే ఆరోజు ముందున్న బటన్‌ని నొక్కితే చాలు. వేసుకోలేదని గుర్తు చేస్తుంది. మర్చిపోయి తిరిగి వేసుకుంటారన్న భయమూ ఉండదు.

ఇద్దామా... ఈ కానుక!

అమ్మ ప్రేమకు కొలమానాలే లేవు. అడగకుండానే అన్నీ చేసి పెట్టే ఆమె అవసరాల్నే కాదు, బాగోగుల్నీ చూడాల్సిందీ బిడ్డలే. కాబట్టి...

పరీక్షలు అవసరం...

మన ఆకలిని గుర్తిస్తూ, అనారోగ్యాలు దరిచేరకుండా కాపాడుతూ ఉండే... అమ్మలు రక్తహీనత, పోషకాహార లేమితో బాధపడుతున్నారంటున్నాయి పలు అధ్యయనాలు. పోషకాహార నిపుణురాలి సాయంతో అమ్మకోసం ఓ డైట్ ఛార్ట్ తయారు చేయించి దాన్ని ఫాలో అయ్యేలా చూడండి. అలానే ఫుల్‌బాడీ చెకప్ హెల్త్ ప్యాకేజీ తీసుకుని పరీక్షలు చేయించండి. వయసు మీద పడే కొద్దీ వచ్చే సమస్యల్ని ముందే గుర్తించి నివారించగలుగుతాం. దీంతోపాటు క్రిటికల్ ఇల్‌నెస్ కవరేజ్‌తో బీమా చేయించడమూ మరచిపోవద్దు. ఇది ఆమెకూ, మీ కుటుంబానికీ రక్ష.



ఒత్తిడి తగ్గించేలా...

మెనోపాజ్ దశకి చేరిన అమ్మలకు తగిన వ్యాయామం అవసరం. ఇందుకోసం ఇంట్లోనే యోగా, వర్కవుట్లు చేసేలా ఆన్‌లైన్ అడ్మిషన్లు తీసుకోండి. కసరత్తులు సులువుగా చేసేందుకు రెసిస్టెన్స్ బ్యాండ్, స్విస్‌బాల్, డంబెల్స్ వంటి పరికరాల్ని కొనివ్వండి. ఇవన్నీ ఆమెకు ఆరోగ్య సంపదను ఇచ్చేవే.

అమ్మకో నిధి...

బిడ్డల్ని పెంచే క్రమంలో తన ఇష్టాలను తృణప్రాయంగా వదిలేస్తుంది. ఆమె ఆశల్నీ, ఆశయాల్నీ తీర్చాల్సిన బాధ్యత బిడ్డదేగా! కాబట్టి, మీరు ఉద్యోగంలో చేరిన మొదటి నెల నుంచే 'మదర్స్ ఫండ్' పేరుతో జమ చేయండి. దాన్ని అమ్మకు కానుకగా ఇవ్వండి. ఆవిడ ఆ మొత్తంతో నచ్చిన చీర కొనుక్కుంటారా? లేక తీర్థయాత్రలు చేస్తారా అన్నది పూర్తిగా ఆమె ఇష్టమే. ఇది అమ్మకు ఎప్పటికీ మరిచిపోలేని జ్ఞాపకం.

(c) eenadu

ఛాంపియన్

రోహిత్ బాటలోనే కోహ్లి?

టెస్టులకు గుడ్‌బై చెప్పే యోచనలో విరాట్

- బీసీసీఐకి సమాచారం.. వారించిన బోర్డు!
- తుది నిర్ణయంపై ఉత్కంఠ


కోహ్లి

ఇటీవలే టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్టు క్రికెట్ నుంచి రిటైరవ్వాలని అనూహ్య నిర్ణయం తీసుకున్నాడు. ఇది భారత అభిమానులకు పెద్ద షాక్. దీని నుంచి తేరుకునేలోపే మరో దిగ్గజ ఆటగాడు విరాట్ కోహ్లి సుదీర్ఘ ఫార్మాట్‌కు టాటా చెప్పాలని నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తుండడం అభిమానులకు మింగుడు పడడం లేదు. అయితే కోహ్లిని వారించిన బీసీసీఐ.. రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లాలని సూచించినట్లు సమాచారం.

దిల్లీ

కెప్టెన్ రోహిత్ శర్మ టెస్టు రిటైర్మెంట్ నేపథ్యంలో ఇంగ్లాండ్ పర్యటనలో మాజీ సారథి విరాట్ కోహ్లి అత్యంత కీలకమవుతాడని భావిస్తున్న తరుణంలో అతను కూడా సుదీర్ఘ ఫార్మాట్ నుంచి వైదొలగాలని నిర్ణయించుకోవడం అభిమానులను ఆందోళనలోకి నెట్టింది. తాను కూడా టెస్టుల నుంచి రిటైరవ్వాలనుకుంటున్నట్లు బీసీసీఐకి కోహ్లి చెప్పినట్లు తాజా సమాచారం. అయితే బీసీసీఐ ఇందుకు అంగీకరించలేదని తెలుస్తోంది. నిరుడు టీ20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం రోహిత్, కోహ్లి ఒకేసారి పొట్టి క్రికెట్‌కు టాటా చెప్పారు. గత ఏడాదిగా ఇద్దరూ టెస్టుల్లో తడబడుతుండడంతో ఆ ఫార్మాట్ నుంచి రిటైరవడంపై కొన్ని నెలల కిందటే చర్చ మొదలైంది. అయితే ఇద్దరూ ఆ ప్రచారాన్ని ఖండించి వచ్చే నెలలో మొదలయ్యే ఇంగ్లాండ్ పర్యటనకు సన్నద్ధమవుతున్నట్లు కనిపించారు. కానీ ఐపీఎల్ హోరాహోరీగా సాగుతున్న సమయంలో హఠాత్తుగా రోహిత్ టెస్టులకు గుడ్‌బై చెప్పాడు. రోహిత్‌ను కెప్టెన్‌గా తప్పించాలని సెలక్టర్లు నిర్ణయించిన నేపథ్యంలోనే అతను టెస్టుల నుంచి రిటైరవ్వాలని నిర్ణయించుకున్నట్లు వార్తలు వచ్చాయి. రోహిత్ వైదొలగడంతో జట్టులో అత్యంత సీనియర్ అయిన కోహ్లిపై అందరి దృష్టి నిలిచింది. బ్యాటింగ్‌లో అతను అత్యంత కీలకమవుతాడని భావించారు. కానీ ఇంతలో విరాట్ సైతం టెస్టు రిటైర్మెంట్ దిశగా నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు రావడం అభిమానులకు పెద్ద షాకే. కోహ్లి స్థాయి ఆటగాళ్లు రిటైర్మెంట్ నిర్ణయం తీసుకున్నపుడు ముందుగా బోర్డుకు సమాచారం ఇవ్వడం మామూలే. అయితే కోహ్లి కూడా తప్పుకొంటే ఇంగ్లాండ్ లాంటి కీలక పర్యటనలో అనుభవ రాహిత్యంతో భారత బ్యాటింగ్ బాగా బలహీన పడుతుందన్న ఉద్దేశంతో బోర్డు అతడిని వారించినట్లు తెలుస్తోంది. కనీసం ఇంగ్లాండ్ పర్యటన వరకు టెస్టు జట్టులో కొనసాగాలని అతడికి సూచించినట్లు సమాచారం. బోర్డు సూచనతో ప్రస్తుతానికి విరాట్ రిటైర్మెంట్ ప్రకటన చేయకుండా ఆగాడు! భారత క్రికెట్లో ఓ కీలక వ్యక్తి త్వరలోనే విరాట్‌ను కలవబోతున్నాడని.. రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా సర్దిచెప్పబోతున్నాడని వార్తలు వస్తున్నాయి. మరి కోహ్లి తన నిర్ణయంపై వెనక్కి తగ్గుతాడా.. ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్తాడా.. లేక ఇంతటితో టెస్టు కెరీర్‌ను ముగించేస్తాడా? అదే జరిగితే ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో టీమ్ఇండియా పరిస్థితి ఏంటి? అని అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

కెప్టెన్ గిల్.. వైస్‌కెప్టెన్ పంత్!


గిల్


పంత్

దిల్లీ: టీమ్ఇండియా టెస్టు జట్టు నాయకత్వాన్ని సెలక్టర్లు పూర్తిగా యువ రక్తంతో నింపేయబోతున్నట్లు తెలుస్తోంది. కెప్టెన్ రోహిత్ శర్మ ఇటీవలే టెస్టులకు గుడ్‌బై చెప్పడంతో ఇంగ్లాండ్ పర్యటనకు కొత్త సారథిని ఎంపిక చేయాల్సి ఉంది. గత పర్యటనకు వైస్ కెప్టెన్‌గా ఉన్న జస్‌ప్రీత్ బుమ్రా తరచుగా గాయపడుతుండడంతో అతణ్ని నాయకత్వ బృందం నుంచి తప్పించాలని సెలక్టర్లు ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చారు. రోహిత్ స్థానంలో శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా నియమించడం లాంఛనమే కావచ్చు. వైస్ కెప్టెన్ విషయంలోనూ అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఓ నిర్ణయానికి వచ్చినట్లు తాజా సమాచారం. వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్‌కు ఆ బాధ్యతలు అప్పగించనున్నారట. పంత్ ఫామ్ ఇటీవల అంత గొప్పగా లేకపోయినా.. విదేశాల్లో భారత్ సాధించిన కొన్ని అద్భుత విజయాల్లో అతడి పాత్ర కీలకం. టెస్టు జట్టులో రెగ్యులర్ ఆటగాళ్లలో పంత్ ఒకడు. అందుకే అతణ్ని వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేసినట్లు సమాచారం. వచ్చే నెల 20 నుంచి ఇంగ్లాండ్‌లో అయిదు టెస్టుల సిరీస్ ఆడబోతోంది టీమ్ఇండియా. ఈ సిరీస్‌తోనే గిల్ కెప్టెన్‌గా, పంత్ వైస్‌కెప్టెన్‌గా బాధ్యతలు అందుకోబోతున్నారు!

భారత్ × శ్రీలంక ఫైనల్ నేడు

ఉ.10 నుంచి

మహిళల వన్డే ముక్కోణపు సిరీస్


చమరి అటపట్టు, హర్మన్‌ప్రీత్

కొలంబో: మహిళల వన్డే ముక్కోణపు సిరీస్ ఫైనల్లో భారత జట్టు ఆదివారం శ్రీలంకను ఢీకొట్టనుంది. మంచి ఫామ్‌లో ఉన్న హర్మన్‌ప్రీత్ సేన ఈ టోర్నీలో ఒకే ఒక్క మ్యాచ్‌లో ఓడిపోయింది. అది శ్రీలంక చేతిలో. కానీ నాలుగు మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. రెండు విజయాలు, రెండు ఓటములతో శ్రీలంక రెండో స్థానం సాధించింది. బ్యాటింగే బలంగా తుది పోరులో భారత్ బరిలోకి దిగుతోంది. ఈ టోర్నీలో ఇప్పటివరకు ఆ జట్టు ఆధిపత్యానికి ప్రధాన కారణం బ్యాటింగే. 67 సగటుతో జెమీమా 201 పరుగులు చేసింది. ఇందులో ఓ శతకం కూడా ఉంది. ప్రతీక రావల్ (164), స్మృతి మంధన (148), దీప్తి శర్మ (126) కూడా రాణించారు. అయితే కెప్టెన్ హర్మన్‌ప్రీత్ మాత్రం పెద్ద ఇన్నింగ్స్ ఆడలేకపోయింది. ఆరంభాలను పెద్ద స్కోర్లుగా మలచడంలో విఫలమైంది. స్నేహ్ రాణా (11 వికెట్లు) బంతితో భారత్ తరఫున అత్యుత్తమ ప్రదర్శన చేసింది.

ఆర్చరీ ప్రపంచకప్


పతకాలతో భారత ఆర్చర్లు

మధురకు స్వర్ణం

- పురుషుల జట్టుకు పసిడి
- సురేఖ, చికిత బృందానికి రజతం

షాంఘై

ఆర్చరీ ప్రపంచకప్ కాంపౌండ్ విభాగంలో భారత్ రెండు స్వర్ణాలు సహా అయిదు పతకాలు గెలుచుకుంది. మహిళల వ్యక్తిగత విభాగంలో మధుర ధమాంగోంకర్ పసిడి సాధించింది. ఫైనల్లో ఆమె 139-138తో అమెరికాకు చెందిన కార్సన్ క్రహేను ఓడించింది. 24 ఏళ్ల మధుర టీమ్ రజతం, మిక్స్‌డ్ కాంస్యం కూడా గెలుచుకుంది. మహిళల టీమ్ ఈవెంట్ ఫైనల్లో మధుర, తెలుగమ్మాయిలు జ్యోతి సురేఖ, చికితలతో కూడిన జట్టు 221-234తో మెక్సికో జట్టు చేతిలో పరాజయంపాలైంది. ఇక మిక్స్‌డ్ టీమ్ కాంస్య పతక పోరులో మధుర, అభిషేక్ వర్మ జోడీ 144-142తో మలేసియా జంటపై గెలిచింది. అంతకుముందు పురుషుల టీమ్ ఈవెంట్లో స్వర్ణంతో శనివారం భారత్ పతకాల వేట మొదలైంది. ఫైనల్లో అభిషేక్ వర్మ, ఓజాస్ దేవోతలే, రిషభ్ యాదవ్‌లతో కూడిన టాప్ సీడ్ భారత జట్టు 232-228తో మెక్సికో జట్టుపై విజయం సాధించింది. పురుషుల వ్యక్తిగత విభాగంలో 22 ఏళ్ల రిషబ్ యాదవ్ కాంస్యం నెగ్గాడు. కాంస్య పోరులో రిషబ్, కిమ్ జాంగో (దక్షిణకొరియా) మధ్య స్కోర్లు 115-115తో సమమయ్యాయి. షూటాఫ్‌లో సెంటర్‌కు దగ్గరగా బాణం విసిరిన రిషబ్ కాంస్యం నెగ్గాడు. ప్రపంచకప్‌లో అతడికి ఇదే తొలి పతకం. దేశ భద్రత కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న భారత సాయుధ దళాలకు పతకాన్ని అంకితమిస్తున్నానని మహిళల టీమ్ విభాగంలో రజతం నెగ్గిన జ్యోతి సురేఖ పేర్కొంది.

ఐపీఎల్ మళ్లీ ఎప్పుడు?

నేడు బీసీసీఐ నిర్ణయం





దిల్లీ

భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు అంగీకారం కుదరడంతో ఐపీఎల్ పునరుద్ధరణపై బీసీసీఐ దృష్టిపెట్టింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్‌ను బోర్డు వారం రోజులు వాయిదా వేసిన సంగతి తెలిసిందే. పరిస్థితులు మారిన నేపథ్యంలో తిరిగి లీగ్ ప్రారంభించడంపై ఆదివారం చర్చించనున్నట్లు బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా చెప్పాడు. "యుద్ధం ఆగిపోయింది. బీసీసీఐ ఆఫీస్ బేరర్లు, అధికారులు, ఐపీఎల్ పాలకవర్గం ఆదివారం చర్చించి లీగ్‌పై ఓ నిర్ణయం తీసుకుంటారు. టోర్నీని పూర్తి చేయడానికి అత్యుత్తమ షెడ్యూలు ఏదో చూస్తాం" అని అన్నాడు. బెంగళూరు, హైదరాబాద్, చెన్నై నగరాల్లో మిగిలిన మ్యాచ్‌లను నిర్వహించాలని అంతకుముందు వచ్చిన వార్తలపై శుక్లా స్పందిస్తూ.. "అది యుద్ధం జరుగుతునప్పుడు అనుకున్నది. ఇంకా చాలా ప్రత్యామ్నాయాల గురించి మేం చర్చించాం. ఇప్పుడే కాల్పుల విరమణను ప్రకటించారు. మాకు కొంచెం సమయమివ్వండి. మేం చర్చిస్తాం. ఆ తర్వాతే నిర్ణయం తీసుకుంటాం" అని చెప్పాడు. ఈ సీజన్ ఐపీఎల్‌లో ఇంకా 16 మ్యాచ్‌లు జరగాల్సివుంది. మేలోనే ఐపీఎల్‌ను పూర్తి చేయాలని బీసీసీఐ నిర్ణయిస్తే... విదేశీ ఆటగాళ్లను వెనక్కి రప్పించడం పెద్ద సవాలే. ఐపీఎల్ వెంటనే ఆరంభమైతే వెళ్లిపోయిన విదేశీ ఆటగాళ్లు తిరిగొస్తారన్న గ్యారెంటీ లేదు.

విదేశీ ఆటగాళ్ల ప్రయాణం: పాకిస్థాన్, భారత్‌ల మధ్య ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్‌ను వారం రోజుల పాటు సస్పెండ్ చేయడంతో విదేశీ ఆటగాళ్లు, సహాయ సిబ్బంది భారత్‌ను వీడుతున్నారు. ఇప్పటికే చాలా మంది స్వదేశానికి వెళ్లారు. "మా ఆటగాళ్లు, సహాయ సిబ్బంది బెంగళూరుకు సురక్షితంగా చేరుకున్నారు. అక్కడి నుంచి వాళ్లు తమ సొంత నగరాలకు, దేశాలకు వెళ్లిపోతున్నారు" అని రాయల్ ఛాలెంజర్ బెంగళూరు ఓ ప్రకటనలో పేర్కొంది. ఆర్సీబీ జట్టులో టిమ్ డేవిడ్, లివింగ్‌స్టన్, జాకబ్ బెతెల్, రొమారియో షెఫర్డ్, ఫిలిప్ సాల్ట్, హేజిల్‌వుడ్, ఎంగిడి, తుషార వంటి విదేశీ క్రికెటర్లు ఉన్నారు. కోచ్ ఆండీ ఫ్లవర్, బౌలింగ్ కోచ్ గ్రిఫిత్, క్రికెట్ ఆపరేషన్స్ డైరెక్టర్ బొబాట్, ఫిజియో ఎవాన్ స్పీచ్‌లీ ఆర్సీబీ సహాయ సిబ్బందిలోని విదేశీయులు. తమ జట్టులోకి కొందరు విదేశీ క్రికెటర్లు స్వదేశానికి వెళ్లిపోయారని లఖ్‌నవూ కూడా తెలిపింది. ఇతర ఫ్రాంఛైజీల్లోని విదేశీయులూ స్వదేశీ బాట పట్టారు.

ఆయుష్, ఉన్నతి ఔట్


ఆయుష్

తైపీ: బీడబ్ల్యూఎఫ్ తైపీ ఓపెన్ సూపర్ 300 టోర్నీలో భారత వర్ధమాన షట్లర్లు ఆయుష్ శెట్టి, ఉన్నతి హుడాల పోరాటం ముగిసింది. ఈ ఇద్దరు సెమీఫైనల్స్‌లో నిష్క్రమించారు. 2023 ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం గెలిచిన 20 ఏళ్ల ఆయుష్ 18-21, 17-21తో ప్రపంచ నం.7 చౌ టీన్ చెన్ (తైపీ) చేతిలో ఓడిపోయాడు. మహిళల సింగిల్స్‌లో ఉన్నతి 19-21, 11-21తో ప్రపంచ నం.8 తొమోక మియజాకి (జపాన్) చేతిలో పరాజయంపాలైంది.


అనాహత్

అనాహత్, అభయ్ శుభారంభం

చికాగో (అమెరికా): ప్రపంచ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో భారత ఆటగాళ్లు అనాహత్ సింగ్, అభయ్ సింగ్ శుభారంభం చేశారు. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో 17 ఏళ్ల అనాహత్ 10-12, 11-9, 6-11, 11-6, 11-6 ప్రపంచ నం.28, అమెరికా ప్లేయర్ మరీనా స్టిఫనోనిపై విజయం సాధించింది. ప్రస్తుతం అనాహత్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 62వ స్థానంలో ఉంది. రెండో రౌండ్లో ఆమె ప్రపంచ నం.15 ఫరౌజ్ అబొల్కేర్‌తో తలపడనుంది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో అభయ్ 11-7, 2-11, 11-7, 11-6తో నికోలస్ ముల్లర్ (స్విట్జర్లాండ్)ను ఓడించాడు. ర్యాంకింగ్స్‌లో 38వ స్థానంలో ఉన్న అభయ్ తర్వాతి రౌండ్లో 13వ స్థానంలో ఉన్న యూసఫ్ ఇబ్రహింను ఢీకొంటాడు.

పది మంది బ్యాటర్లు రిటైర్డ్ ఔట్

ఖతార్‌తో యూఏఈ మ్యాచ్‌లో చిత్రం

బ్యాంకాక్: మహిళల టీ20 ప్రపంచకప్ ఆసియా క్వాలిఫయర్స్‌లో భాగంగా శనివారం యూఏఈ-ఖతార్ మధ్య మ్యాచ్‌లో చిత్రం చోటు చేసుకుంది. యూఏఈ జట్టులో పది మంది బ్యాటర్లు రిటైర్డ్ ఔట్‌గా వెనుదిరిగారు. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో మొదట యూఏఈ 16 ఓవర్లకు 192/0తో నిలిచింది. ఓపెనర్లు ఈషా ఓజా (113; 55 బంతుల్లో 14×4, 5×6), తీర్థ సతీష్ (74; 42 బంతుల్లో 11×4) మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడారు. అయితే వర్షం ముప్పు నేపథ్యంలో ప్రత్యర్థి పని పట్టడానికి ఆ స్కోరు చాలనుకున్న యూఏఈ.. పది మంది బ్యాటర్లను రిటైర్ చేసి ఇన్నింగ్స్‌ను ముగించింది. మిచెల్లీ బోథా (3/11), కేటీ థాంప్సన్ (2/6) సహా యూఏఈ బౌలర్లందరూ అదరగొట్టడంతో ఖతార్ 11.1 ఓవర్లలో కేవలం 29 పరుగులకే ఆలౌటైంది. దీంతో యూఏఈ ఏకంగా 163 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఖతార్ ఇన్నింగ్స్‌లో ఏడుగురు డకౌటయ్యారు. రిటైర్డ్ ఔట్ కావడం వల్ల యూఏఈ ఇన్నింగ్స్‌లోనూ 8 మంది డకౌటైనట్లు అయింది. దీంతో మ్యాచ్‌లో మొత్తం డకౌట్ల సంఖ్య 15కు చేరుకుంది. ఇది ప్రపంచ రికార్డు. పురుషులు, మహిళల క్రికెట్‌తో కలిపి అంతర్జాతీయ స్థాయిలో ఇద్దరికి మించి రిటైర్డ్ ఔట్ అయిన దాఖలాలు లేవు. ఏకంగా పది రిటైర్డ్ ఔట్‌లతో యూఏఈ రికార్డు నెలకొల్పింది.

అలాంటి అథ్లెట్లపై చర్యలు

దిల్లీ: అనుమతి లేకుండా విదేశాల్లో శిక్షణకు, పోటీలకు వెళ్లే అథ్లెట్లపై చర్యలు తీసుకుంటామని భారత అథ్లెటిక్స్ సమాఖ్య (ఏఎఫ్ఐ) హెచ్చరించింది. "విదేశాల్లో శిక్షణ కోసం వెళ్లేందుకు అక్కడ జరిగే టోర్నీల్లో పోటీపడేందుకు ముందస్తు అనుమతి తీసుకోని అథ్లెట్లపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాం. రికార్డు పుస్తకాల్లో వారి ప్రదర్శనను నమోదు చేయం" అని ఏఎఫ్ఐ అధ్యక్షుడు బహదూర్ సింగ్ సాగు తెలిపాడు. 2024 ఒలింపిక్స్ ముందు విదేశాల్లో శిక్షణ పొందే అథ్లెట్లకు సంబంధించి ఏఎఫ్ఐ వద్ద సరైన సమాచారం లేకపోవడంతో వివిధ టోర్నీల్లో జట్ల ఎంపికకు ఇబ్బంది తలెత్తినట్లు సమాచారం. అథ్లెట్లు ఎవరి ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నప్పటికీ ఏఎఫ్ఐ అనుమతి తప్పనిసరి అని బహదూర్ చెప్పాడు.

ఇకపై పాక్‌కు రానన్న మిచెల్

- కన్నీళ్లు పెట్టుకున్న టామ్ కరన్
- పీఎస్ఎల్‌లో విదేశీ క్రికెటర్ల అనుభవం


మిచెల్

దిల్లీ: పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) ఆగిపోవడంతో అర్ధంతరంగా స్వదేశానికి బయల్దేరిన విదేశీ క్రికెటర్లు బిక్కుబిక్కుమంటూ పాక్‌ను వీడిన విషయం వెల్లడైంది. భారత్, పాక్ మధ్య సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో బీసీసీఐ ఐపీఎల్‌ను ఆపేసినట్లే.. పాక్‌లో పీఎస్ఎల్‌నూ ఆపారు. దీంతో విదేశీ క్రికెటర్లందరూ వెంటనే అక్కడి నుంచి స్వదేశాలకు బయల్దేరారు. వాళ్లందరూ దుబాయ్ చేరే వరకు తీవ్ర ఉత్కంఠ తప్పలేదట. న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ డరిల్ మిచెల్ భవిష్యత్తులో ఎప్పుడూ పాకిస్థాన్‌కు రానని వ్యాఖ్యానించగా.. విమానాశ్రయంలో టామ్ కరన్ చిన్న పిల్లాడిలా కన్నీళ్లు పెట్టుకున్నాడట. ఈ విషయాలను బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ రిషాద్ హొస్సేన్ వెల్లడించాడు. "మేం విపత్కర పరిస్థితులను దాటి దేవుడి దయ వల్ల దుబాయ్ చేరుకున్నాం. మేం పాక్ నుంచి బయల్దేరిన 20 నిమిషాలకు విమానాశ్రయానికి సమీపంలో మిసైల్ చిక్కుకున్నట్లు ఇక్కడికి వచ్చాక తెలిసింది. మేం చాలా భయపడిపోయాం. మా ఫాస్ట్‌బౌలర్ నహిద్ రాణా స్థానువులా ఉండిపోయాడు. భయపడకు, ఏమీ కాదని నేను అతడికి ధైర్యం చెప్పా. మిచెల్, సామ్ బిల్లింగ్స్, కుశాల్ పెరీరా, టామ్ కరన్.. వీళ్లందరూ హడలిపోయారు. మేం దుబాయ్‌లో అడుగు పెట్టగానే.. ఇకపై పాకిస్థాన్‌కు వెళ్లనని మిచెల్ వ్యాఖ్యానించాడు. టామ్ కరన్ వెళ్లే సమయానికి విమానాశ్రయాన్ని మూసేసినట్లు చెప్పడంతో చిన్న పిల్లాడిలా ఏడవడం మొదలు పెట్టాడు. ఇద్దరు ముగ్గురు కలిసి అతణ్ని ఓదార్చారు" అని రిషాద్ తెలిపాడు.

భారత 4×400మీ జట్లు విఫలం

గాంగ్‌జౌ: భారత పురుషులు, మిక్స్‌డ్ 4×400మీ జట్లు టోక్యో ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌కు నేరుగా అర్హత సాధించడంలో విఫలమయ్యాయి. ఈ జట్లు తమ తమ హీట్లలో అయిదో స్థానంలో నిలిచాయి. జయ్ కుమార్, స్నేహ, ధరమ్‌వీర్, రూపల్ చౌదరిలతో కూడిన భారత మిక్స్‌డ్ జట్టు 3 నిమిషాల 16.85 సెకన్లలో రేసును పూర్తి చేసింది. ప్రతి హీట్లో (మొత్తం మూడు) తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు, మిగతా జట్లలో అత్యుత్తమ టైమింగ్ నమోదు చేసిన రెండు ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌కు అర్హత సాధించాయి. భారత బృందానికి మరో అవకాశముంది. ఈ జట్టు ఆదివారం హీట్ నంబర్-2లో పోటీపడుతుంది. ఇక పురుషుల 4×400 రిలేలో సంతోష్, మను, విశాల్, మోహిత్ కుమార్‌ల జట్టు (3:03.92)కు కూడా మరో అవకాశముంది.


(c) eenadu

ఈనాడు బిజినెస్ వారాంతం

ఫార్మాపై 'ట్రంప్' పన్నులు తప్పవా?

- 25 శాతం భారం ఉంటుందని అంచనాలు
- వేచి చూసే ధోరణిలో దేశీయ ఔషధ కంపెనీలు
- ఇతర దేశాల వైపు చూపు





ఈనాడు, హైదరాబాద్: దాదాపు 60కి పైగా దేశాల నుంచి అమెరికాలోకి దిగుమతి అయ్యే ఉత్పత్తులపై ఎడాపెడా సుంకాలు విధించి... ఫార్మా రంగాన్ని మినహాయించిన ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ ఈ రంగాన్ని అనిశ్చితిలోకి నెడుతున్నారు. 'ఔషధాలపై పన్నులు వేస్తారా?' అని అడిగితే 'అవును, వేయబోతున్నాం' అని ఆయన ఇటీవల స్పష్టం చేసిన విషయం విదితమే. యూఎస్- భారత్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యంలో మన దేశానికి మిగులు, అమెరికాకు లోటు ఉంది. ఇందులో సింహభాగం వాటా ఫార్మా రంగానిదే. ఇక్కడి నుంచి ఏటా దాదాపు 9 బిలియన్ డాలర్ల విలువైన మందులను అమెరికా దిగుమతి చేసుకుంటోంది. ఇంకా వజ్రాభరణాలు, ఇంజినీరింగ్ ఉత్పత్తులను అమెరికాకు మనం ఎగుమతి చేస్తున్నాం. ద్వైపాక్షిక వాణిజ్యంలో లోటు తగ్గించుకోవాలంటే అమెరికా మనదేశంలోని ఫార్మా రంగంపై దృష్టి సారించాలి. ట్రంప్ ఇప్పుడు చేస్తోంది అదేనని స్థానిక నిపుణులు పేర్కొంటున్నారు. కాబట్టి మందుల దిగుమతులపై అమెరికా ప్రభుత్వం పన్నుల వేయడం ఖాయమేనని, దీన్ని ఎలా ఎదుర్కోవాలనే విషయాన్ని ఫార్మా కంపెనీలు ఆలోచించుకోవాలని ఆ వర్గాలు వివరిస్తున్నాయి.

చైనాకు నష్టం.. మనకు అవకాశమేనా?


మందుల ఉత్పత్తిలో భారత్, చైనా దేశాలు అగ్రగామిగా ఉన్నాయి. తుది ఔషధాల్లో (ట్యాబ్లెట్లు, క్యాప్సూల్స్) మనదేశానిది పైచేయి కాగా, ఏపీఐ ఔషధాలు, బయోలాజిక్స్‌లో చైనా ముందుంటుంది. అమెరికాకు ఈ రెండు దేశాలు పెద్దఎత్తున మందులు ఎగుమతి చేస్తున్నాయి. చైనా మీద భారీగా పన్నులు విధించడమే కాకుండా, భారత్ సహా మిగతా దేశాలకు 90 రోజుల పాటు ట్రంప్ మినహాయింపు ఇచ్చారు. అందువల్ల అమెరికా పన్నుల వ్యవహారాన్ని మన దేశం ఒక గొప్ప అవకాశంగా మార్చుకోవచ్చని అభిప్రాయపడే విదేశీ వర్తక నిపుణులు ఉన్నారు. చైనా దేశానికి కలిగే నష్టం, మనదేశానికి లాభంగా మారుతుందని స్థానిక ఔషధ పరిశ్రమ ప్రతినిధి ఒకరు విశ్లేషించారు.

90% మందికి జనరిక్ మందులే ఆధారం

అమెరికాలో దాదాపు 90 శాతం మంది ప్రజలు, ఎంతో ఖరీదైన బ్రాండెడ్ మందుల కంటే, తక్కువ ఖర్చులో లభించే జనరిక్ మందులనే వినియోగిస్తున్నారు. మనదేశం నుంచి జనరిక్ ఔషధాలు, బయోసిమిలర్స్, ఏపీఐ ఔషధాలు అమెరికాకు అధికంగా ఎగుమతి అవుతున్నాయి. అందువల్ల మన దేశం నుంచి తక్కువ ఖర్చులో మందులు దిగుమతి చేసుకోవడమే ఆ దేశంలోని ఫార్మా కంపెనీలు, ప్రజలకు లాభదాయకం. ఒకవేళ ట్రంప్ సర్కారు మందులపై గతంలో హెచ్చరించినట్లుగా 25 శాతం దిగుమతి పన్ను విధిస్తే అక్కడ మందుల ధరలు ఒక్కసారిగా పెరిగిపోతాయి. పన్నుల భారాన్ని వినియోగదార్లపై మోపాలని ఫార్మా కంపెనీలు నిర్ణయించుకుంటే మందుల ధరలు 12-13 శాతం మేరకు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. దీని వల్ల ప్రజలపై ఏటా 51 బిలియన్ డాలర్ల అదనపు భారం పడుతుందని అంచనా. 2023 సంవత్సరంలో అమెరికా 203 బిలియన్ డాలర్ల విలువైన మందులు దిగుమతి చేసుకుంది. బ్రాండెడ్ మందులు ఎక్కువగా ఐరోపా దేశాల నుంచి అమెరికాకు సరఫరా అవుతున్నాయి. ఐర్లాండ్, జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాల నుంచి అధికంగా బ్రాండెడ్ ఔషధాలను దిగుమతి చేసుకుంటోంది. అమెరికాలోని ఫార్మా కంపెనీలకు చెందిన సంస్థ అయిన ఫార్మాస్యూటికల్ రీసెర్చ్ అండ్ మ్యాన్యుఫ్యాక్చరర్స్ ఆఫ్ అమెరికా (ఫార్మా), మందుల దిగుమతిపై అదనంగా పన్నులు వేయటాన్ని వ్యతిరేకిస్తోంది. ఆమ్‌జెన్, బీఎంఎస్, ఎలీ లిల్లీ, ఫైజర్ తదితర అగ్రగామి కంపెనీలు ఇందులో సభ్యులుగా ఉన్నాయి. అదనపు పన్నుల విధించటం వల్ల పరిశ్రమకు, ప్రజలకు నష్టమేనని ఈ సంస్థ అభిప్రాయపడుతోంది.

ఒప్పందం ఇరు పక్షాలకూ మేలు...

అమెరికా-భారత్ మధ్య ప్రత్యేక వర్తక ఒప్పందం కుదుర్చుకోవటం వల్ల రెండు దేశాలకు మేలు జరుగుతుందని స్థానిక పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా మందుల విషయంలో ఇలాంటి సర్దుబాటు తప్పని సరి... అనేది ఆ వర్గాల అభిప్రాయంగా ఉంది. ఒప్పందం కుదుర్చుకుంటే తక్కువ పన్నులతో సరిపెట్టుకునే అవకాశం ఉంటుందని, ముఖ్యంగా ఫార్మా వంటి ముఖ్యమైన రంగాలకు కొన్ని రక్షణలు కోరవచ్చని వివరిస్తున్నాయి. అమెరికా ప్రభుత్వం అధిక పన్నుల విధిస్తే, మనదేశం నుంచి జనరిక్ ఔషధాలను అమెరికాకు ఎగుమతి చేయటం సాధ్యం కాదు. దీనివల్ల కొన్ని ఔషధ సంస్థలు తమ ఎగుమతులను ఇతర దేశాల వైపు మళ్లించే అవకాశం ఉంటుంది. ఇప్పటికే ఎన్నో ఫార్మా కంపెనీలు అమెరికా వెలుపల ఎగుమతులు పెంచుకోవటం ఎలా...? అనే అంశంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది.



కెనరా బ్యాంక్ రుణ రేట్లు తగ్గింపు

దిల్లీ: ప్రభుత్వ రంగ కెనరా బ్యాంక్ నిధుల వ్యయ ఆధారిత రుణ రేటు (ఎంసీఎల్‌ఆర్‌)ను 10 బేసిస్ పాయింట్లు (0.1 శాతం) తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఎంసీఎల్‌ఆర్‌తో అనుసంధానమైన రుణాలు చౌకగా లభించనున్నాయి. వినియోగదారు రుణాలైన వాహన, వ్యక్తిగత రుణాలు ఏడాది కాల వ్యవధి కలిగిన ఎంసీఎల్‌ఆర్‌కు అనుసంధానమై ఉంటాయి. ప్రస్తుతం వీటికి 9.1 శాతం రుణ రేటు ఉండగా, దాన్ని 9 శాతానికి కుదించినట్లు నియంత్రణ సంస్థలకు బ్యాంకు సమాచారమిచ్చింది. ఒక నెల, 3 నెలలు, 6 నెలల కాల వ్యవధి కలిగిన రుణాలకు ఎంసీఎల్‌ఆర్ 8.25- 8.80 శాతం శ్రేణిలో ఉండగా, ఓవర్‌నైట్ ఎంసీఎల్‌ఆర్‌ను 8.3 శాతం నుంచి 8.2 శాతానికి తగ్గినట్లు కెనరా బ్యాంక్ తెలిపింది. ఈ కొత్త రేట్లు ఈ నెల 12 నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించింది.

ఐపీఓకి రానున్న రవి ఇన్‌ఫ్రాబిల్డ్

దిల్లీ: జాతీయ రహదారులు, వంతెనలు, టన్నల్స్ తదితర ప్రాజెక్టులను నిర్వహించే నిర్మాణ సంస్థ రవి ఇన్‌ఫ్రాబిల్డ్ ప్రాజెక్ట్స్ తొలి పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ)కి రానుంది. దీనికి సంబంధించిన ముసాయిదాను సెబీకి దరఖాస్తు చేసినట్లు తెలిపింది. ఐపీఓ కింద రూ. 1,100 కోట్ల మేరకు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ఒక్కో షేరు రూ.10 ముఖ విలువ గల తాజా షేర్లను జారీ చేయనున్నట్లు, ఎలాంటి ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ఉండదని తెలిపింది. గత ఏడాది డిసెంబరు 31 నాటికి సంస్థ ఆర్డర్ల విలువ రూ.3,092 కోట్లుగా ఉంది. సమీకరించిన నిధులతో కొత్త పరికరాల కొనుగోలు, అనుబంధ సంస్థలు తీసుకున్న రుణాల చెల్లింపు, పెట్టుబడులు, ఇతర కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది.

అంతర్జాతీయ ఐపీఓల్లో మన వాటా 22%

జనవరి-మార్చిలో: ఈవై

ముంబయి: ఈ ఏడాది జనవరి- మార్చిలో తొలి పబ్లిక్ ఆఫర్ల (ఐపీఓలు)కు ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్‌గా మన దేశం నిలిచిందని, అంతర్జాతీయ ఐపీఓల్లో మన వాటా 22 శాతమని ఈవై నివేదిక తెలిపింది. నమోదిత ఐపీఓల సంఖ్య అయిదో వంతుకు తగ్గినప్పటికీ ఈ ఘనత సాధించింది. గత త్రైమాసికంలో భారత కంపెనీలు ఐపీఓల ద్వారా 2.8 బిలియన్ డాలర్లు సమీకరించాయి. అంతర్జాతీయంగా కంపెనీలు సమీకరించిన మొత్తంలో ఇది దాదాపు పదోవంతుకు సమానమని ఈవై వెల్లడించింది. 2025 క్యాలెండర్ ఏడాది మొదటి త్రైమాసికంలో ఐపీఓల సంఖ్య 20% తగ్గి 62కు పరిమితమైంది. మొదటి రోజు సానుకూల ప్రతిఫలాలను కొన్ని కంపెనీలు అందించాయి. 2024లో మంచి ప్రతిఫలాన్ని 83% కంపెనీలు అందించగా, గత త్రైమాసికంలో ఇది 63 శాతానికి చేరింది.



- జనవరి-మార్చిలో హెగ్జావేర్ టెక్నాలజీస్ అత్యధికంగా 1 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.8,500 కోట్లు) సమీకరించింది. దేశీయంగా పరిశ్రమలు, స్థిరాస్తి, ఆతిథ్యం, నిర్మాణం, ఆరోగ్యం, లైఫ్ సైన్సెస్ రంగాల నుంచి కంపెనీల ఐపీఓలు వచ్చాయి. ఆరోగ్య రంగం మంచి వృద్ధి సాధించింది. 2025 మిగతా నెలల్లో ఐపీఓల మార్కెట్ ఆశాజనకంగానే కొనసాగొచ్చని ఈవై అంచనా వేసింది.

కోడి గుడ్లు

11న ఫారం వద్ద రైతు అమ్మకం ధరలు (నెక్) (100కు రూపాయలలో)

హైదరాబాద్	500	గోదావరి	500
వరంగల్	502	విశాఖపట్నం	505
విజయవాడ	500	చిత్తూరు	573

వాణిజ్య యుద్ధానికి తెర పడేనా?

అమెరికా- చైనా అధికారుల టారిఫ్ చర్చలు మొదలు



జెనీవా: ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య వివాదాన్ని తగ్గించే లక్ష్యంతో అమెరికా ట్రెజరీ కార్యదర్శి, అత్యున్నత వాణిజ్య ప్రతినిధి శనివారం ఉన్నతస్థాయి చైనా అధికారులతో చర్చలు ప్రారంభించారు. ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్, అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్‌లు ప్రీమియర్ హీ లిఫెంగ్ నేతృత్వంలోని చైనా ప్రతినిధి బృందంతో సమావేశాలు ప్రారంభించారని చైనాకు చెందిన షిన్హువా న్యూస్ ఏజెన్సీ తెలిపింది. రెండు వైపుల దౌత్యవేత్తలు కూడా చర్చలు ప్రారంభమయ్యాయని ధ్రువీకరించారు. చర్చలు ఎక్కడ జరుగుతున్నాయనే కచ్చితమైన ప్రదేశాన్ని మాత్రం వారు బహిర్గతం చేయలేదు. ఈ టారిఫ్ చర్చలు పురోగతి సాధించే అవకాశం కనిపిస్తోందని సమాచారం. రెండు దేశాలు ఒకదానికొకటి విధించుకున్న భారీ టారిఫ్‌లు తగ్గించుకుంటాయనే ఆశలు చిగురిస్తున్నాయి. ఇది ప్రపంచ మార్కెట్లు, పసిఫిక్ మహాసముద్రం రెండు వైపులా అమెరికా-చైనా వాణిజ్యంపై ఆధారపడిన కంపెనీలకు ఉపశమనం కలిగించే చర్యగా భావిస్తున్నారు.

- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత నెలలో చైనాపై సుంకాలను 145 శాతానికి పెంచిన సంగతి విదితమే. దీనికి ప్రతీకారంగా చైనా కూడా అమెరికా దిగుమతులపై 125 శాతం సుంకాలు విధించింది. ఇలా అధిక టారిఫ్‌లు విధించుకోవడం అంటే ఈ దేశాలు ఒకదానికొకటి ఉత్పత్తులను బహిష్కరించుకోవడం కిందే లెక్క. గత ఏడాది ఈ రెండు దేశాల మధ్య వాణిజ్యం 660 బిలియన్ డాలర్లకు చేరుకుంది. తాజా చర్చల ప్రారంభానికి ముందే, చైనాపై అమెరికా సుంకాలు తగ్గించవచ్చని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో పేర్కొన్నారు. 80 శాతం సుంకాల విధింపు సరైనదిగా భావిస్తున్నామని తెలిపారు.

బిర్లా కార్పొరేషన్ లాభంలో 32.7 శాతం వృద్ధి

దిల్లీ: బిర్లా కార్పొరేషన్ జనవరి- మార్చి త్రైమాసికానికి ఏకీకృత పద్ధతిలో రూ.256.60 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. 2023-24 ఇదే కాలంలో నమోదైన రూ.193.34 కోట్లతో పోలిస్తే నికర లాభం 32.7 శాతం పెరిగింది. అధిక విక్రయాలు ఇందుకు దోహదం చేశాయి. కార్యకలాపాల ద్వారా ఆదాయం రూ.2,654.44 కోట్ల నుంచి 6 శాతం పెరిగి రూ.2,814.91 కోట్లకు చేరింది. మొత్తం వ్యయాలు 3.4 శాతం పెరిగి రూ.2,496.57 కోట్లుగా నమోదయ్యాయి. సిమెంట్ వ్యాపార ఆదాయం 6.45 శాతం పెరిగి రూ.2,691.84 కోట్లుగా నమోదైంది. కంపెనీ సీఈఓ, ఎండీగా సందీప్ గోస్‌ను మరో మూడేళ్ల కాలానికి పునర్నియమించే ప్రతిపాదనకు డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.10 ముఖ విలువ గల ఒక్కో షేరుకు రూ.10 (100%) డివిడెండు చెల్లించేందుకు కూడా సిఫారసు చేసింది.

వాయిదా వేసిన సీఏ పరీక్షలను మే 16 నుంచి నిర్వహిస్తాం: ఐసీఏఐ

దిల్లీ: దేశంలో భద్రతాపరమైన పరిస్థితుల రీత్యా వాయిదా వేసిన సీఏ పరీక్షలను మే 16 నుంచి 24 వరకు నిర్వహించనున్నట్లు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) శనివారం తెలిపింది. వాస్తవానికి ఈ పరీక్షలు మే 9 నుంచి 14 వరకు జరగాల్సి ఉంది. 'దేశంలో భద్రతా పరిస్థితులకు సంబంధించి సానుకూల పరిణామాలు చోటుచేసుకోవడంతో సీఏ ఫైనల్, ఇంటర్మీడియట్, ఐఎన్‌టీటీ-ఏటీ (పీక్యూసీ) పరీక్షలను మే 16 నుంచి 24 వరకు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామ'ని ఐసీఏఐ ఒక నోటిఫికేషన్ ద్వారా తెలిపింది.

ఆపరేషన్ సిందూర్ అమరవీరుల కుటుంబాలకు లోధా ఫౌండేషన్ మద్దతు

ముంబయి: ఆపరేషన్ సిందూర్‌లో ప్రాణ త్యాగం చేసిన అమరవీరులకు లోధా ఫౌండేషన్ మద్దతు అందివ్వనున్నట్లు శనివారం ప్రకటించింది. వారి పిల్లల చదువులకు అవసరమైన సాయం అందిస్తామని తెలిపింది. అంతేకాకుండా లోధా గ్రూప్‌లో ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యం కల్పిస్తామని పేర్కొంది. వారి కుటుంబాలకు రెండు దశాబ్దాలపాటు ఆరోగ్య బీమా చూసుకుంటామని వెల్లడించింది. అమరవీరుల భార్యలకు నైపుణ్య శిక్షణ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మద్దతు ఇవ్వడంతోపాటు లోధా గ్రూప్‌లో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సుముఖంగా ఉన్నట్లు వివరించింది.

ప్రైవేటు పెట్టుబడులు ఏ మూలకు

- 2025-26లో 25% తగ్గనున్న మూలధన పెట్టుబడులు
- ప్రభుత్వ సర్వే నివేదిక వెల్లడి



ఇదీ మూలధన పెట్టుబడుల తీరు

సంవత్సరం	పెట్టుబడులు (రూ.లక్షల కోట్లలో)
2021-22	3.94
2022-23	5.72
2023-24	4.22
2024-25	6.56

దిల్లీ: ప్రైవేటు కార్పొరేట్ రంగంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025-26) భారీ స్థాయిలో మూలధన పెట్టుబడులు(క్యాపెక్స్) తగ్గనున్నాయని ఒక ప్రభుత్వ సర్వే నివేదిక వెల్లడిస్తోంది. 2024-25లో రూ.6.56 లక్షల కోట్ల మేర నమోదైన ఈ పెట్టుబడులు ఈ సారి 25 శాతం కుంగి రూ.4.88 లక్షల కోట్లకే పరిమితం కావొచ్చని తెలుస్తోంది. ఆ మేరకు 'ఫార్వర్డ్-లుకింగ్ సర్వే ఆన్ ప్రైవేట్ సెక్టార్ క్యాపెక్స్ ఇన్వెస్ట్‌మెంట్ ఇంటెన్షన్స్' పేరిట గణాంకాలు, పథకాల అమలు శాఖ నిర్వహించిన సర్వేలో తేలింది. మొత్తం 2,172 కంపెనీలు అయిదేళ్లకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఇచ్చాయి. 2021-22 నుంచి 2024-25 కాలంలో సగటు మూలధన వ్యయాలు 66.3 శాతం మేర పెరిగాయి. 3,064 కంపెనీల్లో 2,172 కంపెనీలు 2025-26కు సంబంధించిన మూలధన ప్రణాళికలను వివరించాయి. దీని ప్రకారం.. తమ ప్రణాళికల విషయంలో అప్రమత్తంగా ఉంటామని ఆయా కంపెనీలు తెలిపినట్లు మంత్రిత్వశాఖ తెలిపింది. ఆ నివేదికలో ఇతర ముఖ్యాంశాలు..

- 2,172 కంపెనీల్లో 2021-22 నుంచి 2025-26 వరకు సగటున మూలధన వ్యయాల్లో 23.9 శాతం మేర వృద్ధి కనిపించింది.
- ప్రైవేటు కార్పొరేట్ రంగంలో ఒక్కో కంపెనీ సగటు స్థూల స్థిర ఆస్తి(జీఎఫ్ఏ) 2021-22లో రూ.3,151.9 కోట్లుగా నిలిచింది. 2022-23లో 4% పెరిగి రూ.3,279.4 కోట్లకు, 2023-24లో 27.5% పెరిగి రూ.4,183.3 కోట్లకు చేరింది.
- 'విద్యుత్, గ్యాస్, స్టీమ్, ఎయిర్ కండీషనింగ్ సరఫరా' విభాగంలో ఒక్కో కంపెనీ అత్యధిక జీఎఫ్ఏ రూ.14,000 కోట్లను అధిగమించింది. తయారీ కంపెనీల్లో ఇది రూ.7,000-10,000 కోట్లుగా ఉంది.
- 2021-22 నుంచి 2023-24 వరకు ప్రైవేటు కార్పొరేట్ కంపెనీల్లో మొత్తం స్థూల స్థిరాస్తుల్లో 65% వాటా తయారీ కంపెనీలకే కనిపించింది.
- 2021-22లో ఒక్కో కంపెనీ ప్రతిపాది మూలధన పెట్టుబడుల విలువ రూ.102.7 కోట్లు కాగా, వాస్తవ విలువ రూ.109.3 కోట్లుగా ఉంది. అంటే 106.41 శాతం మేర ఖర్చు పెట్టారు. 2022-23లోనూ ఇదే ధోరణి కనిపించింది. 2023-24లో మాత్రం 99.7 శాతం మేర వెచ్చించగలిగారు.
- కొత్త ఆస్తుల కొనుగోలు కోసం ఒక్కో కంపెనీ 2024-25లో రూ.172.2 కోట్లు ఖర్చుపెట్టిందని అంచనా.
- 2024-25లో మెషినరీ, సామగ్రి కొనుగోలుకే మొత్తం మూలధన వ్యయాల్లో 53.1 శాతం మేర కంపెనీలు వెచ్చించాయి.

ప్రభుత్వ రంగ బ్యాంకుల లాభం రూ.1.78 లక్షల కోట్లు

2024-25లో 26% వృద్ధి



దిల్లీ: గత ఆర్థిక సంవత్సరంలో (2024-25) 12 ప్రభుత్వ రంగ బ్యాంకులన్నీ (పీఎస్‌బీ) కలిపి రికార్డు స్థాయిలో రూ.1,78,364 కోట్ల లాభాన్ని ఆర్జించాయి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో (2023-24) నమోదైన రూ.1.41 లక్షల కోట్లతో పోలిస్తే లాభం 26 శాతం పెరిగింది. విలువ ప్రకారం చెప్పాలంటే రూ.37,100 కోట్లు అధికంగా లాభాన్ని ఆర్జించాయి. రూ.1.78 లక్షల కోట్ల లాభంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)దే 40 శాతం. ఈ ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంకు రూ.70,901 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. 2023-24లో వచ్చిన రూ.61,077 కోట్లతో పోలిస్తే ఇది 16 శాతం ఎక్కువ. 2024-25లో 12 ప్రభుత్వ రంగ బ్యాంకుల లాభాలూ పెరగడం విశేషం.

2024-25లో 12 పీఎస్‌బీల లాభాలు ఇలా

పీఎస్‌బీ	నికర లాభం (రూ.కోట్లలో)	వృద్ధి (%లో)
ఎస్‌బీఐ	70,901	16
బ్యాంక్ ఆఫ్ బరోడా	19,581	10
యూనియన్ బ్యాంక్	17986	30.65
కెనరా బ్యాంక్	17028	17.2
పంజాబ్ నేషనల్ బ్యాంక్	16,630	102
ఇండియన్ బ్యాంక్	10,918	35.4
బ్యాంక్ ఆఫ్ ఇండియా	9,219	45.9
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర	5,520	36.1
సెంట్రల్ బ్యాంక్	3,785	48.4
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్	3,335	25.56
యూకో బ్యాంక్	2,445	47.8
పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్	1016	70.5
మొత్తం	1,78,364	

ఐఫోన్లన్నీ భారత్‌లోనే



100 శాతం ఉత్పత్తి సాధ్యం అవుతుందా?

ఈనాడు, హైదరాబాద్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనాపై విధించిన వాణిజ్య సుంకాల నేపథ్యంలో యాపిల్ వంటి బహుళజాతి కంపెనీలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ సుంకాల వల్ల యాపిల్ తన ఐఫోన్ ఉత్పత్తిని చైనా నుంచి భారత్‌కు మార్చే దిశగా అడుగులు వేస్తోంది. కొన్నేళ్లుగా మన దేశంలో ఐఫోన్ ఉత్పత్తి 60% వరకూ పెరిగింది. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతున్న ఐఫోన్లలో 20% భారత్‌లో తయారవుతున్నాయి. తాజా పరిణామాలతో యాపిల్ మన దేశంపై ఎన్నో ఆశలు పెట్టుకుంటోంది. ఇటీవలే కేంద్ర టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సైతం యాపిల్ భవిష్యత్తులో ఐఫోన్లను ఇక్కడే తయారు చేసి, ఇతర దేశాలకూ ఎగుమతి చేయనుంది అని ఒక సమావేశంలో అన్నారు. కానీ, ఇక్కడ సందేహం ఏమిటంటే.. ఈ అవకాశాన్ని అందుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందా? అని.

చైనా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై భారీగా సుంకాలు విధించిన అమెరికా, తర్వాత ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లకు మినహాయింపు ఇస్తున్నట్లు ప్రకటించింది. కానీ, ఇది ఎన్నాళ్ల వరకూ అనే విషయంలో స్పష్టత లేదు. ఏ క్షణంలో ఏదైనా జరగొచ్చు. ఇది ఎప్పటికైనా ఇబ్బందికరమే అనే ధోరణిలో దిగ్గజ సంస్థలు ఉన్నాయి. సుంకాలు విధిస్తే యాపిల్‌కు గణనీయమైన ఆర్థిక భారం ఎదురవుతుంది. ఇప్పటివరకూ చైనా యాపిల్‌కు ప్రధాన ఉత్పత్తి కేంద్రంగా ఉంది. సుంకాల ఖర్చులను తగ్గించుకోవాలంటే యాపిల్ ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కోవాల్సిందే. భారత్‌లో తక్కువ పన్నులు, తయారీ రంగం వృద్ధి, దేశీయ మార్కెట్ యాపిల్‌కు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. అంతమాత్రాన ఒకేసారి చైనా నుంచి భారత్‌కు మారడం అంత సులభమేమీ కాదని నిపుణుల అభిప్రాయం. యాపిల్ భారత్‌లో ఫాక్స్‌కాన్, టాటా ఎలక్ట్రానిక్స్ పెగాట్రాన్ వంటి భాగస్వాములతో కలిసి పనిచేస్తోంది. హైదరాబాద్‌లోనూ ఫాక్స్‌కాన్ తన ఉత్పత్తి కేంద్రాన్ని నిర్మిస్తోంది. ఇప్పటికే భారత్‌లో ఐఫోన్ 14, 15, 16 సిరీస్‌లు తయారవుతున్నాయి. ఇది దేశం సాంకేతిక సామర్థ్యాన్ని సూచిస్తోంది. మంత్రి మాటల్లోనే చెప్పాలంటే.. 'భారత్‌ను ఎంచుకోవడం అంటే.. అందుబాటు ధర, విశ్వాసం, ఒరిజినాలిటీని ఎంచుకున్నట్లే' అని యాపిల్ నమ్ముతోంది.

సవాళ్లు ఉన్నప్పటికీ..

అవకాశాలతోపాటు భారత్‌లో అనేక రకాల సవాళ్లూ ఉన్నాయి. ముఖ్యంగా చైనాతో పోలిస్తే, భారత్‌లో పంపిణీ వ్యవస్థ ఇంకా పూర్తిగా అభివృద్ధి చెందలేదు. అధిక నాణ్యత గల విడిభాగాలను స్థానికంగా తయారు చేయడం కష్టమే. నైపుణ్యం ఉన్న శ్రామిక శక్తి లభ్యత సరిగా లేదు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి. మౌలిక వసతుల సమస్యా కొంత మేరకు ఉంది. ఇవన్నీ బహుళజాతి సంస్థలకు మన దేశం నుంచి ఎదురవుతున్న సమస్యలు. ఈ సవాళ్లను పరిష్కరించేందుకు భారత్ వేగంగా ప్రయత్నిస్తేనే విదేశీ సంస్థలు తమ ప్లాంట్లను ఇక్కడ ఏర్పాటు చేసేందుకు ముందుకువస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

సిద్ధంగా ఉన్నామా?

ఉత్పత్తి కార్యకలాపాలను చైనా నుంచి భారత్‌కు తరలించాలనే యాపిల్ వ్యూహం మన దేశానికి పెద్ద అవకాశమే. దీంతో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. మరోవైపు భారత్ తన సామర్థ్యాన్ని నిరూపించుకోవాల్సిన సమయం ఇది. యాపిల్ ఒక్కటనే కాకుండా.. ఇతర సంస్థలనూ ఆకర్షించేందుకు ప్రభుత్వం తయారీ సంస్థలకు మరిన్ని ప్రోత్సాహకాలను అందించాలి. సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెటాల్సిన అవసరం ఉందని నిపుణులు అంటున్నారు. చైనా తనకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్న మాట కాదనలేనిది. ఇప్పుడు భారత్ అదే స్థాయిలో పట్టు సాధించాలి. అప్పుడు భారత ఆర్థిక వ్యవస్థకు ఒక గేమ్ ఛేంజర్ అవుతుంది.

ఐబీసీ కింద అనుమతికి ముందే 30,310 కేసుల పరిష్కారం

బకాయిల విలువ రూ.13.78 లక్షల కోట్లు



కోల్‌కతా: 2024 డిసెంబరు వరకు దివాలా పరిష్కార ప్రక్రియకు అనుమతి కంటే ముందే 30,310 కేసులు పరిష్కారమైనట్లు ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు జితేశ్ జాన్ తెలిపారు. ఈ కేసులతో ముడిపడి ఉన్న బకాయిల విలువ రూ.13.78 లక్షల కోట్ల వరకు ఉంటుందని వెల్లడించారు. సంక్షోభ పరిస్థితి తలెత్తినప్పుడు రుణ గ్రహీతలు సాధ్యమైనంత ముందుగానే ఆ సమస్యను పరిష్కరించుకునేందుకు చర్యలు చేపట్టేలా దివాలా చట్టం నిబంధనలు దోహదం చేస్తున్నాయని ఆయన తెలిపారు. రుణ గ్రహీతల ప్రవర్తనలో సానుకూల మార్పును ఇది తెలియజేస్తోందని చెప్పారు. దివాలా చట్టంపై సీఐఐ నిర్వహించిన సదస్సులో జాన్ మాట్లాడుతూ... బ్యాంకులు వివిధ ఇతర పద్ధతుల ద్వారా రూ.96,000 కోట్లను వసూలు చేయగా, దివాలా పరిష్కార ప్రక్రియ ద్వారా రూ.46,000 కోట్లను వసూలు చేశాయని 2023-24పై ఆర్‌బీఐ నివేదికను ఉటంకిస్తూ తెలిపారు. 2024 మార్చి వరకు 1,194 కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియలు పూర్తయ్యాయని తెలిపారు. వీటి ద్వారా బ్యాంకులకు రూ.3.89 లక్షల కోట్ల బకాయిలు వసూలయ్యాయని అన్నారు. మొత్తం రావాల్సిన బకాయిల విలువలో ఇది 32 శాతమని వెల్లడించారు.

గూగుల్ క్లౌడ్‌కు భారత విపణి కీలకం

కంట్రీ హెడ్, వీపీ బిక్రమ్ సింగ్ బేడీ

దిల్లీ: భారీ వినియోగదారు విపణి, గ్లోబల్ బిల్డర్ ఎకానమీతో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్, గూగుల్ క్లౌడ్‌కు వ్యూహాత్మక ముఖ్యమైన విపణిగా ఉండబోతోందని గూగుల్ క్లౌడ్ వీపీ, కంట్రీ హెడ్ బిక్రమ్ సింగ్ బేడీ వెల్లడించారు. భారత విపణిపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరిస్తున్నామని తెలిపారు. 'భారత్‌ను రెండు కోణాల్లో చూస్తున్నాం. ఏ స్థాయిలో ఇక్కడ పని చేయొచ్చు అనేది తొలి కోణం. ఈ స్థాయిలో కార్యకలాపాలు నిర్వహించేందుకు ఎక్కువ దేశాలు అందుబాటులో లేవు. రెండో కోణం భారత్‌ను బిల్డర్ ఎకానమీగా చూస్తున్నాం. ప్రపంచం కోసం భారత్ నిర్మిస్తోంది. గూగుల్ క్లౌడ్‌లో మేము కూడా ప్రపంచాన్ని నిర్మించాలనుకునే కంపెనీలతో దగ్గరగా పని చేయాలనుకుంటున్నాం. భారత్ మాకు చాలా ముఖ్యమైన విపణి. గూగుల్ క్లౌడ్‌కు వేగంగా వృద్ధి చెందుతున్న విపణుల్లో ఇది ఒకట'ని బేడీ వెల్లడించారు.

- మన దేశంలో ముంబయి, దిల్లీలో గూగుల్ క్లౌడ్ రెండు క్లౌడ్ రీజియన్స్‌ను నిర్వహిస్తోంది. ఈ రెండూ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ అనుమతి పొందినవే. ఆర్థిక సేవలు, ఆరోగ్య సంరక్షణ, ఇ-కామర్స్, టెలికమ్యూనికేషన్స్ రంగాల్లోని క్లయింట్లకు గూగుల్ క్లౌడ్ మద్దతు అందిస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీ గ్రూప్, ఐసీఐసీఐ బ్యాంక్, అపోలో 24/7, మణిపాల్ హాస్పిటల్స్, ఫ్లిప్‌కార్ట్, మీషో, అదానీ గ్రూప్, జియో, ఎయిర్‌టెల్ తదితర కంపెనీలు గూగుల్ క్లౌడ్‌కు క్లయింట్లుగా ఉన్నాయి.

ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ సీఈఓగా సరిత్ మహేశ్వరి

దిల్లీ: ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ)గా సరిత్ మహేశ్వరిని కంపెనీ బోర్డు శనివారం నియమించింది. ప్రస్తుతం సీఈఓగా కొనసాగుతున్న రాజీవ్ గుప్తా తన పదవి నుంచి వైదొలగడానికి కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపింది. ఈ నెల 10 నుంచే కొత్త సీఈఓ నియామకం అమల్లోకి వచ్చినట్లు కంపెనీ నియంత్రణ సంస్థలకు సమాచారమిచ్చింది. సరిత్ మహేశ్వరికి విద్యుత్ రంగంలో 35 ఏళ్లకు పైగా అనుభవం ఉంది. ఎన్‌టీపీసీలో ప్రాజెక్ట్ కోర్బా హెడ్‌గా ఆయన వ్యవహరించారు.





మిస్‌వరల్డ్ పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, చిత్రంలో అంతర్జాతీయ సుధాకర్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్‌రెడ్డి, ప్రస్తుత మిస్‌వరల్డ్ క్రిస్టినా, సీఈవో జూలియా మోర్లే, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ జితేందర్ ★ జాతీయ పతాకంతో మిస్ ఇండియా నందినిగుప్తా, ఇతర దేశాల సుందరీమణులు ★ మిస్‌వరల్డ్ వేదికపై సుందరీమణులు

అందాల విశ్వం.. ముంగిట ప్రత్యక్షం

- 72వ మిస్ వరల్డ్ పోటీలు ఘనంగా ప్రారంభం
- 110 దేశాల నుంచి సుందరీమణులు
- వేడుకలను ప్రారంభించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఈనాడు, హైదరాబాద్: ప్రపంచం అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రపంచ సుందరి పోటీలు శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం మిస్ వరల్డ్ 72వ పోటీల ఆరంభ వేడుకలకు వేదికైంది. దీనికి 110 దేశాల నుంచి సుందరీమణులు హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఈ పోటీలు నిర్వహించడం ఇదే ప్రప్రథమం. వేడుకలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. 'హైదరాబాదుకు స్వాగతం, సుస్వాగతం' అంటూ అచ్చ తెలుగు పలకరింపుతో వేడుకను నిర్వాహకులు ప్రారంభించారు. అందెశ్రీ కలం నుంచి జాలువారిన రాష్ట్ర గేయం 'జయ జయహే తెలంగాణ జనని జయకేతనం' ఆలాపనతో పోటీలకు శ్రీకారం చుట్టారు. రామాచారి శిష్యబృందంలోని 50 మంది గాయనీగాయకులు ఈ గేయాన్ని ఆలపించారు. ప్రారంభ వేడుక తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల మేళవింపుగా సాగింది. ప్రపంచదేశాలకు మన కళల్ని అద్భుతంగా పరిచయం చేసింది.

తెలంగాణ జానపద నృత్యాలతో నాలుగు ఖండాలకు చెందిన పోటీదారులను పరిచయం చేయడం వీక్షకులకు సరికొత్త అనుభూతినిచ్చింది. కొమ్ముకోయ కళాకారులు లాటిన్ అమెరికా దేశాల పోటీదారులకు ఆహ్వానం పలికారు. తొలుత అర్జెంటీనా కంటెస్టెంట్ ర్యాంప్‌పైకి వచ్చారు. అనంతరం గోండు తెగకు చెందిన గుస్సాడీ నృత్యంతో ఆఫ్రికా ఖండంలోని దేశాల పోటీదారులను ఆహ్వానించారు. లంబాడీ-డప్పులు ప్రదర్శన విదేశీయులను అమితంగా ఆకట్టుకుంది. వీరు యూరోపియన్ దేశ పోటీదారులకు స్వాగతం పలికారు. ఒగ్గుడోలు కళాకారుల వేషధారణ, ప్రదర్శన ఆకట్టుకుంది. జాతీయ జెండాను చేతబూని కళాకారులు అద్భుత ప్రదర్శన ఇచ్చారు. వీరు ఆసియా ఖండంలోని పోటీదారులను స్వాగతించారు.

సైనికులకు సెల్యూట్..

11వ శతాబ్దానికి చెందిన ప్రాచీన పేరిణి నృత్యం పోటీలకు ప్రేరణగా నిలిచింది. తెలంగాణకు చెందిన ఒక పురాతన నృత్యరూపమిది. దీన్ని 250 మంది నర్తకీమణులు మిస్ వరల్డ్ వేదికపై అద్భుతంగా ప్రదర్శించారు. కంటెస్టెంట్లలో అందరికంటే చివరగా మిస్ వియత్నాం ర్యాంప్ పైకి వచ్చారు. కార్యక్రమం చివరలో అందరూ కలిసి తమతమ జాతీయ జెండాలను చేతపట్టుకుని వచ్చారు. చివరలో మిస్ ఇండియా నందిని గుప్తా మూడు రంగుల జెండా పట్టుకుని వచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాత్రి 8.05 గంటలకు వేదికపైకి చేరుకున్నారు. ఆయన వెంట రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా వచ్చారు. మిస్ ఇండియాకు కరతాళ ధ్వనులతో ఆహూతులు స్వాగతం పలికారు. సరిహద్దుల్లో దేశం కోసం పోరాడుతున్న సైనికులకు వారి ధైర్య సాహసాలకు ఈ సందర్భంగా నిర్వాహకులు సెల్యూట్ చేశారు. మిస్ వరల్డ్ క్రిస్టినా పిజ్కోవా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భారత్ తరఫున మిస్ వరల్డ్ పోటీ పడుతున్న మిస్ ఇండియా నందిని గుప్తా మన దేశ గొప్పదనం చాటేలా సంప్రదాయ వస్త్రధారణలో ముస్తాబయ్యారు. లెహంగాలో మెరిశారు.



మిస్ ఇండియా నందినిగుప్తా

చిన్నారిని బలి తీసుకున్న బియ్యం డబ్బా

- ఆటలాడుతూ దాక్కునే ప్రయత్నం
- మూత బిగుసుకుపోవడంతో ఘోరం



వినయ్



ప్రమాదానికి కారణమైన డబ్బా

కంచికచర్ల, న్యూస్‌టుడే: తోటి చిన్నారులతో సరదాగా ఆడుకుంటున్న బాలుణ్ని బియ్యం డబ్బా బలితీసుకుంది. మాతృదినోత్సవం ముందురోజే ఆ తల్లికి కడుపుకోత మిగిలింది. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో చోటుచేసుకున్న ఈ ఘటనపై పోలీసులు శనివారం తెలిపిన ప్రకారం.. స్థానిక ఆయుధపు కాలనీకి చెందిన విజయలక్ష్మి-పవన్, సరస్వతి దంపతులకు వికాస్, వినయ్ (7) కుమారులు. శుక్రవారం మధ్యాహ్నం చిన్న కుమారుడు వినయ్ ఇరుగు పొరుగు పిల్లలతో ఆడుకుంటూ కాసేపటికి కనిపించకుండా పోయాడు. ఎంత వెతికినా ఆచూకీ లేకపోవడంతో తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుమారుడిని వెతుకుతున్న ఆ తల్లి.. రాత్రి ఒంటి గంట సమయంలో దాబా పైకి వెళ్లగా అక్కడ ఉన్న బియ్యం డబ్బా కాలికి గట్టిగా తగిలింది. అనుమానం వచ్చిన ఆమె మూత తెరిచి చూడగా చిన్నారి విగతజీవిగా కనిపించాడు. వినయ్ ఆ డబ్బాలో దాక్కొనే క్రమంలో మూతపడిపోయి బిగుసుకుపోయి ఉంటుందని, ఊపిరాడక మృతి చెంది ఉంటాడని బంధువులు భావిస్తున్నారు.

ఆధార్ కార్డు కోసం వచ్చి..

వేసవి సెలవులు ఇవ్వగానే వినయ్.. ఖమ్మం జిల్లా మధుపల్లిలో ఉన్న పెద్దమ్మ ఇంటికి వెళ్లాడు. ఆధార్ కార్డులో వివరాలు సరి చేయించుకునే పని ఉందని రెండు రోజుల కిందటే బాలుణ్ని తీసుకొచ్చారు. ఆధార్ కార్డు కోసం వచ్చిన కుమారుడు తమకు అందనంత దూరం వెళ్లిపోయాడని, సెలవుల్లో అక్కడే ఉంచినా తమకు దక్కేవాడని తల్లిదండ్రులు రోదిస్తుండటం ప్రతి ఒక్కర్నీ కదిలించింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్-ఫార్మసీ విభాగం ఫలితాలు ఆదివారం (11వ తేదీ) విడుదల కానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని తన నివాసంలో ఫలితాలను విడుదల చేయనున్నారు. ఏప్రిల్ 29, 30 తేదీల్లో జరిగిన ఎప్‌సెట్ అగ్రికల్చర్ విభాగంలో 81,198 మంది, మే 2, 3, 4 తేదీల్లో నిర్వహించిన ఇంజినీరింగ్ విభాగానికి 2,07,190 మంది హాజరయ్యారు. ఫలితాలను https://eapcet.tgche.ac.in/, www.eenadu.net, www.eenadupratibha.net వెబ్‌సైట్ల ద్వారా ఫలితాలు తెలుసుకోవచ్చు.

శ్రీశైలం ప్రాజెక్టుకు పొంచి ఉన్న ప్రమాదం

- స్పిల్ వే పునాది కన్నా లోతుకు ప్లంజ్ పూల్
- కోతను నిరోధించే సిలిండర్లు శిథిలావస్థకు
- తక్షణం పనులు చేపట్టాల్సిన పరిస్థితి
- త్వరలో ముఖ్యమంత్రి వద్ద చర్చ

ఈనాడు, అమరావతి: శ్రీశైలం ప్రాజెక్టులో స్పిల్ వే వద్ద ఏర్పడిన ప్లంజ్ పూల్(పెద్ద గొయ్యి).. ఏప్రాన్ కన్నా దిగువకు విస్తరించింది. ప్రాజెక్టు స్పిల్ వేకు సమాంతరంగా కొద్ది దూరంలో పునాది కన్నా దిగువన గొయ్యి పడింది. కోతను నివారించేందుకు ఏర్పాటు చేసిన స్టీలు సిలిండర్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. జాతీయ డ్యాం భద్రతా అథారిటీ ఛైర్మన్ అనిల్ జైన్‌తో కూడిన నిపుణుల బృందం ఇటీవల ప్రాజెక్టును సందర్శించి తక్షణం చేపట్టాల్సిన పనులపై సిఫారసులు చేసింది. శ్రీశైలం ప్రాజెక్టులో భద్రతా పనుల్లో జాప్యంపై అసంతృప్తి వ్యక్తంచేసింది. రెండు తెలుగు రాష్ట్రాలకూ కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టు భద్రత పనులు జగన్ సర్కారు హయాం నుంచి ఆలస్యమవుతూ ఉన్నాయి. 2022లో ఒకసారి, 2024లో ఒకసారి జాతీయ డ్యాం భద్రత అథారిటీ ఈ ప్రాజెక్టును సందర్శించి, పలు సిఫారసులు చేసింది. వాటి ఆధారంగా చేపట్టాల్సిన పనుల్లో అడుగు ముందుకు పడటంలేదు. తాజాగా తెలంగాణ రాష్ట్రం ఈ ప్రాజెక్టు పరిస్థితిపై జాతీయ డ్యాం భద్రతా అథారిటీకి ఫిర్యాదు చేయడం, అథారిటీ ఛైర్మన్‌ను రాష్ట్రానికి వచ్చి ప్రాజెక్టును సందర్శించాలని ఏపీ కోరడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. సీఎం చంద్రబాబు వద్ద త్వరలో జలవనరుల శాఖ అంశాలపై సమావేశం ఉంది. ఈ సందర్భంగా శ్రీశైలం ప్రాజెక్టు భద్రతా పనులపైనా చర్చించనున్నారు.

నీటి ప్రవాహంతో కోత...

శ్రీశైలంలో ఏప్రాన్ 169 మీటర్ల వద్ద ఉంటే ప్లంజ్ పూల్ 122 మీటర్ల వరకు ఉంది. అంటే ఏప్రాన్ కన్నా లోతుకు దాని సమాంతరంగా ఈ గొయ్యి ఉంది. అది విస్తరిస్తూ ఉంది. శ్రీశైలం ప్రాజెక్టులో అత్యంత లోతైన ఫౌండేషన్(పునాది) తొమ్మిదో బ్లాకులో 134 మీటర్ల వద్ద ఉంది. ప్రస్తుతం ప్లంజ్ పూల్ దాని కన్నా 12 మీటర్ల లోతులో ఉందని గుర్తించారు. ప్రస్తుతానికి ప్రమాదం లేదని డ్యాం భద్రతా నిపుణులు పేర్కొన్నా ప్లంజ్ పూల్ విస్తరించకుండా చర్యలు అవసరమని చెబుతున్నారు. స్పిల్ వే మీదుగా ఉధృతంగా వచ్చి పడే నీటి ప్రవాహం వల్ల తీవ్ర కోత ఏర్పడుతోంది. క్రమంగా గొయ్యి పెరుగుతోంది. 1984లో ప్రారంభ దశలోనే ఈ సమస్యను గుర్తించారు. స్పిల్ వే ఫౌండేషన్(పునాది)కు, ఏప్రాన్‌కు నష్టం జరగకుండా చూడాలని భావించారు. ఏప్రాన్ పక్కనే స్టీల్ సిలిండర్లు ఏర్పాటు చేయాలని అప్పట్లో నిర్ణయించారు. అందుకు అనుగుణంగా 1.98 వ్యాసం, 18 మీటర్ల ఎత్తుతో 62 సిలిండర్లలో కాంక్రీటు నింపి 1985-87 మధ్య ఏర్పాటు చేశారు. ఆ సిలిండర్లలో 20 ధ్వంసమైనా వాటిని మార్చలేదు. ధ్వంసమైన సిలిండర్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్లంజ్ పూల్... స్పిల్ వే ఫౌండేషన్ దాకా విస్తరించకుండా ఉంటుందని తాజాగా నిపుణులు పేర్కొన్నారు. 12 సిలిండర్లు పూర్తిగా, మరో 8 సిలిండర్లు పాక్షికంగా శిథిలమయ్యాయి. ఏప్రాన్‌లోకి రహదారి నిర్మించాల్సి ఉంది. స్పిల్ వే దిగువన ఎడమ, కుడి కొండ గట్లు జారిపోతున్నాయి. ఈ కొండలవాలుకు క్రీటింగు చేయాల్సి ఉంది. డ్రిప్ కింద రూ.200 కోట్ల అంచనాతో తొలి విడత పనులు చేపట్టేందుకు ప్రతిపాదించినా ముందడుగు పడటం లేదు. డ్రిప్ పథకాన్ని వినియోగించుకోవాలా, లేదా అన్న విషయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ఎటూ తేల్చడం లేదు. 2024లో రూ.14.70 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి... రూ.2 కోట్లే విడుదల చేశారు. ప్రస్తుతం కొన్ని పనులు జరుగుతున్నాయి. కీలక పనులకు నిధులు అవసరం.



ధ్వంసమైన సిలిండర్లు



మీ పనిని ప్రేమిస్తే విజయం తథ్యం

విజయాలు సాధిస్తున్నవారంతా జీవితంలో ఆనందంగా ఉండకపోవచ్చు. కానీ ఆనందంగా బతుకుతున్న ప్రతి ఒక్కరి జీవితం విజయవంతమైనట్లే. మీరు చేస్తున్న పనిని ప్రేమిస్తే మీరు ఆనందంగా ఉండటమే కాదు, తప్పకుండా విజయం సాధిస్తారు. అందుకే మీకు ఆసక్తి, అభిరుచి ఉన్న రంగాన్ని ఎంచుకోండి. కష్టపడి పని చేయడానికి, త్యాగాలకు వెనుకాడకండి. అప్పుడు ఎన్ని అడ్డంకులు వచ్చినా మీకు తిరుగుండదు.


– హెన్రీ మిల్లర్, హ్యూమన్ రిసోర్సెస్ ట్రైనర్

తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన మాతృమరణాలు

వెల్లడించిన 2019-21 ఎస్ఆర్ఎస్ నివేదిక

ఈనాడు, దిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో 2019-21 మధ్య కాలంలో మాతృమరణాల నిష్పత్తి కాస్త పెరిగింది. 2018-20 మధ్యకాలంలో ఇది ఏపీలో 45, తెలంగాణలో 43 మేర ఉండగా, 2019-21 మధ్యకాలంలో ఏపీలో 46, తెలంగాణలో 45కి పెరిగింది. కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలోని జనగణన విభాగం తాజాగా విడుదల చేసిన శాంపుల్ రిజిస్ట్రేషన్ సిస్టం(ఎస్ఆర్ఎస్) లెక్కలు ఈ విషయాన్ని వెల్లడించాయి. ఇదే కాలావధిలో దక్షిణాది రాష్ట్రాల్లో మాతృమరణాలు సగటున 49 నుంచి 47కి తగ్గాయి. నిర్దిష్ట సమయంలో జరిగే ప్రతి లక్ష కాన్పులకు నమోదయ్యే తల్లుల మరణాల ఆధారంగా మాతృమరణాల నిష్పత్తిని లెక్కిస్తారు. అతితక్కువ మాతృమరణాలు నమోదవుతున్న రాష్ట్రాల్లో కేరళ(20), మహారాష్ట్ర(38) తర్వాత తెలంగాణ(45), ఆంధ్రప్రదేశ్(46), తమిళనాడు(49), ఝార్ఖండ్(51), గుజరాత్(53), కర్ణాటక(63) ఉన్నాయి. 2030 నాటికి మాతృమరణాలను 70కి తగ్గించాలన్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ఈ రాష్ట్రాలన్నీ ఇప్పటికే సాధించినట్లు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొంది. మిగిలిన అన్ని రాష్ట్రాల్లో ఇవి 70కి మించి ఉన్నాయి. దేశంలో మధ్యప్రదేశ్(175), అస్సాం(162), ఉత్తర్‌ప్రదేశ్(151), ఒడిశా(135), ఛత్తీస్‌గఢ్(132), పశ్చిమబెంగాల్(109), హరియాణా(106), రాజస్థాన్(102), బిహార్, ఉత్తరాఖండ్(100)ల్లో అత్యధిక మాతృమరణాలు నమోదవుతున్నట్లు ఎస్ఆర్ఎస్ నివేదిక వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఈ నిష్పత్తి 2014-16లో 130 మేర ఉండగా, 2019-21నాటికి అది 93కి తగ్గినట్లు తెలిపింది.

గంజాయి స్మగ్లర్ తుమ్మల మనోజ్ అరెస్టు



విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లాలో గంజాయి విక్రయిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న తుమ్మల మనోజ్ (28)ను విజయవాడ సత్యనారాయణపురం పోలీసులు శనివారం అరెస్టు చేశారు. విద్యాసంస్థల వద్ద గంజాయి విక్రయిస్తూ యువతను మత్తులో దించడమే కాకుండా నేరస్థులకు గంజాయి సరఫరా చేసేవాడు. వివిధ జిల్లాల్లో 28 కేసులు నమోదై జైలుకు వెళ్లినప్పటికీ, నేర ప్రవృత్తిని మార్చుకోలేదు. దీంతో మనోజ్‌పై పీడీ యాక్ట్ అమలు చేయాలని కోరుతూ ప్రభుత్వానికి గత నెల 23న పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు నివేదిక పంపారు. అందుకు అనుగుణంగా నిందితుడిపై పీడీ యాక్ట్ పెడుతూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇన్‌ఛార్జి పోలీస్ కమిషనర్ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఉత్తర్వుల మేరకు పశ్చిమ ఏడీసీపీ జి.రామకృష్ణ పర్యవేక్షణలో నార్త్ ఏసీపీ స్రవంతిరాయ్, సత్యనారాయణపురం సీఐ ఎస్.వి.వి.లక్ష్మీనారాయణ తదితరులు మనోజ్‌ను శనివారం అరెస్టు చేసి రాజమండ్రి కేంద్ర కారాగారానికి తరలించారు.

చక్కబెట్టడంలో 'సిద్ధ'హస్తుడు!

- శాప్ ఇంజినీరింగ్ విభాగంలో చక్రం తిప్పుతున్న ఇంజినీర్
- చిన్న పనులకూ భారీగా అంచనాలు.. నిధులు స్వాహా
- గత ప్రభుత్వంలో వైకాపా నేతలకు భారీగా లబ్ధి
- రెండేళ్లలో రూ.50 కోట్ల వ్యయం.. పనుల్లో నాణ్యతకు తిలోదకాలు



ఒంగోలులో ఆనంద్ మినీ స్టేడియంలో ఎన్నికలకు ముందు నిర్మించిన ట్రాక్ పనుల్లో నాణ్యత లేక అధ్వానంగా తయారైంది ఇలా..

ఈనాడు, అమరావతి: రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఇంజినీరింగ్ విభాగంలో ఆ ఇంజినీర్‌ది ఆడిందే ఆట. విభాగంలోని మొత్తం ఇంజినీర్లు, సిబ్బందిని తన చెప్పు చేతల్లో పెట్టుకుని చక్రం తిప్పుతున్నారు. శాప్‌లో ఎండీ తప్పితే మిగతా అధికారులను పట్టించుకోరు. ఎవర్నీ లక్ష్యపెట్టరు. ఐఏఎస్‌ల నుంచి రాజకీయ నేతల వరకు అండ ఉందని, తననెవరూ ఏమీ చేయలేరన్నది ఆయన ధీమా. శాప్‌లో గత రెండున్నరేళ్లుగా అదే జరుగుతోంది. ఆయన జోలికి ఎవరూ వెళ్లరు. చెప్పిందే వేదమన్నట్లుగా తలూపుతున్నారు.

శాప్ సొంత జాగీరులా....

వైకాపా ప్రభుత్వంలో వేరొక ఇంజినీరింగ్‌శాఖ నుంచి డిప్యుటేషన్‌పై శాప్‌కు వచ్చిన వైఎస్సార్ జిల్లాకు చెందిన ఆ ఇంజినీరు.. శాప్ ద్వారా వైకాపా నేతలకు భారీగా ఆర్థికంగా లబ్ధి చేకూర్చారన్నది ప్రధాన అభియోగం. శాప్‌కు ప్రభుత్వం ఏటా కేటాయించిన నిధుల్లో రూ.25 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు క్రీడా మైదానాల్లో మరమ్మతులు, క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ఖర్చు చేస్తుంటారు. గత రెండేళ్లలో రూ.50 కోట్లకుపైగా నిధులు వెచ్చించారు. అంతేకాక 'ఖేలో ఇండియా' పనులు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు ఖర్చు చేశారు. ఈ పనులు ఎవరికి ఇవ్వాలి, ఎవరితో చేయించాలన్నది ఆ ఇంజినీరే నిర్ణయించేవారు. టెండర్లు పిలవడం వంటివి కాగితాలకే పరిమితం. గతంలో శాప్‌లో ఎండీలుగా పని చేసిన కొందరు ఐఏఎస్‌లు, ఇతర అధికారులు కూడా ఆయనకు అడ్డు చెప్పిన దాఖలాల్లేవు. పనుల ద్వారా ప్రయోజనం చేకూర్చింది వైకాపా నేతల బినామీలకు కావడంతో వారెవరూ కిమ్మనేవారు కాదు.

రూటే సెపరేటు!

శాప్ ఆధ్వర్యంలో చేపట్టే పనులకు అంచనాలు వేయడంలో అన్నీ తానై వ్యవహరిస్తుంటారు. చిన్న పనికైనా అంచనాలు భారీగా వేసినా ఆయనకు ఎదురుండదు. ఇలాంటి దస్త్రాలు శాప్ పరిపాలన అధికారి చూసిన తర్వాత ఎండీ దగ్గరకు వెళ్లడం సహజం. దస్త్రాలను ఆయనే నేరుగా ఎండీ దగ్గరకు తీసుకెళ్లి సంతకాలు చేయించుకుంటారు. పనులు పూర్తయ్యాక బిల్లులు కూడా అదే విధంగా చేయిస్తారు. పనులు అత్యంత నాసిరకంగా చేసినా ఎవరికీ పట్టదు. సార్వత్రిక ఎన్నికలకు ముందు పలు జిల్లాల్లో శాప్ క్రీడా మైదానాల్లో పలు రిపేర్ల పనులు చేపట్టారు. వాకింగ్ ట్రాక్‌ల అభివృద్ధి, క్రీడా ప్రాంగణాల్లో సదుపాయాల కల్పన, ఇతర అనేక రిపేర్లకు రూ.కోట్లు ఖర్చు చేశారు. వీటిలో నాణ్యత అత్యంత అధ్వానంగా ఉన్నా పట్టించుకున్న వారే లేరు. ఒంగోలు, గుంటూరు, నరసరావుపేట మైదానాల్లో చేసిన పనులే ఇందుకు నిదర్శనం. మూడునాళ్ల ముచ్చటగా ట్రాక్‌లు, కోర్టుల అభివృద్ధి పనులు మిగిలిపోయాయి. గుత్తేదారులకు బిల్లులు అడ్డగోలుగా చెల్లించేశారు. పనులకు సంబంధించిన వివరాల కోసం మీడియా ప్రయత్నించినా, ఆర్టీఐ కింద దరఖాస్తు చేసినా స్పందన లేదు.

కూటమి ప్రభుత్వంలోనూ డిప్యుటేషన్ ఏడాది పొడిగింపు

వైకాపా ప్రభుత్వంలో చక్రం తిప్పిన ఇంజినీర్ కూటమి ప్రభుత్వంలోనూ తనకు ఎదురులేదని డిప్యుటేషన్ పొడిగింపు ద్వారా నిరూపించుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలలకు ఆయన రెండేళ్ల డిప్యుటేషన్ కాలం ముగిసింది. సీమ ప్రాంతానికి చెందిన ఒక మంత్రి ఆశీస్సులతో ఆయన మరో ఏడాదిపాటు డిప్యుటేషన్ పొడిగించుకున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆయన కాలంలో జరిగిన పనులపై, 'ఆడుదాం ఆంధ్ర' టెండర్లలో ఆయన పాత్రపై సమగ్ర విచారణ జరిపిస్తే కొందరు ఐఏఎస్‌ల, శాప్‌లోని ఇతర అధికారుల అవినీతి బాగోతం వెలుగులోకి వస్తుందన్న అభిప్రాయం క్రీడాకారుల్లో వ్యక్తమవుతోంది.

విలువైన సామగ్రికి రక్షణ ఏదీ?



హైకోర్టు సమీపంలో నిర్మాణ ప్రదేశంలో నిల్వ ఉంచిన పైపుల చుట్టూ ఎండిపోయిన మొక్కలు

గత తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన అమరావతి రాజధాని నిర్మాణ పనుల్లో వినియోగించేందుకు వివిధ కంపెనీలు భారీ నిర్మాణ సామగ్రిని తెచ్చుకుని నిల్వ చేశాయి. తరువాత వైకాపా ప్రభుత్వ నిర్వాకంతో ఎక్కడి పనులు అక్కడే ఆగి రూ.కోట్ల విలువైన సామగ్రి వృథాగా మిగిలింది. ఇలా నిల్వ ఉండిపోయిన పైపులు, వైర్ల చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగాయి. వేసవి నేపథ్యంలో ప్రస్తుతం మొక్కలు ఎండిపోయి ఉన్నాయి. ఏమాత్రం అగ్గి రాజుకున్నా నిర్మాణ సామగ్రి కాలి బూడిదయ్యే అవకాశముంది. ఇటీవల సీడ్‌యాక్సెస్ రోడ్డు పక్కనే రూ.కోట్ల విలువైన పైపులు అగ్నికి ఆహుతయ్యాయి. మరోవైపు రక్షణ లేకుండా నిర్మాణ సామగ్రి.. వెంకటపాలెం, లింగాయపాలెం, హైకోర్టు సమీపంలో, రాయపూడిల వద్ద భారీగా నిల్వలున్నాయి. వీటి రక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

–ఈనాడు, అమరావతి

విదేశాల్లో మొదలై.. స్వదేశంలో వ్యసనమై

- డ్రగ్స్‌తో పట్టుబడ్డ యువ వైద్యురాలి నేపథ్యం
- నెలకోసారి రూ.లక్షల విలువైన కొకైన్ ఆర్డర్

ఈనాడు, హైదరాబాద్- న్యూస్‌టుడే, రాయదుర్గం: దేశంలోని ప్రముఖ వర్సిటీలో రేడియేషన్ ఆంకాలజీలో ఎండీ.. విదేశాల్లో ఎంబీఏ కోర్సు.. బంగారం లాంటి పిల్లలు.. మంచి కుటుంబ నేపథ్యం.. ఇవన్నీ ఉన్నా చెడు వ్యసనాలు ఆమెను దారితప్పించాయి. వారాంతాల్లో స్నేహితులతో కలిసి సరదాగా డ్రగ్స్ తీసుకోవడం ప్రారంభించిన ఆమె.. ఇప్పుడు అదే కూపంలో చిక్కుకుపోయింది. ముంబయి నుంచి డ్రగ్స్ తెప్పించుకుంటూ శుక్రవారం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో(టీజీ న్యాబ్), రాయదుర్గం పోలీసులకు చిక్కిన యువ వైద్యురాలి నేపథ్యమిది. ప్రస్తుతం ఆమెను చంచల్‌గూడ జైలుకు తరలించారు.

డీజే సాయంతో డ్రగ్స్..

హైదరాబాద్ షేక్‌పేటకు చెందిన యువతి(34) 2017లో కేరళలోని ఓ ప్రముఖ వర్సిటీలో ఆంకాలజీలో ఎండీ పూర్తి చేశారు. 2015లో వైద్యుడితో వివాహం కాగా 2020లో ఆయన నుంచి విడిపోయారు. వారి ఇద్దరు పిల్లలను ఆమే చూసుకుంటున్నారు. ఆ తర్వాత తన కుటుంబానికే చెందిన ప్రముఖ ఆసుపత్రిలో ఏడాదిపాటు పనిచేశారు. 2021లో ఎంబీఏ చదివేందుకు స్పెయిన్ వెళ్లారు. అక్కడ వారాంతాల్లో స్నేహితుల్ని కలిసినప్పుడు సరదాగా కొకైన్ తీసుకోవడం ప్రారంభించారు. 2023 మార్చిలో భారత్‌కు తిరిగివచ్చిన తర్వాత కూడా ఈ అలవాటు మానుకోలేకపోయారు. ఫిల్మ్‌నగర్‌లోని ఓ కేఫ్‌లో డీజేగా పనిచేసే ఆమె స్నేహితురాలి బాయ్‌ఫ్రెండ్ స్వదీప్ సాయంతో కొకైన్ కొనుగోలు చేస్తూ వినియోగించేవారు. ఈ అలవాటు మరింత తీవ్రంగా మారి రోజూ తీసుకోవడం మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా డ్రగ్స్ సరఫరా చేసే ముంబయికి చెందిన వంశ్ టక్కర్ ఫోను నంబరు వైద్యురాలు సంపాదించారు. అప్పటి నుంచి మధ్యవర్తులతో సంబంధం లేకుండా ప్రతి నెలా నేరుగా వంశ్‌ను వాట్సప్ ద్వారా సంప్రదిస్తూ కొకైన్ తెప్పించుకుంటున్నారు. రూ.లక్షల విలువ చేసే సరకును ఒక్కసారే తెప్పించుకుని నిల్వ ఉంచుకునేవారు. ఇటీవల ముంబయి నుంచి 50 గ్రాముల కొకైన్ వస్తున్నట్లు కచ్చితమైన సమాచారంతో పోలీసులు నిఘా పెట్టారు. షేక్‌పేటలోని ఓ హోటల్ సమీపంలో కారులో ఉండి డ్రగ్స్ తీసుకుంటుండగా మాటువేసి ఆమెను పట్టుకున్నారు. వైద్యురాలి ఫోన్‌లో డ్రగ్స్ సరఫరాదారు వంశ్‌తో చేసిన చాటింగ్ వివరాలను సేకరించారు. ఆమెకు సరకును అందిస్తున్న బాలకృష్ణ రామ్‌ప్యార్ రామ్ అనే వ్యక్తిని కూడా పట్టుకున్నారు. వంశ్ దగ్గర కమీషన్ తీసుకొని డ్రగ్స్ తెచ్చేవాడినని.. వైద్యురాలు కూడా ప్రతిసారి రూ.10 వేల వరకు ఇచ్చేవారని అతను పోలీసులకు వాంగ్మూలం ఇచ్చాడు. పోలీసులకు అనుమానం రాకుండా బస్సుల్లో తీసుకొస్తున్నట్లు చెప్పాడు.

పోలీసుల ముఠా.. నేరాల బాట

- చిరు వ్యాపారులను బెదిరించి చోరీలు
- నిందితుల్లో జైలు వార్డెన్, ఏపీఎస్పీ కానిస్టేబుల్

మియాపూర్, న్యూస్‌టుడే: బెట్టింగ్ వ్యసనం ఓ పోలీస్ అధికారిని నేరాలబాట పట్టించింది. జల్సాలకు అలవాటు పడ్డ మరో పోలీసు సైతం అతనితో జతకట్టి మరో ఇద్దరితో ముఠాగా ఏర్పడ్డారు. చిరు వ్యాపారులను బెదిరించి సరకులు ఎత్తుకెళ్లడం చేసేవారు. హైదరాబాద్ మియాపూర్ ఠాణా పరిధిలో గత నెల 7న జరిగిన చోరీ కేసుకు సంబంధించి మాదాపూర్ డీసీపీ వినీత్ ఆదేశాలతో మియాపూర్, కొల్లూరు పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టడంతో ఈ వ్యవహారం వెలుగుచూసింది. శనివారం మియాపూర్ ఠాణాలో మియాపూర్ సీఐ క్రాంతికుమార్, డీఐ రమేశ్‌నాయుడు, కొల్లూరు సీఐ రవీందర్‌లతో కలిసి ఏసీపీ శ్రీనివాస్ కుమార్ వివరాలు వెల్లడించారు. వారాసిగూడ ప్రాంతానికి చెందిన జి.శ్రీకాంత్ పోలీస్ శాఖలో జైలు వార్డెన్‌గా పనిచేసేవాడు. బెట్టింగ్‌కు అలవాటు పడి సుమారు రూ.8 కోట్ల వరకు అప్పులు చేశాడు. రెండు ఇళ్లు అమ్మేశాడు. ఘట్‌కేసర్‌లో ఉండే ఏపీ ప్రత్యేక పోలీస్ విభాగం(ఏపీఎస్పీ)లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అమర్‌నాథ్‌తో శ్రీకాంత్‌కు పరిచయం ఏర్పడింది. అమర్‌నాథ్ సైతం వ్యసనాలకు బానిసై చాలాచోట్ల అప్పులు చేశాడు. ఈ క్రమంలో సులువుగా డబ్బులు సంపాదించాలన్న ఆశతో మల్కాజిగిరికి చెందిన ఇమ్రాన్‌ఖాన్, మలక్‌పేటకు చెందిన వాసం శ్రీకాంత్‌లతో కలిసి ఈ ఇద్దరు ఓ ముఠా ఏర్పాటు చేసుకున్నారు. హోల్‌సేల్ గోదాముల నుంచి సిగరెట్లను కొనుగోలు చేసి నగరంలో రిటైల్‌గా విక్రయించే వ్యాపారుల కదలికలపై వీరు రెక్కీ నిర్వహించేవారు. వారిని బెదిరించి పెద్దమొత్తంలో సిగరెట్లను తస్కరించి.. అమ్ముకునేవారు. 'మీ వద్ద గంజాయితో నింపిన సిగరెట్ ప్యాకెట్లు ఉన్నాయి. తనిఖీలు చేయాల'ని చెప్పి సరకు స్వాధీనం చేసుకునేవారు. స్టేషన్‌కు వచ్చి తమను కలవాలంటూ భయపెట్టి సొత్తుతో పరారయ్యేవారు. చాలామంది చిరు వ్యాపారులు భయంతో నిందితులు చెప్పినట్లు చేసేవారని ఏసీపీ తెలిపారు. నిందితులపై 2021లో మొదటిసారిగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకు ఈ ముఠా అల్వాల్, సైఫాబాద్, మియాపూర్‌లో నాలుగుచోట్ల నేరాలకు పాల్పడిందని పేర్కొన్నారు. నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు వెల్లడించారు.

(c) eenadu

పథకాలకు మీలా పార్టీ రంగులు వేసుకోం

మాజీ సీఎం జగన్‌పై మంత్రి నారా లోకేశ్ ధ్వజం



ఈనాడు-అమరావతి, తాడేపల్లి, న్యూస్‌టుడే: 'జనం సొమ్ముతో పెట్టిన పథకాలకు మీలా పార్టీ రంగులు వేసుకోవడం, పేద పిల్లలకు జాబ్ ఇవ్వాలనే ఉద్దేశం మాకు లేదు' అంటూ మాజీ సీఎం జగన్‌పై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్న ఐదేళ్లూ ప్రజల్ని గాలికొదిలేసిన దుర్మార్గులని, తన సొంత డబ్బుతో మంగళగిరి నియోజకవర్గంలో 'స్త్రీశక్తి' కింద మహిళలకు శిక్షణ ఇప్పించి, తాను పంపిణీ చేసిన కుట్టుమిషన్లపై వైకాపా వాళ్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని శనివారం ఎక్స్ వేదికగా మండిపడ్డారు. "అప్పుడు నేను ఎమ్మెల్యేని కాను. మంగళగిరి ప్రజల స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని నిర్ణయించుకున్నా. నా సొంత సొమ్ముతో మహిళలు, చేనేతలు, స్వర్ణకారులు, చిరువ్యాపారులకు అవసరమైన సామగ్రి అందించాను. మంగళగిరిలో స్త్రీశక్తి కేంద్రాన్ని 2022 జూన్ 20న ప్రారంభించాను. ఇప్పటి వరకు 43 బ్యాచుల్లో 2,226 మంది శిక్షణ పూర్తి చేసుకున్నారు. వీరందరికీ కుట్టు మిషన్లు అందజేశాం" అని లోకేశ్ వివరించారు.

మీ అబద్ధం తాత్కాలికం

"తాడేపల్లిలో 2023 ఫిబ్రవరి ఒకటో తేదీన స్త్రీశక్తి కేంద్రం ప్రారంభమైంది. ఇక్కడ 17 బ్యాచుల్లో శిక్షణ తీసుకున్న 666 మందికి కుట్టు మిషన్లు ఇచ్చాం. మొత్తంగా ఇప్పటి వరకు 3,508 మందికి కుట్టుమిషన్లు, టైలరింగ్ సామగ్రి ఇచ్చాం. ఇవన్నీ నా జేబులోంచి తీసిన డబ్బులు. అందుకే శుభానికి సంకేతమైన నా పార్టీ రంగు పసుపు వేసి మిషన్లు ఇచ్చాను" అని లోకేశ్ తెలిపారు. 'మీ అబద్ధం తాత్కాలికం.. మా నిజం శాశ్వతం' అంటూ వైకాపా నేతల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టారు.

పారిశ్రామికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి నారాయణ
- రాష్ట్రంలోనే తొలి ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ షెడ్కు శంకుస్థాపన



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి నారాయణ. చిత్రంలో అధికారులు తదితరులు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోందని మంత్రి నారాయణ చెప్పారు. నెల్లూరు భగత్‌సింగ్ కాలనీలో రూ.12 కోట్లతో రాష్ట్రంలోనే తొలి ఎంఎస్ఎంఈ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ షెడ్కు శనివారం సాయంత్రం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లో పారిశ్రామికవాడలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. పట్టణాల్లో స్థలం చాలా తక్కువగా ఉండటంతో, ఈ సమస్య పరిష్కారానికి ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ షెడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏపీఐఐసీ 2.40 ఎకరాలను కొని, రూ.12 కోట్లతో జీ+2 విధానంలో భవనం నిర్మిస్తోందని, ఇక్కడ 26 యూనిట్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సన్యాసిరెడ్డి, సురేశ్‌రెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నగర కమిషనర్ నందన్ తదితరులు పాల్గొన్నారు.

బోధనాసుపత్రుల్లో జనఔషధి కేంద్రాలు

- మంత్రి సత్యకుమార్ ఆదేశాలు

ఈనాడు, అమరావతి: ప్రధానమంత్రి భారతీయ జనఔషధి పరియోజన కింద ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో కొత్త జనఔషధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వీటిని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వహిస్తుందని, ఈ కేంద్రాల్లో గరిష్ఠ చిల్లర ధరకు విక్రయాలు సాగుతాయని, నిర్వాహకులకు 15% మార్జిన్ ఉంటుందని వెల్లడించారు. రెండో తరగతి ఆసుపత్రుల్లో సైతం వీటిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. బోధనాసుపత్రుల్లో ప్రస్తుతం ఉన్న జనరిక్ దుకాణాల నిర్వాహకులు అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. వీటికి అదనంగా కొత్త జనఔషధి కేంద్రాలు ఏర్పాటు చేస్తారని వివరించారు. పాత దుకాణాల టెండర్ల కాలపరిమితి ముగిసిన తరువాత వాటిని మళ్లీ కొనసాగించబోమని స్పష్టం చేశారు.

ఈనాడు పెళ్లిపందిరి

eenadu pellipandiri.net FIND YOUR LIFE PARTNER Register for FREE visit : www.eenadupellipandiri.net ఫోన్: 8008001686, 8008002165 For More Details Log on to www.eenadupellipandiri.net

అనువైన సంబంధాల ఎంపికలో మీ ఆత్మీయ బంధువు

వివాహ శుభ సమయంలో కొత్త జంట మెచ్చే పెళ్లి కానుక ఈనాడు లో ప్రకటన

CA

వధువు కావలెను

మాల 29/5'9" B.Tech IIT Group-I Officer వరుడికి తగిన వధువు కావలెను. No Brokers ✆ 9493285326 (A)

క్రిస్టియన్ మాల/ కట్నప్రసక్తి లేదు/ 29/5'8"/ B.Tech/ Govt. కస్టమ్స్ ఇన్స్‌పెక్టర్/ 1 Lakh PM. అందమైన వరుడికి తగిన వధువు కావలెను. ✆ 9963150162 (A)

Kamma 30 6'1" MCH Neuro Surgeon 31 5'11" MCH Surgical Oncology 31 6' DM Neurology 30 5'11" MS Ortho ✆ 99481 29111 Dhatri (B).

Kamma US Doctors 32 5'11" DM Nephrology 400K$ 33 5'10" MCH Neuro Surgeon 450K$ 33 6'2" DM Cardiology ✆ 99481 29222 Dhatri (B).

Kamma 28 6' MS Harvard 350K$ 29 5'11" MS Stanford 300K$ 30 6'1" MS MBA Harvard 325K$ 30 5'10" MS 270K$ ✆ 96666 58789 Dhatri (B).

Kamma Divorce 34 6'2" DM Cardiology 60L PA 34 5'11" DM Neurology 50L PA 33 5'10" DM Neurology CMC 65L PA ✆ 96429 57888 Dhatri (B)

కమ్మ 35 సం॥/ కుల ప్రసక్తి లేదు/ MRO/ Own House/ 15 ఎకరాలు పొలము గల వరుడుకి వధువు కావలెను. సంప్ర: ✆ 82477 53445 (B).

'పెళ్లిపందిరి' ప్రకటనలు పాఠకులకు అనుకూలంగా వర్గీకరించి ప్రచురింపబడతాయి. ఈ విషయంలో ఎట్టి కంప్లయింట్లకు ఆస్కారం లేదు.

రజక/ కట్నప్రసక్తి లేదు/ B.Tech/ Govt. గ్రూప్- II ఆఫీసర్/ ACTO/ 90,000/- PM/ 5'10" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. ✆ 8341650195 (A)

Late Marriage/ Asst. Professor (Contract)/ 51 Years/ Hyd/ 5'6"/ Fair/ Madiga/ Hindu. Contact Ph No: 9490219028 (A)

★ ★ ★

కమ్మ 31 5'10" MBBS, MS (జనరల్ సర్జరీ) 50L P.M. అతి సంపన్న కుటుంబ వరునకు కట్న ప్రసక్తి లేని వధువు కావలెను. ✆: 63034 33873 (I)

కులపట్టింపులేదు, ఆర్యవైశ్య, 33, 5'6", PG, 70 వేలు 1.5 Cr ఆస్తి గల వరుడికి చదువుకున్న అందమైన వధువు కావలెను. సంప్రదించండి. ✆ 8639798537 (A)

వరుడు కావలెను

బ్రాహ్మణ ★ 33 Yrs/5'2"/ ఇంటర్ ★ 29 Yrs/ 5'4"/ డిగ్రీ ★ 25 Yrs/ 5'2"/ MBA. వధువులకు వరులు కావలెను. రిక్రూట్‌మెంట్ Pvt/ Govt. జాబ్ & పురోహితం అయినా Ok ✆ 9110723130 (A)

బ్రాహ్మణ, 28Y, 1st మ్యారేజ్, Q: 7th క్లాస్, తల్లి/ తండ్రి లేట్ (Guardian మేనమామ) No Siblings కట్న ప్రసక్తి లేని వరుడు కావలెను. పౌరోహిత్యం OK ✆ 9550685714 (A)

కమ్మ/ 47/5'3"/ విడో/ కుల పట్టింపులేదు. DRDO ఎంప్లాయి/ సొంత ఇల్లు/ 15 ఎకరాల పొలం/ నో చిల్డ్రన్/ వెల్ సెటిల్ వధువుకు/ ఇల్లరికం వరుడు కావలెను. ✆ 7901556315 (A)

కమ్మ, రెడ్డి/ Govt. ఎంప్లాయి (HM), 1 లక్ష PM, 45Yr/ MA, B.Ed/ 2nd మ్యారేజ్, సొంత ఇల్లు, పిల్లలు లేని వధువుకి వరుడు కావలెను. (కులపట్టింపులేదు & ఇల్లరికం OK) ✆ 6309407091 (A)

గమనిక

పెళ్లిపందిరి ప్రకటనలకు ప్రతిస్పందించేముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. వధువు/వరుడి హోదా, వయస్సు, ఆదాయం గురించిన వివరాలకు సంబంధించి ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మరియు మీరు చేసుకునే ఆర్థిక లావాదేవీలతో (వధువు/వరుడు పూర్తి వివరాలు లేదా రిజిస్ట్రేషన్ కోసం డబ్బు డిపాజిట్ చేయడం/ట్రాన్స్‌ఫర్ చేయడం వగైరా) ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధంలేదు. "భవిష్యత్‌లో కలగబోయే సంతానానికి ఎలాంటి జన్యుపరమైన వైకల్యాలు లేకుండా నివారించుకునేందుకు జీవిత భాగస్వామిని ఎంచుకునేముందు ఆరోగ్య పరీక్ష చేయించవలసినదిగా కూడా సూచించడమైనది". పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కాపు, డైవర్సీ 37, 5'2", B.Tech, SWE, Hyd. 25 Lakhs P/A వధువుకి తగిన వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. ✆ 9393891760 (A)

Kamma 27 5'6" MS OBG IVF 28 5'7" DM Neurology 30 5'5" DM Nephrology 30 5'6" MD Pediatrics 28 5'5" MD GM ✆ 98488 97778 Dhatri (B).

Kamma Divorce 33 5'6" MS OBG 65L PA 32 5'5" MS OBG 50L PA 36 5'6" MS OBG IVF 60L PA 33 5'4" MD GM 36L PA ✆ 99481 29111 Dhatri (B).

Kamma 26 5'6" MS 200K$ 28 5'5" MS 225K$ 30 5'6" MS Stanford 300K$ 30 5'7" MS Harvard 350K$ 30 5'4" MS 180K$ ✆ 99481 29222 (B).

విశ్వబ్రాహ్మణ 45 సం॥/ కుల ప్రసక్తి లేదు/ Wedo/ నో చిల్డ్రన్/ Gold & Cloth Showroom గల వధువుకి వరుడు కావలెను. ✆ 82477 53445 (B).

ఆర్యవైశ్య/ 21Y & 23 & 25Y & 27 & 29Y & 31 & 34Y & 37 & 39Y & 41 & 43Y & 45 & 47Y & 50 & 53 & 55Y & 57 & 59Y/ జి.సుబ్రహ్మణ్యగుప్త, "మాసేవ" 9391937789 (A)

కులపట్టింపులేదు, రెడ్డి, 26Y, 5'3", B.టెక్, పెద్ద స్థిరాస్తి కలిగి తండ్రిలేని ఏకైక వధువుకు మిడిల్ క్లాస్ వరుడు కావలెను. మీ ఫోటోలు వాట్సాప్‌లో సెండ్ చెయ్యండి ✆ 9133640971 (A)

★ ★ ★

రెడ్డి 29 5'2" B.Tech SWE స్థిరాస్తి గల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. మరిన్ని సంబంధాలకై సంప్ర॥ ✆: 99487 33173 (I)

వివాహ వేదిక

ఓన్లీ కమ్మాస్ (10 వేల ప్రొఫైల్స్) డాక్టర్స్, సాఫ్ట్‌వేర్స్, బిజినెస్ & హైరిచెస్ 1వ, 2వ లేట్ దేశ/ విదేశీ సంబంధాలు ఫాస్ట్‌గా కుదుర్చబడును. ✆ 9959305599. (A)

రెడ్డి పెళ్లిసంబంధాలకై సంప్ర॥ Verified ప్రొఫైల్స్ & నమ్మకమైన సంస్థ ★ Nikhil ✆ 7093016945/ Blue Trend Matrimonial (P) Ltd., (A)

పద్మశాలి పెళ్లిసంబంధాలకై సంప్ర॥ Verified ప్రొఫైల్స్ & నమ్మకమైన సంస్థ ★ Shyam ✆ 7702272594/ Blue Trend Matrimonial (P) Ltd., (A)

మాల, మాదిగ స్పెషల్ IAS, IPS, IFS, IRS, గ్రూప్-I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt ఆఫీసర్స్, USA, UK. Ph: 7396915712 (A)

మాదిగ– మాల పెళ్లిసంబంధాలకై సంప్ర॥ Verified ప్రొఫైల్స్ & నమ్మకమైన సంస్థ ★ Srinivas ✆ 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd., (A)

కేవలం యాదవ/ కర్మ వివాహ సంబంధాలకై గోకుల్ మ్యారేజెస్, పద్మజాయాదవ్, www.gokulmarriage.com Hyd: 9440831748, GNT/ VIZ: 9440759945, BGL: 8332926034. (A)

డాక్టర్స్: డాక్టర్స్ All Caste MBBS/ MD/ DM/ MCH/ BDS & All మెడికల్స్ ఇండియా & అబ్రాడ్ సంబంధాలు కలవు. సంప్ర॥ 9966808059. (A)

Mala- Madiga Christian/ Hindu IAS, IPS, Doctors (PG), Bank POs,, Railway JEs, Govt Employees, NIT, IIT & IIMs. ✆ 99497 20682. (M)

వనజరావు క్విక్ మ్యారేజెస్

పాణిగ్రహణం

పెళ్లి చేయడం గగనం కాదు సుగమం అని చాటి చెప్పిన ఏకైక వివాహ వేదిక For all Castes & Religions Call: 9866667755, 9849033795, 9849083241 (A)

వధువు కావలెను

Kamma ★ 25, 5'11", BE, MS, $ 150K, 25C ★ 28, 6', BE, MBA, 36L, 50C ★ 27, 5'10", BE, ME, CEO, 1CPA, 50C ★ 29, 6' MBBS, MS, 50C ★ 98490 33795/ 83241 (A)

Kapu ★ 28, 5'9", BE, MS, $ 350K ★ 27, 5'9", BE, ME, 36L, 50C ★ 28, 5'10", BE, CEO, 2 CPA, 50 C ★ 29, 5'9", MBBS, MS, MCH, 50C ★ 98490 83241/ 33795 (A)

Reddy ★ 27, 5'9", BE, ME, MS, $ 200K, 50C ★ 28, 6', BE (IIT), MBA (IIM), 50L ★ 29, 5'10", BE, 36L, 50C ★ 29, 6', MBBS, MS, 50C ★ 98666 67755/ 33988/ 98833 (A)

Brahmin ★ 27, 5'11", BE, MS, $ 200K ★ 26, 5'10", BE, ME, 24L ★ 28, 5'9", BE, CEO, 50C ★ 29, 5'10", MBBS, MS, 25L ★ 99899 97766/ 44464 ★ 9959982228/9 (A)

Vysya ★ 28, 5'10", BE, MS, $ 275K, 25C ★ 27, 5'9", BE, MBA, MD, 70L, 50C ★ 28, CA, CEO, 50L, 50C ★ 26, 6', MBA, 24L, 25C ★ 98666 33988/ 98833 (A)

Velama ★ 27, 5'9", BE, MS, $ 150K, 50C ★ 28, 5'10", BE (IIT), 75 LPA, 20C ★ 26, 6'2", BE, MBA, 24, 50C ★ 30, 6', MBBS, MD, 10C ★ 9393823550 ★ 9989997766 (A)

Mudiraj ★ NCB ★ 27, 5'11", BE, MS, $ 200K, 50C ★ 29, 5'10", BE, MBA, 60L, 50C ★ 28, 5'9", BE, MNC, 50L ★ 30, 5'10", MBBS, MS ★ 98490 83241/ 33795 (A)

Padmashali ★ 28, 5'10", BE, MS, $ 200K ★ 29, 5'11", BE, ME, 24L ★ 30, 5'11", MBA, MD, 1 CPA, 50C ★ 32, 5'9", MBBS, MD, 50L ★ 9908891119 ★ 9989889191 (A)

Madiga ★ 26, 5'10", BE, MS, $ 120K ★ 29, 5'8", MBA, CMD, 5 CPA ★ 28, 5'11", BE (IIT), 25L ★ 30, 6', MBBS, MD, 10C ★ 98666 33988/ 98833 ★ 9959982228/9 (A)

Christian ★ 28, 5'10", BE, MS, $ 150K, 25 C ★ 27, 6', MBBS, MS, 50C ★ 28, 6', BE, MBA, 45L ★ 29, 5'9", BE (IIT), MBA (IIM), 24L ★ 99599 82228/ 82229 (A)

Caste No Bar ★ 28, 5'11", BE, MS, $ 200K, 50C ★ 27, 5'10", BE (IIT), 60L, 25C ★ 29, 5'9", MBA (IIM), 36L, 50C ★ 30, 5'10", MBBS, MD, 50C ★ 9866667755 (A)

Divorcee- NCB ★ 35, 5'9", BE, MS, $ 250K ★ 36, 5'10", BE, MNC, 70 LPA ★ 39, 5'9", MBA, 1 CPA, 50C ★ 31, 5'11", MBBS, MD, 50C ★ 9866667755 ★ 9849033795 (A)

వరుడు కావలెను

Kapu ★ 26, 5'4", BE, MS, $ 200K, 25C ★ 25, 5'5", BE, MBA, 50C ★ 26, 5'6", BE, 25L, 50C ★ 27, 5'4", MBBS, MD, 24L, 50C ★ 98666 67755/ 33988/ 98833 (A)

Kamma ★ 25, 5'5", BE, MS, $ 100K, 25C ★ 27, 5'6", BE, MBA, 36L, 25C ★ 26, 5'4", BE, ME, 24L, 20C ★ 27, 5'6", MBBS, MD, 50C ★ 9849033795 ★ 9989889191 (A)

Reddy ★ 26, 5'5", BE, MS, $ 200K, 50C ★ 25, 5'3", BE, MBA, 25L, 50C ★ 26, 5'5", MBA, 24L, 50C ★ 27, 5'6", MBBS, MD, 25C ★ 98490 33795 ★ 9989997766 (A)

Vysya ★ 26, 5'4", BE, MS, $ 150K, 50C ★ 26, 5'6", BE, MBA, 45L, 50C ★ 27, 5'5", BDS, 20L ★ 28, 5'4", BE, 24L ★ 28, 5'5", MBBS, MD ★ 99599 82228/ 82229 (A)

Brahmin ★ 25, 5'4", BE, MS, $ 100K ★ 26, 5'5", BE, MBA (IIM), 24L ★ 27, 5'5", MBBS, MS ★ 27, 5'4", MBA, 16L ★ 23, 5'4", BE, ME, 20L ★ 9989944464/ 97766 (A)

Gouda ★ 25, 5'5", BE, MS, $ 100K, 50C ★ 24, 5'5", BE, MBA, MNC, 24L, 10C ★ 27, 5'8", BE, CEO, 50C ★ 28, 5'4", MBBS, MD, 20C ★ 98490 83241/ 33795 (A)

Yadava ★ NCB ★ 25, 5'4", BE, MS, $ 100K ★ 26, 5'5", BE, MBA, 50C ★ 27, 5'4", MBA, 25C ★ 26, 5'5", MBBS, MS, 50C ★ 27, 5'3", BE, 24L ★ 98666 98833/ 33988 (A)

Sagara- NCB ★ 27, 5'4", BE, MS, $ 100K, 50C ★ 25, 5'5", BE, MNC, 50 LPA ★ 28, 5'4", BE, MBA, 50C ★ 28, 5'3", MBBS, MD, 10C ★ 9908891119 ★ 9959982228/9 (A)

Rajaka- NCB ★ 27, 5'5", BE, MS, $ 100K ★ 25, 5'4", BE, MNC, 12L ★ 27, 5'3", BE, MBA, 20L ★ 26, 5'4", MBBS, MS, 50C ★ 9393823550 ★ 99599 82228/ 29 (A)

Mala ★ 26, 5'4", BE, MS, $ 100K ★ 27, 5'3", BE, MBA, 25 LPA, 20C ★ 28, 5'4", BE, MNC, 36L, 25C ★ 25, 5'5", MBBS, MS, 10C ★ 99899 97766 ★ 98666 33988 (A)

Kamma Divorcee ★ 35, 5'6", BE, MS, $ 200K, 20C ★ 34, 5'5", BE, MBA, 25L, 50C ★ 33, 5'5", MBBS, MD, 25C ★ 45, 5'6", MBA, 50C ★ 9989889191 ★ 9849083241 (A)

ఆర్డీటీకి సహకరిస్తాం

మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ హామీ



ఆర్డీటీ పీడీ మాంచో ఫెర్రర్‌తో చర్చిస్తున్న మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్

అనంత గ్రామీణం, న్యూస్‌టుడే: పేద ప్రజల అభ్యున్నతికి ఐదున్నర దశాబ్దాల నుంచి పాటుపడుతున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఆర్డీటీ)కు అన్ని విధాలా సహకరిస్తామని మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్ భరోసా ఇచ్చారు. శనివారం వారు ఆర్డీటీ ప్రధాన కార్యాలయానికి వెళ్లి ఆ సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్‌ను కలిసి మాట్లాడారు. ఎంతో వెనుకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్డీటీ అందిస్తున్న సేవలు అద్వితీయంగా ఉన్నాయని, కరవు, పేదరికంపై ఎన్నో పథకాలు అమలు చేసిన ఘనత ఆ సంస్థకే దక్కుతుందన్నారు. ఫారిన్ కాంట్రిబ్యూటరీ రెగ్యులేటింగ్ యాక్ట్ నిబంధనల సడలింపుల కోసం అవసరమైన అన్ని పత్రాలను కేంద్రానికి త్వరగా పంపాలని మంత్రులు సూచించారు. ఇటీవల కేంద్రమంత్రి అమిత్‌షాతో ఈ విషయాన్ని చర్చించినట్లు సత్యకుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున తోడ్పాటు అందిస్తామని మంత్రి పయ్యావుల కేశవ్ హామీ ఇచ్చారు.

ఆర్టీసీకి గవర్నెన్స్ నౌ పీఎస్‌యూ ఐటీ అవార్డు

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలోని అన్ని ప్రధాన బస్టాండ్లలో బస్సుల రాకపోకల వివరాలను ముందస్తుగా ప్రకటించే విధానం ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ (ఏఏఎస్) అమలు చేస్తున్నందుకు ఏపీఎస్ ఆర్టీసీకి గవర్నెన్స్ నౌ పదో పీఎస్‌యూ ఐటీ అవార్డు దక్కింది. శనివారం దిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ ఐటీ విభాగం డిప్యూటీ సీఈ శ్రీనివాసరావు ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు రావడంతో ఎండీ ద్వారకా తిరుమలరావు అధికారులను అభినందించారు.



సారథి ఈ పొరపాటు చేయకూడదు

బృందసభ్యులు ఏదో సందర్భంలో పొరపాట్లు చేయడం సహజమే. వాటిని గుర్తించి సరిదిద్దడం, మరోసారి అవి పునరావృతం కాకుండా హెచ్చరించడం బృందసారథి బాధ్యత. అయితే ఎప్పుడో చేసిన పొరపాట్లను గుర్తుంచుకొని సమావేశాల్లో పదే పదే వాటిని ప్రస్తావిస్తూ బృందసభ్యులను అసౌకర్యానికి గురి చేయడం సరికాదు. అలా చేస్తే సారథి కూడా పొరపాటు చేస్తున్నట్లే.

– జార్జ్ స్టైర్న్, లీడర్‌షిప్ కోచ్

సెలవుల్లో సరదాగా!



గ్రీటింగ్ కార్డ్ - చక్కని పదాలతో కూడిన గ్రీటింగ్ కార్డ్ ఎవరికి నచ్చదు చెప్పండి.. అమ్మకోసం స్పెషల్‌గా ఒక కార్డ్ తయారు చేయండి. దానిమీద స్కెచ్‌తో అందమైన బొమ్మ గీయండి. చుట్టూ కాగితాలతో డిజైన్ చేయండి.

పొద్దున్నే లేచి కళ్లు తెరవగానే అమ్మ కనపడాలి..

స్కూల్‌కి వెళ్లేముందు ప్రేమగా ముద్దివ్వాలి..

స్కూల్ నుంచి వస్తూనే 'అమ్మా..' అంటే ఎక్కడున్నా వచ్చేయాలి..

సాయంత్రం ఆటలాడించాలి..

రాత్రి బువ్వ తినిపించాలి..

పక్కనే ఉండి నిద్రపుచ్చాలి..

..అమ్మంటే మనకు ఎంతిష్టమో. తను లేకుండా ఒక్క క్షణం కూడా ఉండలేం. మనకే కాదు.. ఈ వరల్డ్‌లో ఉన్న పిల్లలు అందరికీ అమ్మంటే చాలా ఇష్టం. అందుకే ఈరోజు అందరూ కలిసి 'మదర్స్ డే' చేసేస్తున్నారు.

అమ్మకో చిన్ని కానుక!

మరి ప్రతిరోజూ మనకోసం ఎంతో చేసే అమ్మకు.. ఇవాళ చిన్న సర్‌ప్రైజ్ ఇస్తే ఎలా ఉంటుంది? తన కోసం మనమే ఒక అందమైన గిఫ్ట్ తయారుచేసి ఇచ్చి అమ్మను హ్యాపీ చేసేద్దామా..

ఇందుకు పనికొచ్చే వస్తువులు మీ వద్ద ఏమేం ఉన్నాయో చూడండి. రంగుల కాగితం, స్కెచ్‌పెన్‌లు, క్రేయాన్లు, గ్లిట్టర్.. కాస్త గట్టిగా ఉండే కార్డ్ ముక్కలు వంటివి తీసుకోండి.



బొకే – ఇంట్లో ఉన్న పూలు సేకరించండి. లేదా కాగితాన్ని కత్తిరించి అయినా పూలలా తయారుచేయండి. వాటిని ఒక పేపర్ లేదా అట్ట మీద చక్కని వరుసలో పేర్చి హ్యాపీ మదర్స్‌డే అని రాయండి. ఇదే బొకే అన్నమాట.



లెటర్ - అమ్మ మీద మీకు ఎంత ప్రేమ ఉందో తెలిపేలా మీకు నచ్చిన మాటల్లో తనకు ఒక లెటర్ రాయండి. మీరు పెద్దయ్యాక తనను ఎలా చూసుకోవాలి అనుకుంటున్నారో, తనంటే ఎందుకంత ఇష్టమో ఇలాంటివన్నీ అందులో చెప్పండి.

వీటిలో మీకు నచ్చినది చేసి ఈ మదర్స్‌డే ను అమ్మకు మరింత స్పెషల్ చేయండి. విషెస్ చెప్పి హగ్ ఇవ్వడం మర్చిపోకండి!

సాయం ఎంత మంచిదో..

ఎప్పుడైనా ఎవరికైనా సాయం చేసి చూశారా? ఆ ఫీలింగ్ ఎలా ఉంటుందో తెలుసా! అందరూ అనడం అయితే చాలా గొప్పగా ఉంటుంది అనే. మరి సాయం చేశామన్న హ్యాపీ ఫీలింగ్‌ను మనమూ రుచిచూద్దామా!



అమ్మకు కావాల్సినవి అందివ్వడం, నాన్నకు కారు కడగడంలో సాయం చేయడం, బామ్మకు మందులు వేయడం.. ఇలా ఇంట్లో వారికైనా, ఫ్రెండ్స్‌కి అయినా, రోడ్డు మీద ఎవరికైనా.. ఏదైనా చిన్న హెల్ప్ చేయండి. అప్పుడు మీకు ఏం అనిపించిందో ఒక బుక్‌లో రాయండి. అలా వీలైనప్పుడల్లా చేస్తూ ఉండండి. అవన్నీ ఒకసారి తిరిగి చదివితే ఎంత బాగుంటుందో కదా! మరి ఈ ఖాళీ సమయాన్ని ఇలా వాడుకుందామా?

చెప్పగలరా!

ఈ 'కీ' కిచకిచమంటుంది.. ఏమిటది?

జవాబు: కోతి

పుస్తకాల ఇంటికి పదండి

ఏదైనా విషయం గురించి తెలుసుకోవాలంటే.. అమ్మదో నాన్నదో ఫోన్ తీసుకొని ఆన్‌లైన్‌లో వెతికేయడమే మనకు తెలుసు. కానీ ఈ సెలవుల్లో కాస్త కొత్తగా ట్రై చేద్దామా! సరదాగా పుస్తకాల ఇంటికి వెళ్తే ఎలా ఉంటుంది.. అంటే గ్రంథాలయానికి!



» లైబ్రరీల్లో బోలెడు పుస్తకాలు ఉంటాయి. మనకు తెలియని అనేక విషయాలను వాటిని చదివి తెలుసుకోవచ్చు. ప్రతి టౌన్‌లోనూ ఒకటో రెండో లైబ్రరీలు కచ్చితంగా ఉంటాయి.

» సరదాగా అన్నయ్యనో, చెల్లినో లేదంటే ఫ్రెండ్స్‌నో తీసుకుని మీ ఊరిలో ఉన్న లైబ్రరీకి వెళ్లండి. అందులో ఎన్ని రకాలైన పుస్తకాలు ఉన్నాయో చూడండి. ఒక్కొక్కరు ఒక్కో రకమైన పుస్తకం తీసుకొని చదవండి.

చదవడం పూర్తయ్యాక వాటిని ఏ విభాగంలోంచి తీశారో అక్కడే భద్రంగా పెట్టండి. ఇంటికి తిరిగి వచ్చే దారిలో.. ఎవరు చదివిన విషయం గురించి వారు చెప్పండి. ఒకరినొకరు ప్రశ్నలు వేసుకోండి.

» అప్పుడు మనకు చాలా విషయాలు తెలుస్తాయి, సరదాగా ఉంటుంది. చేద్దామా మరి!

హాయ్! బుజ్జీ!!

'ఈనాడు హాయ్‌బుజ్జీ' ఉచిత కానుక మీకూ కావాలా

చిన్నారుల సమగ్ర వికాసం కోసం రోజూ ఈనాడు హాయ్‌బుజ్జీ శీర్షికతో ఎన్నో విజ్ఞాన, వినోద అంశాలను అందిస్తోంది. బడులు, హోంవర్కుల హడావుడిలో వాటిని చదివే తీరిక అందరికీ ఉండకపోవచ్చు. అందుకే ఈ జనవరి నుంచి నెలకోసారి వాటిని ప్రత్యేక పుస్తకంగా కూర్చి ఆసక్తి ఉన్న అమ్మానాన్నల ఫోన్లకు పీడీఎఫ్‌గా ఉచితంగా పంపుతోంది. మీకూ ఆ పుస్తకం కావాలంటే 7670907779 నంబరుకు వాట్సప్‌లో HI అని మెసేజ్ పెట్టండి. ఇది ఈ వేసవిలో మీ పిల్లలకు మంచి కాలక్షేపం. (గమనిక: ఈ నంబరు కంప్యూటర్‌తో అనుసంధానమై ఉంటుంది. అందువల్ల దీనికి కాల్స్ సదుపాయం ఉండదు.)

మూల్యాంకనానికి అనుమతించాలి: ఏపీ పీపీసీఎల్‌ఏ

ఈనాడు, అమరావతి: పాలిటెక్నిక్ ఒప్పంద అధ్యాపకులను మూల్యాంకనానికి అనుమతించాలని కోరుతూ మంత్రి లోకేశ్‌కు ఏపీ పాలిటెక్నిక్ కాంట్రాక్టు లెక్చరర్ల అసోసియేషన్ లేఖ రాసింది. "2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఒప్పంద సేవల గడువు ఏప్రిల్ 30తో ముగిసినా మూల్యాంకనానికి మానవతా దృక్పథంతో అనుమతించాలి. సర్వీస్‌లో లేని వారితో మూల్యాంకనం ఎలా చేయిస్తారని కొందరు ఫిర్యాదు చేయడంతో ఈ విధుల నుంచి తొలగించాలని డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు" అని పేర్కొన్నారు.



తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయంలో మాక్‌డ్రిల్

తిరుమలలో భద్రతా బలగాల మాక్‌డ్రిల్

తిరుమల, న్యూస్‌టుడే: దేశ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయం-3లో భద్రతా దళాలు శనివారం మాక్‌డ్రిల్ నిర్వహించాయి. భక్తులు, స్థానికుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపడమే లక్ష్యంగా వీటిని నిర్వహించామని తిరుమల డీఎస్పీ విజయ్‌శేఖర్ తెలిపారు.

డ్రోన్ల వినియోగంపై ఆంక్షలు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: డ్రోన్ల వినియోగంపై తిరుపతి పరిధిలో ఆంక్షలు విధిస్తూ పోలీసుశాఖ శనివారం ప్రకటన విడుదల చేసింది. తిరుమల ప్రాధాన్యంతో పాటు స్థానిక విమానాశ్రయం భద్రత దృష్ట్యా సున్నితమైన ప్రాంతంగా గుర్తించినట్లు పేర్కొంది. పోలీసుల అనుమతి లేకుండా, నిబంధనలు ఉల్లంఘిస్తూ ఎవరూ డ్రోన్ వినియోగించరాదని స్పష్టం చేసింది. ఎక్కడైనా అనుమానాస్పదంగా వాడడాన్ని గమనిస్తే డయల్ 100 లేదా 112 నంబర్లకు సమాచారమివ్వాలని కోరింది.

కాణిపాకంలో వీఐపీ దర్శనం టికెట్ రూ. 300?

కాణిపాకం, న్యూస్‌టుడే: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయంలో వీఐపీ దర్శన టికెట్ ధర రూ.300గా అధికారులు నిర్ణయించి కమిషనర్ అనుమతి కోసం నివేదించేందుకు సిద్ధమయ్యారు. స్వామివారి ఆలయంలో ప్రస్తుతం సర్వదర్శనం, రూ.100, రూ.150 టికెట్లపై భక్తులను దర్శనానికి అనుమతిస్తున్నారు. సిఫార్సులపై వచ్చే భక్తులకు ఆలయ ఉత్తర భాగంలోని వీఐపీ ద్వారం వద్ద రూ.150 టికెట్ ఇస్తున్నారు. వీఐపీ ద్వారం గుండా వెళ్లే భక్తులకు టికెట్ ధర రూ.300గా ప్రతిపాదించారు. కమిషనర్ అనుమతి తీసుకుని 15 రోజుల్లో అమలు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.

12 నుంచి హైకోర్టుకు వేసవి సెలవులు

మే 15, 22, 29, జూన్ 5, 12న అత్యవసర కేసుల విచారణ

ఈనాడు, అమరావతి: ఏపీ హైకోర్టుకు ఈ నెల 12 నుంచి జూన్ 13 వరకు వేసవి సెలవులు ప్రకటించారు. జూన్ 16న పూర్తిస్థాయిలో కార్యకలాపాలు తిరిగి ప్రారంభం కానున్నాయి. సెలవుల్లో అత్యవసర కేసుల విచారణకు వెకేషన్ కోర్టులు ఏర్పాటు చేశారు. మొదటి దశలో మే 15, 22, 29 తేదీల్లో, రెండో దశలో జూన్ 5, 12 తేదీల్లో విచారణలు జరగనున్నాయి. మే 15, 22న జస్టిస్ కె.సురేష్‌రెడ్డి, జస్టిస్ వై.లక్ష్మణరావు డివిజన్ బెంచ్‌లో, జస్టిస్ చల్లా గుణరంజన్ సింగిల్ బెంచ్‌లో కేసులను విచారిస్తారు. మే 29న జస్టిస్ ఎన్.హరినాథ్, జస్టిస్ వై.లక్ష్మణరావు డివిజన్ బెంచ్‌లో, జస్టిస్ చల్లా గుణరంజన్ సింగిల్ బెంచ్‌లో విచారణలు చేస్తారు. జూన్ 5, 12వ తేదీలలో జస్టిస్ ఎం.కిరణ్మయి, జస్టిస్ టీసీడీ.శేఖర్ డివిజన్ బెంచ్‌లో, జస్టిస్ కుంచం మహేశ్వరరావు సింగిల్ బెంచ్‌లో కేసులను నిర్వహిస్తారు. డివిజన్ బెంచ్ కేసుల విచారణ పూర్తయ్యాక సింగిల్ బెంచ్ విధులనూ న్యాయమూర్తులు నిర్వహిస్తారు. ఈ మేరకు రిజిస్ట్రార్ జనరల్ వైవీఎస్‌బీజీ. పార్థసారథి ఉత్తర్వులిచ్చారు.

ఉగ్రవాదంపై పోరులో కేంద్రానికి మద్దతు: సీపీఐ

అనంతపురం (అర్బన్/ఆర్కేనగర్), న్యూస్‌టుడే: ఉగ్రవాదాన్ని తుదముట్టించే క్రమంలో కేంద్ర ప్రభుత్వ చర్యలకు మద్దతుగా నిలుస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం అనంతపురంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనంతపురం పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబు పెద్ద నీటి ప్రాజెక్టుల నిర్మాణం గురించే చెబుతున్నారు గానీ, ఇప్పటివరకు ఆగిపోయి మూలనపడిన ప్రాజెక్టుల ప్రస్తావన తీసుకురాలేదన్నారు. సీఎం ప్రాజెక్టుల ప్రాధాన్యం మార్చుకోవాలని సూచించారు. ఆర్డీటీ సంస్థకు రెన్యువల్ సమస్యపై ఇప్పటికే సీఎంతో చర్చించామని, ఆయన కూడా కేంద్రంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని చెప్పారన్నారు. ఈ విషయంపై 13న విజయవాడలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు.

(c) eenadu

భారత్ సత్తా ప్రపంచానికి తెలిసింది

- వంద శాతం లక్ష్య ఛేదన
- గురితప్పకుండా దాడులు చేయటమే రుజువు
- 'ఈనాడు' ముఖాముఖిలో విశ్రాంత ఎయిర్ మార్షల్ జొన్నలగెడ్డ చలపతి



ఈనాడు, బిజినెస్ బ్యూరో: 'ఆపరేషన్ సిందూర్'తో మన సైనిక సత్తా ప్రపంచానికి తెలిసిందని భారత వాయుసేన(ఐఏఎఫ్) సదరన్ ఎయిర్ కమాండ్ మాజీ కమాండర్ ఇన్ చీఫ్, విశ్రాంత ఎయిర్ మార్షల్ జొన్నలగెడ్డ చలపతి అన్నారు. ఎంచుకున్న లక్ష్యాలను వంద శాతం గురితప్పకుండా పేల్చివేయటం భారత సైన్యానికే సాధ్యమైందన్నారు. దాడులకు ఎంచుకున్న లక్ష్యాన్ని విమానాలను గాని, సైనికులను గాని నష్టపోకుండా నూటికి నూరు శాతం సాధించటం ద్వారా సైన్యం తన సత్తాను నిరూపించుకుందని చెప్పారు. తక్కువ సమయంలో మనం అనుకున్నది సాధించినట్లు తెలిపారు. జొన్నలగెడ్డ చలపతి ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా, టెస్ట్ పైలట్‌గా విధులు నిర్వహించారు. రఫేల్, తేజస్ యుద్ధ విమానాలపై అవగాహన ఉంది. శ్రీనగర్, అవంతీపొరా, పఠాన్‌కోట్, అమృత్‌సర్, ఆదంపూర్, అంబాలా, బఠిండా తదితర ప్రాంతాల్లో విధులు నిర్వర్తించారు. భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు, తాజాగా కాల్పుల విరమణకు అవగాహన కుదరటంపై, ఆయన 'ఈనాడు'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులోని ముఖ్యాంశాలు...

? పాకిస్థాన్ విషయంలో మన దేశం ఈసారి ఎందుకు కఠిన వైఖరి అవలంబించింది

జమ్మూకశ్మీర్‌కు సంబంధించిన 370 అధికరణాన్ని రద్దు చేసిన తర్వాత అక్కడ ఎంతో సానుకూలమైన పరిస్థితులు నెలకొన్నాయి. బాగా అభివృద్ధి జరుగుతోంది. ఉపాధి, ఉద్యోగావకాశాలు పెరిగాయి. పర్యాటకుల సంఖ్య పెరుగుతోంది. మూడేళ్లలో 7.5 కోట్ల మంది సందర్శించారు. కానీ, పహల్గాం ఉదంతంతో మొత్తం మారిపోయింది. ఈ ఘటన దేశ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పక తప్పని పరిస్థితి ఎదురైంది. ప్రభుత్వం అదే చేసింది. ఉగ్రవాదులను మన దేశం మీదకు ఉసిగొల్పితే ఉపేక్షించే ప్రసక్తే లేదనే విషయాన్ని పొరుగు దేశానికి స్పష్టంగా చెప్పటమే మన ప్రధాన లక్ష్యం. మరోసారి పహల్గాం లాంటి ఉదంతాలకు పాల్పడాలంటే భయపడే పరిస్థితి కల్పించాలని భారత్ భావిస్తోంది. అందుకే ఈసారి మరింత కఠినంగా వ్యవహరించింది. వాస్తవానికి మనం చేసిన దాడుల కంటే సింధూ జలాల ఒప్పందం నుంచి వైదొలగటం వల్ల పాకిస్థాన్‌కు ఎక్కువ నష్టం జరుగుతుంది.

? చైనా ఇచ్చిన జే-10సి జెట్లతో మన రఫేల్ యుద్ధ విమానాలను కూల్చినట్లు పాకిస్థాన్ ప్రకటించుకుంది. ఇందులో నిజమెంత

ఏమాత్రం వాస్తవం కాదు. మీటియోర్ క్షిపణితో కూడిన రఫేల్ యుద్ధవిమానం అత్యంత ప్రమాదకరమైంది. దీని ముందు జే-10సి వంటి ఒక తరం పురాతనమైన విమానాలు నిలవలేవు. సాంకేతికపరంగా, ఇతర అంశాల్లో రెండింటికీ పోలికే లేదు. మూడు రఫేల్ ఫైటర్లను కూల్చివేసినట్లు పొరుగు దేశం తప్పుడు ప్రచారం చేసుకుంటోంది.

? తేజస్, ఏఎంసీఏ (అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్) వంటి స్వతంత్ర రక్షణ ప్రాజెక్టుల పరిస్థితి ఏమిటి.. ఈ ప్రాజెక్టులు వేగం పుంజుకుంటాయా

రక్షణ రంగంలో స్వావలంబనకు కేంద్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా చర్యలు తీసుకుంటోంది. తేజస్, ఏఎంసీఏ తదితర ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున మద్దతు ఇస్తోంది. నిధులకు, ఆర్డర్లకు కొరత లేదు. ఒక రకంగా రక్షణరంగ సంస్థలకు ఇది స్వర్ణ యుగం. అయితే, అందివచ్చిన అవకాశాన్ని ఈ సంస్థలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవటం లేదు. ఆర్డర్లను సత్వరం పూర్తి చేయడం లేదు. తేజస్ యుద్ధ విమానాల డెలివరీ ఎంతో ఆలస్యం అవుతోందని, ఇందులో ప్రైవేటు సంస్థలకు పాత్ర కల్పించటం మేలని ఇటీవల భారత వాయుసేన అధిపతి వ్యాఖ్యానించడం గమనార్హం. దీన్ని రక్షణ సంస్థలు గుర్తించాలి. ప్రాజెక్టులను నిర్దేశిత కాలంలో పూర్తి చేయటం ద్వారా దేశభద్రతలో భాగం కావాలి.

? ఈ మొత్తం వ్యవహారంలో చైనా పాత్ర ఏమిటి

చైనా నుంచి మద్దతు ఉంటుందని పాకిస్థాన్ విశ్వసించింది. కానీ, ఆర్థికపరమైన అంశాల వల్ల ఈసారి చైనా పెద్దగా స్పందించలేదు. యూఎస్-చైనా మధ్య 'ట్రేడ్ వార్' దీనికొక కారణం. అధిక పన్నుల వల్ల యూఎస్ మార్కెట్‌ను కోల్పోతే ఆర్థికంగా బాగా నష్టపోతుంది. ప్రత్యామ్నాయంగా భారత్ వంటి పెద్దదేశం కావాలి.

? పాకిస్థాన్ మళ్లీ కవ్వింపు చర్యలకు పాల్పడితే ఎలా స్పందించాలి

మన సైన్యం చేసిన దాడుల్లో ఆ దేశ రక్షణ, కమ్యూనికేషన్ల వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. పాకిస్థాన్ బలహీనతలపై మనకూ అవగాహన వచ్చింది. వాళ్లు ఏం చేస్తున్నారో గుర్తించి చర్యలు తీసుకునే అవకాశం కలిగింది. అంతేకాకుండా పహల్గాం ఉదంతానికి మన దేశం దీటుగా స్పందించటం వల్ల దేశ ప్రజల్లో విశ్వాసం, ధైర్యం ఏర్పడింది. జమ్మూకశ్మీర్‌ను సందర్శించటానికి భయపడాల్సిన అవసరం లేదనే నమ్మకం కలిగింది. కొద్ది రోజుల్లో గతంలో కంటే ఎంతో అధిక సంఖ్యలో జమ్మూకశ్మీర్‌కు పర్యాటకులు పోటెత్తటం ఖాయం. ప్రజలు అలాంటి సందేశం ఇవ్వాల్సిన అవసరం కూడా ఉంది.

? కాల్పుల విరమణ ఒప్పందానికి పొరుగు దేశం ముందుకు రావటానికి, మనం ఒప్పుకోవటానికి కారణాలేమిటి

మనపై పాకిస్థాన్ అసత్యాలు ప్రచారం చేసింది. పైగా ఆ దేశానికి పోరాడే సత్తా లేదు. తన బలహీనత బయటపడకుండా ఉండాలంటే త్వరగా ఒక పరిష్కారం కావాలి. ఉద్రిక్తత ఎంత ఎక్కువ కాలం కొనసాగితే ఆ దేశానికి అంత ఎక్కువ నష్టం. అందుకే కాల్పుల విరమణకు తొందరపడింది. పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పటమే మన ప్రధానోద్దేశం. దాన్ని సాధించాం. కాబట్టి ఇంకా సాగదీయాల్సిన అవసరం లేదు. అందుకే ఒప్పందం కుదిరే అవకాశం ఏర్పడింది.

? భారత్, పాకిస్థాన్ వాయుసేనల మధ్య సాంకేతిక సత్తా, నైపుణ్యాల విషయంలో ఎవరిది పైచేయి

రెండు దేశాల మధ్య పోలికే లేదు. భారత వాయుసేనకు పాకిస్థాన్ ఎదురు నిలవలేదు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆ దేశంపై మన దేశం దాడికి దిగుతుందనేది అందరికీ తెలిసిపోయింది. పాకిస్థాన్ సైన్యం అన్ని రకాలుగా సన్నద్ధమైంది. అయినా ఎంచుకున్న ప్రదేశాల్లో భారత సైన్యం విజయవంతంగా దాడులు నిర్వహించింది. వంద శాతం లక్ష్యాన్ని సాధించింది. సాధారణంగా క్షిపణులు, శతఘ్నులు ప్రయోగించినప్పుడు కొన్నిసార్లు లక్ష్యానికి కాస్త అటూఇటూ తాకుతాయి. ప్రస్తుత దాడుల్లో నిర్దేశించిన లక్ష్యాన్ని భారత వాయుసేన నూరు శాతం సాధించింది. పొరుగు దేశంలో ఎక్కడైనా, దేన్నైనా మనం ధ్వంసం చేయగలమని.. ఇందుకు అణ్వస్త్రాలు అవసరం లేదని, సంప్రదాయ ఆయుధాలతోనే చేయగలమని రుజువు చేశాం. ఇది పొరుగు దేశానికి గుణపాఠం లాంటిది. మన దాడులను అడ్డుకోలేకపోయారు. మరుసటి రోజు పాకిస్థాన్ నిర్వహించిన డ్రోన్ దాడులు, శతఘ్ని ప్రయోగాలను మన ఉపరితల రక్షణ వ్యవస్థ సమర్థంగా అడ్డుకుంది. తద్వారా మన దేశం సత్తా ప్రపంచానికి తెలిసింది.



ప్రమాదంలో ధ్వంసమైన కార్లు

పెళ్లయిన పది రోజుల్లోనే విషాదం

రోడ్డు ప్రమాదంలో వరుడు దుర్మరణం.. వధువు పరిస్థితి విషమం



ధీరజ్



నవీన్

విజయవాడ (హనుమాన్ జంక్షన్), న్యూస్‌టుడే: ఆ ఇంట్లో పది రోజుల క్రితమే పెళ్లి బాజాలు మోగాయి. వివాహ క్రతువు నిర్విఘ్నంగా జరగడంతో కుటుంబసభ్యులు బెజవాడ కనకదుర్గ సన్నిధికి కారులో బయలుదేరారు. అంతలోనే రోడ్డు ప్రమాద రూపంలో ఎదురొచ్చిన మృత్యువు ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో వరుడు, అతని చెల్లెలి భర్త మృతి చెందారు. వధువు పరిస్థితి విషమంగా ఉంది. మరో ఏడుగురికి గాయాలయ్యాయి. కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్‌లోని ఓ చిట్‌ఫండ్ సంస్థలో పని చేస్తున్న మూడెడ్ల వెంకట్రావు కుమారుడు ధీరజ్ (37)కు గత నెల 30న కాకినాడ జిల్లా తునికి చెందిన రమారూపతో వివాహమైంది. ఈ నెల 4న హనుమాన్ జంక్షన్‌లో రిసెప్షన్ నిర్వహించారు. శనివారం సాయంత్రం నూతన దంపతులు, వరుడి పెద్ద సోదరి అలేఖ్య, ఆమె పిల్లలు హంస్విక, తనుష్, చిన్న సోదరి లక్ష్మీప్రవళిక, ఆమె భర్త చీరా నవీన్ (38), కుమార్తె జాహ్నవిక గాయత్రి కలిసి విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి బయలుదేరారు. వీరి కారు బాపులపాడు మండలం వీరవల్లి ఆర్పీహెచ్ కాలనీ దాటుతుండగా.. విజయవాడ వైపు నుంచి వస్తున్న మరో కారు అదుపుతప్పి డివైడర్ పైనుంచి వచ్చి ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు ధీరజ్ కుటుంబం ప్రయాణిస్తున్న కారు ముందుభాగం పూర్తిగా ధ్వంసమైంది. ధీరజ్, నవీన్ కొన ఊపిరితో ఉండగా స్థానికులు 108 అంబులెన్సులో ఆసుపత్రికి తరలించారు. అక్కడికి వెళ్లేసరికే వారిద్దరూ ప్రాణాలు కోల్పోయారు. వధువు రమారూప పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. అలేఖ్య, లక్ష్మీప్రవళిక, వారి ముగ్గురు పిల్లలు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ధీరజ్ సీఏ పూర్తి చేసి హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తుండగా, నవీన్ ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో బ్యాంకు మేనేజరుగా పని చేస్తున్నారు. అతి వేగంతో వచ్చి ప్రమాదానికి కారణమైన మరో కారులో విజయవాడకు చెందిన ఫొటోగ్రాఫర్ కోసూరి శ్రీనివాసరావు, అతని సహాయకుడు కానూరుకు చెందిన శ్రీను ఉన్నారు. ఓ వేడుక చిత్రీకరణ కోసం వీరు వెళ్తున్నారు. శ్రీనివాసరావు తీవ్రంగా గాయపడగా, శ్రీనుకు స్వల్ప గాయాలయ్యాయి. వీరవల్లి పోలీసులు సహాయచర్యలు పర్యవేక్షించారు.

పీ-4తో ఒరిగేదేం లేదు: రాఘవులు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు పీ-4 పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు విమర్శించారు. శనివారం తిరుపతిలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పుకొని కార్పొరేట్ సామాజిక బాధ్యత పేరుతో ఆయా కంపెనీలు జేబులోంచే డబ్బులను కొన్ని కుటుంబాలకు ఖర్చుచేయడంతో పేదరికం పోతుందనుకోవడం భ్రమేనన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యుత్తు కొనుగోలు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు కంపెనీలతో చేసుకుంటున్న దీర్ఘకాలిక ఒప్పందం ప్రజలపై తీవ్రమైన భారం మోపేలా ఉన్నాయన్నారు. ఈ ఒప్పందాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

తల్లీకుమార్తెల ప్రాణాలు తీసిన కూలర్!



చవాన్ శాంతాబాయి



చవాన్ శ్రీవాణి

జుక్కల్, న్యూస్‌టుడే: వేసవిలో ఉపశమనమిచ్చే కూలర్ ఇద్దరి ప్రాణాలను హరించింది. దానివల్ల సంభవించిన విద్యుదాఘాతంతో తల్లి, కుమార్తె దుర్మరణం పాలైన ఘటన తెలంగాణలోని కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం గుల్లా తండాలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. జుక్కల్ ఎస్సై భువనేశ్వర్‌రావు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుల్లా తండాకు చెందిన ప్రహ్లాద్ భార్య శాంతాబాయి, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె హైదరాబాద్‌లో చదువుకుంటున్నారు. ప్రహ్లాద్ శుక్రవారం రాత్రి హైదరాబాద్ వెళ్లారు. భార్య శాంతాబాయి (36), చిన్న కుమార్తె శ్రీవాణి (12), కుమారుడు (16) ఇంట్లో నిద్రించారు. ఈ సమయంలో ముందుగా శ్రీవాణి కాలు కూలర్‌ను తాకడంతో విద్యుదాఘాతానికి గురయ్యింది. షాక్ తీవ్రతతో ఆమె కాలి వేళ్లు కాలిపోయాయి. పక్కనే ఉన్న తల్లి కుమార్తెను తాకడంతో ఆమె కూడా విద్యుదాఘాతానికి గురయ్యారు. కొంచెం దూరంగా నిద్రపోయిన కుమారుడు ఉదయం నిద్ర లేచి చూసేసరికి తల్లి, చెల్లి ఇద్దరూ విగతజీవులుగా పడి ఉన్నారు. వెంటనే అతడు విషయాన్ని స్థానికులకు తెలిపాడు. వారు పోలీసులకు సమాచారం అందించారు.. బిచ్కుంద సీఐ నరేశ్ ఘటనా స్థలిని పరిశీలించి కేసు దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం మద్నూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విద్యుదాఘాతానికి కారణమైన కూలర్‌ ఇనుముది, స్థానిక తయారీ కావడంతోనే షాక్ తీవ్రత ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు. కొన్ని రోజులుగా తండాలోని ఇళ్లలో షాక్ ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, ఇప్పుడు ఏకంగా రెండు ప్రాణాలే పోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్తు శాఖ ఏఈ మోహన్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

పని చేస్తూ నేర్చుకోండి



మీ పనికి సంబంధించి అనుభవజ్ఞులు రాసిన పుస్తకాలు చదవడం, వీడియోలు చూడటం మంచిదే. అయితే చాలా మంది పుస్తకాలు, వీడియోలకే సమయం వెచ్చిస్తూ పని మొదలుపెట్టడానికి మాత్రం భయపడుతుంటారు. ఏ పని నైనా పూర్తి స్థాయిలో నేర్చుకోవాలనుకొంటే ఆ పనిని మొదలుపెట్టిన తర్వాతే. పనిలో వినూత్న ప్రయోగాలు చేయడం, ఆ క్రమంలో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించినప్పుడే మీకు దానిపై సాధికారత లభిస్తుంది. అందుకే పని చేస్తూ నేర్చుకోండి.

– టిమ్, ప్రాపర్టీ ఎక్స్‌పర్ట్

భూదస్త్రం.. స్వాహాస్త్రం!

- ప్రభుత్వ భూములను కట్టబెట్టేందుకు రాష్ట్రస్థాయి అధికారి పావులు
- నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు
- అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ విశాఖ జిల్లా అధికారుల నివేదిక



ఈనాడు, విశాఖపట్నం, పవన్, న్యూస్‌టుడే: విశాఖ జిల్లాలో విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ఓ రాష్ట్రస్థాయి అధికారి రచించిన వ్యూహాలు విస్తుగొలుపుతున్నాయి. అందుకు ఆయనే అనుమతులిచ్చారు. కొన్ని రోజుల క్రితం దస్త్రాలు నడిపిన గుమాస్తా ఆయా భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి, ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని పేర్కొన్న సదరు దస్త్రాలకు ఆమోదం తెలిపిన ఆ అధికారి ఇటీవలే మరో శాఖకు బదిలీ అయ్యారు. అనంతరం ఆయన హయాంలో వెలువరించిన ఉత్తర్వులపై జిల్లాల్లో ఆరా తీయమని ప్రభుత్వ వర్గాలు చెప్పడంతో ఈ విషయం బయటపడింది. ఆయన జారీ చేసిన ఉత్తర్వులపై విశాఖ జిల్లా అధికారులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ నివేదిక ఇచ్చారు. దీనిపై మరింత లోతుగా పరిశీలన చేయాలని ప్రభుత్వ వర్గాలు సూచించాయి.

వివాదంలో ఉన్నవి.. గెడ్డ భూములు సైతం

✦ విశాఖ జిల్లాలోని విశాఖ గ్రామీణం, భీమిలి, ఆనందపురం, గాజువాక, పెందుర్తి మండలాల పరిధి 12 సర్వే నంబర్లలో సుమారు 65 నుంచి 70 ఎకరాల భూములున్నాయి. ఇవి ప్రభుత్వానివేనని గతంలోనే అధికారులు నివేదిక ఇచ్చారు. అవేమీ పట్టించుకోకుండా వాటిని నిషేధిత జాబితా (22ఏ) నుంచి తొలగిస్తూ సదరు అధికారి ఉత్తర్వులిచ్చారు. మధురవాడ, కొమ్మాదిలో సర్వే సంఖ్యలు 370/1, 352/3, 367/1, 150/2, 114/1లోని సుమారు 20 ఎకరాలను 22ఏ నుంచి మినహాయించారు. 367/1లోని భూముల వివరాలను గతంలో కలెక్టరేట్ ఎఫ్ సెక్షన్‌లో ట్యాంపరింగ్ చేశారనే అభియోగాలున్నాయి. వాటిపై ప్రస్తుతం విచారణ జరుగుతున్నా, పట్టించుకోకుండా అనుమతించారు. మధురవాడలోని గెడ్డ పోరంబోకు స్థలాన్ని సైతం నిషేధిత జాబితా నుంచి తప్పించారు.

✦ నేరెళ్లవలస, తలారివానిపాలెం (సర్వే సంఖ్య 35/4), శనివాడ (సర్వే సంఖ్య 92), ముడసర్లోవ (సర్వే సంఖ్య 31/2), తర్లువాడ (సర్వే సంఖ్య 3/3), ఎస్‌ఆర్‌పురం (సర్వే సంఖ్య 99), వడ్లపూడి (సర్వే సంఖ్య 22/1)లోని భూములకు మినహాయింపు ఉత్తర్వులు వెలువడ్డాయి.

అధికారులపై ఒత్తిళ్లు

భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని ఇచ్చిన ఉత్తర్వులను జిల్లా యంత్రాంగం అమలు చేయలేదు. క్షేత్రస్థాయి పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని, తమకు ఈ విషయంలో ఏమీ చేయలేమని.. తదుపరి ఆదేశాలివ్వాలని సీసీఎల్ఏకు కలెక్టర్ నివేదిక పంపినట్లు సమాచారం. మరోవైపు గతంలో ఇచ్చిన ఉత్తర్వుల ఆధారంగా నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించాలని ప్రైవేటు వ్యక్తులు జిల్లా అధికారులపై వివిధ మార్గాల్లో ఒత్తిడి తెస్తున్నారు. ఈ విషయంలో కొందరు ప్రజాప్రతినిధులను సైతం సంప్రదించినట్లు తెలిసింది. ప్రస్తుతం నిషి యంత్రాంగం అడ్డుకట్ట వేసినప్పటికీ.. రూ.కోట్లు విలువచేసే ఆ భూములను ఎలాగైనా కొట్టేసేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు.

కరోనా మహమ్మారికి రాష్ట్రంలో లక్ష మందికిపైగా బలి!

- 2021లో 1.01 లక్షల మరణాలు అధికంగా నమోదు
- మృతుల సంఖ్యపై నాటి జగన్ ప్రభుత్వం అడ్డగోలుగా బుకాయింపు
- ఇప్పుడు సీఆర్ఎస్ నివేదికలో బట్టబయలు

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో కరోనా విలయతాండవం చేసిన సమయంలో అప్పటి వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల భారీ ఎత్తున మరణాలు సంభవించాయి. అప్పటి ముఖ్యమంత్రి జగన్ కొవిడ్ మొదట్లో నుంచీ తేలిగ్గా తీసుకున్నారు. పారాసిటమాల్, బ్లీచింగ్‌తో కరోనా వైరస్‌ను అంతం చేయవచ్చని చెప్పిన ఆయన... తీరా మహమ్మారి విజృంభించేసరికి తగిన నివారణ చర్యలు చేపట్టలేక, ఆసుపత్రుల్లో వసతులు కల్పించలేక చేతులెత్తేశారు. అప్పట్లో రాష్ట్రంలో భారీగా సంభవించిన మరణాల్ని... జగన్ ప్రభుత్వం తక్కువ చేసి చూపించింది. తన వైఫల్యాల్ని కప్పిపుచ్చుకోవాలని చూసింది. కొవిడ్ మరణాలపై పత్రికల్లోను, ప్రసార మాధ్యమాల్లోను వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని తప్పుడు ప్రచారం చేసింది. కానీ అప్పట్లో రాష్ట్రంలో కొవిడ్ ఎంత ప్రళయం సృష్టించిందో, ఎంత మంది ప్రాణాల్ని హరించిందో... కేంద్ర ప్రభుత్వం 2021 సంవత్సరానికి సంబంధించి ఈ నెల 5న విడుదల చేసిన 'సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సీఆర్ఎస్)' నివేదిక బయటపెట్టింది. కరోనా ఉద్ధృతంగా ఉన్న 2020, 2021 సంవత్సరాల్లో రాష్ట్రంలో మరణాలు అసాధారణ రీతిలో పెరిగాయి. 2020తో పోలిస్తే 2021లో రాష్ట్రంలో మరణాలు ఏకంగా 1,01,102 పెరిగాయి. 2019తో పోలిస్తే 2020లో 53,526 మరణాలు అధికంగా నమోదయ్యాయి. కరోనా సమయంలో ప్రజల ప్రాణాలను రక్షణ కల్పించడంలో వైకాపా ప్రభుత్వ వైఫల్యానికి ఈ లెక్కలే అద్దం పడుతున్నాయి.

2021లో పెరిగిన జననాలు..

కొవిడ్ ఉద్ధృతంగా ఉన్న 2021లో జననాల సంఖ్య పెరగడం ఆసక్తికర పరిణామం. 2017 నుంచి 2020 వరకు ప్రతి సంవత్సరం రాష్ట్రంలో జననాల రేటు తగ్గుతూ వచ్చింది. 2017లో 8,18,165 మంది జన్మిస్తే, 2020 నాటికి ఆ సంఖ్య 7,14,017కి తగ్గింది. 2019తో పోలిస్తే 2020లో జననాలు ఏకంగా 40,922 తగ్గాయి. కానీ 2020తో పోలిస్తే 2021లో జననాలు 23,172 పెరిగాయి.

2021లో రాష్ట్రంలో నమోదైన మరణాలు ఉమ్మడి జిల్లాలవారీగా..

జిల్లా	మృతుల సంఖ్య
అనంతపురం	40,407
చిత్తూరు	50,464
కడప	27,449
తూర్పుగోదావరి	67,406
గుంటూరు	63,872
కృష్ణా	56,317
కర్నూలు	38,822
నెల్లూరు	32,346
ప్రకాశం	33,350
శ్రీకాకుళం	28,034
విశాఖపట్నం	50,042
విజయనగరం	23,657
పశ్చిమగోదావరి	43,936

ఆదర్శ ప్రాథమిక బడుల హెచ్‌ఎంలుగా సబ్జెక్టు టీచర్లు

- హేతుబద్ధీకరణలో మిగిలిన 4,690 మందికి అవకాశం
- రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల సంఖ్య 40,920 నుంచి 41,478 పెంపు
- ప్రాథమిక బడులుగా మారిపోయిన 686 యూపీ పాఠశాలలు
- 779 యూపీ నుంచి హైస్కూళ్లుగా ఉన్నతి
- పూర్తయిన హేతుబద్ధీకరణ

ఈనాడు, అమరావతి: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల హేతుబద్ధీకరణతో మిగులుగా తేలిన 4 వేలకు పైగా సబ్జెక్టు టీచర్లను ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులుగా నియమించాలని విద్యాశాఖ ప్రాథమికంగా నిర్ణయించింది. పాఠశాలల్లో పోస్టుల హేతుబద్ధీకరణ, తొమ్మిది రకాల పాఠశాలల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించింది. గతంలో వైకాపా ప్రభుత్వం తెచ్చిన జీఓ-117కు ప్రత్యామ్నాయంగా ఈ విధానాన్ని తీసుకొచ్చారు. ఈ ప్రతిపాదనలు త్వరలో జరగనున్న మంత్రివర్గ సమావేశం ముందుకు రానున్నాయి. మంత్రివర్గం ఆమోదం అనంతరం హేతుబద్ధీకరణ, బదిలీలకు విడివిడిగా ప్రభుత్వం జీఓలు జారీ చేస్తుంది. అనంతరం బదిలీలకు పాఠశాల విద్యాశాఖ షెడ్యూల్ విడుదల చేస్తుంది. వచ్చే విద్యా సంవత్సరంలో ఉన్నత, ప్రాథమికోన్నతతో కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 9,620 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు కానున్నాయి. వీటన్నింటికీ ప్రధానోపాధ్యాయ పోస్టులు ఇవ్వనున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఇప్పటికే 3,532 మంది ప్రధానోపాధ్యాయులు పని చేస్తున్నారు. ఇంకో 6,088 హెచ్‌ఎం పోస్టులు అవసరం కానున్నాయి. వీటిలో 4,690 పోస్టులను సబ్జెక్టు టీచర్ల (స్కూల్ అసిస్టెంట్ల)తోను, మిగతా 1,398 పోస్టులను సెకండరీ గ్రేడ్ టీచర్లకు పదోన్నతులతోనూ భర్తీ చేస్తారు.

ప్రాథమికోన్నతలోనూ సబ్జెక్టు టీచర్లు

రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, మండల పరిషత్తు, ప్రభుత్వ, పురపాలిక పాఠశాలలు 40,920 ఉండగా.. ఇప్పుడు 41,478కి పెరిగాయి. ఉన్నత, ప్రాథమికోన్నత బడుల్లోనూ ఆదర్శ పాఠశాలలను ప్రత్యేకంగా చూపడంతో ఈ సంఖ్య పెరిగింది. ప్రాథమికోన్నత పాఠశాలల్లోనూ 6, 7, 8 తరగతులకు సబ్జెక్టు టీచర్లను ఇస్తారు. 10 మందిలోపు విద్యార్థులుంటే ఒక్కరు, 30 మంది వరకు ఇద్దరు, 140 వరకు నలుగుర్ని కేటాయిస్తారు.

✦ రాష్ట్రవ్యాప్తంగా 3,158 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉండగా.. వీటిలో 779 బడులను హైస్కూళ్లుగా ఉన్నతీకరించారు. 686 పాఠశాలను ప్రాథమిక బడులుగా మార్చారు. కొన్నేళ్లుగా 390 పాఠశాలల్లో 6,7,8 తరగతుల్లో విద్యార్థులు లేకపోవడంతో ఇవి ప్రాథమిక బడులుగా మారిపోయాయి. 1,303 యూపీ బడులు యథావిధిగా కొనసాగుతాయి.

✦ ప్రాథమికోన్నత పాఠశాలలను ప్రాథమిక బడులుగా మార్చిన చోట 6,7,8 తరగతులు చదివే పిల్లల్ని సమీపంలోని ఉన్నత పాఠశాలలకు మ్యాపింగ్ చేశారు.

✦ హైస్కూళ్లలో 1-10 తరగతులు ఉండే బడుల సంఖ్య 1,661కి పెరిగింది. గతంలో ఇవి 126 ఉండగా.. ఇప్పుడు 1,535 పెరిగాయి. ఇక్కడ ప్రాథమిక బడుల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగానే టీచర్లను కేటాయిస్తారు.

బేసిక్ బడులే అధికం


ప్రాథమిక పాఠశాలలను బేసిక్, ఆదర్శ పాఠశాలలుగా ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థుల సంఖ్య 45లోపు ఉండే వాటిని బేసిక్ బడులుగా పిలుస్తారు. రాష్ట్రంలో ఇవే అత్యధికంగా (20,025) ఏర్పాటు కానున్నాయి. వీటిలో విద్యా హక్కు చట్టం ప్రకారం టీచర్లను కేటాయిస్తారు.

✦ రాష్ట్రంలో 1-5 తరగతులు మాత్రమే ఉండే ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు 7,953 ఏర్పాటు కానున్నాయి. వీటిలో 60 మందిలోపు విద్యార్థులున్నచోట మూడు టీచర్ పోస్టులు, ఒక హెచ్‌ఎం పోస్టు ఇస్తారు. 60పైన పిల్లలుంటే నాలుగు టీచర్, ఒక హెచ్‌ఎం పోస్టు ఇస్తారు.

✦ పూర్వ ప్రాథమిక విద్య-1, 2, ఒకటి, రెండు తరగతులు కలిపి ఉండే ఫౌండేషనల్ బడులు 5,058 ఏర్పాటవుతాయి. ఉన్నత పాఠశాలలు 6,255 ఉంటాయి. పూర్వ ప్రాథమిక విద్య-1,2 (ఎల్‌కేజీ, యూకేజీ) ఉండే శాటిలైట్ బడులు (అంగన్‌వాడీలు) 439 ఏర్పాటు కానున్నాయి. వీటిని ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణంలోనే ఏర్పాటు చేస్తారు.

'అనంత'లో బత్తాయి రైతులకు కష్టాలు

- ఎగుమతికి ఆటంకం
- పడిపోయిన విక్రయాలు



అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో బత్తాయిల కుప్పలు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ప్రభావం రాష్ట్రంలోని చీనీ కాయల (బత్తాయిల) మార్కెట్లపై పడింది. ఉమ్మడి అనంతపురం వ్యవసాయ మార్కెట్‌లో చీనీ కాయల విక్రయాలు పూర్తిగా పడిపోయాయి. ఫలితంగా పంట ఉత్పత్తులను అమ్ముకునేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడి నుంచి దిల్లీ మార్కెట్‌కు సీజన్‌లో నిత్యం 2,500 టన్నుల మేర సరకు వెళ్తుంటుంది. అక్కడి నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాలకు అది రవాణా అవుతుంది. అయితే సరిహద్దు రాష్ట్రాల హైఅలర్ట్ నేపథ్యంలో జమ్మూ-కశ్మీర్, అరుణాచల్‌ప్రదేశ్, పంజాబ్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో మార్కెట్లు పనిచేయడం లేదని, చీనీ కాయలను వ్యాపారులు ఎవరూ తీసుకురావద్దని దిల్లీ మార్కెట్ నుంచి అనంతపురం వ్యాపారులకు సమాచారం అందింది. దాంతో వారు ఇక్కడ కొనుగోళ్లు ఆపేశారు. ఫలితంగా ఇక్కడి మార్కెట్ యార్డులో విక్రయాలు తగ్గిపోయాయి. సరాసరి రోజుకు 1,000 టన్నుల విక్రయాలు జరిగే మార్కెట్‌లో శనివారం 227 టన్నులే జరిగాయి. అయితే తాజాగా రెండు దేశాలు కాల్పుల విరమణ ప్రకటించినా.. దిల్లీ వ్యాపారులు మునుపటిలా పంట కొనుగోలు చేసేందుకు కొంత సమయం పట్టే అవకాశముందని, అప్పటి దాకా ఉత్పత్తుల విక్రయాలకు కష్టాలు తప్పవేమోనని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అకాడమీ అవసరం

బొప్పరాజు వెంకటేశ్వర్లు

అనంతపురం(జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే: ప్రభుత్వం జారీ చేసే ఉత్తర్వులు, ఆదేశాలు, మార్గదర్శకాలు.. వంటి వాటిపై ఉద్యోగులకు కనీస అవగాహన ఉండాలంటే తగిన శిక్షణ అందించాల్సిన అవసరం ఉందని ఏపీ ప్రభుత్వ రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అభిప్రాయపడ్డారు. ఇందుకు పోలీసు అకాడమీ తరహాలో రెవెన్యూ అకాడమీ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతపురంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట రాజేశ్‌తో కలిసి శనివారం మాట్లాడారు. 'రెవెన్యూశాఖ అంటేనే అనేక చిక్కుముడులు, వివాదాలు, సమస్యలు ఉంటాయి. అందుకే శిక్షణ ఇవ్వాల్సి ఉంది' అని బొప్పరాజు పేర్కొన్నారు.

టమాటా రైతు దిగాలు..

- ధరలేక కూలీల ఖర్చులూ రాని దయనీయ పరిస్థితి



పుంగనూరు వద్ద టమాటాలను కోయకుండా వదిలేసిన రైతు

పుంగనూరు, పెద్దపంజాణి, న్యూస్‌టుడే: టమాటా రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయి. మూడు నెలలుగా ధరలు లేకపోవడం, 15 కిలోల పెట్టె రూ.50 నుంచి రూ.75 మాత్రమే పలకడంతో దిగాలు చెందుతున్నారు. పెట్టుబడుల్లో సగం కూడా దక్కని దయనీయ పరిస్థితి. చిత్తూరు జిల్లాలోని పుంగనూరు, పలమనేరు, కుప్పం, పూతలపట్టు, చిత్తూరు నియోజకవర్గాల్లో అధిక విస్తీర్ణంలో టమాటా సాగవుతోంది. గతేడాది తెగుళ్లు, వైరస్ ప్రభావంతో దిగుబడులు తగ్గాయి. ఈ సారైనా గిట్టుబాటు ధర లభిస్తే గత నష్టాన్ని పూడ్చుకోవచ్చని భావించి సాగుచేసిన రైతన్నలు మరింత అప్పుల్లో కూరుకుపోతున్నారు. ప్రస్తుతం కూలీల ఖర్చులు కూడా రాకపోవడంతో కొందరు రైతులు కాయలు కోయకుండా పొలాల్లోనే వదిలేస్తున్నారు.

✦ ఎకరా టమాటా సాగుకు రూ.2.5 లక్షల పెట్టుబడి అవసరం. ప్రస్తుతం దిగుబడి ఎకరాకు 2,500 బాక్సులు ఉంది. బాక్సు ధర రూ.70 ఉన్నా.. రూ.1.75 లక్షలు మాత్రమే వస్తోంది. ఇందులో రవాణా ఖర్చులు పోను రైతుకు వచ్చేది రూ.1.30 లక్షలే. ఆ లెక్కన ఎకరాకు రూ.1.20 లక్షలు నష్టపోతున్నారు. టమాటాను కిలో రూ.15 చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

EENADU Vol: 51, Issue: 271 Printed and Published by M Nageswara Rao on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Pvt Ltd. Printed and Published at Ushodaya Publications, Eenadu Press, Survey No. 239/3, 240/3B & 240/4, Gudavalli Village, Vijayawada Rural Mandal, NTR District - 521 104, Andhra Pradesh. Editor: M Nageswara Rao. Phones: 0866-2494900, 2862111. Regd. No. VJ/013/2024-26. RNI No.32238/1978. Air Surcharge Extra. Mumbai, Kolkata, Goa. Re. 1.00, Portblair Rs. 10.00. Founder Ramoji Rao

(c) eenadu






జమ్మూ-కశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో పాక్ దాడుల కారణంగా ధ్వంసమైన ఇల్లు ✦ రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో మైదానంలో పడిన ఆయుధ శకలాన్ని మొబైల్‌లో బంధిస్తున్న భద్రతా సిబ్బంది ✦ పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో భారత సైన్యం ధ్వంసం చేయడంతో నేలపై పడిన పాకిస్థాన్ డ్రోన్ శకలాలు ✦ పంజాబ్‌లోని గురుదాస్‌పుర్‌లో భారీ పేలుడు సంభవించడంతో ఏర్పడిన గొయ్యి

మధ్యవర్తిత్వం కొత్తేంకాదు...

భారత్, పాకిస్థాన్ మధ్య గతంలోనూ పలు ప్రయత్నాలు

భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు విదేశీ మధ్యవర్తిత్వం తొలిసారేం కాదు. గతంలో చాలా సందర్భాల్లోనూ తృతీయ పక్షాలు మధ్యవర్తిత్వం వహించి సంధి కుదిరేలా చేశాయి.



1966లో సోవియట్ యూనియన్...

భారత్-పాక్‌ల మధ్య 1965లో యుద్ధం జరిగింది. అప్పటి సోవియట్ యూనియన్ మధ్యవర్తిత్వంతో (ప్రస్తుత ఉజ్బెకిస్థాన్‌లోని) తాష్కెంట్‌లో శాంతి ఒప్పందం కుదిరింది. సోవియట్ ప్రధాని అలెక్సీ కొసిగిన్ సమక్షంలో భారత ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి, పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌లు 1966 జనవరి 10న ఒప్పందంపై సంతకాలు చేశారు.

1986-87లో... అగ్రరాజ్యాలు రెండూ

ఆపరేషన్ బ్రాస్ ట్రాక్స్ పేరిట... 1986-87లో భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు తలెత్తాయి. పరిస్థితి చేదాటి యుద్ధం దిశగా వెళుతుండటంతో... అగ్రరాజ్యాలు రెండూ (అమెరికా, సోవియట్ యూనియన్) జోక్యం చేసుకొని భారత్, పాక్‌లను సముదాయించాయి. ఉద్రిక్తతలను తగ్గించాయి.

1990లో బుష్ జోక్యంతో...

కశ్మీర్, పంజాబ్‌ల్లో ఉగ్రవాద కార్యకలాపాలు పెరగటంతో... 1990లో భారత్ తన సైన్యాన్ని సరిహద్దుల్లో భారీగా మోహరించింది. దీంతో... పాకిస్థాన్ కూడా జర్బ్-ఎ-మోమిన్ పేరిట సైన్యాన్ని కదిలించింది. ఏ క్షణమైనా యుద్ధభేరి మోగుతుందని... అణ్వస్త్రాల వినియోగం జరుగుతుందని ఆందోళనలు తలెత్తాయి. దీంతో అమెరికా అప్పటి అధ్యక్షుడు బుష్ తమ జాతీయ భద్రత ఉపాధ్యక్షుడు రాబర్ట్ గేట్స్‌ను హుటాహుటిన పంపించారు. ఆయన రెండు దేశాల నేతలతో మాట్లాడి పరిస్థితిని చల్లబడేలా చేశారు.

పార్లమెంటుపై దాడి...

2001లో భారత పార్లమెంటుపై ఉగ్రవాదుల దాడి, 2008లో 26/11 ముంబై దాడులు, 2019లో బాలాకోట్‌పై వైమానిక దాడుల తర్వాత కూడా పాక్‌తో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఈ సందర్భాలన్నింటిలోనూ అమెరికాతో పాటు వివిధ దేశాలు రంగ ప్రవేశం చేసి... దౌత్య చర్చల ద్వారా పరిస్థితులు సమరానికి దారితీయకుండా సర్దిపుచ్చాయి.

1999 కార్గిల్ యుద్ధం...

పాకిస్థాన్ సైన్యం అత్యుత్సాహంతో రెండు దేశాల మధ్య 1999లో కార్గిల్ చిచ్చు మొదలైంది. భారత్ తీవ్రస్థాయిలో తిప్పికొట్టడంతో ఉక్కిరిబిక్కిరైన పాకిస్థాన్ ప్రధాని నవాజ్‌షరీఫ్ హుటాహుటిన అమెరికా వెళ్లి అప్పటి అధ్యక్షుడు బిల్‌క్లింటన్‌ను కలిశారు. ఆ సమావేశానికి హాజరయ్యేందుకు నాటి భారత ప్రధాని వాజ్‌పేయీ నిరాకరించారు. పాక్ వైదొలగాల్సిందేనని పట్టుబట్టారు. అమెరికా ఒత్తిడి, భారత సైన్యం దూకుడు కారణంగా పాక్ తోకముడిచింది.

- ఈనాడు ప్రత్యేక విభాగం

దేశ రక్షణే ప్రథమమని నిరూపించిన సైనికుడు

• పెళ్లైన మరుసటి రోజే విధి నిర్వహణ కోసం సరిహద్దుకు పయనం!

దిస్పుర్: దేశం కోసం ప్రాణాలర్పించడానికి సైనికులు ఎప్పుడూ ముందుంటారు. విధి నిర్వహణలో కుటుంబ జీవితాన్ని సైతం త్యాగం చేసే దేశ రక్షణ కవచంలా నిలుస్తారు. పెళ్లి చేసుకున్న మరుసటి రోజే సరిహద్దుకు బయలుదేరి దీన్ని మరోసారి నిరూపించాడో సైనికుడు. విధి నిర్వహణకు ప్రాధాన్యమిచ్చి అందరి చేత వాహ్ అనిపించుకుంటున్నాడు! ఎస్ఎస్‌బీ జవాన్‌గా విధులు నిర్వర్తిస్తున్న అస్సాం నగోన్‌కు చెందిన ప్రణబ్ గొగోయ్‌కు పెళ్లి నిశ్చయమవడంతో సెలవులు తీసుకుని ఇంటికి వచ్చాడు. మే 12న వివాహం జరగాల్సి ఉంది. సరిహద్దులో ఉద్రిక్తతల నేపథ్యంలో సైనిక బలగాల సెలవులు రద్దుచేసి వెంటనే రిపోర్ట్ చేయాల్సిందిగా అధికారులు ఆదేశాలు జారీచేశారు. దేశ రక్షణ ముఖ్యమని భావించిన ప్రణబ్ ముహూర్తాలను ముందుకు జరిపి... శుక్రవారం శివాలయంలో నిరాడంబరంగా వివాహం చేసుకొని మరుసటి రోజు సరిహద్దుకు పయనమయ్యాడు.

పాక్‌తో పోరు వేళ బ్లాక్‌అవుట్.. మొబైల్ టార్చి వెలుగులో పెళ్లి

జైపుర్: భారత్, పాక్‌ల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల దృష్ట్యా వైమానిక దాడుల నుంచి ప్రజలను రక్షించడానికి రాజస్థాన్ సరిహద్దు జిల్లాలను గురువారం రాత్రి పూర్తిగా బ్లాక్ అవుట్ చేశారు. అప్పుడే జోధ్‌పుర్‌లోని పావ్టా ప్రాంతంలో ఓ పెళ్లి జరుగుతోంది. సప్తపది ప్రారంభమయ్యే సమయానికి లైట్లు ఆరిపోయాయి. దీంతో పెళ్లికి వచ్చిన అతిథులు వెలిగించిన సెల్‌ఫోను లైట్ల వెలుతురులోనే వధువుతో వరుడు ఏడడుగులు నడిచాడు. తర్వాత పురోహితుడు మంత్రాలు చదువుతూ మిగతా వివాహ ఆచారాలను కూడా అదే వెలుతురులో పూర్తి చేశారు. దేశ భద్రత తమకు ముఖ్యమని వరుడి కుటుంబసభ్యులు తెలిపారు.



ఏడుగురు టీచర్లకు ఒక్కడే విద్యార్థి అయినా.. టెన్త్ ఫెయిల్!

ఈటీవీ భారత్: ప్రభుత్వ పాఠశాలల దుర్గతిని చాటుతున్న ఉదంతమిది. ఉత్తరాఖండ్‌లోని నైనీతాల్ జిల్లా భద్రకోట్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతికి ఒకే ఒక్క విద్యార్థి ఉన్నాడు. అతడికి అన్ని సబ్జెక్టులు బోధించడానికి ఏడుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. అయినా ఆ ఒక్కగానొక్క విద్యార్థి ఇటీవలి పరీక్షల్లో ఫెయిలయ్యాడు. ఈ పాఠశాల చాలా మారుమూల ప్రాంతంలో ఉంది. దాదాపు 5 - 7 కిలోమీటర్ల పరిధిలో ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు కేవలం ఏడుగురు విద్యార్థులు చదువుతున్నారు. కొత్త విద్యాసంవత్సరంలో పదో తరగతికి ముగ్గురు విద్యార్థులు ఉన్నారు. ఫెయిలైన విద్యార్థి కూడా వీరికి జత కలిసి మళ్లీ చదువుతున్నాడు. సమీప గ్రామాల నుంచి అయిదో తరగతి పాసైన పిల్లలను పాఠశాలకు తీసుకురావాలని, విద్యాప్రమాణాలు పెంచాలని భద్రకోట్ ఉపాధ్యాయులకు కఠినమైన హెచ్చరికలు జారీ చేశామని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

భారత్‌పై దాడికి


ఆత్మాహుతి డ్రోన్లు, సాయుధ యూఏవీలు!

• పాక్ ప్రయోగించిన అస్త్రాలివే..

దిల్లీ: భారత్‌పై దాడి కోసం.. ఆత్మాహుతి డ్రోన్లు, మానవరహిత విమానాల (యూఏవీ)ను పాకిస్థాన్ ఉపయోగించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. అయితే వీటిని భారత బలగాలు సమర్థంగా తిప్పికొట్టినట్లు వివరించాయి. భారత గగనతలంలోకి ప్రవేశించడానికి పాక్ డ్రోన్ల సమూహాన్ని ప్రయోగించినట్లు పేర్కొన్నాయి. మన రక్షణ వ్యవస్థల సామర్థ్యాన్ని పరీక్షించడం, నిఘా సమాచారాన్ని సేకరించడం దీని ఉద్దేశమని వివరించాయి. ఈ డ్రోన్ల శకలాలపై ఫోరెన్సిక్ పరిశీలన జరుగుతుందని తెలిపాయి. తుర్కియే నుంచి కొనుగోలు చేసిన అసిస్‌గార్డ్ సోంగర్ డ్రోన్లుగా ప్రాథమిక వివరాలను బట్టి స్పష్టమవుతోందని వైమానిక దళ ప్రతినిధి వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ తెలిపారు. దీన్ని రాత్రి, పగలు వాడొచ్చు. చిత్రీకరించిన వీడియో దృశ్యాలను ఎప్పటికప్పుడు పంపగలదు. 5 కిలోమీటర్ల పరిధి వరకూ ఇది పనిచేస్తుంది. బైకర్ వైఐహెచ్ఏ డ్రోన్లనూ పంజాబ్‌లోని అమృత్‌సర్ వైపు పాక్ ప్రయోగించింది. అప్రమత్తంగా ఉన్న భారత గగనతల రక్షణ వ్యవస్థ వీటిని కొద్దిసెకన్లలోనే పేల్చివేసినట్లు అధికారులు తెలిపారు. పౌరులకు భారీగా నష్టం కలిగించే రీతిలో డ్రోన్లలో శక్తిమంతమైన పేలుడు పదార్థాలను పాక్ అమర్చినట్లు పేర్కొన్నారు.

పాక్ సైన్యాధికారి తండ్రి లాడెన్ సన్నిహితుడు

దిల్లీ: పాకిస్థాన్ సైన్యాధికారి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌధరి తండ్రి సుల్తాన్ బషీరుద్దీన్ మహమూద్ ఐక్యరాజ్యసమితి ఆంక్షలకు గురైన అణు శాస్త్రవేత్త. ఆయన అల్‌ఖైదాకు అణ్వస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించారని అమెరికా కూడా ఆంక్షలు విధించింది. మహమూద్ అల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్‌ను కలుసుకున్నందుకు 2001లో అరెస్టయ్యారు. అణు సాంకేతికతను బదిలీ చేసే నైపుణ్యం ఆయనకు లేదంటూ అధికారులు తరవాత విడిచిపెట్టారు. అమృత్‌సర్‌లో పుట్టి పాకిస్థాన్‌కు వలస వెళ్లిన మహమూద్ ప్రస్తుతం 85 ఏళ్ల వయసులో ఇస్లామాబాద్‌లో నివసిస్తున్నారు. అమెరికా ఆర్థికశాఖ నిషిద్ధ వ్యక్తుల జాబితాలో ఈయన పేరు ఉంది. పాకిస్థాన్ అణుశక్తి కమిషనులో ఉద్యోగ విరమణ చేసిన మహమూద్ ఇస్లామిక్ దృక్కోణం నుంచి విశ్వం ఎలా అంతమవుతుందో వివరిస్తూ 'మెకానిక్స్ ఆఫ్ డూమ్స్ డే అండ్ లైఫ్ ఆఫ్టర్ డెత్' అనే పుస్తకాన్ని రచించారు. ఇప్పుడు తన కుమారుడైన త్రీస్టార్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ చౌధరి భారత్ - పాక్ తాజా సంఘర్షణ గురించి పాత్రికేయులకు తెలిపే బాధ్యత తీసుకున్నారు.



తండ్రీతనయులు: సుల్తాన్ బషీరుద్దీన్ మహమూద్ (వెనుక), లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌధరి

పాక్ ప్రచారంపై ఫ్యాక్ట్‌చెక్ కొనసాగించిన పీఐబీ

దిల్లీ: పాక్‌లోని గురునానక్ జన్మస్థలి 'నన్‌కానా సాహిబ్' గురుద్వారాపై భారత్ డ్రోన్ దాడి చేసిందన్న ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వం శనివారం తోసిపుచ్చింది. పాకిస్థాన్ చేస్తున్న ఇటువంటి ప్రచారంపై ఫ్యాక్ట్‌చెక్ ప్రక్రియను కొనసాగించిన పీఐబీ (ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో).. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న గురుద్వారా వీడియో భారత్‌లో మతవిద్వేషాన్ని రేపేందుకు ఉద్దేశించినదిగా పేర్కొంది. జమ్మూలోని ఉధంపుర్ వాయు స్థావరాన్ని పాక్ ధ్వంసం చేసిందని 'ఏఐకే' న్యూస్ పేరుతో ప్రచారంలో ఉన్న వీడియో కూడా వాస్తవం కాదని, అక్కడ కార్యకలాపాలు యథేచ్ఛగా సాగుతున్నట్లు తెలిపింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో భారత పైలట్ తన యుద్ధవిమానం నుంచి దూకేశాడని, వాయుసేనకు చెందిన మరో మహిళా పైలట్ పాక్ సైనికులకు చిక్కినట్లు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులను భారత ప్రభుత్వం తోసిపుచ్చింది. పాకిస్థాన్ సైబర్ దాడితో భారత పవర్‌గ్రిడ్ దెబ్బతిందని, ముంబయి - దిల్లీ విమానయాన మార్గాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నారనే వాదనలను కూడా ఖండించింది. భారత సైనికులు రోదిస్తున్నట్లుగా ప్రచారం చేస్తున్న వీడియోతో మన ఆర్మీకి అసలు సంబంధమే లేదని పీఐబీ స్పష్టం చేసింది. ఓ ప్రయివేటు డిఫెన్సు కోచింగు సంస్థ విద్యార్థులు భారత సైన్యంలోకి ఎంపికయిన సందర్భంగా భావోద్వేగానికి గురైన ఆ వీడియోను ఏప్రిల్ 27న ఇన్‌స్టాలో పెట్టినట్లు తెలిపింది. శుక్రవారం శ్రీనగర్ విమానాశ్రయం చుట్టూ పదిచోట్ల, జైపుర్ విమానాశ్రయం వద్ద పేలుళ్లు జరిగినట్లు విదేశీ మీడియాలోని ఒక వర్గంలో వచ్చిన వార్తలను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. భారత ఆర్మీ పోస్టులను ధ్వంసం చేశామంటూ షేర్ చేసిన వీడియో 2020 నాటిదని పీఐబీ వివరణ ఇచ్చింది. గత మూడు రోజుల్లో పాక్ విష ప్రచారానికి సంబంధించిన 20 వీడియోల అసలు స్వరూపాన్ని పీఐబీ ఫ్యాక్ట్ చెకింగ్ యూనిట్ ఎండగట్టింది.

అప్రమత్తంగా ఉండండి

• సరిహద్దు రాష్ట్రాలతో కేంద్రం

దిల్లీ: పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ జరిగినా అప్రమత్తంగానే ఉండాలని సరిహద్దు రాష్ట్రాలను కేంద్రం సూచించింది. కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ శనివారం రాత్రి... పాక్ ఉల్లంఘనల నేపథ్యంలో సరిహద్దు పంచుకుంటున్న రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో మాట్లాడారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ సమావేశంలో జాగ్రత్తగా ఉండాలని వారికి సూచించారు. సరిహద్దు అవల నుంచి ఏమైనా కాల్పులు, దాడులు జరిగితే వెంటనే పౌర రక్షణ వ్యవస్థలను వినియోగించాలన్నారు.

సోఫియా, వ్యోమికా సింగ్ పేరుతో నకిలీ ఖాతాలు

ఇంటర్నెట్ డెస్క్: పాక్ ఉగ్రమూకలపై నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' వివరాలను వెల్లడించడం ద్వారా ఒక్కసారిగా వార్తల్లోకి వచ్చిన భారత ఆర్మీ కల్నల్ సోఫియా ఖురేషీ, నేవీ వింగ్ కమాండర్, హెలికాప్టర్ పైలట్ వ్యోమికా సింగ్ పేర్లతో సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో నకిలీ ఖాతాలు ప్రత్యక్షమయ్యాయి. వారిద్దరి తాజా చిత్రాలతో ఈ అకౌంట్లు ఎక్స్‌లో దర్శనమిస్తుండడం, వాటికి బ్లూ టిక్ కూడా ఉండడంతో ఈ ఖాతాలు నిజమేననుకుని నమ్మి చాలా మంది ఫాలో అవుతున్నారు. ఈ నేపథ్యంలో పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ స్పందించింది. అవి ఫేక్ అకౌంట్లుగా గుర్తించింది. ఇలాంటి నకిలీ ఖాతాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పౌరులకు సూచిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

భారత క్షిపణి మా భూభాగాన్ని తాకలేదు

• పాకిస్థాన్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టిన అఫ్గానిస్థాన్

ఇస్లామాబాద్: భారత క్షిపణి ఒకటి అఫ్గానిస్థాన్ భూభాగాన్ని తాకిందన్న పాకిస్థాన్ దుష్ప్రచారాన్ని తాలిబన్ ప్రభుత్వ రక్షణ శాఖ తోసిపుచ్చింది. అలాంటి ఘటన ఏదీ తమ భూభాగంపై చోటుచేసుకోలేదని అఫ్గానిస్థాన్ రక్షణ శాఖ అధికార ప్రతినిధి ఇనయతుల్లా ఖవార్జ్మిని ఉటంకిస్తూ హురియత్ రేడియో పేర్కొంది. పాకిస్థాన్ ఆర్మీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌధరి చేసిన ఆరోపణ నిరాధారమని స్పష్టం చేసింది.

హిమాచల్‌ప్రదేశ్‌లో క్షిపణి భాగాల గుర్తింపు



ఉనా, నూర్పుర్: భారత్ పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో హిమాచల్‌ప్రదేశ్ ఉనా జిల్లాలోని ప్రముఖ చింతపూర్ణి ఆలయం సమీపంలోని బెహాద్ గ్రామంలో క్షిపణి భాగాలను పోలి ఉండే అనుమానాస్పద లోహ వస్తువును గుర్తించినట్లు అధికారులు శనివారం తెలిపారు. చింతపూర్ణి ఆలయానికి 10 కి.మీ. దూరంలోని బెహాద్ గ్రామంలో శనివారం తెల్లవారుజామున 1.30 గంటలకు పెద్ద పేలుడు శబ్దం వినిపించిందని అధికారులు తెలిపారు. ఆ సమయంలో ఆ ప్రాంతంలో బ్లాకౌట్ అమలులో ఉంది. ఈ గ్రామం పంజాబ్‌ను ఆనుకొని ఉంటుంది. కాంగ్రా జిల్లా నూర్పుర్‌లోని ఇందౌరా ప్రాంతంలో రెండు చోట్ల డ్రోన్, క్షిపణి అవశేషాలను పోలి ఉండే రెండు అనుమానాస్పద వస్తువులు సైతం గుర్తించినట్లు అధికారులు తెలిపారు.

ఇది రాజకీయాలకు సమయమా?

• భాజపాపై కాంగ్రెస్ విమర్శ

దిల్లీ: ఉగ్ర దాడులపై గతంలో యూపీఏ ప్రభుత్వం నిర్లిప్తంగా వ్యవహరించిందంటూ భాజపా ఆరోపించడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా విమర్శించింది. దేశం సమైక్యంగా ఉందన్న సందేశం ఇవ్వాల్సిన ఈ తరుణంలో రాజకీయాలు చేయడం సరైనదేనా అన్నది కేంద్ర ప్రభుత్వం వివరించాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు శశిథరూర్ అన్నారు. భాజపా సంకుచితమైన విభజన రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. "ఇది రాజకీయాలు చేసే సమయమా? ప్రభుత్వానికి ప్రతిపక్ష మద్దతు అవసరం లేదా?" అని పార్టీ సీనియర్ పవన్‌ఖేడా తన సోషల్ మీడియా పోస్టులో ప్రశ్నించారు.

పాక్ సైన్యానికి ఎదురుదెబ్బ

• 9 మంది సైనికుల మృతి

పెషావర్ (పాకిస్థాన్): అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో పాకిస్థాన్ సైన్యానికి వరుస దెబ్బలు తగులుతున్నాయి. ఉగ్రవాదుల దాడుల్లో భారీగా సైనికులను కోల్పోతోంది. శనివారం ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా రాష్ట్రం దక్షిణ వజీరిస్తాన్ జిల్లాలో ఓ చెక్ పోస్టుపై ఉగ్రవాదులు చేసిన దాడిలో 9 మంది సైనికులు మృతి చెందారు. ఐదుగురు గాయపడ్డారు.

అవామీలీగ్‌పై బంగ్లాదేశ్ నిషేధం

ఢాకా: మాజీ ప్రధాని షేక్ హసీనా పార్టీ అవామీలీగ్‌పై మహమ్మద్ యూనస్ సారథ్యంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం నిషేధం విధించింది. ఉగ్రవాద వ్యతిరేక చట్టం కింద ఈ వేటు వేయటం గమనార్హం. సలహాదారుల మండలి నిర్ణయంగా ప్రభుత్వం దీన్ని అభివర్ణించింది. దేశ భద్రత, సార్వభౌమత్వాన్ని కాపాడటం కోసం అవామీలీగ్, ఆ పార్టీ నేతలపై బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్‌లో సాగుతున్న కేసుల విచారణ పూర్తయ్యే దాకా పార్టీపై నిషేధం కొనసాగుతుందని యూనస్ ప్రభుత్వం తెలిపింది. 1949లో ఏర్పాటైన అవామీలీగ్ పార్టీ ఆనాటి తూర్పు పాకిస్థాన్‌లోని బెంగాలీల స్వయంప్రతిపత్తి కోసం పోరాడి... చివరకు స్వతంత్ర బంగ్లాదేశ్ ఆవిర్భావానికి కారణమైంది.

మద్యం కుంభకోణం నిందితుల కోసం ముమ్మర గాలింపు

ఈనాడు, అమరావతి : మద్యం కుంభకోణంలో నిందితులు సీఎంవో మాజీ కార్యదర్శి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్‌డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీ కోసం సిట్ బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. శనివారం వారి ఆచూకీ కోసం హైదరాబాద్‌లోని వనస్థలిపురం, బంజారాహిల్స్, పంజాగుట్ట ఇతర ప్రాంతాల్లో సోదాలు జరిగాయి. ఇప్పటికే వీరు ముగ్గుర్ని ఆదివారం నాడు విచారణకు హాజరుకావాలంటూ సిట్ నోటీసులు జారీ చేసింది. వారు ఈ ప్రాంతాల్లో ఉన్నారనే సమాచారంతో సోదాలు జరిపారు.

బహ్రెయిన్‌లో పొట్టి శ్రీరాములు 125వ జయంతి

ఈనాడు, అమరావతి: తెలుగు కళాసమితి ఆధ్వర్యంలో బహ్రెయిన్‌లో పొట్టి శ్రీరాములు 125వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రవాసాంధ్రులు నివాళి అర్పించారు. ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేశ్ పాల్గొని తెలుగువారి కోసం అమరజీవి చేసిన త్యాగం మరువలేనిదని కొనియాడారు. సీఎం చంద్రబాబు సూచనతో ఏడాది పొడవునా ఆయన జయంతి వేడుకలను ప్రపంచవ్యాప్తంగా తెలుగువారున్న అన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెలుగు కళాసమితి అధ్యక్షుడు పి.జగదీశ్, స్థానిక తెలుగువారు హాజరయ్యారు.

యూపీ నుంచి అత్యధిక ఎస్సీ, ఎస్టీ ఫిర్యాదులు

• గణాంకాలు వెల్లడించిన అధికారులు

దిల్లీ: షెడ్యూల్డ్ కులాలు(ఎస్సీ), షెడ్యూల్డ్ తెగల(ఎస్టీ)పై అత్యాచార ఘటనల గురించి ఫిర్యాదు చేయడానికి 2021 డిసెంబరులో హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటివరకు ఆరున్నర లక్షలకు పైగా కాల్స్ రాగా వాటిలో సగానికి పైగా కాల్స్ ఒక్క ఉత్తర్ ప్రదేశ్ నుంచే వచ్చాయని అధికారిక గణాంకాలు తెలుపుతున్నాయి. కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ ప్రారంభించిన దీనిని జాతీయ అత్యాచార నిరోధ హెల్ప్‌లైన్ (ఎన్‌హెచ్ఏఏ)గా వ్యవహరిస్తున్నారు. ఎన్‌హెచ్ఏఏ ఇంటర్నెట్ పోర్టల్, మొబైల్ యాప్‌నూ అందుబాటులోకి తెచ్చింది. షెడ్యూల్డ్ కులాలు, తెగలపై అత్యాచారాల నిరోధానికి 1989లో చేసిన చట్టం కింద ఈ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటుచేశారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులు, కులంపరంగా దూషించడం, భూ కబ్జాలు, సామాజిక వెలివేత, అత్యాచారాలు, పోలీసులు చర్యతీసుకోకపోవడం వంటి ఫిర్యాదులను ఈ హెల్ప్ లైన్ ద్వారా నమోదుచేయవచ్చు. యూపీలో వచ్చిన ఫిర్యాదుల్లో 1825 మాత్రమే అధికారికంగా స్వీకరించి 1515 ఫిర్యాదులను పరిష్కరించారు. యూపీ తర్వాతి స్థానాల్లో బిహార్, రాజస్థాన్‌లు ఉన్నాయి. మహారాష్ట్రలో 268 ఫిర్యాదులను రిజిస్టర్ చేసినా ఒక్కటీ పరిష్కారం కాలేదు. హరియాణాలో మాత్రం 392 కాల్స్ రిజిస్టరై అత్యధికంగా 379 పరిష్కారమయ్యాయి.

మహిళా సైన్యాధికారులకు సుప్రీం అండను స్వాగతించిన కాంగ్రెస్

దిల్లీ: షార్ట్ సర్వీస్ కమిషన్ (ఎస్.ఎస్.సి.) పద్ధతి కింద సైన్యంలో చేరిన మహిళా అధికారులకు పర్మనెంట్ కమిషను ఇవ్వకుండా సర్వీసు నుంచి పంపేయకూడదని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించడాన్ని కాంగ్రెస్ పార్టీ శనివారం స్వాగతించింది. ఎస్.ఎస్.సి. కింద పదేళ్ల పరిమిత కాలానికి సైన్యంలో చేరవచ్చు. ఈ కాలావధిని 14 ఏళ్ల వరకు పొడిగించవచ్చు. ఎస్.ఎస్.సి. అధికారులకు పింఛను రాదు. సుప్రీంకోర్టు తీర్పును కాంగ్రెస్ నాయకురాలు, విశ్రాంత వింగ్ కమాండర్ అనుమా ఆచార్య హర్షించారు. కోర్టు తీర్పు సాయుధ బలగాల్లోని మహిళా అధికారులకు కొండంత స్ఫూర్తి, ఉత్సాహాలను ఇస్తుందన్నారు. రెండున్నరేళ్ల క్రితం మహిళలు ఎన్.డి.ఎ. ద్వారా సైన్యంలో ప్రవేశించారనీ, 30 ఏళ్ల తరవాత మహిళా ప్రధాన సైన్యాధికారిని చూడగలమని ఆశిస్తున్నట్లు ఆచార్య తెలిపారు. 69 మంది షార్ట్ సర్వీస్ కమిషన్ మహిళాధికారుల పిటిషనుపై ఆగస్టులో మలి విచారణ జరుగుతుంది. వీరిలో ఒకరి తరఫున వాదించిన మణికా గురుస్వామి 'ఆపరేషన్ సిందూర్' గురించి పాత్రికేయులకు వివరించిన మహిళా సైన్యాధికారి సోఫియా ఖురేషీ కూడా పర్మనెంట్ కమిషను కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారని గుర్తు చేశారు.



విశ్రాంత వింగ్ కమాండర్ అనుమా ఆచార్య

భూవాతావరణంలోకి ప్రవేశించిన సోవియట్ వ్యోమనౌక

కేప్ కెనావెరాల్: శుక్రుడిపై పరిశోధనల కోసం 53 ఏళ్ల కిందట సోవియట్ యూనియన్ ప్రయోగించిన విఫల వ్యోమనౌక 'కాస్మోస్-482' శనివారం భూవాతావరణంలోకి ప్రవేశించింది. అనియంత్రిత పద్ధతిలో ఇది భూ వాతావరణంలోకి ప్రవేశించినట్లు రష్యా రోదసి సంస్థ ఐరోపా సంఘ అంతరిక్ష నిఘా, ట్రాకింగ్ వ్యవస్థ ధ్రువీకరించింది. హిందూ మహాసముద్రప్రాంతానికి ఎగువన ఉన్న ఈ పరిణామం చోటుచేసుకొని ఉండొచ్చని రష్యా అధికారులు తెలిపారు. అయితే నిర్దిష్టంగా ఎక్కడ జరిగిందన్నది వెల్లడికాలేదని మరికొందరు నిపుణులు పేర్కొన్నారు. వాతావరణ రాపిడికి తలెత్తిన ఉష్ణాన్ని దాని శకలాలు అధిగమించాయా అన్నది ఇంకా వెల్లడికాలేదు. ఈ వ్యోమనౌకను శుక్రుడిపై తీవ్రస్థాయి వేడిని తట్టుకొనేలా నిర్మించినందు వల్ల.. ఇందులోని కొన్ని భాగాలు నేల లేదా సముద్రంలో పడొచ్చని నిపుణులు గతంలో తెలిపారు. శుక్రుడిపైకి సోవియట్ యూనియన్ వరుసగా ప్రయోగించిన వ్యోమనౌకల్లో కాస్మోస్-482 ఒకటి. 1972లో దీన్ని నింగిలోకి పంపింది. రాకెట్‌లో లోపం కారణంగా ఇది భూకక్ష్యను దాటివెళ్లలేకపోయింది. నాటి నుంచి భూకక్ష్యలో తిరుగుతోంది. ఈ వ్యోమనౌకలోని చాలా భాగాలు.. దశాబ్దకాలంలోనే భూ గురుత్వాకర్షణ శక్తి తాకిడికి వాతావరణంలోకి పడిపోయాయి. ఇప్పుడు చివరిగా గోళాకారంలోని ల్యాండర్ భాగం వంతు వచ్చింది. దీని చుట్టూ టైటానియం పొర ఉంది. ఈ ల్యాండర్ బరువు 495 కిలోలకుపైనే ఉంటుంది.

టెన్త్‌లో స్టేట్ టాపర్ విద్యార్థినికి బ్లడ్‌క్యాన్సర్



ఈటీవీ భారత్: ఛత్తీస్‌గఢ్‌లో ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో స్టేట్ టాపర్‌గా నిలిచిన ఇషికా బాలా అనే విద్యార్థిని బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతోంది. ప్రాణాంతక వ్యాధితో పోరాడుతున్నా చదువులో ఆమె వెనకడుగు వేయలేదు. ఇషిక చికిత్స కోసం ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె కుటుంబసభ్యులు కోరుతున్నారు. కాంకేర్ జిల్లాకు చెందిన ఇషికా బ్లడ్ క్యాన్సర్‌తో ఒక ఏడాది పాటు చదువుకు దూరమైంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో మళ్లీ చదువు మొదలుపెట్టి ఛత్తీస్‌గఢ్ సెకండరీ బోర్డు పరీక్షల్లో 99.17 శాతం మార్కులు సాధించి స్టేట్ టాపర్‌గా నిలిచింది. ఐఏఎస్ కావాలన్నది తన కలగా ఈ చదువుల తల్లి చెబుతోంది. సామాన్య రైతు అయిన ఇషిక తండ్రి శంకర్ ఆమె చికిత్స కోసం ఇప్పటికే రూ.15 లక్షలకు పైగా ఖర్చు చేశారు. ప్రధానమంత్రి స్వాస్థ్య సహాయత యోజన కింద ఇషిక ఆరోగ్యం మెరుగుపడటానికి అవసరమైన సహాయం అందేలా చూస్తామని జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ కుమార్ పటేల్ తెలిపారు.

వీఐటీ కులపతికి ఆర్‌ఐటీ నుంచి గౌరవ డాక్టరేట్

చెన్నై(వడపళని), న్యూస్‌టుడే: వేలూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(వీఐటీ) వ్యవస్థాపకుడు, కులపతి జి.విశ్వనాథన్‌కు న్యూయార్క్‌లోని రోచెస్టర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఆర్‌ఐటీ) నుంచి గౌరవ డాక్టరేట్ లభించింది. ఆర్‌ఐటీ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షుడు డాక్టర్ డేవిడ్ సి మున్సన్, సీనియర్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ప్రభు డేవిడ్ చేతుల మీదుగా జి.విశ్వనాథన్ శుక్రవారం ఈ డాక్టరేట్ అందుకున్నారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్ విద్యలో దేశవ్యాప్తంగా వీఐటీ మంచి గుర్తింపు సాధించినందుకు ఆయనకు ఇది అందించారు. ఈ సందర్భంగా ఆర్‌ఐటీకి జి.విశ్వనాథన్ కృతజ్ఞతలు తెలిపారు. న్యూయార్క్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వీఐటీ ఉపాధ్యక్షులు శంకర్ విశ్వనాథన్, డాక్టర్ శేఖర్ విశ్వనాథన్, ఉపకులపతి డాక్టర్ కాంచన భాస్కరన్, ఇంటర్నేషనల్ రిలేషన్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.శ్రీనివాసన్ పాల్గొన్నారు.



డేవిడ్ సి మున్సన్, ప్రభు డేవిడ్ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న జి.విశ్వనాథన్

(c) eenadu

ఈనాడు సినిమా

లండన్‌లో రామ్‌చరణ్ మైనపు విగ్రహావిష్కరణ



లండన్‌లోని ప్రఖ్యాత మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో కథానాయకుడు రామ్ చరణ్ మైనపు విగ్రహం కొలువుదీరింది. శుక్రవారం జరిగిన ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రామ్ చరణ్‌తో పాటు భార్య ఉపాసన, తల్లిదండ్రులు చిరంజీవి - సురేఖ, కుమార్తె క్లీంకార పాల్గొన్నారు. ఈ చరణ్ మైనపు విగ్రహంలో ఆయనతో పాటు తన పెంపుడు కుక్క రైమ్ కూడా ఉండటం విశేషం. ఇలా పెంపుడు జంతువుతో కలిసి ఉన్న మైనపు విగ్రహం కలిగిన రెండో సెలబ్రిటీ (తొలి వ్యక్తి రాణి ఎలిజబెత్ 2) రామ్ చరణ్ కావడం విశేషం. ఈ వేడుకలో చరణ్ తన పెంపుడు కుక్క రైమ్‌తో కలిసి తమ మైనపు విగ్రహంతో ఫొటోలు దిగారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నాయి. త్వరలో ఈ ప్రతిమను సింగపూర్‌లోని మేడమ్ టుస్సాడ్స్‌కు తరలించనున్నారు. ఆ తర్వాత అది అక్కడే శాశ్వతంగా కొలువుదీరనుంది.



దేశానిది దూకుడు కాదు.... దశాబ్దాల బాధకు సమాధానం

దశాబ్దాలుగా ఇలాంటి దాడులు ఎదుర్కొన్న తర్వాతే.. ఇప్పుడు ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకుంది మన దేశం అని అంటోంది బాలీవుడ్ నాయిక జాన్వీ కపూర్. ఇటీవల పాకిస్థాన్ చేసిన డ్రోన్ దాడులు తనను ఎంతో బాధించాయని తెలుపుతూ ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టిందామె. "ఇది నేను ఇప్పటి వరకూ అనుభవించని ఆందోళన. ఇన్ని రోజులు విదేశాల్లో ఇలాంటి దాడులు జరుగుతుంటే శాంతిని పాటించాలని కోరుకున్నాం. కానీ ఇప్పుడు అదే పరిస్థితి మన వరకూ వచ్చింది. భారత్ ఎప్పుడూ కయ్యానికి కాలు దువ్వదు. ఎన్నో ఏళ్లుగా ఇలాంటి దాడులు ఎదుర్కొన్న తర్వాత.. తిరిగి ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకుంది. మనది దూకుడు కాదు.. దశాబ్దాల బాధకు సమాధానం. మన సాయుధ దళాలు శత్రుదేశంపై వీరోచిత పోరాటం చేస్తున్నాయి. మనల్ని, మన భూమిని మన సైనికులు ప్రాణాలకు తెగించి రక్షిస్తున్నారు. ఇలాంటి సమయంలో అందరం ఐక్యంగా నిలబడదాం. జై హింద్" అని ఆ పోస్ట్‌లో పేర్కొంది.



సుందరం ప్రేమ ముచ్చట్లు

"నీ కోసం ఓ రాజకుమారి ఎదురుచూస్తుంది" అంటూ 'సుందరం గాడి ప్రేమకథ'ను పరిచయం చేసింది చిత్రబృందం. యువ నటీనటులు కార్తిక్ కొయ్య, లాస్య భావన ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రమిది. రొమాంటిక్ కామెడీ నేపథ్యంలో రామ్‌కి తెరకెక్కించారు. దీన్ని శతమానంభవతి ఆర్ట్స్ నిర్మించింది. పెద్దలు పెట్టిన తన పేరు కారణంగా తనను ఎవరూ ప్రేమించట్లేదని 'సుందరం'గా పేరు మార్చుకుంటాడు కార్తిక్. ఆ తర్వాత తనని ఎవరైనా ప్రేమించారా? తను కలలు కంటున్న ఆ రాజకుమారి తన జీవితంలోకి వచ్చిందా? పేరు మార్చుకోవడం వల్ల సుందరం ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొన్నాడా? అనేది తెలియాలంటే 'సుందరంగాడి ప్రేమకథ' చూడాల్సిందే. ఇందులో శివన్నారాయణ కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా నేడు ఈటీవీ విన్ వేదికగా ప్రసారం కానుంది.


కార్తిక్, లాస్య

దేశ శాంతి కోసం ఎంతదూరమైనా వెళ్లాల్సిందే!

మన భూమిపై శాంతి కోసం ఇక రోజులు లెక్కించాల్సిన అవసరం లేదని అంటున్నారు హాలీవుడ్ కథానాయకుడు జాన్ సెనా. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న సిరీస్ 'పీస్‌మేకర్ సీజన్ 2'. యాక్షన్ ప్రియుల్ని విశేషంగా మెప్పించిన 'పీస్‌మేకర్'కు సీక్వెల్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఈ సూపర్ హీరో సిరీస్‌ను ప్రముఖ దర్శకుడు జేమ్స్ గన్ రూపొందిస్తున్నారు. డీసీ స్టూడియోస్ నిర్మిస్తోంది. తాజాగా ఈ సిరీస్‌ను విడుదల తేదీని పంచుకుంటూ.. ట్రైలర్‌ను విడుదల చేసింది ఓటీటీ సంస్థ జియో హాట్‌స్టార్. "శాంతిని సాధించడం అనేది సమష్టి కృషి.. సిద్ధంగా ఉండండి.. ఆగస్టు 22న 'పీస్‌మేకర్ సీజన్ 2' రాబోతుంద"ని వ్యాఖ్యల్ని జోడించింది. ఆకట్టుకునే సంభాషణలతో, యాక్షన్ సీక్వెన్స్‌తో సాగుతున్న ఈ ట్రైలర్‌లో దేశ శాంతి కోసం ఎంతదూరమైన వెళ్లే క్రిస్టోఫర్ స్మిత్ అనే యాంటి హీరోగా కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు జాన్ సెనా. 2021లో విడుదలైన 'ది సూసైడ్ స్క్వాడ్'లోని జాన్‌సెనా పాత్ర చేసిన సాహసాల చుట్టూ తిరుగుతుందీ సిరీస్. ఇందులో నాథన్ ఫిలియన్, ఇసబెలా మెర్సిడ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఓటీటీ బొమ్మ


'పీస్‌మేకర్ సీజన్ 2'

జీవితాన్నే మార్చిన క్షణాలవి!

చిత్రసీమలో పాత్రలతోనే గుర్తుండిపోయే తారలు చాలా అరుదు. అందులో ఒకరు కథానాయిక మృణాల్ ఠాకూర్. కొత్తదనం నిండిన కథల్ని ఎంచుకుంటూ సహజమైన నటనతో సినీప్రియుల్ని మెప్పించే ఈ భామ.. ఒక ఆడిషన్ తన జీవితాన్నే మార్చిందని అంటోంది. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న మృణాల్.. తన కెరీర్‌కు నాంది పలికిన క్షణాల్ని గుర్తు చేసుకుంది. "నటన పట్ల నాకు ఉత్సాహం ఉన్నా మొదట్లో దాన్ని ఆచరణలో పెట్టడానికి చాలా సమయం పట్టింది. నటనపై మక్కువ పెంచుకున్నప్పటికీ.. నా కలల్ని ఎలా స్వీకరిస్తారో తెలియక.. ఎప్పుడూ కుటుంబ సభ్యులతో పంచుకోలేదు. అనుకోకుండా ఓ రోజు నా స్నేహితురాలు ఒక మరాఠీ షో ఆడిషన్ గురించి చెప్పింది. అక్కడికి వెళ్లాను. అది నా మాతృభాష కాబట్టి.. నేను ఇరగదీసేశాను. అదే నాకు ఓ పాత్రను సంపాదించిపెట్టి.. నటనా ప్రయాణంలో మొదటి అడుగు వేసేలా చేసింది. కెరీర్‌లో ఎంతో మంది ప్రేక్షకుల ప్రేమను పొందడానికి కారణమైన ఆ క్షణాలు నా కెరీర్‌లో ఎప్పుడూ ప్రత్యేకమే" అని చెప్పుకొచ్చింది.


మృణాల్ ఠాకూర్


మధు, బ్రహ్మాజీ, యశ్వంత్, నిహారిక

'కథకళి' మొదలు

బ్రహ్మాజీ, యశ్వంత్ పెండ్యాల ప్రధాన పాత్రల్లో ప్రసన్న కుమార్ నాని తెరకెక్కిస్తున్న చిత్రం 'కథకళి'. రవికిరణ్ కలిదిండి నిర్మిస్తున్నారు. మధు దామరాజు, మైమ్ మధు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా శనివారం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి నిహారిక కొణిదెల క్లాప్ కొట్టగా.. హర్షిత్ రెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశారు. బ్రహ్మాజీ స్క్రిప్ట్ అందించారు. ప్రసన్న కుమార్ గౌరవ దర్శకత్వం వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "ఇది మంచి క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్. వచ్చే నెల నుంచి రెగ్యులర్ చిత్రీకరణ మొదలు కానుంది" అన్నారు.

పోరాడాలనే సంకల్పం.. ద్వేషం కంటే గొప్పది


సంజయ్ దత్

"మా ప్రజలపై చేస్తున్న నిరంతర దాడులను ఇకపై సహించం.." అంటున్నారు బాలీవుడ్ నటుడు సంజయ్ దత్. భారత్ పాకిస్థాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల్లో పలువురు సినీ ప్రముఖులు భారత సాయుధ దళాలకు మద్దతు ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ విషయంపై సంజయ్ దత్ స్పందిస్తూ ఎక్స్ వేదికగా ఓ నోట్‌ను పంచుకున్నారు. "ప్రజలపై చేస్తున్న నిరంతర దాడిని ఇకపై సహించం.. సందేహంతో కాదు పూర్తి శక్తి, సంకల్పంతో ప్రతిస్పందిస్తాం. ఈ యుద్ధం కేవలం ప్రజలకు, దేశానికి వ్యతిరేకం కాదు. ఇది ఉగ్రవాదుల ముసుగు వెనుక దాగున్న పిరికివాళ్లకు వ్యతిరేకం. వాళ్లు చాటు నుంచి దాడి చేస్తే మనం వాటికి తలవంచం అని కచ్చితంగా తెలుసుకుంటారు. మనల్ని అణచివేయడానికి ప్రయత్నించిన ప్రతిసారీ మనం బలంగా లేచి నిలబడతాం. మన ఐకమత్యం, స్ఫూర్తి తిరిగి పోరాడాలనే సంకల్పం వాళ్ల ద్వేషం కంటే గొప్పది" అంటూ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

ఆపరేషన్ సిందూర్ టైటిల్ ప్రకటనపై దర్శకుడి క్షమాపణలు



పాక్ ఉగ్రవాదులకు వణుకు పుట్టిస్తోంది 'ఆపరేషన్ సిందూర్'. ఎంతో మంది దృష్టిని ఆకర్షిస్తున్న ఈ 'ఆపరేషన్ సిందూర్' టైటిల్‌ను దక్కించుకోవడానికి పోటీ పడ్డారు బాలీవుడ్ నిర్మాతలు. ఈ ఉద్రిక్త పరిస్థితుల మధ్యే శుక్రవారం 'ఆపరేషన్ సిందూర్' పేరుతో సినిమా రాబోతున్నట్లు ప్రకటిస్తూ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు దర్శకుడు ఉత్తమ్ మహేశ్వరీ. నిక్కీ విక్కీ భగ్నానీ ఫిల్మ్స్ పతాకంపై దీన్ని రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలో 'నీ దేశాన్ని, నిన్ను అవమానించుకోవడం ఆపేయ్' అంటూ ఈ సినిమాపై విమర్శల వర్షం కురిపిస్తున్నారు నెటిజన్లు. దీనిపై స్పందిస్తూ ఎవరి మనోభావాలను గాయపర్చడం కోసం ఈ చిత్రాన్ని రూపొందించట్లేదని ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టారు దర్శకుడు. "మన భారత సాయుధ దళాల ఇటీవలి ప్రయత్నాల నుంచి ప్రేరణ పొందిన 'ఆపరేషన్ సిందూర్' ఆధారంగా ఒక చిత్రాన్ని ప్రకటించినందుకు క్షమాపణలు చెబుతున్నా. ఎవరి మనోభావాలను రెచ్చగొట్టడం దీని ఉద్దేశం కాదు. ఒక చిత్రనిర్మాతగా మన సైనికుల ధైర్యం, త్యాగం, బలాన్ని నేను ఒక శక్తిమంతమైన కథగా వెండితెరపైకి తీసుకురావాలనుకున్నా" అని రాసుకొచ్చారు.

ఇది మన ఊరి కథ


'బద్మాషులు'

మహేశ్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ ప్రధాన పాత్రల్లో శంకర్ చేగూరి తెరకెక్కించిన చిత్రం 'బద్మాషులు'. బి.బాలకృష్ణ, సి.రామశంకర్ నిర్మించారు. 'బలగం' ఫేమ్ సుధాకర్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా జూన్ 6న థియేటర్లలోకి రానున్నట్లు చిత్ర బృందం శనివారం ప్రకటించింది. "ఇది మన ఊరి కథ అనే విధంగా దీంట్లోని పాత్రలు చాలా సహజంగా ఉంటాయి" అని చిత్ర వర్గాలు తెలిపాయి.

నవ్వించడం సవాల్‌గా మారిపోయింది

హాస్యనటుడిగా వైవిధ్యభరితమైన పాత్రలతో వినోదం పంచుతూ సినీప్రియుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు వెన్నెల కిశోర్. ఇప్పుడాయన శ్రీవిష్ణుతో కలిసి '# సింగిల్' చిత్రంతో థియేటర్లలో నవ్వులు పూయిస్తున్నారు. కార్తీక్ రాజు దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు వెన్నెల కిశోర్. ఆ విశేషాలివి..

■ **'# సింగిల్' చిత్రంలోని అరవింద్ పాత్రని మిమ్మల్ని దృష్టిలో పెట్టుకునే రాశారట నిజమేనా?**

"అవును. శ్రీవిష్ణు చాలా స్పాంటేనియస్‌గా డైలాగ్స్ చెబుతారు. కాబట్టి ఆయనకు కౌంటర్ వేసేవాళ్లు కూడా అలానే ఉండాలని దర్శకుడు అనుకున్నారు. లేదంటే ఆ సీన్ పండదు. అందుకే విష్ణు ఉండే ప్రతి ఫ్రేమ్‌లో నేను తప్పక ఉండాలని ఆయన ముందే నిర్ణయించుకున్నారు. నాకు ఈ కథ విన్నప్పుడే చాలా హిలేరియస్‌గా అనిపించింది. భాను - నందు కథ చెప్పినప్పుడు కడుపుబ్బా నవ్వుకున్నా. అదే వినోదాన్ని దర్శకుడు యథాతథంగా తెరపైకి తీసుకొచ్చాడు. నిజానికి నా చిత్రాన్ని నేను తెరపై చూసుకోలేను. కానీ, ఈ సినిమా థియేటర్లో ప్రేక్షకులతో కలిసి చూస్తున్నప్పుడు వాళ్ల స్పందన నాకెంతో ఆనందాన్నిచ్చింది".

■ **మీరు హీరోగా చేసిన 'శ్రీకాకుళం షెర్లాక్‌హోమ్స్' చిత్ర ప్రచార కార్యక్రమాల్లోనూ పాల్గొనకపోవడానికి కారణమేంటి?**

"ఆ చిత్ర విషయంలో ఓ తప్పు జరిగింది. నిజానికి నేనెప్పుడూ ఏ దర్శకుడ్ని కథ అడగను. ఏమో ఒకవేళ అడిగితే 'కమెడియన్‌వి నీకు కూడా కథ చెప్పాలా' అని ఓ ఎక్స్‌ప్రెషన్ ఇస్తారేమోనని భయం (నవ్వుతూ). అందుకే నా ట్రాక్ వరకు చెప్తే చాలంట. ఈ చిత్ర విషయంలోనూ అదే జరిగింది. దీంట్లో నాది ఓ చిన్న ఇన్వెస్టిగేటివ్ పాత్రని చెప్పి.. 7రోజుల కాల్షీట్స్ అడిగారు. అనన్య నాగళ్లతో పాటు మరో కుర్రాడు మెయిన్ లీడ్ అని చెప్పారు. ఆ పాత్ర నేను చేసొచ్చాక ఓరోజు గెటప్ శ్రీను ఫోన్ చేసి 'హీరోగా 'శ్రీకాకుళం షెర్లాక్‌హోమ్స్' అనే సినిమా చేస్తున్నావట కదా' అని అడిగాడు. అదేంటి నాది ఓ చిన్న పాత్రే కదా.. హీరో అంటాడేంటని వెంటనే దర్శకుడికి ఫోన్ చేసి అడిగితే తనూ అదేం లేదని చెప్పాడు. కానీ, తీరా పోస్టర్ విడుదలయ్యాక.. నన్ను హీరోగా చూపిస్తూ నా పాత్ర పేరుతో టైటిల్ చూసేసరికి నాకు పిచ్చెక్కిపోయింది. ఆ దర్శక నిర్మాతలు అలా ఎందుకు చేశారో నాకైతే తెలియదు. కానీ, నేను హీరోగా చేయని సినిమాకి నేను హీరో అన్నట్లు ప్రమోషన్ చేయడం నైతికంగా పెద్ద తప్పు. అందుకే ఆ చిత్ర ప్రచారాల్లో పాల్గొనలేదు".

■ **నటుడిగా మీకంటూ ఏమైనా కలల పాత్రలున్నాయా? ఇన్నేళ్ల ప్రయాణంలో మీకు సంతృప్తినిచ్చిన పాత్రలేంటి?**

"నాకంటూ అలా ప్రత్యేక పాత్రలేం లేవు. 'దూకుడు' చిత్రంతోనే నా కలల పాత్ర తీరిపోయింది. మహేశ్‌బాబు పక్కన అంత మంచి పాత్ర చేయడమే నా డ్రీమ్ రోల్. ఇప్పుడు చేస్తున్నదంతా బోనస్. ఈ ప్రయాణాన్ని చాలా ఆస్వాదిస్తున్నా. ఇక నా కెరీర్‌లో బాగా నచ్చిన పాత్రల్లో చాలానే ఉన్నాయి. 'వినోదం' చిత్రంలోని నా నటనను ప్రశంసిస్తూ అప్పట్లో ఒక పెద్ద లెటర్ వచ్చింది. అది నేనెప్పటికీ మర్చిపోలేను. 'గీత గోవిందం', 'అమీ తుమీ' తదితర చిత్రాలకు మంచి ప్రశంసలొచ్చాయి. అయితే జీవితాంతం గుర్తుండిపోయేవి మాత్రం 'వెన్నెల', 'బిందాస్', 'దూకుడు' చిత్రాల్లోని పాత్రలే".


వెన్నెల కిశోర్

■ **ఈరోజుల్లో వినోదం పండించడం ఎంత సవాల్‌గా మారింది?**

"ప్రస్తుతం నవ్వించడం చాలా సవాల్‌గా మారింది. ఇప్పుడు అన్ని వేదికల్లోనూ విపరీతమైన కంటెంట్ ఉంటోంది. రీల్స్ ఓపెన్ చేస్తేనే బోలెడు కామెడీ వీడియోలు కనిపిస్తాయి. థియేటర్స్‌కు వచ్చి ప్రేక్షకులు నవ్వుకునేలా చేయాలంటే అంతకు మించి ఇవ్వగలగాలి. అలాంటి క్యారెక్టర్ కుదరాలి. అవన్నీ చక్కగా కుదరడమే పెద్ద సవాల్. ఇది జరగాలంటే ముందు మనం రచయితల్ని ప్రోత్సహించాలి. ఓ దర్శకుడికి ఇచ్చే హోదా, గౌరవం వాళ్లకీ అందించాలి. కానీ, ఇప్పుడు మనం ఆ రచయితల్ని సరిగా కాపాడుకోలేకపోతున్నాం. డైనోసార్స్‌లా వాళ్లు అంతరించిపోతారేమోనని నా భయం. రచయితలు కొత్త ఆలోచనలతో వస్తేనే కామెడీ పాత్రలు కూడా వినూత్నంగా రూపుదిద్దుకుంటాయి. లేదంటే చాలాసార్లు మనకు రెగ్యులర్ పాత్రలే వస్తుంటాయి. నాకు అలాంటి పాత్రలొచ్చినప్పుడు నేను దాన్నే ఏదో రకంగా వినూత్నంగా ప్రజెంట్ చేయడానికి ప్రయత్నిస్తుంటా. నేనో పాత్ర చేస్తున్నప్పుడు నా వల్ల ఆ కథ ముందుకెళ్తుందంటే నాకు గొప్ప సంతృప్తిగా ఉంటుంది".

ఆసక్తి రేకెత్తించేలా 'వీర చంద్రహాస'

ప్రముఖ సంగీత దర్శకుడు రవి బస్రూర్ దర్శకత్వం వహించిన తొలి చిత్రం 'వీర చంద్రహాస'. శివ రాజ్‌కుమార్ , శిథిల్ శెట్టి కీలక పాత్రల్లో నటించిన ఈ కన్నడ సినిమా ఇప్పుడు అదే పేరుతో తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర ట్రైలర్‌ను హీరో విష్వక్ సేన్ ఇటీవల విడుదల చేశారు. "ఈ చిత్రం ఇప్పటికే కన్నడలో విడుదలై.. హిట్ టాక్‌తో మంచి వసూళ్లు రాబడుతోంది. ఇలాంటి కథా బలమున్న సినిమాల్ని తెలుగు ప్రేక్షకులూ తప్పక ఆదరిస్తారని నమ్ముతున్నా. త్వరలో విడుదల తేదీ ప్రకటిస్తాం" అన్నారు నిర్మాత ఎంవీ రాధాకృష్ణ.


శివ రాజ్‌కుమార్, శిథిల్ శెట్టి

'డ్యూడ్'కు దారివ్వండి

'డ్రాగన్' సినిమాతో ఇటీవలే ఓ కాలేజీ కుర్రాడిగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మెప్పించారు తమిళ హీరో ప్రదీప్ రంగనాథన్. ఆయన ప్రధాన పాత్రలో మైత్రీ మూవీ మేకర్స్ ఓ సినిమాను రూపొందిస్తున్న సంగతి తెలిసిందే. కీర్తిశ్వరన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మమితా బైజు కథానాయిక. తాజాగా ఈ సినిమాకు 'డ్యూడ్' అనే పేరును ఖరారు చేసినట్లు తెలుపుతూ.. ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది నిర్మాణ సంస్థ. "డ్యూడ్'కు దారి ఇవ్వండి.. మీ అందరిని అలరిస్తాడ"ని వ్యాఖ్యల్ని జోడించింది. ఈ ఏడాది దీపావళికి ఈ చిత్రం విడుదల కానున్నట్లు తెలిపాయి సినీ వర్గాలు.


ప్రదీప్ రంగనాథన్





లెక్కిస్తూ.. వర్గీకరిస్తూ.. పోలుస్తూ!

రాష్ట్ర విద్యా ప్రణాళిక చట్రం - 2011

జాతీయ విద్యా ప్రణాళిక చట్రం-2005 మార్గదర్శక సూత్రాలను ఆధారంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం 2011లో రాష్ట్ర విద్యా ప్రణాళిక చట్రానికి (APSCF) రూపకల్పన చేసింది.

ముఖ్యాంశాలు: * విద్యార్థి అవసరాలు, ఆశయాలు కేంద్రంగా పాఠ్య ప్రణాళిక రూపకల్పన జరగాలి. * పాఠ్య ప్రణాళిక పిల్లల స్థాయికి అనుగుణంగా ఉండాలి. * ఫలితాల కంటే ప్రక్రియకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి. * సమాజాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక రూపొందించాలి * ఉపాధ్యాయుల సృజనాత్మకతకు దోహదపడాలి.

విద్యా ప్రణాళిక (Curriculum): * జాతి ఆశయాలకు, ఆకాంక్షలకు ప్రతిరూపం. * మొత్తం విద్యావ్యవస్థకు మార్గదర్శనం చేస్తుంది. * విశాల దృక్పథం ఉంటుంది. * ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నతస్థాయిని బట్టి ఉంటుంది. * సంపూర్ణ మూర్తిమత్వ వికాసానికి దోహదపడుతుంది. * అభ్యసనం అనేది జ్ఞానశ్రేణి విధానంలో జరగాలి.

వివిధ స్థాయుల్లో గణితం: పూర్వ ప్రాథమిక స్థాయి: * గణితం నియత విధానంలో కాకుండా కృత్యాల ద్వారా నేర్చుకుంటారు. * వస్తువులను లెక్కించడం, వర్గీకరించడం, పోల్చడం లాంటి ఆటల ద్వారా అభ్యసిస్తారు.



మెథడాలజీ గణితం

ప్రాథమిక స్థాయి: * కథలు, చిక్కు ప్రశ్నల ద్వారా నిత్య జీవిత అంశాలను గణితానికి అన్వయిస్తారు. * ఆకారాల అవగాహన, కొలతలు, సమాచార నిర్వహణ లాంటి నైపుణ్యాలను అలవరచుకుంటారు. ప్రాథమికోన్నత స్థాయి: * ప్రాథమిక స్థాయిలో పొందిన నైపుణ్యాలు స్థిరపడే విధంగా అమూర్త భావనలను వినియోగిస్తారు. * బీజగణిత భావనలు తెలుసుకోవడంతోపాటుగా వాటి వినియోగం, సమస్యాసాధన మొదలైన వాటిని అభివృద్ధి చేసుకుంటారు. సెకండరీ స్థాయి: * గణిత శాస్త్ర నిర్మాణాన్ని ఒక ప్రత్యేక విషయంగా నేర్చుకుంటారు. * జ్యామితీయ ప్రయోగాలతో పాటుగా కంప్యూటర్ వినియోగాన్ని అలవరచుకుంటారు.

కోర్ కరికులం: * దీన్నే 'మౌలిక విద్యా ప్రణాళిక' అని అంటారు. * మౌలిక విద్యా ప్రణాళికను NPE-1986 సూచించింది. దేశంలోని అన్నిరాష్ట్రాలు పాఠశాల విద్యలో 80% జాతీయ అంశాలను, 20% స్థానిక ప్రాధాన్య అంశాలను పొందుపరచాలని సూచనలు చేసింది. కోర్ కరికులం 10 మౌలిక అంశాలను సూచించింది. అవి- 1) భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర 2) రాజ్యాంగపరమైన హక్కులు, బాధ్యతలు 3) జాతీయ సమైక్యత 4) భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు 5) సామ్యవాదం, సమానత్వం, ప్రజాస్వామ్యం 6) లింగ వివక్ష నిర్మూలన 7) పర్యావరణ పరిరక్షణ 8) చిన్న కుటుంబ భావన 9) సాంఘిక అవరోధాల తొలగింపు 10) శాస్త్రీయ దృక్పథం - వైజ్ఞానిక వైఖరి.

మరిన్ని వివరాలు



రచయిత: విక్రమ్ గణేష్

విశిష్ట విలువల సమాహారం!!

ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని భారత్ కలిగి ఉంది. ఇతర దేశాల రాజ్యాంగాలను శోధించి, పరిపాలనకు అవసరమైన ఉత్తమ సూత్రాలను, ఆదర్శాలను ఎంపికచేసి ఈ బృహత్తర గ్రంథాన్ని పొందుపరిచారు. ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబంగా, స్వాతంత్ర్యోద్యమ లక్ష్యాల సాధనకు మార్గదర్శిగా నిలిచే రాజ్యాంగానికి ఆత్మ లాంటిది ప్రవేశిక. అందులోని ప్రతి పదాన్ని, దాని అర్థాన్ని పోటీ పరీక్షార్థులు వివరణాత్మకంగా తెలుసుకోవాలి. భారతదేశ విశిష్ట లక్షణాలకు పీఠిక అద్దంపట్టే తీరును అర్థం చేసుకోవాలి.

2025 మెగా డీఎస్సీ
కంటెంట్: సోషల్ స్టడీస్-పౌరశాస్త్రం



భారతదేశం సమాఖ్య స్వభావం కలిగి ఉన్నప్పటికీ ఏకీకృత న్యాయవ్యవస్థ, ఏక పౌరసత్వం అమలులో ఉన్నాయి. ఒకే రాజ్యాంగం, ప్రాథమిక హక్కులు, అఖిల భారత సేవల వ్యవస్థను కలిగి ఉంది.

భారత రాజ్యాంగ పీఠిక

రాజ్యాంగానికి ఒక ఉపోద్ఘాతం ఉంటుంది. దీన్నే రాజ్యాంగ పీఠిక అంటారు. దేశానికి ఉండాల్సిన లక్ష్యాలు, విలువలు, ఆదర్శాలను రాజ్యాంగ పీఠిక నిర్దేశిస్తుంది. ఇది రాజ్యాంగ మౌలిక స్వరూపం. ప్రవేశికలో పేర్కొన్న రాజ్యాంగ విలువలు మొత్తం భారత రాజ్యాంగంలో ప్రతిబింబిస్తాయి. 1946, డిసెంబరు 13న రాజ్యాంగ సభ ప్రారంభ సమావేశంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ లక్ష్యాల తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఇదే భారత రాజ్యాంగ పీఠికకు మూలాధారం.

భారత రాజ్యాంగ విశిష్ట లక్షణాలు

ప్రాథమిక హక్కులు: హక్కులు అనేవి వ్యక్తుల సహేతుకమైన వాదనలు. దేశం తన పౌరులను రక్షించడానికి రాజ్యాంగం ప్రకారం ఈ హక్కులను గుర్తిస్తుంది. వాటిని సుప్రీంకోర్టు, హైకోర్టులు నేరుగా పరిరక్షిస్తాయి. భారత రాజ్యాంగ ఆవిర్భావ సమయంలో ఏడు ప్రాథమిక హక్కులు ఉండేవి. 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ జాబితా నుంచి ఆస్తి హక్కును తొలగించారు. ప్రస్తుతం రాజ్యాంగంలోని 3వ భాగంలో ఆర్టికల్ 14 నుంచి 32 వరకు 6 ప్రాథమిక హక్కులు ఉన్నాయి.

1) సమానత్వపు హక్కు (ఆర్టికల్ 14-18)
2) స్వేచ్ఛా హక్కు (ఆర్టికల్ 19-22)
3) పీడనాన్ని నిరోధించే హక్కు (ఆర్టికల్ 23-24)
4) మత స్వాతంత్ర్యపు హక్కు (ఆర్టికల్ 25-28)
5) విద్యా స్వాతంత్ర్యపు హక్కు (ఆర్టికల్ 29-30)
6) రాజ్యాంగ పరిహారపు హక్కు (ఆర్టికల్ 32)



సమాచార హక్కు చట్టం: ఈ చట్టాన్ని భారత పార్లమెంటు 2005, మేలో ఆమోదించగా, అదే ఏడాది అక్టోబరు 12 నుంచి అమల్లోకి వచ్చింది. ప్రతి పౌరుడు.. ప్రభుత్వం నుంచి ఏదైనా సమాచారం తీసుకోవడానికి, పరిపాలనలో పారదర్శకతకు సమాచార హక్కు చట్టం వీలు కల్పిస్తుంది.

విద్యా హక్కు చట్టం: పార్లమెంటు స్వేచ్ఛా హక్కులో భాగంగా విద్యను కూడా ప్రాథమిక హక్కుగా గుర్తించింది. 2002లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంటు ఆమోదంతో రాజ్యాంగంలో విద్యను ప్రాథమిక హక్కుగా 21వ ప్రకరణ ద్వారా చేర్చారు. 6 నుంచి 14 సంవత్సరాల మధ్య వయసు ఉన్న పిల్లలందరికీ చట్టం ద్వారా ఉచిత, నిర్బంధ విద్య అందించాలని ఈ చట్టం పేర్కొంటోంది. బాలల ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టాన్ని 2009, ఆగస్టులో భారత పార్లమెంటు ఆమోదించింది. 2010, ఏప్రిల్ 1న అమల్లోకి వచ్చింది.



నోట్: ప్రస్తుతం కేంద్ర విద్యాశాఖ మంత్రి - ధర్మేంద్ర ప్రదాన్
ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి - నారా లోకేశ్
తెలంగాణ విద్యాశాఖ మంత్రి - రేవంత్ రెడ్డి (ముఖ్యమంత్రి)

1) బాలల హక్కులు

* బాలల హక్కుల పరిరక్షణ సదస్సులో ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాలపై మన దేశం కూడా సంతకం చేసింది. * బాలల హక్కుల పరిరక్షణకు దేశం కట్టుబడి ఉంది.

బాలల హక్కులు ప్రధానంగా నాలుగు రకాలు

1) జీవించే హక్కు 2) అభివృద్ధి హక్కు 3) రక్షణ పొందే హక్కు 4) భాగస్వామ్యహక్కు

* ప్రస్తుతం యూజీసీ ఛైర్మన్ - వినీత్ జోషి
* ప్రస్తుతం సీబీఎస్ఈ ఛైర్మన్ - రాహుల్ సింగ్ * జాతీయ విద్యావిధానం 2020 (ఎన్ఈపీ-2020) ముసాయిదా కమిటీ ఛైర్మన్ - డా. కె.కస్తూరి రంగన్

భారత రాజ్యాంగ పీఠిక ముఖ్య ఆదర్శాలు

1) సర్వసత్తాక: బాహ్య, అంతర్గత విషయాలపై నిర్ణయాలు తీసుకునే పూర్తి అధికారం. **2. సామ్యవాదం:** సమాజంలో సామాజిక ఆర్థిక, రాజకీయ అసమానతలను తగ్గించడం ద్వారా సామాజిక న్యాయాన్ని అందించడం. **3) లౌకికవాదం:** ఇష్టమైన మతాన్ని అనుసరించడానికి, ప్రచారం చేసుకోవడానికి పౌరులకు హక్కు కల్పిస్తుంది. రాజ్యాంగానికి అధికార మతం లేదు, రాజ్యం దృష్టిలో అన్ని మతాలు సమానమే. **4) ప్రజాస్వామ్యం:** ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులతో ప్రభుత్వం నడుస్తుంది. **5) గణతంత్ర వ్యవస్థ:** ఎన్నిక ద్వారా ఎన్నికైన వ్యక్తి రాజ్యాధినేతగా ఉంటారు. **6) న్యాయం:** భారత రాజ్యాంగం పౌరులందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయానికి హామీ ఇచ్చింది. ప్రభుత్వం అందరి సంక్షేమానికి కృషి చేయాలి. **7) స్వేచ్ఛ:** అందరికీ స్వేచ్ఛ అని అర్థం. రాజ్యాంగ ప్రవేశిక పౌరులకు వారి వారి నమ్మకాలు, విశ్వాసాల ప్రకారం ఆలోచించే, వ్యక్తీకరించే, ఆరాధించే స్వేచ్ఛ ఇస్తుంది. **8) సమానత్వం:** చట్టం ముందు అందరూ సమానమే. పౌరులందరూ అభివృద్ధికి సమాన అవకాశాలు పొందుతారు. **9) సౌభ్రాతృత్వం:** అంటే సోదరభావం. ప్రజలందరి మధ్య ఐక్యత, సమగ్రత, విధేయతను ప్రోత్సహిస్తుంది. **10) ఐక్యత, సమగ్రత:** దేశ ఐక్యత, సమగ్రత అనేది దేశ అభివృద్ధి, పురోగతి ఐక్యంగా ఉండాలని పేర్కొనడం.

ప్రాథమిక విధులు ముఖ్యాంశాలు

1) జాతీయ పతాకం, జాతీయ గీతాన్ని గౌరవించడం.
2) ప్రజల ఆస్తిని సంరక్షించడం 3) విద్యావకాశాలను కల్పించడం
4) దేశాన్ని రక్షించడం, కోరినప్పుడు జాతికి సేవ చేయడం.
5) శాస్త్రీయ దృక్పథాన్ని మానవతావాదాన్ని పెంపొందించడం.
6) స్వాతంత్ర పోరాట ఆదర్శాలను అనుసరించడం.
7) సామరస్యాన్ని, సోదరభావాన్ని పెంపొందించడం.
8) సుసంపన్నమైన మన సంస్కృతిని, వారసత్వాన్ని రక్షించడం.

* ప్రస్తుతం భారత రాజ్యాంగంలో షెడ్యూళ్ల సంఖ్య - 12
* ప్రస్తుతం భారత రాజ్యాంగంలో భాషల సంఖ్య - 22
* ప్రస్తుతం భారత రాజ్యాంగంలో భాగాల సంఖ్య - 25

ప్రాథమిక విధులు

* దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించడానికి, భారత దేశ ఐక్యతను నిలబెట్టడానికి పౌరులందరికీ నైతిక బాధ్యతలుగా ప్రాథమిక విధులు నిర్వచించారు. * ప్రాథమిక విధులను 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా మన రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఎ -4ఎ భాగంలో పొందుపరిచారు. * ప్రాథమిక విధులు రష్యా రాజ్యాంగం నుంచి స్వీకరించారు.

* ప్రాథమిక విధుల గురించి స్వర్ణసింగ్ కమిటీ తెలియజేస్తుంది. * విధి నిర్వహణ వల్లనే అసలైన హక్కులు సంక్రమిస్తాయి. - మహాత్మగాంధీ
* ప్రారంభంలో ప్రాథమిక విధుల సంఖ్య - 10
* ప్రస్తుతం ప్రాథమిక విధుల సంఖ్య - 11



రచయిత: మల్లి రాము

కరెంట్ అఫైర్స్

* 'హానరరీ ఆర్డర్ ఆఫ్ ఫ్రీడమ్ ఆఫ్ బార్బడోస్ అవార్డు'ను ఇటీవల ఎవరికి ప్రదానం చేశారు? **జ:** ప్రధాని నరేంద్ర మోదీ (ప్రధాని తరఫున ఈ పురస్కారాన్ని కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గరీటా అందుకున్నారు.)



* ది లాన్సెట్ అధ్యయనం ప్రకారం భారత్‌లో 2050 నాటికి దాదాపు ఎంతమంది ఊబకాయం బారిన పడే అవకాశం ఉంది? **జ:** 44.9 కోట్లు

మాదిరి ప్రశ్నలు

మంది (వీరిలో 21.8 కోట్ల మంది పురుషులు కాగా, 23.1 కోట్ల మంది మహిళలు. ప్రతి ముగ్గురిలో ఒకరు ఊబకాయంతో బాధపడే అవకాశం ఉందని లాన్సెట్ పేర్కొంది.)

* అంతర్జాతీయ నిరాయుధీకరణ, అణ్వాస్త్ర వ్యాప్తి నిరోధక అవగాహన దినోత్సవాన్ని (ఇంటర్నేషనల్ డే ఫర్ డిసార్మమెంట్ అండ్ నాన్ ప్రొలిఫిరేషన్ అవేర్‌నెస్)ఏటా ఏ రోజున నిర్వహిస్తారు? (నిరాయుధీకరణ, అణ్వాస్త్ర వ్యాప్తినిరోధక చర్యలపై అవగాహన కల్పించడానికి 2021లో ఐరాస సాధారణ సభ దీన్ని ఏర్పాటు చేసింది.) **జ:** మార్చి 5

* ఏ కేంద్రపాలిత ప్రాంతంలో నదీ క్రూయిజ్ పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి అక్కడి ప్రభుత్వం ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియాతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది? **జ:** జమ్మూ-కశ్మీర్

మరింత సమాచారం



మీ సందేహాలను మాకు పంపండి!

మెగా డీఎస్సీ-2025



ఈ పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులు సిలబస్, పరీక్ష తీరు, ప్రిపరేషన్ విధానాలకు సంబంధించి తమ సందేహాలను క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి పోస్టు చేయవచ్చు లేదా ఈ-మెయిల్‌కు పంపవచ్చు. వాటికి నిపుణులు సమాధానాలను అందిస్తారు.

help@eenadupratibha.net



అదే ప్రపంచంలో అతి చిన్న మొక్క!


ఉల్ఫియా

జీవరాశుల్లో వృక్ష రాజ్య సమూహం అత్యధిక సంఖ్యలో ఉంటుంది. స్వయం పోషకాలుగా మనుగడ సాగిస్తూ, జీవకోటికి కావాల్సిన ఆక్సిజన్‌ను అందించే ఆ వృక్షరాజ్యంలోని మొక్కలు పర్యావరణ వ్యవస్థలో అత్యంత కీలకంగా ఉన్నాయి. శైవలాల నుంచి అత్యంత ఎత్తుకు పెరిగే సిక్వియా వృక్షాల వరకు ఎంతో వైవిధ్యంతో కూడిన మొక్కల వర్గీకరణ, ఒక్కోజాతి లక్షణాలు, స్వరూప స్వభావాలు, ప్రత్యుత్పత్తి తీరు గురించి పోటీ పరీక్షార్థులకు ప్రాథమిక పరిజ్ఞానం ఉండాలి. విభిన్న లక్షణాలను ప్రదర్శించే మొక్కలు, వాటి ప్రత్యేకతలు, ఉపయోగాలపై అవగాహన కలిగి ఉండాలి.


శైవలాలు

వృక్ష రాజ్యం

డీఎస్సీ - 2025: బయాలజీ

1. కింది వాటిలో ఏకకణ శైవలం?
 1) వాల్వాక్స్ 2) స్పైరోగైరా
 3) కారా 4) క్లామిడోమోనాస్

2. కింది వాటిలో సత్య వాక్యాన్ని ఎన్నుకోండి.
 ఎ) స్లాథ్‌బేర్ సహజీవనానికి ఉదాహరణ.
 బి) సహనివేశ శైవలానికి ఉదాహరణ - వాల్వాక్స్
 సి) స్వయంపోషక థాలోఫైటా జీవులు - శైవలాలు
 డి) శైవల శాస్త్ర పితామహుడు-ఎం.ఒ.పి.అయ్యంగార్
 1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి
 3) ఎ, సి, డి 4) ఎ, బి

3. కిందివాటిలో తంతుయుత/ తంతు సహిత శైవలం కానిది-
 ఎ) వాల్వాక్స్ బి) యూలోథ్రిక్స్
 సి) స్పైరోగైరా డి) క్లామిడోమోనాస్
 1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, డి
 3) ఎ, డి 4) ఎ, బి

4. శైవలాల అధ్యయనాన్ని ఏమంటారు?
 1) ఫైకాలజీ 2) మైకాలజీ
 3) లైకేనాలజీ 4) లారింగాలజీ

5. రవి అనే విద్యార్థి శైవలాల్లో ఏర్పడే చలన సంయోగం కశాభయుత, ఒకే పరిమాణంలో సంయోగబీజాలను గమనించాను' అని నానితో అన్నాడు. రవి మాటలకు నాని స్పందిస్తూ 'కశాభాలు లేకుండా కూడా కొన్ని శైవలాల్లో ఏర్పడే సంయోగ బీజాలు చలిస్తాయి' అన్నాడు. ఆ ఇద్దరూ పరిశీలించిన శైవలాలు కిందివాటిలో ఏవై ఉంటాయి?
 1) ఇద్దరూ పరిశీలించింది - క్లామిడోమోనాస్
 2) రవి పరిశీలించింది క్లామిడోమోనాస్, నాని పరిశీలించింది స్పైరోగైరా
 3) రవి పరిశీలించింది స్పైరోగైరా, నాని పరిశీలించింది క్లామిడోమోనాస్
 4) రవి స్పైరోగైరాతోపాటు, క్లామిడోమోనాస్‌ను పరిశీలించాడు. కానీ నాని మాత్రం కేవలం క్లామిడోమోనాస్‌ను పరిశీలించాడు.

6. కిందివాటిలో అండ సంయోగం దేనిలో గమనించవచ్చు?
 1) వాల్వాక్స్ 2) ఫ్యూకస్
 3) స్పైరోగైరా 4) 1, 2

7. ఏ శైవల సముద్ర జాతులను ఆహారంగా తీసుకుంటారు?
 1) పోరిఫెరా 2) లామినేరియా
 3) సర్గాసమ్ 4) పైవన్నీ

8. కింది వాటిని జతపరచండి.

శైవలం	ఉపయోగం
1) జెలీడియం	ఎ) అయోడిన్ సేకరణ
2) లామినేరియా	బి) ఆక్సిజన్ కోసం, అంతరిక్ష ప్రయాణికులు
3) క్లోరెల్లా	సి) జున్నుగడ్డి
4) స్పైరులీనా	డి) ఏకకణ ప్రొటీన్లు

 1) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
 2) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి
 3) 1-ఎ, 2-సి, 3-డి, 4-బి
 4) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి

9. కింది వాటిలో ఆకుపచ్చ శైవలం కానిది?
 1) వాల్వాక్స్ 2) కారా
 3) ఫ్యూకస్ 4) క్లామిడోమోనాస్

10. వాదన-ఎ: ఫియోఫైసీ తరగతిలో నిల్వ ఆహారపదార్థం మానిటాల్.
 వాదన-బి: మానిటాల్ ఒక సంక్లిష్ట కార్బోహైడ్రేట్ . ఈ రెండింటిలో ఏది సరైంది?
 1) ఎ సరైంది, బి సరికాదు.
 2) ఎ, బి లు సరైనవి.
 3) ఎ, బి లు సరికావు.
 4) ఎ సరికాదు, బి సరైంది

11. కింది వాటిలో ఫ్లోరిడియన్‌కు సారూప్యంగా ఉన్న నిర్మాణాలు?
 1) అమైలోపెక్టిన్ 2) గ్లైకోజన్
 3) ఆల్జిన్ 4) 1, 2

12. కింది వాటిలో నిజమైన వేర్లు, కాండాలు, పత్రాలు లేని మొక్కలు?
 1) బ్రయోఫైట్లు 2) టెరిడోఫైట్లు
 3) వివృతబీజాలు 4) ఆవృతబీజాలు

13. లివర్‌వర్ట్స్‌లను కింది వాటిలో ఎందులో ఉంచారు?
 1) బ్రయాప్సిడా 2) ఆంథోసెరాటోప్సిడా
 3) హిపాటికోప్సిడా 4) పీటాప్సిడా

14. బ్రయోఫైట్లు కింది వాటిలో దేన్ని కలిగి ఉండవు?
 1) రైజాయిడ్లు 2) స్టైప్
 3) ఫిల్లాయిడ్లు 4) కాలాయిడ్లు

15. వాదన-ఎ: బ్రయోఫైట్ల పురుష బీజాశయాన్ని 'ఆంథరీడియం' అంటారు. దీని నుంచి కశాభయుత చలన పురుష బీజాలు ఏర్పడతాయి.
 వాదన-బి: బ్రయోఫైట్ల స్త్రీ సంయోగ బీజాశయాన్ని 'ఆర్కిగోనియం' అంటారు. ఇందులో ఒక అండం ఉత్పత్తి అవుతుంది.
 1) ఎ, బి లు సరైనవి. కానీ, ఎ కు బి సరైన వివరణ కాదు.
 2) ఎ, బి లు సరికావు.
 3) ఎ, బి లు సరైనవి. ఎ కు బి సరైన వివరణ.
 4) ఎ సరైంది, కానీ బి సరికాదు.

16. కింది వాటిలో ఏ తరగతి శైవలాల్లో కశాభాల సంఖ్య అధికం?
 1) ఫియోఫైసీ 2) క్లోరోఫైసీ
 3) రోడోఫైసీ 4) 1, 2

17. కింది వాటిలో అసత్య వాక్యాన్ని ఎంచుకోండి.
 1) మాస్ మొక్కలు.. క్షీరదాలకు, పక్షులకు ఆహారంగా ఉపయోగపడవు.
 2) స్ఫాగ్నం నుంచి వచ్చే ఇంధనం - పీట్
 3) బ్రయోఫైట్లు, లైకేన్లు సహజీవనంలో పాల్గొని మృత్తికను ఏర్పాటు చేస్తాయి.
 4) బ్రయోఫైటాలో మూడు తరగతులు ఉంటాయి.

18. కింది వాటిని జతపరచండి.

మొక్క పేరు	ఆర్థిక ప్రాముఖ్యత
1) సిక్వియా	ఎ) సజీవ శిలాజం
2) గింకో	బి) ప్రపంచంలో అత్యంత ఎత్తుకు పెరిగే మొక్క
3) స్ట్రోబియాంథస్	సి) వృక్షరాజ్యంలో అతిపెద్ద అండం ఉన్న మొక్క
4) సైకస్	డి) ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి పుష్పించే మొక్క

 1) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
 2) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ
 3) 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
 4) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి

19. కింది వాటిలో ఏ మొక్కలు మృత్తిక బంధకాలుగా ఉపయోగపడతాయి?
 1) థాలోఫైట్లు 2) బ్రయోఫైట్లు
 3) టెరిడోఫైట్లు 4) పైవన్నీ

20. కింది వాటిలో భిన్న సిద్ధబీజ మొక్క ఏది?
 ఎ) సాల్వీనియా బి) సెలాజినెల్లా
 సి) స్ఫాగ్నం డి) కస్క్యూటా
 1) ఎ, బి, సి, డి 2) ఎ, బి,
 3) ఎ, సి 4) ఎ, సి, డి


సిక్వియా

21. కింది వాటిలో ఏ మొక్క వలితకిసలియ విన్యాసాన్ని ప్రదర్శిస్తుంది?
 1) డయాఫైరస్ 2) ఈక్విజిటం
 3) స్ఫాగ్నం 4) గింకో

22. ప్రపంచంలో అతి చిన్న మొక్క ఏది?
 1) లెమ్నా 2) గింకో 3) ఉల్ఫియా 4) సిక్వియా

23. సిద్ధబీజాశయం ఒకే ఒక్క ఉపరితల కణం నుంచి అభివృద్ధి చెందడాన్ని ఏమంటారు?
 1) లెప్టోస్పోరాంజియేట్ 2) యూస్పోరాంజియేట్
 3) పాలి స్పోరాంజియేట్ 4) 1, 2

24. ఆవృతబీజాల ఫలదీకరణలో పరాగనాళ మార్గాన్ని ఏర్పడడంలో సహాయపడేవి?
 1) ప్రతిపాదక కణాలు 2) సహాయక కణాలు
 3) స్త్రీబీజ కణపరికరం 4) సంయోగబీజాలు

25. కింది ఏ తరగతి శైవలాలు క్లోరోఫిల్ ఎ, డి లను కలిగి ఉంటాయి?
 1) రోడోఫైసీ 2) ఫియోఫైసీ
 3) క్లోరోఫైసీ 4) 1, 2

26. ఆవృతబీజాల లైంగిక అవయవంలో 3వ వలయంలోని అగ్రభాగాన ఉన్న తల్పం/ దిండు ఆకారాన్ని పోలిన నిర్మాణాన్ని ఏమంటారు?
 1) పరాగనాళం 2) పరాగకోశం
 3) కీలాగ్రం 4) అండాశయం

27. కింది వాటిలో వేటిలో ఏర్పడిన సంయోగ బీజదాలకు స్వతంత్ర జీవనం ఉండదు?
 1) బ్రయోఫైటా 2) టెరిడోఫైటా
 3) ఆవృతబీజాలు 4) వివృతబీజాలు

28. అండాంతః కణజాలంలోని స్థూలసిద్ధబీజ మాతృకణం స్థితి?
 1) ఏక స్థితికం 2) ద్వయ స్థితికం
 3) త్రయ స్థితికం 4) షట్ స్థితికం

29. మార్కాంషియాలో సిద్ధబీజ వ్యాప్తికి తోడ్పడేది?
 1) పరాగనాళం 2) గుళిక
 3) పాదం 4) ఇల్లేటర్లు

30. పరిణామక్రమం ఆధారంగా ఆవృతబీజాల్లో మొదట రూపాంతరం చెందినవి?
 1) ద్విదళబీజాలు 2) ఏకదళబీజాలు
 3) 1, 2 4) ఏదీకాదు

31. కింది వాటిలో ఆవ మొక్కకు సంబంధించి సరైన సమాచారాన్ని ఎన్నుకోండి.
 1) ద్విదళ, సమాంతర ఈనెల వ్యాపనం
 2) ద్విదళ జాలాకార ఈనెల వ్యాపనం
 3) ఏకదళ సమాంతర ఈనెల వ్యాపనం
 4) ఏకదళ ద్విదళ సమాంతర ఈనెల వ్యాపనం

32. పుష్పం అధ్యయనాన్ని ఏమంటారు?
 1) ఆర్థ్రాలజీ 2) ఆంథాలజీ
 3) స్పెర్మటాలజీ 4) 1, 2

33. ప్రపంచంలో అతి పెద్ద విత్తనం ఉన్న మొక్క?
 1) లోడిషియా 2) లెమ్నా
 3) ఆర్కిడ్ 4) మోనోఫిలం

34. మొదటి ఎంబ్రియోఫైట్ మొక్కలు?
 1) టెరిడోఫైట్లు 2) థాలోఫైట్లు
 3) వివృతబీజాలు 4) బ్రయోఫైట్లు

35. అతిపెద్ద పుష్పం ఉన్న మొక్కకు ఏ జంతువు పరాగసంపర్క కారకంగా పనిచేస్తుంది?
 1) ఏనుగు 2) పాము
 3) ఉడత 4) చిలుక



రచయిత: వట్టిగౌనిపల్లి పద్మనాభం

సమాధానాలు

1-4; 2-1; 3-3; 4-1; 5-2; 6-4; 7-4; 8-1; 9-3; 10-2; 11-4; 12-1; 13-3; 14-2; 15-3; 16-2; 17-1; 18-1; 19-3; 20-2; 21-1; 22-3; 23-1; 24-2; 25-1; 26-2; 27-4; 28-2; 29-4; 30-1; 31-2; 32-2; 33-1; 34-4; 35-1.

(c) eenadu


జాతీయ సాంకేతిక దినోత్సవం

మే 11

చరిత్రలో ఈనాడు

పోఖ్రాన్ అణు పరీక్ష విజయవంతమైన సందర్భంగా మన దేశంలో ఏటా మే 11న జాతీయ సాంకేతిక దినోత్సవంగా (National Technology Day) నిర్వహిస్తారు. భారతీయ శాస్త్రవేత్తలు, పరిశోధకుల శాస్త్ర - సాంకేతిక విజయాలను గుర్తు చేసుకోవడం ఈ రోజు ముఖ్య ఉద్దేశం. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే సాంకేతికత ముఖ్య పాత్ర పోషిస్తుంది.

■ మానవ దైనందిన జీవితంలో టెక్నాలజీ భాగంగా మారింది. ఏదో ఒక రూపంలో మనం దీన్ని ఉపయోగిస్తూనే ఉన్నాం. వివిధ దేశాలు ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతలను ప్రవేశపెడుతూనే ఉన్నాయి. భారత్ కూడా ఈ రంగంపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, సాంకేతిక పెట్టుబడులకు అత్యంత అనుకూల దేశాల జాబితాలో భారత్ ప్రపంచవ్యాప్తంగా మూడో స్థానంలో ఉంది. అంతరిక్ష రంగ పరిశోధనల్లో అగ్రగామి



అయిదు దేశాల్లో (అమెరికా, చైనా, రష్యా, భారత్, జపాన్) భారత్ ఒకటి.

■ గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ (జీఐఐ) 2024 ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ ఆవిష్కరణలు చేస్తోన్న దేశాల్లో భారత్ 38.3 స్కోరుతో 39వ స్థానంలో ఉంది. మొత్తం 133 దేశాలు ఇందులో ఉన్నాయి. సూచీలో టాప్-10 దేశాలను పరిశీలిస్తే..

ర్యాంక్	దేశం	స్కోరు
1	స్విట్జర్లాండ్	67.5
2	స్వీడన్	64.5
3	అమెరికా	62.4
4	సింగపూర్	61.2
5	బ్రిటన్	61.0
6	దక్షిణ కొరియా	60.9
7	ఫిన్లాండ్	59.4
8	నెదర్లాండ్స్	58.8
9	జర్మనీ	58.1
10	డెన్మార్క్	57.1

చారిత్రక నేపథ్యం:

1998, మే 11న రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో భారత్ విజయవంతంగా అణుపరీక్షలు నిర్వహించింది. 'ఆపరేషన్ శక్తి'గా పేర్కొనే ఈ మిషన్ మన దేశ అణు సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది. ఈ పరీక్ష విజయవంతమయ్యేందుకు కారణమైన శాస్త్రవేత్తలు, ఇంజినీర్ల కృషిని అభినందించడంతోపాటు శాస్త్ర, సాంకేతికత ప్రాముఖ్యాన్ని ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో నాటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ ఏటా మే 11న 'జాతీయ సాంకేతిక దినోత్సవం'గా జరుపుకోవాలని తీర్మానించారు. 1999 నుంచి ఏటా దీన్ని నిర్వహిస్తున్నారు.

646 Word of the Day

Affluence

Telugu meaning: ఐశ్వర్యం, సంపద


English meaning: The word affluence (యాఫ్లుయన్స్) is a noun that describes the state of having a lot of wealth or abundance.

Synonyms: Wealth, Prosperity


Antonyms: Poverty, Scarcity

Usage: **1.** The affluence of the city was visible through its luxurious buildings and thriving businesses.

2. Access to better education is often easier for those living in affluence.



ప్రధానమంత్రి పదవి దేశంలోనే అత్యంత శక్తిమంతమైంది. పార్లమెంటరీ ప్రభుత్వంలో రాష్ట్రపతి రాజ్యాంగాధినేత అయితే ప్రధానమంత్రి వాస్తవాధికారిగా వ్యవహరిస్తారు. కేంద్ర ప్రభుత్వంలో ముఖ్యమైన కార్య నిర్వహణాధిపతి. కేంద్ర మంత్రిమండలికి నాయకుడిగా అనేక అధికారాలను కలిగి ఉంటారు. దేశ రక్షణ, ఆర్థిక, విదేశీ సంబంధాలు, ఇతర అనేక అంశాలు ప్రధాని సమర్థతపైనే ఆధారపడి ఉంటాయి. పోటీపరీక్షార్థులు ప్రధాని నియామకం, అధికారాలు, విధులు, తదితరాలపై అవగాహన కలిగి ఉండాలి.



మంత్రిమండలికి నాయకుడు భారతదేశ వాస్తవాధికారి

పోటీ పరీక్షల ప్రత్యేకం
ఇండియన్ పాలిటీ

భారత ప్రధానమంత్రి

భారతదేశం పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానాన్ని అనుసరిస్తోంది. రాజ్యాంగంలోని 75(1)వ అధికరణ భారత ప్రధాని నియామకం గురించి తెలియజేస్తుంది. భారత ప్రధానమంత్రిని 'సమానుల్లో ప్రథముడు'గా అభివర్ణిస్తారు. ప్రధానిని రాష్ట్రపతి నియమిస్తారు.

■ లోక్‌సభ సాధారణ ఎన్నికల అనంతరం, సభలో మెజార్టీ పార్టీ నాయకుడిని ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా రాష్ట్రపతి ఆహ్వానిస్తారు.

■ ఒకవేళ ఏ పార్టీకీ మెజార్టీ రాని పక్షంలో సంకీర్ణ కూటమి నాయకుడిని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానిస్తారు.

■ ప్రధానిగా నియమితులవ్వాలంటే లోక్‌సభలో మెజార్టీ పార్టీ నాయకుడిగా మాత్రమే కాకుండా పార్లమెంట్ సభ్యుడై ఉండాలి.

■ నియామకం నాటికి పార్లమెంట్‌లో సభ్యత్వం లేకపోతే ప్రధానమంత్రిగా నియమించిన తేదీ నుంచి 6 నెలల్లో పార్లమెంట్ ఉభయసభల్లో ఏదో ఒక సభలో సభ్యత్వం పొందాలి. ప్రధానమంత్రి ఎంపిక, ఆహ్వానం, నియామక విషయాల్లో రాష్ట్రపతి అధికారాలను న్యాయస్థానాల్లో ప్రశ్నించే వీలులేదు.

ప్రధానమంత్రి ప్రమాణ స్వీకారం

ప్రధాని, కేంద్ర మంత్రిమండలి సభ్యులు రాష్ట్రపతి సమక్షంలో రాజ్యాంగంలోని 3వ షెడ్యూల్ ప్రకారం ప్రమాణ స్వీకారం చేస్తారు. ప్రకరణ 75 (4) ప్రకారం రాష్ట్రపతి ప్రధానమంత్రితో పదవీ ప్రమాణ స్వీకారం చేయిస్తారు. దేశ సమగ్రతను, సార్వభౌమత్వాన్ని సంరక్షిస్తానని, దేశ గౌరవానికి భంగం వాటిల్లనివ్వనని, నిజాయతీతో విధులు నిర్వర్తిస్తానని, ప్రజల పట్ల భేదభావాలు చూపనని, అధికార రహస్యాలు రక్షిస్తానని ప్రధాని ప్రమాణం చేస్తారు.

పదవీకాలం – జీతభత్యాలు: ప్రధానమంత్రి, ఇతర మంత్రుల జీతభత్యాలను పార్లమెంట్ చట్టం ద్వారా నిర్ణయిస్తుంది.

◆ ప్రధానమంత్రి పదవికి నిర్దిష్ట కాలపరిమితి లేదు. కానీ సాధారణంగా ప్రధానమంత్రి పదవీకాలం అయిదేళ్లు.

◆ లోక్‌సభలో మెజార్టీ సభ్యుల మద్దతు ఉన్నంతకాలం ప్రధానమంత్రిని తొలగించే అధికారం రాష్ట్రపతికి లేదు.

◆ ప్రధాని లోక్‌సభ విశ్వాసం కోల్పోతే రాజీనామా చేయాలి, లేదంటే రాష్ట్రపతి ఆయన్ని పదవి నుంచి తొలగిస్తారు.

మంత్రిమండలి అధిపతి: ప్రధానమంత్రి కేబినెట్‌కు నాయకత్వం వహిస్తారు. మంత్రిమండలి ఎంపికలో తుది నిర్ణయం ఆయనదే.

◆ ప్రధానమంత్రి సలహా మేరకే రాష్ట్రపతి మంత్రుల నియామకం, శాఖల కేటాయింపు, తొలగింపు చేపడతారు.

◆ కేబినెట్ సమావేశ అజెండాను నిర్ణయించడంతో పాటు సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు.

◆ ప్రధానమంత్రి రాజీనామా చేస్తే మంత్రిమండలి రద్దవుతుంది.

◆ ప్రకరణ 78 ప్రకారం ప్రధానమంత్రి ప్రభుత్వానికి సంబంధించిన అన్ని నిర్ణయాలను రాష్ట్రపతికి తెలియజేస్తారు.

◆ రాష్ట్రపతికి, మంత్రిమండలికి మధ్య అనుసంధానకర్తగా ప్రధానమంత్రి ఉంటారు.

◆ సాధారణంగా ప్రధానమంత్రి లోక్‌సభ నాయకుడిగా వ్యవహరిస్తారు. ఒకవేళ ప్రధాని రాజ్యసభ సభ్యుడు అయితే లోక్‌సభలో తన ప్రతినిధిగా మరొకరిని నియమిస్తారు.

◆ ప్రధానమంత్రి జాతి నాయకుడిగా వ్యవహరిస్తూ పార్టీకి, ప్రభుత్వానికి మధ్య ప్రధాన వారధిగా ఉంటారు.

◆ దేశీయ, అంతర్జాతీయ విషయాలపై కేంద్ర ప్రభుత్వ విధానాలను పార్లమెంట్ సభ్యులకు తెలియజేస్తారు.

అధ్యక్ష పదవులు: ప్రధానమంత్రి పదవిరీత్యా నీతి ఆయోగ్, భారత విపత్తు నిర్వహణ సంస్థ, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశాలు, జాతీయ భద్రతా మండలి, జాతీయ నైపుణ్యతా అభివృద్ధి మండలి, కేంద్రీయ హిందీ సమితికి అధ్యక్షుడిగా, అంతర్రాష్ట్ర కౌన్సిల్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.

ప్రధానమంత్రి	పదవీకాలం
జవహర్‌లాల్ నెహ్రూ	1947 - 1964
గుల్జారీలాల్ నందా	1964 (మే - జూన్)
లాల్ బహదూర్‌శాస్త్రి	1964 - 1966
గుల్జారీలాల్ నందా	1966 (జనవరి)
ఇందిరాగాంధీ	1966 - 1977
మొరార్జీ దేశాయ్	1977 - 1979
చరణ్‌సింగ్	1979 - 1980
ఇందిరాగాంధీ	1980 - 1984
రాజీవ్‌గాంధీ	1984 - 1989
విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్	1989 - 1990
చంద్రశేఖర్	1990 - 1991
పి.వి.నరసింహారావు	1991 - 1996
ఎ.బి. వాజ్‌పేయీ	1996, 1998-99, 1999-04
హెచ్.డి.దేవెగౌడ	1996-1997
ఐ.కె.గుజ్రాల్	1997-1998
డా. మన్మోహన్‌సింగ్	2004-2014
నరేంద్ర మోదీ	2014 - ప్రస్తుతం

కేంద్ర మంత్రిమండలి

మనదేశంలో పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానం అమలులో ఉంది. రాజ్యాంగంలోని 74, 75 అధికరణలు కేంద్ర మంత్రిమండలి నిర్మాణం, అధికారాలు - విధుల గురించి తెలియజేస్తాయి.

■ 74వ ప్రకరణ రాష్ట్రపతికి సహాయ సహకారాలు అందించేందుకు మంత్రిమండలి ఉంటుందని వివరిస్తుంది.


■ 74(1) ప్రకారం దేశ పరిపాలన నిర్వహణలో రాష్ట్రపతికి సహాయం, సలహాలు ఇచ్చేందుకు ప్రధానమంత్రి, ప్రధానమంత్రి అధ్యక్షతన కేంద్ర మంత్రిమండలి ఉంటుంది.

■ 75(3) ప్రకరణ కేంద్ర మంత్రిమండలి సమష్టిగా లోక్‌సభకు బాధ్యత వహించాలని తెలియజేస్తుంది.

■ కేంద్ర కార్యనిర్వహణ శాఖలో కేంద్ర మంత్రిమండలి 3 రకాల మంత్రులను కలిగి ఉంటుంది.

1. కేబినెట్ మంత్రులు
2. స్టేట్ మంత్రులు (స్వతంత్ర హోదా)
3. డిప్యూటీ మంత్రులు (స్వతంత్ర హోదాలేని మంత్రులు)

■ మంత్రిమండలి, కేబినెట్ పదాలను పర్యాయ పదాలుగా ఉపయోగిస్తుంటారు. కానీ వాస్తవానికి వాటి మధ్య స్పష్టమైన తేడా ఉంది. మంత్రిమండలిలో అనేక రకాల మంత్రులు ఉంటారు. ఇది విస్తృతమైంది. కేబినెట్‌లో సీనియర్ మంత్రులు మాత్రమే ఉంటారు.



రచయిత
డా. వి.కుమారస్వామి
విషయ నిపుణులు

జనరల్ స్టడీస్ - భారతదేశ సమాజం

సాధారణ పరిభాషలో సమాజాన్ని అధ్యయనం చేయడాన్నే సమాజశాస్త్రంగా పరిగణిస్తారు. ఇది అనేక శాస్త్రవేత్తల వల్ల వృద్ధి చెంది, వివిధ సామాజిక ప్రక్రియలను, మార్పులను అధ్యయనం చేసేందుకు దోహదపడింది. సమాజశాస్త్రాన్ని ఒకప్పుడు సామాజిక తత్వశాస్త్రంగా నిర్వచించారు. తర్వాత దీన్నే చరిత్ర తత్త్వశాస్త్రంగా, సామాజిక భౌతికశాస్త్రంగా పిలుస్తున్నారు.

భారతీయ సామాజిక నిర్మితి

19వ శతాబ్దం నుంచి సమాజశాస్త్రం ఒక స్వయం ప్రతిపత్తి గల శాస్త్రంగా ఆవిర్భవించింది.

☛ జాన్ స్టువర్ట్ మిల్ సోషియాలజీకి బదులుగా Ethnology అనే పదాన్ని ఉపయోగించారు. చాలామంది శాస్త్రవేత్తలు దీన్ని Sociologyగా వాడటం వల్ల ఈ పదమే స్థిరపడిపోయింది.

☛ 1838లో Sociology అనే పదాన్ని మొదటిసారిగా ఉపయోగించారు.

☛ Society అనే ఆంగ్ల పదం Socious అనే లాటిన్ పదం నుంచి వచ్చింది. దీని అర్థం సామాజిక సహచరత్వం లేదా friendship.



సామాజిక నిర్మితి

హెచ్.ఎం.జాన్సన్ తన సోషియాలజీ గ్రంథంలో ఒక సామాజిక వ్యవస్థలో వివిధ భాగాలను తగిన రీతిలో వివిధ స్థాయుల్లో పొందుపరిచే విధానమే సామాజిక నిర్మితి అని పేర్కొన్నారు.

■ సామాజిక నిర్మితి అనే పదాన్ని మొదటగా ఉపయోగించినవారు హెర్బర్ట్ స్పెన్సర్, కాగా ఎమైల్ దుర్ఖైమ్ Social Physiologyగా పిలిచారు.

■ సమాజంలోని వివిధ సామాజిక సంస్థలు, విభిన్న పాత్రలు, అంతస్తులు, మానవుల మధ్య పరస్పర సంబంధాలను క్రమబద్ధీకరించే వివిధ రకాల ఏర్పాట్లు సమాజానికి ఆధారంగా నిలుస్తుంటాయి. ఈ అంశాలను 'సామాజిక నిర్మితి' అంటారు.

సమాజం ప్రకార్యాలు

సామాజిక లేదా సంఘజీవనం లేకుండా మానవ మనుగడ సాధ్యం కాదు.

■ పుట్టినప్పటి నుంచి చనిపోయేంతవరకు మానవులు వారి రకరకాల అవసరాలను సమూహ జీవనం ద్వారానే తీర్చుకుంటారు.

సమాజాల వర్గీకరణ


■ ఆయా సమాజాల లక్షణాల ఆధారంగా మానవ సమాజాన్ని శాస్త్రవేత్తలు వివిధ రకాలుగా వివరించారు.

■ జర్మనీకి చెందిన ఫెర్డినాండ్ టోనిస్ అనే శాస్త్రవేత్త సమాజాన్ని, అందులో ఉండే మనుషుల మధ్య సంబంధాల ఆధారంగా రెండు రకాలుగా వర్గీకరించారు.

1. జెమిన్ షాఫ్ట్ 2. జెషల్ షాఫ్ట్

సమాజం - స్వభావం, నిర్వచనాలు; వివిధ సామాజిక శాస్త్రవేత్తల అభిప్రాయాలు; ముఖ్య లక్షణాలు; శాస్త్రవేత్తలు సమాజాన్ని వర్గీకరించిన తీరుతోపాటు మాదిరి ప్రశ్నలతో సహా పూర్తి సమాచారం ఈ-బుక్ రూపంలో 'ఈనాడు ఈప్రతిభ జనరల్ స్టడీస్ ఈ-బుక్స్' కోర్సులో అందుబాటులో ఉంది. మరిన్ని వివరాలకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

Current Affairs



American Cardinal Robert Prevost (69) was elected as the 267th pope on May 8, 2025. He chose the paple name Leo XIV following his election. He is elected the first American pope in history, succeeding Pope Francis. Now he is leader of the world's 1.4 billion Catholics.



The first 'Arnala' class Anti Submarine warfare Shallow Water Craft was officially handed over to the Indian Navy at the L&T Shipyard, Kattupalli in Tamil Nadu, on 8 May 2025. Arnala is named after the historic fort 'Arnala' located off Vasai, Maharashtra, a reflection of India's rich maritime heritage. It has been bulit by the Kolkata - based defence shipyard, Garden Reach Shipbuilders and Engineers, on a public private partnership,with an indigenous content of 80%.

The Central Council for Research in Ayurvedic Sciences (CCRAS), under the Ministry of AYUSH, revived two rare and significant ayurvedic, manuscripts - Dravya Ratnakara Nighantu and Dravya Namakara Nighantu. The publications were unveiled during an event organised by the RRAP Central Ayurveda Research Institute in Mumbai on 7th May 2025.

✦ Dravya Ratnakara Nighantu was authored by Mudgala Pandita in 1480 A.D. Dravya Namakara Nighantu was authored by Bhisma Vaidya.

For more Current Affairs: Scan QR code

నోటిఫికేషన్స్

ఫ్యాకల్టీ పోస్టులు

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్), మంగళగిరి ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. మొత్తం పోస్టుల సంఖ్య 50. దరఖాస్తు ఫీజు రూ.3100. అర్హులైన అభ్యర్థులు 2025, మే 25లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

మెయింటైనర్ పోస్టులు

బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (బీఎంఆర్‌సీఎల్) మెయింటైనర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం పోస్టుల సంఖ్య 150. ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ 22 మే 2025.

దరఖాస్తు చేశారా..?

కింది ఉద్యోగాలు/ ప్రవేశాలకు నేడే (మే 11) చివరి తేదీ

☛ రైల్వేలో 9,970 అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టులు. మెట్రిక్యులేషన్‌తో పాటు ఐటీఐ ఉత్తీర్ణులు అర్హులు.

☛ ఎన్ఐఈపీఎండీలో కన్సల్టెంట్ పోస్టులు. డిప్లొమా/ డిగ్రీ, పీజీ, ఎంకాం, పీహెచ్‌డీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉన్నవారు అర్హులు.

☛ భారత వాయుసేన - అగ్నివీర్ వాయు (మ్యుజీషియన్) ఇన్‌టేక్ 01/2026. మెట్రిక్యులేషన్/ టెన్త్ ఉత్తీర్ణులు అర్హులు.

☛ ఏపీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ పీజీసెట్) - 2025

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

మెగా డీఎస్సీ 2025 ప్రత్యేకం

మ్యాథమెటిక్స్

సాధారణ వడ్డీ

1. A అనే వ్యక్తి వద్ద B రూ.2500, C కొంతసొమ్ము తీసుకున్నారు. ఇరువురు 7% సాధారణ వడ్డీ చొప్పున అప్పుగా తీసుకుంటే, నాలుగేళ్ల తర్వాత Aకి రూ.1120 వడ్డీ వచ్చింది. అయితే Cకి ఇచ్చిన అప్పు ఎంత?
1) రూ.1500 2) రూ.6500
3) రూ.4000 4) రూ.700

2. A అనే వ్యక్తి రూ.5000లను రెండేళ్ల కాలానికి Bకి, రూ.3000లను నాలుగేళ్ల కాలానికి Cకి ఒకే వడ్డీరేటుతో అప్పుగా ఇచ్చాడు. ఆ ఇరువురు Aకి చెల్లించిన మొత్తం వడ్డీ రూ.2200. అయితే సంవత్సరానికి వడ్డీరేటు ఎంత?
1) 7% 2) $7\frac{1}{8}$% 3) 10% 4) 5%

3. రూ.1500పై ఇద్దరు వ్యక్తుల నుంచి మూడేళ్ల తర్వాత వచ్చిన సాధారణ వడ్డీలో వ్యత్యాసం రూ.13.50. అయితే వారిద్దరికీ అప్పు ఇచ్చిన వడ్డీరేటులో తేడా?
1) 0.4.% 2) 0.3%
3) 0.2% 4) 0.1%

4. A, B అనే రెండు బ్యాంకులు ఇచ్చే సాధారణ వడ్డీరేట్ల నిష్పత్తి 5 : 4గా ఉంది. ఒక వ్యక్తి తన పెట్టుబడిని రెండు బ్యాంకుల్లోనూ జమ చేయాలనుకుంటున్నాడు. అయితే అర్థ సంవత్సరానికి సమానంగా సాధారణ వడ్డీ పొందాలంటే ఏ నిష్పత్తిలో పెట్టుబడి పెట్టాలి?
1) 5 : 4 2) 4 : 5
3) 2 : 5 4) 5 : 2

5. ఒక వడ్డీ వ్యాపారి పెట్టుబడిలో ఏడాదికి సాధారణ వడ్డీరేటు 8% నుంచి $7\frac{3}{4}$% తగ్గింది. దీంతో ఏడాదికి వచ్చే ఆదాయంలో రూ.61.50 క్షీణత వచ్చింది. అయితే అతడి పెట్టుబడి ఎంత?
1) రూ.26,000 2) రూ.23,800
3) రూ.22,400 4) రూ.24,600

6. ఒక వ్యక్తి తీసుకున్న అప్పు 5% సాధారణ వడ్డీ రేటుతో నాలుగేళ్లకు మొత్తంగా రూ.6450 అవుతుంది. దీన్ని పూర్తిగా చెల్లించాలంటే వార్షిక చెల్లింపు ఎంత?
1) రూ1550 2) రూ1600
3) రూ1500 4) రూ1400

7. అసలు రూ.64ను సాధారణ వడ్డీకి రెండేళ్లకు అప్పుగా ఇస్తే మొత్తం రూ.83.20 అయ్యింది. అసలు రూ.86ను అదే బారువడ్డీ రేటుకు నాలుగేళ్లకు అప్పుగా ఇస్తే ఎంత మొత్తం అవుతుంది?
1) రూ.137.60 2) రూ.127.40
3) రూ.124.70 4) రూ.114.80

8. సాధారణ వడ్డీతో రూ.7200 ఆరేళ్ల కాలంలో మొత్తం రూ.9360 అవుతుంది. అయితే వడ్డీరేటును 4 శాతం పెంచితే వచ్చే మొత్తం ఎంత?
1) రూ.12,880 2) రూ.10,880
3) రూ.10,080 4) రూ.11,088

9. ఒక బ్యాంకు x అనే వ్యక్తికి 12.5% బారువడ్డీకి రూ.30,00,000లను, y అనే వ్యక్తికి 10.5% సాధారణవడ్డీకి రూ.10,00,000లను t సంవత్సరాలకు అప్పుగా ఇచ్చింది. ఆ కాలం (t) పూర్తయిన తర్వాత బ్యాంకుకు రూ.16,80,000 వడ్డీ వస్తే, కాలం ఎంత?
1) 4 2) 3 3) $2\frac{1}{2}$ 4) $3\frac{1}{2}$

10. 5% సాధారణ వడ్డీతో రెండేళ్లలో మొత్తం రూ.132 అయితే ప్రస్తుత సొమ్ము విలువ ఎంత?
1) 122 2) 112
3) 120 4) 118.80

11. ఒక భాగంపై సంవత్సరానికి 10%తో నాలుగేళ్లకు వచ్చే బారువడ్డీ, మరో భాగంపై సంవత్సరానికి 8%తో ఆరేళ్లకు వచ్చే బారువడ్డీకి సమానమయ్యేటట్లు రూ.2200 మొత్తాన్ని రెండు భాగాలుగా వడ్డీకి ఇచ్చారు. అయితే మొదటి భాగం ఎంత? (రూ.లలో)
1) 800 2) 1400
3) 1200 4) 1000

12. కొంత మొత్తంపై సాధారణ వడ్డీ దాని అసలులో $\frac{9}{4}$ వ వంతు. సంవత్సరాల సంఖ్య, సంవత్సరానికి వడ్డీరేటుతో సమానం. అయితే సంవత్సరానికి వడ్డీరేటు ఎంత?
1) 15% 2) 13%
3) 10% 4) 12%

13. ఏడాదికి $9\frac{1}{2}$ వడ్డీరేటు చొప్పున రూ.5800 అసలుపై 2 సంవత్సరాల 3 నెలలకు ఎంత బారువడ్డీ వస్తుంది?
1) రూ.1239.75 2) రూ.1410.50
3) రూ.1290 4) రూ.900.12

14. కొంత సరళ వడ్డీరేటుతో రూ.13500 అసలు అయిదేళ్లలో రూ.16500 మొత్తంగా అవుతుంది. అయితే వడ్డీరేటు ఎంత?
1) 5.4% 2) 4.4%
3) 6.5% 4) 5.6%

15. A నుంచి B రూ.730 ను మూడేళ్లకు ఏడాదికి 12% వడ్డీరేటు చొప్పున తీసుకున్నాడు. ఆ డబ్బుకు మరికొంత సొమ్మును జతచేసి సంవత్సరానికి 14% వడ్డీరేటుతో C అనే వ్యక్తికి అప్పుగా ఇచ్చాడు. ఈ మొత్తం వ్యవహారంలో అతడికి రూ.110 లాభం వచ్చింది. అయితే అతడు ఎక్కువగా జతచేసిన సొమ్ము ఎంత?
1) రూ.154.12 2) రూ.144.5
3) రూ.165.28
4) రూ.157.6

సమాధానాల కోసం క్యూఆర్ స్కాన్ చేయండి

రచయిత: బూసర గణేశ్

(c) eenadu

aha@eenadu.in

ఆహా! ఈనాడు .. ఏమి రుచి

ఆదివారం మే 11, 2025 21

మిల్లెట్ వంటలు నిమిషాల్లో..



చిరుధాన్యాలు ఆరోగ్యానికి మంచివన్న సంగతి మనందరికీ తెలిసిందే. వాటిని తరచూ తినేందుకు వీలుగా ఇన్‌స్టంట్ పౌడర్ ఇంట్లోనే చేసుకోవచ్చు.

ఎలా చేయాలంటే..

మిల్లెట్ పౌడర్ కోసం.. పరిగెలు (ప్రోసో మిల్లెట్) రెండు కప్పులు, సగ్గుబియ్యం ఒక కప్పు చొప్పున తీసుకోవాలి. ఈ కొలతల ప్రకారం ఇంకా ఎక్కువ పరిమాణంలో చేసుకోవచ్చు. రెండింటినీ విడివిడిగా గ్రైండ్ చేసి.. తర్వాత కలపాలి. ఈ పొడిని తడి లేని, గాలి చొరబడని సీసాలో భద్రం చేసుకుంటే.. పిండి రుబ్బాల్సిన పని లేకుండా ఇన్‌స్టంట్‌గా ఇడ్లీ, దోశలు చేసుకోవచ్చు. కప్పు పిండిలో తగినన్ని నీళ్లు, రెండు టేబుల్‌స్పూన్ల పెరుగు, చిటికెడు ఉప్పు, వంటసోడా కలిపి.. అరగంట నానబెడితే ఇడ్లీ, దోశ, ఢోక్లా ఏదైనా చేసుకోవచ్చు. ముఖ్యంగా ఉపవాసం విరమించాక శ్రమ లేకుండా దీంతో ఫలహారం చేసుకోవచ్చు, వెంటనే శక్తి చేకూరుతుంది.

వడ లాంటి ఇడ్లీ

పాకవంట



ఇడ్లీ, వడ తరచూ చేసుకునేవే. కానీ.. ఇడ్లీ లాంటి వడ లేదా వడ లాంటి ఇడ్లీ ఎప్పుడైనా తిన్నారా? అయితే ఇప్పుడు ప్రయత్నించి చూడండి. అందుకోసం.. అటుకులు - కప్పు, పెరుగు, ఉప్మారవ్వ - అర కప్పు చొప్పున, ఉప్పు - రుచికి తగినంత, పచ్చిమిరపకాయలు - 2, కొత్తిమీర తరుగు - గుప్పెడు, అల్లం-పచ్చిమిర్చి ముద్ద - చెంచా, పుదీనా తరుగు - 2 చెంచాలు, నూనె - రెండు చెంచాలు, కరివేపాకు రెబ్బలు - 2, ఆవాలు - అర చెంచా, పసుపు - పావు చెంచా చొప్పున తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. అటుకులను కడిగి, నీళ్లు లేకుండా గట్టిగా పిండేయాలి. అందులో పుదీనా తరుగు, రవ్వ, పెరుగు, ఉప్పు, అల్లం-పచ్చిమిర్చి ముద్ద, కొత్తిమీర తరుగు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో గారెలు చేసి.. సిలికాన్ కోటెడ్ పేపర్ పరిచిన ఇడ్లీ పాత్రలో సుమారు పావుగంట ఉడికించాలి. కడాయిలో నూనె వేడయ్యాక.. ఆవాలు వేయాలి. అవి చిటపటలాడాక సగానికి చీల్చిన పచ్చిమిరపకాయలను జోడించాలి. అవి వేగాక.. కరివేపాకు, పసుపు వేయాలి. ఆ నిమిషం తర్వాత ఉడికించిన గారెలను జతచేయాలి. వాటిని నాలుగైదు నిమిషాలు వేయించి.. పైన కొద్దిగా కొత్తిమీర చల్లాలి. అంతే వెరైటీ వంటకం తయారైపోతుంది. వేడివేడిగా పల్లీ, కొబ్బరి, టొమాటో ఏ పచ్చడైనా బాగుంటుంది. టొమాటో లేదా చిల్లీ సాస్‌తోనూ తినొచ్చు.

- సి.లక్ష్మి, హైదరాబాద్

అమ్మకు ఆత్మీయంగా



చిన్నతనంలో పిల్లలు తినకుండా మారాం చేస్తుంటే- అదిగో చూడూ.. ఈ ముద్ద తిన్నావంటే చందమామ నీకు బోల్డన్ని కథలు చెబుతాడు! తినకపోతే.. బూచమ్మ ఈ గిన్నె లాగేసుకుంటుంది.. అంటూ కబుర్లు చెబుతూ, పాటలు పాడుతూ తినిపిస్తుంది అమ్మ. మన పిల్లలకీ, వాళ్ల పిల్లలకీ కూడా ఓర్పుగా వడ్డిస్తుంది. కొండంత ప్రేమను పంచే ఆ వరాల తల్లికి ఇవాళ మనమే వండి తినిపిద్దామా..

ఇవాళ మాతృ దినోత్సవం

బేబీకార్న్ ఫ్రై



కావలసినవి: బేబీకార్న్ - 200 గ్రాములు, మైదా, మొక్కజొన్నపిండి, బియ్యప్పిండి - 2 టేబుల్ స్పూన్ల చొప్పున, సోయా సాస్, కారం, మిరియాల పొడి, - చెంచా చొప్పున, ఉప్పు - రుచికి తగినంత, నీళ్లు - 6 టేబుల్ స్పూన్లు నూనె - వేయించడానికి సరిపడా

తయారీ: బేబీకార్న్‌లను పొడవుగా సగానికి కోసుకోవాలి. ఒక వెడల్పాటి పాత్రలో మైదా, మొక్కజొన్నపిండి, బియ్యప్పిండి, కారం, ఉప్పు, మిరియాల పొడి వేసి కలపాలి. అందులో తగినన్ని నీళ్లు, సోయా సాస్‌లను జత వేసి.. ఉండలు కట్టకుండా మెత్తగా అయ్యేలా మళ్లీ మళ్లీ కలపాలి. అందులో బేబీ కార్న్ జోడించాలి. పిండి మరీ గట్టిగానో, జారుగానో లేకుండా చూడాలి. అప్పుడే వాటికి చక్కగా పిండి పట్టుకుంటుంది. కడాయిలో నూనె కాగిన తర్వాత.. బేబీ కార్న్‌లను మెల్లగా జారవిడిచి.. తక్కువ సెగ మీద ఆరేడు నిమిషాలు వేయించాలి. మంటను పెంచి ఇంకో రెండు నిమిషాలు వేయించాలి. అవి లేత గోధుమ రంగులోకి మారాక.. పళ్లెంలోకి తీయాలి. చిల్లీ లేదా టొమాటో సాస్‌తో వడ్డించారంటే ఇష్టంగా తినేస్తారు. బేబీ కార్న్‌ను నిలువుగా చీల్చినట్లు కోయడం వల్ల లోపలి భాగం కూడా బాగా ఉడికి ఎంతో రుచిగా ఉంటుంది.

ఆల్మండ్ రోజ్ కుల్ఫీ



కావలసినవి: చిక్కటి పాలు, ఫుల్‌క్రీమ్ - 4 కప్పుల చొప్పున, చక్కెర - అర కప్పు, బాదం పప్పుల పొడి - అర కప్పు, బాదం పలుకులు - 2 చెంచాలు, కుంకుమపువ్వు - పావు చెంచా, నెయ్యి - చెంచా, ఎండిన గులాబి రేకులు - పావు కప్పు

తయారీ: బాదం పలుకులను నేతిలో వేయించి పక్కనుంచండి. పాలను పాన్‌లో పోసి తక్కువ సెగ మీద ఉంచి, కలియబెడుతూనే ఉండండి. అవి చిక్కబడి.. సగం పరిమాణం తగ్గిన తర్వాత.. బాదం పొడి, చక్కెర వేసి ఉండలు కట్టకుండా కలపండి. పంచదార పూర్తిగా కరిగిపోయాక దించేసి.. మిశ్రమాన్ని వడకట్టండి. అందులో గులాబీ రేకులు, కుంకుమపువ్వు జోడించి అంతా కలిసేలా కలియతిప్పండి. చల్లారిన తర్వాత కుల్ఫీ అచ్చులలో లేదా చిన్న గిన్నెల్లో పోసి ఫ్రీజ్ చేయండి. కుల్ఫీని ఫ్రీజర్ లోంచి బయటకు తీసి.. వేయించిన బాదం పలుకులతో అలంకరించండి. 'ఆల్మండ్ రోజ్ కుల్ఫీ' రుచిని ఆస్వాదించండి.

కడాయ్ పనీర్



కావలసినవి: పనీర్ - కప్పు, ఉల్లిపాయలు - 2, టొమాటోలు - 3, కాప్సికమ్ - 1, అల్లం తరుగు - టేబుల్ స్పూన్, పచ్చిమిర్చి - 2, కారం - ఒకటిన్నర చెంచా, ధనియాల పొడి, గరం మసాలా పొడి - చెంచా చొప్పున, పసుపు - పావు చెంచా, ఉప్పు - రుచికి తగినంత, కసూరీ మేథీ - అర చెంచా, కొత్తిమీర తరుగు - 3 టేబుల్ స్పూన్లు తాలింపు: నూనె - 2 టేబుల్ స్పూన్లు, ధనియాలు - చెంచా

తయారీ: పనీర్‌ను ముక్కలుగా కోసి వేడి నీళ్లలో వేయండి. ఉల్లిపాయలు, టొమాటోలు, కాప్సికమ్‌లను సన్నగా తరగండి. కడాయిలో నూనె వేడయ్యాక.. కచ్చాపచ్చా దంచిన ధనియాలు వేయండి. అందులో అల్లం తరుగు వేసి కొన్ని క్షణాలు వేయించి.. ఉల్లి, పచ్చిమిర్చి ముక్కలు జోడించండి. అవి దోరగా వేగాక.. టొమాటో ముక్కలు, ఉప్పు, పసుపు, ధనియాల పొడి, గరం మసాలా, కారం వేసి కలియబెట్టండి. టొమాటో ముక్కలు మెత్తబడి.. నూనె తేలే వరకూ వేయించండి. తర్వాత కాప్సికమ్ ముక్కలు వేసి ఒక నిమిషం వేయించండి. మరీ ఎక్కువగా వేగకూడదు. అందులో పనీర్ ముక్కలు, కసూరీ మేథీ, ఒక కప్పు నీళ్లు జోడించండి. మధ్య మధ్యలో కలియబెడుతూ గ్రేవీ చిక్కగా అయ్యే వరకూ ఉడికించండి. చివర్లో కొత్తిమీర తరుగు వేసి దించేయండి. ఘుమఘుమలాడే కడాయ్ పనీర్ తయారైపోతుంది.

మొఘలాయ్ బిర్యానీ



కావలసినవి: బాస్మతి బియ్యం - 2 కప్పులు, ఉప్పు - రుచికి తగినంత, నిమ్మరసం - టేబుల్ స్పూన్, బీన్స్ ముక్కలు, పచ్చి బఠాణీలు - అర కప్పు చొప్పున, క్యారెట్ ముక్కలు, చిన్న పువ్వులుగా విడగొట్టిన క్యాలీఫ్లవర్ - కప్పు చొప్పున

మసాలా కోసం: జీడిపప్పు, తాజా కొబ్బరి తురుము - టేబుల్ స్పూన్ చొప్పున, గసగసాలు - అర టేబుల్ స్పూన్, నూనె - ముప్పావు కప్పు, ఉల్లితరుగు - కప్పు, బిర్యానీ ఆకు - 1, దాల్చిన చెక్క - అంగుళం ముక్క, లవంగాలు - 4, యాలకులు - 2, అల్లం ముద్ద - చెంచా, వెల్లుల్లి పేస్ట్ - చెంచా, టొమాటో గుజ్జు - ముప్పావు కప్పు, పెరుగు - అర కప్పు, గరం మసాలా - చెంచా, కారం - 2 చెంచాలు, జీలకర్ర పొడి - పావు చెంచా, పుదీనా, కొత్తిమీర తరుగు - అర కప్పు చొప్పున, కుంకుమపువ్వు - చిటికెడు, వేడిపాలు - అర కప్పు, నెయ్యి - 2 టేబుల్ స్పూన్లు

తయారీ: కుంకుమపువ్వును వేడిపాలలో వేసి ఉంచాలి. వెడల్పాటి పాత్రలో 8 కప్పుల నీళ్లను మరిగించాలి. అందులో కడిగిన బియ్యం, ఉప్పు, నిమ్మరసం జోడించాలి. సెగ తగ్గించి.. మూడొంతులు ఉడికాక మిగిలిన నీళ్లను వార్చేసి ఆ బియ్యాన్ని పళ్లెంలో వేయండి. పాన్‌లో నీళ్లు మరిగించి బఠాణీలు, బీన్స్, క్యారెట్ ముక్కలను వేయండి. 2 నిమిషాల తర్వాత కాలీఫ్లవర్ జోడించాలి. కూరగాయలు సగం ఉడికాక నీళ్లు వడకట్టి పక్కనుంచాలి.

కొబ్బరి, జీడిపప్పు, గసగసాలను కొన్ని నీళ్లతో గ్రైండ్ చేయాలి. కడాయిలో నూనె వేడయ్యాక ఉల్లితరుగును గోధుమ రంగులోకి మారే వరకూ వేయించాలి. అందులో బిర్యానీ ఆకు, దాల్చిన చెక్క, లవంగాలు, యాలకులు వేయాలి. మంచి వాసన వస్తున్నప్పుడు అల్లం, వెల్లుల్లి ముద్దలను వేసి అర నిమిషం వేయించాలి. అందులో కొబ్బరి మిశ్రమం, టొమాటో గుజ్జు జతచేసి ఉడికించాలి. 4 నిమిషాల తర్వాత పెరుగు, కప్పు నీళ్లు, గరం మసాలా, కారం, జీలకర్ర పొడి జోడించి కలపాలి. ఇప్పుడు సగం ఉడికిన కూరగాయలు, ఉప్పు వేసి ఉడికించాలి. గ్రేవీ రుచి చూసి, అవసరమైతే ఇంకాస్త ఉప్పు వేయండి. బిర్యానీని పొరలుగా వేసేందుకు బేకింగ్ డిష్ తీసుకోండి. అందులో కాస్త నూనె, సగం బియ్యం, కాస్త కొత్తిమీర, పుదీనా, గ్రేవీతో సహా కూరగాయ ముక్కలను జోడించండి. ఈ పొర మీద కుంకుమపువ్వు కలిపిన పాలు, మిగిలిన బియ్యం, కొత్తిమీర, పుదీనాలను పరిచినట్లుగా వేసి.. పైన. నెయ్యి చల్లండి. అవెన్‌ను 350 డిగ్రీల వద్ద ప్రీహీట్ చేసి.. 15 నిమిషాలు బేక్ చేయండి. అవెన్‌ను కట్టేశాక బిర్యానీని 10 నిమిషాలు అలాగే ఉంచి.. తర్వాత బయటకు తీసి.. వేడివేడిగా వడ్డించండి.

కేసర్ రస్మలాయ్



కావలసినవి: ఫుల్ క్రీం మిల్క్ - లీటర్, చక్కెర - కప్పు, నీళ్లు - 4 కప్పులు, మొక్కజొన్న పిండి - ఒకటిన్నర చెంచా, నిమ్మరసం - చెంచా, కుంకుమపువ్వు - కొద్దిగా

మిల్క్ సిరప్ కోసం: ఫుల్ క్రీం పాలు - అర లీటర్, చక్కెర - 3 టేబుల్ స్పూన్లు, యాలకుల పొడి - అర చెంచా, పిస్తాపలుకులు - టేబుల్ స్పూన్ కుంకుమపువ్వు - కొద్దిగా

తయారీ: అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో పాలను వేడిచేయాలి. అందులో కుంకుమపువ్వు జోడించాలి. దీనివల్ల రస్మలాయ్ లేత పసుపు రంగులోకి మారి.. ఆకర్షణీయంగా కనిపిస్తుంది. పాలు పొంగు వచ్చాక సెగ తగ్గించి.. కలియతిప్పుతూ మరిగించాలి. బాగా చిక్కగా అయ్యాక.. నిమ్మరసం జోడించి.. కొద్దిసేపు ఉంచాలి. సెగ తీసేసి.. విరిగిన పాలను పల్చని వస్త్రంతో వడకట్టి.. మూటలా బిగించాలి. దాన్ని కొంతసేపు పక్కన ఉంచితే.. నీళ్లన్నీ బయటకు వచ్చేస్తాయి. ఈ పనీర్‌లో మొక్కజొన్న పిండి వేసి ఏడెనిమిది నిమిషాలు బాగా మెత్తగా అయ్యేవరకూ కలపాలి. అప్పుడే రస్మలాయ్ మెత్తగా, స్పాంజిగా ఉంటుంది. ఈలోగా పాన్‌లో చక్కెరలో నీళ్లు కలిపి మరిగించండి. పనీర్‌తో చిన్న బంతుల్లా చేసి.. లోనికి కొద్దిగా నొక్కి.. పంచదార సిరప్‌లో వేయండి. నానిన తర్వాత రస్మలాయ్ పరిమాణం పెరుగుతుంది కనుక వీటిని చిన్నగా చేస్తేనే బాగుంటుంది. రస్మలాయ్‌లను పావుగంట నుంచి ఇరవై నిమిషాలు ఉడికించి, దించేయాలి. మిల్క్ సిరప్ కోసం పాలను మీడియం సెగ మీద ఉంచి, అడుగంటకుండా కలుపుతూ మరిగించాలి. పాలు చిక్కబడిన తర్వాత.. చక్కెర, కుంకుమపువ్వు, యాలకుల పొడి, పిస్తా పలుకులను జోడించి.. నిమిషం తర్వాత సెగ తీసేయండి. ఈ మిల్క్ సిరప్ గోరువెచ్చగా అయ్యాక.. చల్లారిన రస్మలాయ్ బంతులను జోడించండి. ఓ గంట ఫ్రిజ్‌లో ఉంచారంటే.. నోరూరించే 'కేసర్ రస్మలాయ్' సిద్ధం.

నల్లీ నిహారీతో విందు భోజనం

మొఘలాయి రాజకుటుంబాల వంటకం నల్లీ నిహారీ. ఇదెంత రాజసంగా ఉంటుందో అంత రసరంజకంగానూ ఉంటుంది. మజ్జిగ, కుంకుమపువ్వు రోజ్‌వాటర్‌ల కలయికతో అద్భుతం, అపురూపం అనిపిస్తుంది.

చెఫ్ స్పెషల్



కావలసినవి: మేక తొడభాగం మాంసం - ముప్పావు కిలో, నెయ్యి - 3 టేబుల్ స్పూన్లు, చిక్కటి మజ్జిగ - 2 కప్పులు, ఉల్లిపాయలు - పెద్దవి 2, అల్లం వెల్లుల్లి పేస్ట్, గోధుమపిండి - 2 టేబుల్ స్పూన్ల చొప్పున, మటన్ స్టాక్ - ఒకటిన్నర లీటర్లు, కుంకుమపువ్వు - చిటికెడు, వేడి పాలు - 4 చెంచాలు, రోజ్‌వాటర్ - టేబుల్ స్పూన్, కేవ్రా వాటర్ (పూల నుంచి తయారై మంచి వాసన వచ్చే నీరు.. ఆన్‌లైన్‌లో దొరుకుతుంది) - టేబుల్ స్పూన్, ఉప్పు - రుచికి తగినంత, నిహారీ మసాలా, కారం, పసుపు, అల్లం ముద్ద - చెంచా చొప్పున, సోంపు - టేబుల్ స్పూన్, ఆకుపచ్చ యాలకులు - 5, నల్ల యాలకులు- 2, లవంగాలు- 6, జాపత్రి- కొద్దిగా, జాజికాయ పొడి - చిటికెడు, దాల్చినచెక్క - అంగుళం ముక్క, నల్ల మిరియాలు - చెంచా, ధనియాలు - టేబుల్ స్పూన్, నిమ్మరసం - ముప్పావు చెంచా


అలంకరణకు: ఉల్లితరుగు, అల్లం తురుము, పచ్చిమిర్చి

తయారీ: మాంసం ముక్కలను మజ్జిగలో నానబెట్టాలి. ఉల్లిపాయలను సన్నగా తరగాలి. కుంకుమపువ్వును వేడి పాలలో వేసి పక్కనుంచాలి. అడుగుభాగం మందంగా ఉన్న గిన్నెలో నెయ్యి వేడయ్యాక.. ఉల్లి తరుగును బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. అందులో మాంసం ముక్కలు వేసి వేయించాలి. అవి వేగాక.. అల్లం వెల్లుల్లి పేస్ట్ జతచేయాలి. దాన్ని పచ్చి వాసన పోయేవరకూ కలియబెట్టి.. నిహారీ మసాలా, గోధుమ పిండి చల్లి వేయించాలి. నాలుగు నిమిషాల తర్వాత మటన్ స్టాక్ పోసి.. మూతపెట్టి సన్న సెగ మీద రెండు గంటలు ఉడికించాలి. మాంసం తేలిగ్గా ఎముకల నుంచి విడిపోయేట్లు తయారయ్యిందంటే.. చక్కగా ఉడికినట్లు. అందులో కుంకుమపువ్వు పాలు, రోజ్ వాటర్, కేవ్రా వాటర్ జోడించాలి. ఉప్పు సరిపోయిందో లేదో చూసి.. అవసరమైతే ఇంకాస్త వేసి ఉడికించాలి. 10 నిమిషాల తర్వాత దించేసి.. నిమ్మరసం చల్లి.. ఉల్లి, అల్లం తరుగు, పచ్చిమిర్చి ముక్కలతో అలంకరిస్తే నల్లీ నిహారీ ఘుమఘుమ లాడుతుంది. దీన్ని నాన్ లేదా రోటీతో వేడి వేడిగా ఆస్వాదించండి.

- శ్రీదేవి, హోటల్ మేనేజ్‌మెంట్ నిపుణురాలు

కాలేయానికి మేలుచేస్తాయివి!

ఆహారం ఆరోగ్యం



లేత కొబ్బరిలా తియ్యగా ఉండే తాటి ముంజలు రుచిలోనే కాదు.. మేలు చేయటంలోనూ మేటి అనిపించుకుంటాయి. వీటిలో ఎన్ని సుగుణాలున్నాయో చూడండి..

- తాటి ముంజలు తింటే ఎండల వల్ల కలిగే తాపం తగ్గుతుంది. ఇవి మంచి పోషకాహారం. శరీరానికి అవసరమైన ఎ, బి, సి విటమిన్లు, భాస్వరం, పొటాషియం, ఐరన్, జింక్‌లు అందుతాయి.
- చాలామంది వీటి పొట్టు తీసి తింటారు. నిజానికి అందులోనూ ఔషధగుణాలున్నాయని చెబుతున్నారు ఆహార నిపుణులు.
- చర్మం పొడిబారదు, ముఖానికి మెరుపు వస్తుంది. మచ్చలు, దద్దుర్లు, మొటిమలు ఉంటే తగ్గుతాయి.
- గర్భిణులకు మరింత మేలు చేస్తాయి.
- జీర్ణప్రక్రియ బాగుంటుంది. వేళకు ఆకలి వేస్తుంది. మలబద్ధక సమస్య ఉత్పన్నం కాదు.
- బరువు పెరిగిపోతున్నామని భయపడే వారు ఈ కాలంలో ముంజలు తినటం వల్ల ఎంతో ప్రయోజనం ఉంది. వీటిలో క్యాలరీలు తక్కువ, పీచు ఎక్కువ కనుక ఊబకాయాన్ని నివారిస్తాయి.
- ఇవి ఎసిడిటీని తరిమికొడతాయి.
- కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.
- ముంజలు తినటం వల్ల శరీరంలో చేరిన వ్యర్థ పదార్థాలు బయటకు వెళ్తాయి.
- ఇవి ట్యూమర్లు, క్యాన్సర్లను సైతం తగ్గిస్తాయని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. కనుక ఈ కాలంలో తరచూ తింటే ప్రయోజనం ఉంటుంది.
- కాలిన గాయాలు, చర్మం మీద పొక్కుల్లాంటివుంటే.. ముంజలను మెత్తగా గుజ్జులా చేసి లేపనంలా రాస్తే ఉపశమనం కలుగుతుంది. చికెన్‌పాక్స్ వల్ల కలిగే దురదను తగ్గిస్తాయి.

సౌకర్యం



ఆమ్లెట్ గుండ్రంగానే ఎందుకు?



చపాతీలూ దోశల్లా ఆమ్లెట్లు గుండ్రంగా వేయడమే మనకు అలవాటు. అలాగే ఎందుకుండాలి- అనుకున్న ఔత్సాహికులు 'ఎగ్ మౌల్డ్'లు రూపొందిస్తున్నారు. ఇవి పువ్వు, నక్షత్రం, హృదయాకారం ఇలా రకరకాలుగా దొరుకుతున్నాయి. ఆ నమూనాను పాన్‌లో ఉంచి.. గుడ్డుసొనను అందులో వేస్తే.. ఆకట్టుకునే ఆమ్లెట్ సిద్ధమైపోతుంది. ఇవి పిల్లలకు మరీ మరీ నచ్చేస్తాయి.

రొట్టెల్లోకి గమ్మత్తయిన చట్నీ

గుజరాతీల వంటల్లో 'ఖట్టా మీఠా మిర్చి' ఒకటి. కొంచెం తియ్యగా, కొంచెం కారంగా ఉండే ఈ చట్నీ మనమూ రుచి చూద్దామా!

పొరుగు రుచి



ఖట్టా మీఠా మిర్చి కోసం.. పచ్చిమిర్చి - 200 గ్రాములు, ఆవనూనె- 2 టేబుల్‌స్పూన్లు, జీలకర్ర- ఒకటిన్నర చెంచా, నల్లజీలకర్ర- అర చెంచా, సోంపు- చెంచా, మెంతులు- అర చెంచా, ధనియాలు- చెంచా, ఉప్పు - రుచికి తగినంత, కారం - ముప్పావు చెంచా, పసుపు - అర చెంచా, ఛాట్ మసాలా - అర చెంచా, గరం మసాలా - అర చెంచా, బెల్లం పొడి - అర కప్పు చొప్పున తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. తొడిమెలు తీసేసి కడిగిన పచ్చి మిరపకాయలను తడి లేకుండా తుడిచి.. సగానికి చీల్చాలి. కడాయిలో నూనె వేడయ్యాక.. జీలకర్ర, మెంతులు, నల్లజీలకర్ర, సోంపు, ధనియాలను ఒక్కొక్కటిగా వేయాలి. అవి వేగాక.. మిరపకాయలను జతచేసి వేయించాలి. అవి కాస్త వేగాక.. కారం, ఉప్పు, పసుపు, ఛాట్ మసాలా, గరం మసాలా, బెల్లం పొడి, అర కప్పు నీళ్లు జోడించాలి. కలియతిప్పుతూ రెండు మూడు నిమిషాలు వేయించి దించేస్తే 'ఖట్టా మీఠా మిర్చి' సిద్ధమైపోతుంది. తీపి కారాల కలయికతో ఉండే ఈ చట్నీ రొట్టెల్లోకి సూపర్‌గా ఉంటుంది.

చిత్రంగా..






ముచ్చటగొల్పే మామిడి పూలు!

మామిడిపండు రుచికి మరేదైనా సాటి వస్తుందా? అందుకే దీన్ని 'పండ్లలో రాజాపండు' అంటారు. బంగారం లాంటి ఈ పండ్లను సాదాసీదాగా ముక్కలు కోయడానికి మనసొప్పలేదు కాబోలు.. చక్కటి పూలలా చెక్కి ప్లేటుల్లో ఉంచారు. చూసి ఆనందించండి.





గ్లూటెన్‌తో జర భద్రం!



గోధుమలు, బార్లీ మొదలైనవాటిల్లో గ్లూటెన్ అనే ప్రొటీన్ ఉంటుంది. ఇది కొందరికి సరిపడదు. ముఖ్యంగా సీలియాక్ డిసీజ్ గలవారికి, గ్లూటెన్ జీర్ణం కాని సమస్య ఉన్నవారికి ఇబ్బందులు కలుగుతాయి..

- గ్లూటెన్ పడనివారికి అది శరీరంలో విషపదార్థంగా పరిణమిస్తుంది. రోగనిరోధక కణాలు అతిగా ప్రేరేపితమై దాని మీద దాడికి దిగుతాయి. ఫలితంగా కడుపుబ్బరం, మలబద్ధకం లేదా విరేచనాలు, నిస్సత్తువ వంటి సమస్యలు వస్తాయి.
- పాలు, పాల ఉత్పత్తులు, పండ్లు, కూరగాయలు, డ్రై ఫ్రూట్స్, గుడ్లు, మాంసం, చేపలు మొదలైన వాటిల్లో గ్లూటెన్ ఉండదు.
- క్వినోవా, బక్వీట్, తోటకూర గింజలు వంటి చిరుధాన్యాలు, బీన్స్, ఓట్స్, బియ్యం, సోయా, బంగాళదుంపలు, సబ్జాగింజల్లోనూ గ్లూటెన్ ఉండదు.
- పాస్తా, బ్రెడ్ తదితర ప్రాసెస్ చేసిన ఆహారం, స్టఫ్డ్ క్యాప్సికం, చిలకడదుంపల నూడుల్స్, చికెన్ ఫెటా మొదలైనవి కూడా గ్లూటెన్ ఫ్రీ వంటకాలే.

(c) eenadu